Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిష్ట సాహిత్యంలో జానపద ధోరణులు

7966

తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన
ఉత్తమ గ్రంథ
రచనల పోటీలో గెలుపొందిన
పరిశోధన నిబంధం
[1988-89]

డా॥ హెచ్. ఎస్. బ్రహ్మానంద

అక్షర ప్రసార ప్రచురణ
అనంతపురం
సెప్టెంబర్ '89

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిష్ట సాహిత్యంలో జానపద ధోరణులు

"Forwarded free of cost and with the compliments of the Dept. of Edn. Govt. of India, New Delhi."

DONATION

7966

తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన
ఉత్తమ గ్రంథ
రచనల పోటీలో గెలుపొందిన
పరిశోధన నిబంధం
[1988-89]

డా॥ హెచ్. ఎస్. బ్రహ్మానంద

అక్షర ప్రసార ప్రచురణ
అనంతపురం
సెప్టెంబర్' 89

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమముద్రణ 1989

కాపీలు 1000

అన్నిహక్కులు (C)
రచయితవి

ప్రతులకు :

1. శ్రీమతి హెచ్. నిర్మల
బి-25, ఎస్. కె. యు. క్యాంపస్
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం-515 003. ఆం.ప్ర.

2. విశాలాంధ్ర బుక్ హౌస్ - హైదరాబాదు

3 నవయుగ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ - హైదరాబాదు

వెల : రూ. 35/-

ముద్రణ : వెరైటీ ప్రింటర్స్ - ఏలూరు.
[తెలుగు విశ్వవిద్యాలయానికి ధన్యవాదాలతో]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

ఈ గ్రంథం రాయమని పురికొల్పిన నా శ్రీమతి నిర్మలకు తొలుత నా ధన్యవాదాలు. తొలుత ఏముందనుకున్నా కడకి అంతా 'జానపదమే' అన్న అవగాహన ఆవిడ ద్వారానే కలిగింది.

ఈ అంశాన్ని పోటీకి నిర్ణయించి నన్ను ఆలోచింపజేసిన తెలుగుయూనివర్సిటీ అధికారవర్గానికి ముఖ్యంగా ఆచార్యులు తూమాటి దొణప్పగారికి, చేకూరి రామారావు గారికి, రిజిష్ట్రారు డా. శివరామమూర్తిగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ గ్రంథం రాయడానికి సిద్ధాంత నేపథ్యం ఇచ్చిన మా మాష్టారు ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారికి పూర్వం ఈ అంశం మీద ఎంతో కృషిచేసిన ఆచార్య అగ్రవాలాగారికి, ఆచార్య బి. రామరాజు, ఆచార్య నాయని కృష్ణకుమారి గార్లకు ఇతర ప్రాక్ పశ్చిమ రచయితలకు నమస్కారాలు.

కావాల్సిన పుస్తకాల్ని అందించి నాతోపాటు శ్రమించిన నా సోదరులకు శుభాకాంక్షలు. పెద్దలకు నమస్సులు. ముద్రణలో సహకరించిన శ్రీ D.S. ప్రకాశరావుగారికి ధన్యవాదాలు. బహుమతికి యోగ్యంగా ఈ గ్రంథాన్ని అంగీకరించి నన్ను ఆశీర్వదించి, అజ్ఞాత న్యాయనిర్ణేతలకు నమస్సుమాంజలి.

అనంతపురం
20-8-89

హెచ్. ఎస్. బ్రహ్మానంద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మా పూజ్యపితరులు

శ్రీమతి ఆదిలక్ష్మి శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రి

మా పూజ్య గురువులు

శ్రీమతి సునీత శ్రీ జి. యస్. రెడ్డి

గార్ల పాదపద్మాలకు

—రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

భూమిక	1-14
అధ్యాయం 1 జానపదీయత	15-33
అధ్యాయం 2 విశ్లేషణ పద్ధతి	34-38
అధ్యాయం 3 వేదధేను భావ సంస్కృతి	39-48
అధ్యాయం 4 పురాణ పురాగాథలు	49-83
అధ్యాయం 5 కావ్యవీరగాథలు	84-101
అధ్యాయం 6 గ్రామీణ వస్తు సంస్కృతి	102-158
అధ్యాయం 7 పునర్జానపదీకరణం	159-167
ఉపయుక్త గ్రంథసూచిక	168-177
అనుబంధం :	
కీలక జానపదాంశాల పట్టిక	178

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందుమాట

ఈ గ్రంథం పదిహేను సంవత్సరాల పరిశోధన ఫలితం సాహిత్యం-భాషా విజ్ఞానం - జానపదవిజ్ఞానం ఈ మూటి నేపథ్యంతో తరచితరచి శిష్టసాహిత్యాన్ని మథించిన ఒక 'ప్రయోగం'-ఇది. ఈ ప్రయత్నంలో నాకు అవగాహనకు వచ్చిన మేరకు శిష్టసాహిత్యంలో జానపద ధోరణులమీద ఈ గ్రంథం రాయటం జరిగింది.

ఈ గ్రంథం పూర్తిచేసిన తరువాత ఛందోలంకార రసవిషయంలోకూడా జానపదమూలాల్ని వెదకే ప్రయత్నం చేయవచ్చునని తెలిసింది. గ్రంథంలో రాని విషయం ముందుమాటలో చెబితే దాని విలువ మరింత పెరుగుతుందని ప్రస్తావిస్తున్నాను.

రససిద్ధాంతం కావ్యశబ్దానికి ఉన్న 'వ్యంజన' శక్తిమీద ఆధారపడింది. 'వ్యంజన' శాస్త్రీయసత్యంకాదు వైయక్తికమైన అనుభవం. ఒకశబ్దంచుట్టూ వున్న సంస్కృతికార్థాలను వ్యంగ్యార్థాలని అంటాము. రసం కవి-నాయక-సహృదయాల్లో సమానంగా కలిగే అనుభవమని అభినవులసిద్ధాంతం. ఇది ఒకతంత్రం. ఆచార కాండలో శబ్దానికి దివ్యశక్తి వుందని భావించినట్టు కావ్యశబ్దంలోకూడా వుందని నిరూపించటమే తాంత్రికుడైన అభినవగుప్తపాదులుచేసిన పని. దీనిమీద మహిమ భట్టు (వ్యక్తివివేకం) చేసిన విమర్శల ఆధారంగా శబ్ద 'శక్తి' దృష్టి ప్రాచీనమని; 'లింగ' (icon) దృక్పథం అర్వాచీనమని తెలుస్తోంది. వక్రోక్తి సిద్ధాంతాన్నిబట్టి శబ్దానికి అర్థం అంటూ ఏదీలేదు. ఇది అంగీకరిస్తే వాచ్యవ్యంగ్య భేదపరిగణనమే తప్పు. అపుడు శబ్దం శ్రోతలోకల్గించే స్పందం (motivation) కావ్యంలో ప్రధానం అంచేత 'రస' దృష్టి ఒకశాస్త్రం అయిపోయింది. రససమన్వయం కొన్ని ఇదివృత్తాలకే పరిమితమయిపోయింది. జానపదగేయం 'రసఘుటిక' అన్నా అది ఏమిటో ఎవరూ ఇందాకా నిరూపించలేదు. అందుకే ఈ విషయాన్ని ఈ గ్రంథంలో చర్చించలేదు. శిష్టపండితుడి ననుసరించి జానపదగేయంలో 'రససిద్ధి' ఉండదు. విభావాది రూపకల్పన సమగ్రంగా లేకపోవటంవల్ల - అలాంటప్పుడు 'వాక్యం రసాత్మకం కావ్యమ్' అనేమాటకు అర్థం? ఇక్కడ వాక్యం అంటే మళ్లా రససూత్రాన్ని వల్లించాల్సివస్తుంది. అందుకే 'గేయం'లో రససమన్వయాన్ని శిష్టులెవరూ చేయలేదు. అల్లం రాజయ్యకథలో, గద్దర్ పాటలో ఏ 'రసం' వుందో ఎవరూచెప్పలేదు. కాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాము నమ్ముతున్న శబ్ద'వ్యంజన' శక్తివాదం వెనుక ఉన్నదంతా జానపదుల 'తంత్రమే' అని గుర్తించరు.

అలాగుర్తించి వుంటే 'అలంకారశాస్త్రం' ఒకటి తర్కంతో ముడిపడి ఇన్ని వందల గ్రంథాలుగా పెరిగేదికాదు కావ్యానికి శరీరం శబ్దార్థాలని, ఆత్మరసమని, ధ్వనిఅని, రీతి అని.... మన ఆలంకారికులు వాదించిందంతా 'anthropomorphic gymmics' తప్పా మరొకటికాదు.

ఆలంకారికుల మాటల్లో ఏకవాక్యతలేదు కవిసమయాలు లోకంలోంచి పుట్టినవే కావచ్చునని సామెతలు, పొడుపుకథలు, వీటినిబట్టి తెలుస్తున్నా అవి అర్థం కాని భాషలో ండొకతిరుగుడు పద్ధతుల్లో కూరుకుపోయాయి. గిరిజనుల భాషలో ప్రాస (alliteration) ప్రధాన-జంటపదాలు అత్యధికం.. సంకేత (allegorical) భాష మరీ ఎక్కువ- ఉపమానాలుంటాయి - కాని ఉత్ప్రేక్ష, అతిశయోక్తి పండితుల సృష్టి. రూపకాలూ జానపదులవే కాని పండితుల చేతుల్లోకి పోగానే అవి 'కసరత్తు'లకు పనికివచ్చాయి. కవి కూడా వాటికి నేర్చుకోవాల్సి వచ్చింది కవిత్వం ఒక విద్య అయిపోయింది.

ఛందస్సు విషయం కూడా అంతే. పాదాంతం యతి సంస్కృతంలో అదే పద్ధతి. ద్రావిడ భాషలలోని ఛందోరీతులలోని సామ్యాలమీద పరిశోధన చేసినవారు 'ఆర్య' వెనుక 'కందం' వుందని నిరూపించారు. అలాగే 'రగడ'ల మీద 'మధ్యాక్కర'ల మీద గిడుగు సీతాపతి, చేకూరి రామారావు, కోవెల సంపత్కుమార్, పాటల లోని ఛందస్సు మీద రాజగోపాలనాయుడు మొదలైన వారు చేస్తున్నా చేసిన పరిశీలనల్ని బట్టి తొలుత పాటల్లో ఉన్న గతులే, ఛందోరీతులకు మూలమై ఉంటాయని తెలుస్తోంది.

ఇంతేకాదు నాటకంలో 'సూత్రధారుడు' తొలుత ప్రవేశిస్తాడు. నాయక పాత్రధారే చాలా వాటిల్లో 'సూత్రధారి;

కొన్ని నాటకాలలో 'సూత్రధారి' పేరయ్యాడు. అయిన సకాలికంగా నాయకుడే సూత్రధారిగా వుండేవాడు. గ్రామంలో 'నాయకుడు' నాటకంలోనూ నాయకుడు' కావటం 'నాయకపూజ' పెరగటం ఇది మన సంస్కృతిలోనే భాగమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంశం. అందుకే 'విదూషకుడు' ఎప్పుడూ బ్రాహ్మణుడే అయ్యాడు - కథంతా రాజు బ్రాహ్మణులదే.

ఒక్క శూద్రుకుడి 'మృచ్ఛకటకం' దీనికి అపవాదం-దీనిలో క్షత్రియేతరులే ముఖ్యపాత్రలు. మొత్తం సంఘమంతా అందులో వుంది. దీని వెనుక ఏ బౌద్ధ నాటకం వుండేదో మరి! కన్యాశుల్కానికి ఇదే ప్రేరణ అయివుండవచ్చునని ఇటీవల కొంతమంది భావిస్తున్నారు*.

అతిసూక్ష్మాంశాలుకూడా జానపదగద్యకథనాలలో సంబంధమున్నవి ఉన్నాయి. కావ్యాలలో 'అంత', 'అప్పుడు', 'అనవుడు/నావుడు' 'ఇదియట్లుండ' (అది యెట్లాయెనో చెప్పటం), 'అనిమరియు', ఇలాంటి 'markers' మొత్తం జానపద బాణీల నుంచి ప్రవేశించినవే.

ఒక్కమాటలో చెబితే మొత్తం తెలుగుసాహిత్యంలో శిష్టసాహిత్యం నూటికి ఇరవైవంతుల్ని ఆక్రమిస్తుంది. అందులోనూ మనకు దొరికింది పదివంతులే. తక్కినదంతా శిష్టేతర సాహిత్యమే.

— రచయిత

21-12-88

* 'కొత్తపాతల మేలుకలయిక' - తుమ్మపూడి కోటేశ్వరరావుగారి వ్యాసం (1988 : [illegible]ము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూమిక

శిష్టభాష, శిష్టవ్యావహారికం, శిష్టాచారం, శిష్టసాహిత్యం - ఇవికానివి జానపద భాష, గ్రామ్యం, లోకాచారం, జానపద సాహిత్యం అన్న స్థూల విభాగీకరణం పండితలోకంలో బాగా స్థిరపడిపోయిన ఈరోజుల్లో శిష్టసాహిత్యంలో జానపద ధోరణులమీద ఆలోచించటం చాలా అవసరంగా కనిపిస్తోంది. దాదాపు 30 సంవత్సరాల నుంచి జానపద సాహిత్యం మీద పరిశోధన సాగుతున్నా ఈశీర్షికతో ఒక వ్యాసం కూడా రాకపోవటం గుర్తించదగిన అంశం.

దీన్నిబట్టి ఈ అంశాన్నిగురించి ఇప్పుడు ఆలోచన మొదలుపెట్టాల్సి వస్తోందని అర్థం. ప్రపంచంలో భిన్నదేశాల్లో భిన్నభాషారూపాలు వ్యక్తమవుతున్న విశ్వజానపద విజ్ఞానాన్నిగురించి చర్చిస్తున్న ఈ రోజుల్లో ఈ అంశాన్నిగురించి రాయటం చాలా బాధ్యతతో కూడినపని. విశ్వవిద్యాలయ తెలుగుశాఖల్లో శిష్ట సాహిత్యాన్ని బోధిస్తున్న పద్ధతులద్వారా ఈ అంశాన్ని రాబట్టుకోలేము. జానపద సాహిత్య పరిశోధకులకు శిష్టసాహిత్యంతో గాఢ పరిచయం ఉంటుందేమోకాని శిష్ట సాహిత్యవేత్తలలో ఏ ఒకరిద్దరికో తప్పా జానపద విజ్ఞానంమీద ఇంకా 'అవగాహన' – అందులోనూ సదభిప్రాయంతోటి అవగాహన, ఏర్పడక పోవటంవల్ల ఈతరం జానపద విజ్ఞాన పరిశోధకులకు శిష్టాసాహిత్యంతో గాఢ సంబంధం లేకపోవడంవల్లకూడా ఈ అంశాన్నిగురించి ఇప్పుడు ఆలోచించాల్సి వస్తోంది.

మనం తొలుత గుర్తించాల్సిన విషయం ఏమిటంటే శిష్ట-జానపద అన్న విభాగం సమగ్రమైందికాదు. 'జానపదం' ఏర్పడటానికి వెనుక గిరిజన - ఆటవిక సమాజముంది. ఆటవికం, జానపదం అది నాగరికంగా మారటంలో కొన్ని లక్షల సంవత్సరాల మానవుడి ప్రగతి ఉంది. హైమైన్‌లెవీ 'సోషల్‌థింకింగ్' అనే తన గ్రంథంలో అన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మానవజాతి పరిణామక్రమాన్ని ఒకగంట సినిమాగా తీస్తే
అందులో 59 నిమిషాలు ఆదిమదశనుంచి పైకి పెరగడానికే
సరిపడుతుంది. నాగరిక జీవితం యావత్తు ఒక నిమిషంలో
గడిచిపోతుంది. యంత్రయుగం నుంచి ఈనాటి వరకు
వచ్చిన అభివృద్ధి ఒకటిన్నర సెకండ్లకన్నా ఉండదు."

[చూ. కంభంపాటి సత్యనారాయణ; ఆంధ్రుల సంస్కృతి-చరిత్ర 1 : 1984 :2]

శిష్ట-జానపద వర్గీకరణ చెయ్యటానికి ముందు ఇది 'శిష్టం' అని వేరుచేయటానికి కొన్ని ప్రమాణాలు వెతుక్కోవాలి. ఇటీవల మనకు తెలిసిన కొన్ని విలువలతో పోల్చిచూచి ఇది కానిది అని అనుకోవటం చాలా పొరపాటవుతుంది ఉదాహరణకు ఈవాళ 'ట్రాక్టర్'తో వ్యవసాయం చేస్తున్నారు. ట్రాక్టర్ ఆధునిక విజ్ఞాన ఫలితమే. అంతమాత్రాన ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తున్నవాడు శిష్టుడని కొయ్య నాగలితో పొలందున్ను కొంటున్నవాడు జానపదుడని అనలేం.

అలాగే ఒకప్పుడు సంస్కృతం చదివినవాడిని శిష్టుడనేవారు. పౌరోహిత్యం చేయించేవాడు ఒకనాడు శిష్టుడు. కాని ఈనాడు వేదపండితులు, పురోహితులు-వీరంతా జానపదులనే వర్గంకిందే చేరుతారు. కాని కొన్ని వేల సంవత్సరాలపాటు 'పండిత' వర్గం జనసమూహంలో కాకుండా 'ఒంటరి'గా బ్రతికింది. ఆ సమయం కూడా తమచుట్టూ ఉన్న సమాజంతో పూర్తిగా తెగతెంపులు చేసుకోలేకపోయారు అలా ప్రవేశించినవే 'శిష్ట' సాహిత్యంలో కొన్ని జానపద ధోరణులు. కొంతమంది అటుశిష్టులూకాక ఇటు జానపదులుకాక ఉండిపోయారు. ఏనాడైనా వీరి సంఖ్యే చాలా అధికం. వారి శిష్టజానపదాంశాలు కలగాపులగంగా కలిసి కనిపిస్తాయి. శిష్ట సమాజం పెరగ్గా గ్రామాల్లో, నగరాల్లో, చోటుదొరకని జనులంతా అడవుల్లో కొండల్లో తలదాచుకొని అచ్చమైన జానపద సంస్కృతిలోనే మిగిలిపోయారు. వారే ఈ రోజుల్లో గిరిజన, ఆటవికులుగా ముద్రవేయబడ్డ ప్రజలు. ఇలా ఏ దేశంలో చూచినా ఈమూడు వర్గాలప్రజలూ కనిపిస్తారు. కాని భారతదేశంలో వింత ఏమిటంటే భిన్న వర్గాలప్రగతి ఒకేక్రమంలో జరక్కపోవటం. ఆకాశహర్మ్యాల ప్రక్కనే పూరిగుడిసెలు ఆ పక్కనే దిసమొలతో తిరిగే ఆటవికులూ కనిపించటం. దీనికి కారణం 'స్వయం పోషక గ్రామీణ వ్యవస్థ' అని మార్క్స్ గుర్తించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతీయ పండితులు చిరంతనంగా, సనాతనంగా భ్రమించే 'సంప్రదాయం' ఒకటి 'కనిపించ'డానికి ఈ గ్రామీణ వ్యవస్థే కారణం.

"పండీ పండని పిడికెడు నేలను అంటిపెట్టుకొనివుండి
మహారాజ్యాల వినాశాన్ని అది పట్టించుకోదు ఒకవైపు
బీభత్స మారణకాంచ జరిగిపోతుంటే, పెద్దపెద్ద
పట్టణాల జనాభా భయంకరమైన హింసాకాండకు
లోనవుతుంటే అది ఉలకదు, పలకదు. ఏదో
ప్రకృతి విపత్తు జరుగుతున్నట్టు అదిభావిస్తుంది. ఏ
దురాక్రమణదారు మీదపడ్డా గమనించదు. ఈస్వయం
పోషక గ్రామీణవ్యవస్థ మానవ మేధను అత్యంత సంకుచిత
మైన చట్రంలో బిగించి ఉంచింది. అతి నికృష్టమైన
హేయమైన మూఢాచారాలను కిమ్మనకుండా అనుసరించేటట్లు
చేసింది. సాంప్రదాయిక నిబంధనలకు బానిసనుచేసింది
తనకు ఏ ఔన్నత్యమూ చారిత్రక ఉత్తేజమూ లేకుండాచేసింది"

[కంభంపాటి సత్యనారాయణ : పూర్వోదాహృత గ్రంథం పీఠిక : పు. VI]

ఈపరిస్థితి ఈనాటికీ ఇలాగే ఉందనటానికి చాలా తార్కాణాలున్నాయి. అందులో ప్రధానమైంది సాహిత్యం పాశ్చాత్యదేశాల్లో శిష్ట-జానపదసాహిత్యాలను స్పష్టంగా వేరుచేయవచ్చు. అంత స్పష్టంగా వేరుచేయడానికి వీలులేని పరిస్థితులు ఇండియాలోనే వున్నాయని జానపద క్షేత్ర విజ్ఞానులు ఇంతవరకే గుర్తించివున్నారు.

"The exchange which occurs in parts of these regions• between narrative elements and interpretations of reality is parallelled by an exchange between the literary and oral traditions When Sanskrit Scholars have distinguished between oral and literary tales in their studies of India mythology, the distinction has rested upon form. The substance or content Is known to have been indistinguishable. In both India and Persia, written

• India and Persia [Author's note]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

mythological accounts go back in a continuous record for over 3000 years. Both traditions seem to have stemmed from a single source which was probably oral, and both have enjoyed a constant cross-fertilization between oral and written accounts".

(Marian W. Smith in SDF. pp 517-518)

బహుశా ప్రపంచములో అన్ని దేశాల్లోనూ జరిగివుండటానికి వీలున్నదే ఈ 'పరస్పర ప్రభావ' ప్రతిఫలన, అయినా భారతదేశంలో ఆర్య సంస్కృతి పేరు దన్నుకున్నంత లోతుగానూ నిలకడగానూ ఏ దేశంలోనూ ప్రాచీన సంస్కృతి నిలదొక్కుకోలేదని పరిశోధకులు భావిస్తున్నారు. అందుకే ఆనంద కుమారస్వామి ఇలా అంటున్నారు.

"High way and local or by way cultures can be pursued at one and the same time in one and the same environment...From the Indian point of view then it is not the 'Primitive' (but abstract) art of the American Indian, or the peasant cultures of Europe or India, but rather the anti - traditional, Academic, and bourgeoisic culture of modern Europe, and the proletarian culture of Soviet Russia, that can properly be called a devious and "by way" culture, not "heavenward leading."

(Christian and Oriental Philosophy of Art : P. 135)

ఒక దేశ సంప్రదాయంలో శిష్ట జానపదాలు-రెండూ అవిభక్తంగా ఉంటాయి. అంచేత వీటిని వేరు చేయటం సాధ్యంకాదంటూ ఆయన మరికొన్ని ఆసక్తికరమైన అంశాలు చెప్పారు.

"In traditional and unanimous societies we observe that no hard and fast line can be drawn between the arts that appeal to the peasant and those that appeal to the lord; both live in what is essentially the sameway, but on a different scale The distinctirctions are of refinement and luxury, but not of content or style; in other words, the differences are measurable in terms of material value, but are neither spiritual nor psychological".

(అదే : పు 136)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని ఆనందకుమారస్వామిగారిమాటల్లో మూడు అంశాలు గుర్తించాలి ;

1) different scale (భిన్నస్థాయి)
2) refinement (పరిష్కృతి)
3) luxury (ఆలంకారికం)

వస్తువు (content) శైలి (style) వేరుకావని ఆయన ఘోషిస్తున్నా ఆయన గుర్తించిన ప్రమాణాలద్వారానే అవి వేరుపడతాయికూడా.

ఆయన అసలీజానపద విజ్ఞాన దృక్పథమే రోషదూషితమనికూడా అభిప్రాయ పడ్డట్టుగావుంది.

'The attempt to distinguish aristocratic from popular motfis in traditional literature is fellacious; all traditional art is a folk art in the senss that it is the art of the unanimons people. (jana). As Professor Ghild has remarked in connection with the history of ballads, "The condition of Society in which a truly national and popular poetry appears... (is one) in which the people are not divided by political organisations and book culture into marked distinct clases;* in which, consequently, there is such community of ideas and feetings that the whole people form one individual."

(ఆదే. పు. 136)

మొత్తం తన చుట్టూ ఉన్న సమాజాన్ని ఒక దేహంగా భావించిన మానవుడు కాని, ప్రతి మానవుడినీ తన దేహంలో అవయవభూతంగా దర్శించిన సమాజంకాని ఎప్పుడైనా ఉండేదా- అంటే లేకేం! మన భారతదేశం అలాంటి సహనశీలత కలిగిన దేశమే అని పండితులు వాదిస్తారు. పురుషసూక్తాన్ని ప్రమాణంగా చూపుతారు కూడా. ఆ పురుషసూక్తం ఏం చెప్పిందో తొలుత చూద్దాం.

"బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్
బాహూ రాజన్య కృతః

---

* "It need hardly be pointed out that a caste or feudal organisation of Society is no more a division in this sense than is the complex organisation of the physical body the mark of a disintegrated personalily (f. n. p. 142)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊరూతదస్య యద్వైశ్యః
పద్భ్యామ్ శూద్రో అజాయత"

ఇక్కడ నాలుగుజాతులూ నాలుగు అవయవాలుగా చెప్పబడ్డ ఆమహాదేహుడు పురుషుడు. వాడు సహస్రాక్షుడు సహస్రపాదుడు. ఇది చారిత్రక సత్యము ప్రతీకాత్మక కల్పనమా అనే ప్రశ్నకు పండితులు చెబుతున్న సమాధానాలు పరస్పర విరుద్ధాలుగా ఉన్నాయి ఒకరు వైదిక నాగరికత ఆదిమకమ్యూనల్‌వ్యవస్థను సూచిస్తున్నదని అంటుంటే మరొకరు కాదంటున్నారు. మరికొందరు ఈచారిత్రక దృక్పథమే నిరర్థకమంటున్నారు. ఆనందకుమారస్వామి విశ్వవిఖ్యాతి చెందిన కళావిమర్శక రసచక్రవర్తి కావచ్చుకాని ఈ క్రింది విషయాన్నిమాత్రం ఆయన పాక్షికంగానే చూశారు :

"As has been justly remarked by M. Rene Guenon. "The very conception if 'folk love' as commonly understood rests on a fundamentally false hypothesis, the supposition that there are such things as 'Popular creations' or spontaneous inventions of the masses; and the connection of this point of view with the democratic prejudice is obvious........the folk has thus preserved without understanding, the remains of old traditions that go back some times to an indeterminably distant part, to which we can only refer 'prehistoric'.

(అదే. పు. 139)

ఆవందకుమారస్వామికాలానికి (1950 వరకు) జానపద విజ్ఞానం మీద జరిగిన పరిశోధన చాలా స్వల్పం. అప్పటికి కొంతమంది యూరోపియన్ పండితులు వేదాదులు అరణ్య జీవితంలో అనాగరికులైన ఋషులనుండి పుట్టిన జానపద వాఙ్మయమనే అర్థాన్ని వ్యాప్తిచేస్తున్న కారణంగా ఆనందకుమారస్వామి, అరవిందులు మొదలైన జాతీయతా వాదులు అవి 'Prehistoric,' తప్ప 'uncultured' కావని నిరూపించే ప్రయత్నం చేశారు. అంతవరకూ బాగానేవుంది. కాని ప్రపంచంలో మొత్తం అన్ని దేశాలనుంచీ విషయ సేకరణ జరుగుతున్న ఈరోజుల్లో జానపదులకు ఆ మాటలు - ఆచారాలు తెలుసుతప్ప అమాయకులు వారికి ఆశయాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మౌల్యాలు (Values) తెలియవని ఈవాళ మనం చెప్పలేము. పురాణానికీ, జానపదకథకు ఒకే ధ్యేయముందని వాదించలేము. అంతేకాదు, ఇలాకూడా అనలేము.

"The beast fables of the panchatantra, in which a more than merely worldly wisdom is embodied, is unquestionably of aristocratic and not of popular origin; most of the stories in it have, as Edgerton says, 'gone down' into India folklove, rather than been derived from it........(JOS. III 1924 : pp 3, 10, 54). The same applies, without question, to the Jatakas; many of which are versions of myths, and could not possibly passibly have been composed by any one not in full command of the metaphysical doctrines involved" (fu. p. 143).

పంచతంత్రం - జాతక కథలు జానపద కథలని ఎవరూ ఈరోజు గుర్తించరు. కాని వాటి వెనుక జానపద కథల నిర్మాణరీతులు ఉన్నాయని మాత్రమే అంటున్నాం. ఆనందకుమార స్వామిగారు మాత్రం దీనికి విరుద్ధంగా పండితులు రాయగా లోకంలోకి ప్రచారానికి వచ్చి రూపాంతరాల్ని పొందినవే ఈ కథలంటున్నారు. స్టిక్‌థాంప్సన్ ప్రపంచం నలుమూలల నుంచి సేకరించిన 'motifs'ని పరిశీలించిన వారికి మన భారతీయులకే కాకుండా ప్రపంచంలో అన్ని జాతులవారికి ఒక పద్ధతిలో పరిణామం జరిగిందని; సాహిత్యవికాసం ఆ పరిణామాన్ని బట్టి ఉంటుందని తెలుస్తోంది. అంతేతప్పా పంచతంత్ర కథలు భిన్నదేశాల్లోకి ప్రచారానికి వెళ్ళేదాకా వారికి కథా వాఙ్మయమేలేదనుకోవటం చాలా అశాస్త్రీయమూ - అసమంజసంకూడా.

ఇలాగే విష్ణుశర్మ పంచతంత్రం రాసేదాకా ఆ కథలులేవని ఏలాచెప్పగలం. పంచతంత్రం చాయ పడని దేశాల్లోకూడా ఈ కథల్లాంటివి కన్పిస్తుంటే, ఏమని చెప్పాలి ? అంచేత శిష్ట సాహిత్యంలో ఎప్పుడూ తరువాతిదే. దానికి మూలరూపం జానపద సాహిత్యం—అని నిరూపించడానికి ముందు శిష్టులు సమాజంలో ఎలా ఏర్పడ్డారో ఒక విహంగావగాహన అవసరం.

మనదేశంలో శిష్ట సంస్కృతి అంటే వైదిక సంస్కృతే. అదికూడా 'బ్రాహ్మణ' సంస్కృతే. ఏ సంస్కృతికి కొన్ని వేల సంవత్సరాలపాటు రాజాశ్రయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దొరికిందో అదే శిష్టంగా చెలామణిలోకి వచ్చింది వేదపూర్వదశలోని ఆర్యులను గురించి మనదేశంలోని శిష్టపండితులు కనీసం ఊహకూడా చేయలేరు. ప్రతిదాన్నీ వేదంలోంచి చూస్తారు దానివెనుక ఉన్నకథను మనకు తెలిపి ఈ శతాబ్దంలో పరిచయంచేసిన మేధావి రాహుల్ సాంకృత్యాయన్.

ప్రవాహణుడు - లోపాల సంభాషణ వినండి :

"కాని తన పొట్టకోసం, తన స్వార్థంకోసం వందలాది తరాలను పాడు చెయ్యడం ! నాశనం చెయ్యడం !"

"వశిష్ఠుడూ, విశ్వామిత్రుడూ పొట్టకోసమే వేదాన్ని రచించారు ఉత్తర పాంచాల (రుహేల్ ఖండం) రాజు దివోదాసు శబరదుర్గాలని కొన్నిటిని జయించ టంతో అతనిమీద కవితలమీద కవితలు అల్లారు. పొట్టకోసం ఏర్పాటు చేసుకోవ డంలో తప్పులేదు అయితే మన* పొట్టకోసమే కాకుండా రాబోయే వెయ్యేళ్ళవరకూ మనకొడుకులు మనవలు సోదరులు బంధువులు అందరిపొట్టలకోసం ఏర్పాటు చేసి నపుడే మనకీర్తి ఎప్పటికీ నిలిచిపోయి ఉంటుంది" (ఒల్గానే గంగా....పు. 120)

బ్రాహ్మణుడిలా తయారు కావటానికి వెనుక కొన్ని లక్షల సంవత్సరాల భారతదేశ చరిత్ర పూడుకుపోయింది. ఆర్యుల ఆగమనంతో ఇండియాలో వచ్చిన గొప్ప విప్లవం ఆహార సేకరణ - పోడుల వ్యవసాయం దశలనుంచి వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థవైపు పరిణమించడం. ఇదే ఆర్యులు సాధించిన తొలి సాంఘిక విప్లవం. వేల సంవత్సరాలుగా పురాతన పనిముట్లను, అంధ విశ్వాసాలను అంటి పెట్టుకొని వున్న అసంఖ్యాక ఆదిమతెగల మధ్యనున్న అడ్డుగోడల్ని కూల్చి వేయడమే ఆర్యులు సాధించిన ఘనవిజయం క్రీస్తుకు పూర్వం 2000 సంవత్స రాలపుడు ఆర్యులు ఇండియాలోకి వచ్చేటప్పుడువారు ప్రధానంగా పశుపాలకులే. సంచార జీవనులే గుర్రం ప్రధాన వాహనం. పశువుల్ని మందలుగా** సాగిస్తూ తమ ఆహారాన్ని తామే తీసుకుపోతూ ఉండేవారు.

---

* ఇక్కడ ఋగ్వేదమంత్రం (6-26-5) ఉదాహరించబడింది.

** ఈ లక్షణమే వందసంవత్సరాల క్రితందాకా బంజారాలలో 'తాండా' జీవనశైలిలో ఉండేదని రాహుల్ సాంకృత్యాయన్ (రోమాబంజారా 1975)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రీ. పూ. 1750 ప్రాంతంనాటికి వారు సింధూలోయ ప్రజల్ని జయించారు. ఇనుముతో పరిచయం ఉండటంవల్ల వారికి సైనిక విజయం సులభమే అయింది. ఆర్యుల సంపర్కంతో చిరకాలంగా దేశంలో జీవిస్తున్న ద్రావిడులు, ముండాజాతి (శబర) వారు ఎంతో మార్పుని పొందారు. ఆర్యులలో ప్రత్యేకించి చెప్పుకోదగిన విషయం వారు తమ సిద్ధాంతాన్ని, జీవనశైలిని 'నిబద్ధ' వ్యూహంతో ప్రచారం చెయ్యటంలో నిష్ణాతులు కావటం. ఈ కారణంగానే వారు ప్రపంచంలో ఎక్కడెక్కడ అడుగుపెట్టారో అక్కడంతా 'ఆర్ష' సంస్కృతిని ప్రచారంలోకి తెచ్చారు.

దీని ఫలితమే అనార్యులుకూడా ఆర్యుల జీవితాన్నే అనుకరించటం. కాని పశువుల మందలకోసమూ, నీటికోసమూ, ఈ క్రొత్త తెగలమధ్య సంఘర్షణలు మొదలయ్యాయి. ఇలా వచ్చిన తెగల్లోకూడా భూమీ, పశువులూ ఉమ్మడి ఆస్తిగానే ఉండేవి. అయితే క్రమంగా వీటిలో వర్గసమాజం ఛాయలు ప్రవేశించాయి. వీళ్ళ ఆధీనంలో దాసులు అంటూ ఉండేవారు. వారిని తెగలోకి చేర్చుకోవటానికివీల్లేదు. వారి ఉత్పత్తి మిగులు తెగకంతా చెందేది (చూ. కంభంపాటి సత్యనారాయణ: పూర్వోదాహృత గ్రంథం: సం. 1 : పు 59)

ఈగణజీవితం నుంచి క్రమంగా వర్గవ్యవస్థతో కూడిన జనపదజీవితం ఏర్పడింది. ఈ విషయాన్ని గురించి డి.డి. కోశాంబి రాసిన వివరాలు ఇలా ఉన్నాయి.

"ఋగ్వేదకాలపు సమాజంలో కనిపించేవి రెండే విభాగాలయితే ఇప్పుడు నాలుగు వర్గాలు సమాజంలో ఏర్పడ్డాయి. రాజులు కావటానికి చిన్న చిన్న నాయకులే కాని వారి ప్రాబల్యం పెరిగింది. యుద్ధంలో విజయాలకోసం బలులివ్వడం బాగా విస్తరించింది. బలిపశుసేకరణ ఒక పన్నులా తయారయింది. దీని అర్థం ఒకటే. భూములలో జనం స్థిర పడ్డారు. క్రొత్తతరహా ఆస్తిహక్కు అమలులోకి వచ్చింది. పశుపాలనలో కన్నా ఉత్పత్తి ఎక్కువయింది. అదనం బాగా మిగులుతుంది. నాలుగు వర్ణాలు ఏర్పడటంతో భారతదేశంలో క్రొత్తతరహా విభజనవచ్చింది"

2)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఉత్పత్తి ప్రాథమికదశలో ఉన్న వర్గాలే వర్గాలు. అట్టే పీడించకుండా ఉత్పత్తిదారుల నుంచి అతని అదనపు ఉత్పత్తి తీసుకునేందుకు వీలుగా మతతాత్త్విక రూపమయిన సామాజిక స్పృహను కలిగించిన పద్ధతి" [చూ. అదే. పు. 60]

క్రమంగా వైశ్యులు ఎప్పుడువ్యాపారం చేపట్టారో అప్పుడు పనిచెయ్యటానికి శూద్రులొక్కరే మిగిలారు. ఈవిధంగా ఒకవర్ణం వారిశ్రమశక్తిని దోపిడి చెయ్యడం భారతదేశానికే ప్రత్యేకమైన దోపిడి రూపం. ఇక్కడ యూరప్‌లోలాగా వుత్పత్తిపై బానిసల అవసరం రాలేదు. ఎందుకంటే దేశాన్ని ఆక్రమించి విస్తరించినదశలో ఆర్యులలో ఉన్నది సమిష్టి ఆస్తి తప్పా వ్యక్తి ఆస్తికాదు కాబట్టి.

క్రమంగా క్రీ.పూ 600 సంవత్సరాలనాటికి ఉత్తర దక్షిణ భారతమంతటా ఆర్య అనార్య మిశ్రితమైన ఒక జనపదసంస్కృతి విస్తరించింది. పాత తెగల పూజారి వర్గంనుంచి కొత్త బ్రాహ్మణకులాలు పరిణతి పొందాయి. వైదికకాలంనాటి బలిపూజాదికాలు నిర్వహించే పూజారితనం నుంచి బయటపడి బ్రాహ్మణుడు అడవుల లోకి చొచ్చుకుపోయి, స్థానికంగా ఉండిన అసంఖ్యాక మూఢాచారాలకు గౌరవం కలిగించటం, శాస్త్రాలు, తెగలరాజకుటుంబాల వంశవృక్షాల పురాణాలుగా రాయటం మొదలుపెట్టాడు. (చూ పు. 61).

ఆర్యులది శ్రేష్ఠ సంస్కృతి కాకపోతే అనార్యులు ఎందుకు అనుకరిస్తారు, అన్నప్రశ్న పుట్టవచ్చుకాని అసలిక్కడ ఉన్న ప్రత్యేకత ఏమిటంటే పాముల్నీ, కోతుల్నీ పూజించటం, నరబలులు, జంతుబలులు ఇవ్వటం - ఇవి అనార్యుల మూఢాచారాలే అయినా ఆర్యులు వాటినీ గ్రహించటం. గ్రహించకపోతే శాంతియుతంగా తెగల్ని కొత్తజీవిత పద్ధతులకి మార్చటం సాధ్యంకాదని వారు గుర్తించారు

అంచేతనే ఇండియాలో రెండురకాల ధోరణులు సహజీవనంచేస్తూ కొనసాగటం కనిపిస్తుంది. 1) వైదిక మతాన్ని, గ్రామవ్యవస్థను ఉపయోగించుకొని రాజులు తెగల ఆర్థిక వ్యవస్థను తొలగించి స్వాతంత్రులయ్యారు. వర్గవ్యవస్థను ప్రోత్సహించారు. 2) తెగల మూఢవిశ్వాసాలకు బ్రాహ్మణుల అధికారముద్ర పడటంతో తామువ్యతిరేకశక్తులమన్న స్ఫురణకూడా రాకుండా అన్నితెగలూ బ్రాహ్మణ సంస్కృతి చట్రంలో ఇరుక్కుపోయారు (పు. 63)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా ఏర్పడిందే ఇండియాలో చిరంతనమని, సనాతనమని మనం – భావించే 'సంప్రదాయం'. కాని ఇండియాలో ఎంత ఏకత్వముందో అంతే భిన్నత్వంకూడా వుంది బ్రాహ్మణ సంస్కృతికి వ్యతిరేకంగా క్రీ. పూ. 6వ శతాబ్దంనుంచే విస్తరించిన జైన బౌద్ధాలు కూడా ఈ వర్ణవ్యవస్థ చట్రాన్ని అధిగమించలేకపోయాయి. ఆర్యులరాకకుపూర్వమే ఇండియాలో అంతటా వ్యాపించిఉన్న ద్రావిడ సంస్కృతి కూడా బ్రాహ్మణ్యంలో మునిగిపోయింది. ఆర్యులు దక్షిణాపథానికి క్రీ.పూ. 6వ శతాబ్దంనుండి గుంపులు గుంపులుగా వచ్చారని ప్రత్నకాలవల్ల తెలుస్తోంది. భీమేశ్వర పురాణంలో చెప్పబడ్డట్టు సప్తర్షులు 'గంగ'ను తెచ్చి గోదావరి'ని చేశారు. అసలు గోదావరి అనేమాట సవరభాషలోనిది. (చూ గిడుగుసీతాపతి : 1945).

ఇలా జరిగింది ఆర్యీకరణం భారతదేశంలో. భాషా విషయకంగా ఇది ఎలా జరిగిందో భాషా విజ్ఞానులు ఎంతో విస్తారంగా చర్చించారు ఒక ఉదాహరణం చర్చిస్తాను.

నల, మలయ, కేతకి, అటవి, కుటి, మొదలయిన పదాలు సంస్కృతంలో ఉన్నాయి. ఇతర ఇండోయూరోపియన్ భాషలలో లేవు. తెలుగు తమిళ కన్నడ మలయాళాలలో ఈ పదాలున్నాయి. అలాబూ, తముల (తాంబూల) మొదలైన పదాలు ముండా భాషలలో ఉన్నాయి. ఈ పదాలు సంస్కృతంలో ఉన్నాయి. ఇవి ఎలా ప్రవేశించాయన్న విషయం చాలాకాలం పండితుల్ని తికమకపెట్టింది. కాల్డ్వెల్ (1856), బరో, ఎమెనో మొదలయిన పండితులు ఇవి అనార్య భాషల నుంచే సంస్కృతంలోకి ప్రవేశించాయి – అని నిరూపించారు.

మరో ఉదాహరణకోసం గోత్రాలను తీసుకొందాం. ఇక్కడ కర్ణాటకదేశం నుంచి ఒక సందర్భం ఉదాహరిస్తాను :

"ప్రాణబలియ నిషేధ, బాలవివాహ, విధవా వివాహ నిషేధ, శ్రాద్ధకర్మ, పితృప్రధాన కుటుంబ వ్యవస్థె ముంతాద అనేక ఆచార విచారగళ వైదిక ధర్మద ప్రభావదింద ద్రావిడసంసకృతిగె బందంతహవు. బహు ముఖ్యవాద ప్రధాన జాతివ్యవస్థెయదు... వైదిక ధర్మకర్ణాటకక్కె బందాగ అనేక కులగళు అల్లిన జాతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మత్తు గోత్ర వ్యవస్థెయన్ను స్వీకరిసిదవు. హిందూపురాణ వ్యక్తి యొబ్బనన్ను తమకులద పూర్వజనెందు స్వీకరి సితమ్మ గోత్రజాతి పద్ధతిగె అళవడిసి కొండరు."

(సంధ్యారెడ్డి : కన్నడ జనపద కథెగళు పు. 82).

అప్పటివరకు తెగలు (Communes)గా బ్రతుకుతూఉండిన 'కురుబ'జాతిలో గోత్రపద్ధతి ఎలా ఏర్పడిందో వారి జానపద కథలనుంచి సంధ్యారెడ్డిగారు సేకరించారు. కురుబలలో అత్తికురుబ, ఆనెకురుబ, అరిషిణకురుబ - ఇవి ముఖ్యమైన పంగడాలు (కుదుర్లు) అత్తి (చెట్టు) ఆనె (జంతువు) అరిషిణ (పసుపు) - ఇవి కుల దేవతారాధనకు సంబంధించిన గోత్రాలు. కాని వారి కథల్లో శివపార్వతుల నుంచి తమకులం వృద్ధిపొందిందని చెప్పటం వుంది (చూ. పు. 83) శివపార్వతులు - ఒక ఋషి- ఈ పద్ధతికల్పనే ఆర్యీకరణం.

సవరలదేవతల పేర్లు ఇలా ఉన్నాయి.

అజడజ్-డయ్యా, అయోజ్-బొన్ని, అర్గత్తా, అసీబా... (72)

ఇందులో కొన్ని రాజులపేర్లున్నాయి.

ఇండూరరాజా, గుర్బాడారాజా, గులుసురాజా, సోడంగారాజా:

భారతంలోని ధర్మరాజున్నాడు. భీముడున్నాడు.

డరమ్మారాజా. భీమా

రామాయణంలోని రాముడూ ఉన్నాడు.

,రమా / రామా. (చూ. సీతాపతి : పు. 32).

బంజారాజాతి ప్రజలమీద భారతదేశంలో 17 రాష్ట్రాలనుంచి విషయ సేకరణ చేసిన తర్వాత వారిలో 53 గోత్రాలున్నాయని తెలిసింది. బంజారాలు తాము రాజపుత్రుల దాయాదులమని విశ్వసిస్తారు వారి గోత్రాలలో రాఠోడ్, పమార్, చేహన్ ఇత్యాదులు రాజ పుత్రులతో సమానంగానూ కనిపిస్తాయి. కాని బంజారాలకు పవిత్రమైన 'గోర్' అన్న గోత్రనామం మాత్రం రాజపుత్రులలో లేదు. తాండాజీవనశైలిలేదు. కాని బంజారాలు మాత్రం రాజపుత్రులమన్న 'శిష్ట' భావనలోనే బ్రతుకుతుంటారు, ఇలా ఉంటుంది జానపదులపైన శిష్ట సంస్కృతి ప్రభావం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడపటి ఉదాహరణం 'తెలుగు'లనుంచే చర్చిస్తాను. తెలుంగు అనే మాట లోని అనుస్వారం మధ్యద్రావిడ భాషలలోని బహువచన ప్రత్యయం - ంగ్ తో సంబంధమున్నది. తెలంగ - తెలంగాణ - తెలగజాతితో ముడిపడిన రూపాలు (చూ. కోయాండ్, కూబిఙ్గ్, కూయింగ మొదలైన రూపాలు) పండితులు 'త్రిలింగ' శబ్దంనుంచి తెలుగు శబ్దాన్ని నిష్పన్నం చేయాలని ప్రయత్నించారు. కాని చరిత్రక నిరూపణలు ఏం నిరూపించాయంటే 'తెలుగు'లో కాలవశంలో 'ఆంధ్రు'లయ్యారు. తెలుగుభాష ఆంధ్రమయింది. పాలక సంస్కృతి పాలితుల్ని అలా ప్రభావితం చేస్తుంది. గోండీల జానపద సాహిత్యాన్ని పరిశీలించినవారు ప్రాక్ చారిత్రకదశల్లో తెలుగు - గోండీల మధ్య గోత్ర సంబంధం ఉండేదని నిరూపించారు *

అందుచేత నాగరిక భాషలుగా వృద్ధిపొందిన భారతీయ భాషలన్నిటిలోనూ శిష్టసాహిత్యాలుపుట్టాయి దీనికి స్థూలంగా రామాయణ-భారత సాహిత్యం అని పేరు పెట్టవచ్చు వాల్మీకి వ్యాసమహర్షులు సృష్టించిన ఈ 'అపూర్వ' సాహిత్యంలో భారతదేశం నలుమూలలా ఉన్న అనేక సంస్కృతులు కలిసిపోయాయి. వేదపురాణ ఇతిహాసాలన్నీ రామాయణ భారతాల్లో సంగమించాయి. ఆవేదపురాణ ఇతిహాసాలలో జైన బౌద్ధ తంత్రాలు, చార్వాకాది మతాలు, షడ్ దర్శనాలు, శాస్త్రాలు, కళలు, అన్నీ సాగరసంగమం పొందాయి.

అందుకే తెలుగుభాషలో శిష్టసాహిత్యం 'భారత' అనువాదంగా మొదలయింది నన్నయ చేసిన 'నాగమశాసనం' ఎంతమేరకు ప్రసరించిందో అంతవరకు పుట్టినదే శిష్ట సాహిత్యం.

'శిష్ట'శబ్దం మహాభాష్యకారుని వ్యాఖ్యానం పొందింది ఎవరి భాషాప్రయోగం వ్యాకరణ నియమాలను సృష్టిస్తోందో ఆవైదిక బ్రాహ్మణుడు శిష్టుడు రేపటికోసం తనకిది ఉంచుకోవాలి అన్న తపనలేని ఋషితుల్యుడు శిష్టుడు - అనిపతంజలి ఆ

* కాలికంకలి - ఋషిశరద్ దంతాల్ని శుభ్రపరచుకొని పారవేసిన ఆకుని తిని 12 కళ్ళాలగోండు దేవతల్ని, 33 కళ్ళాల తెలుగు దేవతల్ని, 32 కళ్ళాల మరాటా దేవతకన్నది. గోండుల మూలపురుషుడు పెగంతిలింగాల్—
(చూ. వాయని కృష్ణకుమారి & చిల్లరిగె శ్రీనివాసరావు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిష్టుడు కాలక్రమంలో 'మంత్రి'గా మారి; ఆస్థానకవిగా అవతారమెత్తి; బ్రాహ్మణ; నానారాజ సందర్శనంచేసి కడకు రామాయణ కల్పవృక్షచ్ఛాయలో విశ్రమించాడు. ఆశిష్టునిది శిష్టసాహిత్యం

కాని శిష్టులు నిక్కచ్చిగా ఒక వర్గంలా బ్రదకలేదు. కొందరు అర్ధ శిష్టులు. కొందరు శిష్టనామావశిష్టులు. అలాగే అందరూ జానపదుల్లా బ్రదకలేదు. కొందరు శిష్ట-జానపదులు, మరికొందరు గిరిజన జానపదులు. ఉదాహరణకు బౌద్ధులు అర్ధ శిష్టులు. వీరశైవులు శిష్టజానపదులు. వీళ్ళు కవులుగా మారినపుడు మరొక వర్గీకరణం అవసరమవుతున్నది. బౌద్ధులు కవితా జానపదులు. వీరశైవులు వస్తువు దృష్ట్యా జానపదులు. రూపం దృష్ట్యా శిష్టులు. వైష్ణవ కవులు రూపంలో జానపదులు. వస్తువులో శిష్టులు.

గురజాడ అప్పారావుగారు 'కన్యాశుల్కం' (1897) నాటకం రాసేదాకా శిష్ట-జానపద ధోరణులు కలిసే వున్నాయి. కాని 'శిష్ట' సాహిత్యందే పెద్దపీట. భావకవులు భావనలో జానపదంవైపు మొగ్గుచూపినా వారూ శిష్టులులే. వర్గదృష్టితో కవిత్వం రాయడానికి మొదలు పెట్టిన అభ్యుదయకవులూ శిష్టులే అయినా జానపదం వస్తు-రూపాల్లో ప్రవేశించింది. విప్లవకవుల్లో వస్తువు - రూపం - క్రియాశీలత ఈ మూడూకలిసి ప్రజాకళారూపాలు ప్రజలకోసమే వినియోగించటం కనిపిస్తుంది ఈనాడు శిష్టులెవరూలేరు. ఉన్నది ప్రజలు, వారి సాహిత్యం ప్రజాసాహిత్యం. ఇంతకుముందున్నదంతా శిష్ట సాహిత్యంలో కనిపించే జానపదీయత. ఇదే ఈ గ్రంథానికి విషయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం 1

జానపదీయత

'Folk' అనేపదాన్ని నిర్వచించటంలో జానపద విజ్ఞానులలో ఏక వాక్యత లేకపోయినా 'సామూహికత' (Social property) అనే అంశాన్ని అందరూ అంగీకరించినట్టుగా కనిపిస్తుంది. ఇక్కడ సామూహికత అన్నది వ్యావహారికార్థాన్ని కల్గింది. అంటే ఏమిటో వివరించాల్సిన అవసరం ఉంది. మనం మాట్లాడే భాష సామాజికమైంది. సామూహికసృష్టి ఈ మాటను ఇలామాట్లాడాలన్న నియమం పండితులెవరో కొంతమంది చేసింది కాదు. అలాగే ఈ ఆచారం ఇలా ఉండాలని ఏ ఒకవ్యక్తో నిర్దేశిస్తే వచ్చిందికాదు. అలాగే మార్పుకూడా. ఒకడుపట్టు బట్టినంత మాత్రాన భాషాపరిణామం ఆగనట్టే ఆచార పరిణామమూ ఆగదు. ఈ మార్పుల్ని యథాతథంగా కొనసాగిస్తూ పోయేది మనిషిలోని జానపదీయత. ఇది మనిషి సమూహంగా బ్రతకటంలో సహజంగా వచ్చిన మనస్తత్వ పరిణామం. పశువులకన్నా మనిషి ఈ విషయంలోనే వేరుపడ్డాడు.

మేధో వికాసంతోపాటు మనిషిలో పెరిగిన మరోధర్మం స్ఫురణ (Intuition). దీన్ని ప్రతిఫలనబుద్ధి (reflective mind) అనిపిలుద్దాం. దీన్నే 'Sixth Sense' అని కొందరు నిర్వచించారుకూడా.

తనచుట్టూ జరుగుతున్న పరిణామాలను తనలో భావచిత్రాలుగా రూపొందించుకోవటం, నిన్నటి సంఘటనలకు కథనరూపం ఇవ్వటం ఈ ప్రతిఫలన బుద్ధిద్వారానే సాధ్యమయింది రెండు సంఘటనలనడుమ ఉన్న యాదృచ్ఛికత (accident)కు ఒక రూపకల్పన చేసుకుంటే తప్పా మనిషిలోని సంక్షోభం శాంతించలేదు. దివ్య (divine) భావన ఈ సంక్షోభశాంతిని కూర్చటంలో అద్భుతంగా పనిచేసింది. అందుకే ప్రపంచంనలుమూలలా ఆదిమ తెగల జీవితాలన్నీ కర్మకాండతో; దివ్య భావనతో - ఈరెండూ ఆట మాట పాటలతో ముడిపడే కనిపిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరిగా ఇక్కడే శిష్టుడి 'వ్యాఖ్యానం' మంత్రంలా పనిచేసింది. వ్యాసు డయినా వాల్మీకి అయినా చేసిన మహత్తర కార్యంలో భాష్యం చెప్పటమే, ఆదిమ మానవుడిలో అంతరంగా ఉన్న దివ్యభావనకు భారతీయ ఋషులు మహాకల్పవృక్ష కల్పన చేశారు. చతుర్విధపురుషార్థాలకు, చతుర్వర్ణాలకు, త్రిగుణాలకు, త్రిలోకా లకు, భక్తి కర్మ జ్ఞాన మోక్షాలకు, హింసాహింసలకు, జ్ఞానాజ్ఞానాలకు, స్త్రీ పుం నపుంసక తత్త్వాలకు, నిమేష, ముహూర్త, దిన, వార, పక్ష, మాస, సంవత్సర అయన, కల్ప, యుగ, మహాయుగాలకు, ఘనభోంతరాలకు, దశదిక్కులకు జన్మ న్మలకు 'మనిషి' ఆలోచించడానికి కూడా వీలులేని మహత్తర పురాణ కల్పన ఒక్క ఇండియాలోనే జరిగింది వ్యాసుడు ఒక వ్యక్తికాడు ఒక సంస్థ వైయాసిక మతప్రవక్త. వాల్మీకికూడా ఆవ్యాస పరంపరలో ఒకడే అష్టాదశ పురాణాలలో అల్లిబిల్లిగా అల్లుకుపోయిన కథల్లో సూత్రసదృశంగా కనిపించే ఋషి 'ప్రతిభ' పేరు వ్యాసుడు ఇలా జరిగినా ప్రపంచంలో అన్ని దేశాలలోలాగానే మన దేశంలో కూడా పరిణామం ఆగలేదు. భిన్నమతాలు విజృంభించి వ్యాస నిరూపితాతార్థానికి వ్యాఖ్యానాలు చెప్పాయి. వేద-ఉపనిషత్తుల ప్రామాణాన్ని నిరసించిన ఏమతమూ ఈ దేశంలో నిలదొక్కుకోకుండా రాజాశ్రయం పొందిన శిష్టలు ప్రతి యుగంలోనూ తమవంతుకర్తవ్యాన్ని నిర్వహిస్తూవచ్చారు దాన్నే 'జగద్ధితం' అని గట్టిగా విశ్వసించారు.* వ్యాసుడిలాగా 'లోకహితనిష్ఠంబుని' (తిక్కన 4-1-3). 'ఆంధ్రావలి' కోసం రాశారు. తెలుగులో ఎలా జరిగిందో భారతదేశంలో అన్ని భాషలలోనూ ఇలాగే జరక్కపోవటం గుర్తించాలి. తమిళంలో శిష్ట సాహిత్యం పుట్టింది కాని జైనమత నేపథ్యంలో మొదలయి కన్నడంలోనూ జైనమే. మలయా ళంలో 12వ శతాబ్ది తరువాత సాహిత్యం కనిపిస్తోంది ఔత్తరాహభాషలు తరువాతివే. మొత్తం మీద ఉత్తరదేశం కాని, దక్షిణంలో తమిళ మలయాళ కన్నడాలలోను శిష్ట సాహిత్యమున్నా ఆస్థాన సాహిత్యం తక్కువ. బ్రాహ్మణ కవులసంఖ్య మరీ తక్కువ. ఒక్క తెలుగులోనే ఈ 'శిష్ట' కవిత్వ సంపద సంప్రదాయమైంది. జానపద కళారూపాలమీద కూడా శిష్ట ప్రభావం నఖశిఖ పర్యంతమూ పడింది. కాని

---

* 'మహాభారత సంహితారచన బంధురుడయ్యె జనద్ధితంబుగన్'

(నన్నయ్య 1-1-28)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మ ద్రవ్యం మాత్రమే భిన్నంగా వున్నది. శిష్ట కవిత్వం 'జానపదీయత'ను ఎంతగానో రికార్డు చేసింది; కొన్నిచోట్ల అనుకరించింది- కాని తన్మయం కాలేదు. 'గ్రామ్యంగా' తగు దూరంలోనే వుంచింది తన 'ఔచిత్యాన్ని' పరిరక్షించుకొంటూ వచ్చింది

ఇలాకావటం వల్ల ఒక తెలుగులోనే గ్రాంధిక-వ్యావహారిక భాషావివాదం పుట్టింది. కొన్ని శతాబ్దులుగా చదువుకి నోచుకొని మధ్యతరగతి బ్రాహ్మణేతర వర్గం విద్యావంతులై సాహిత్య స్రష్టలై వెంటనే పల్లెపట్టులవైపు తమ దృష్టిని ప్రసారింప జేశారు. కట్టమంచి రామలింగారెడ్డిగారి 'ముసలమ్మ మరణం' దీనికి పతాకగా గ్రహించవచ్చు; ముసలమ్మ కథ ఒక గ్రామీణ ఐతిహ్యం. అనంతపురం దగ్గర బుక్కరాయ సముద్రం చెరువు మరవను ఆపటానికి అందులోకి దూకిన ఒక గర్భిణి కథ. ఇలాంటి కథలు కొన్ని వందలు దొరికాయి. దీన్ని బట్టి ఇది సామూహిక జానపద చిత్తవృత్తిలోంచి పుట్టిన ఒక కథాంశం అని గుర్తించగలుగుతున్నాం. ఇలాంటి ఐతిహ్యాలను పూర్వయుగాలలోను కవులు రికార్డు చేశారు. ఎవరో శ్రీనాథుడి వంటి ఒకరిద్దరు పలనాటి కథలను 'భారతంగా' పునఃసృష్టి కూడా చేశారు. ఏ అన్నమయ్యో పల్లీయులు పాడుకునే బాణీలలో, రాగాలలో వేంకటేశ్వరుని మీద పదాలూ అల్లాడు. కాని శృంగార పదాలకు మాత్రమే 'గ్రామ్యోక్తి' సరసంగా పనికివస్తుందని అన్నమయ్య వాడిన వాడే తప్పా వేంకటేశ్వరుని కాటమరాజుగా ఊహించుకుని కాదు.

అంచేత 'జానపదీయత' ఎన్ని అంశాలలో శిష్టసాహిత్యంలో ప్రవేశించిందో చూడటానికి ముందు 'folk' అనే మాటకు ఆలన్ డండస్ ఇచ్చిన నిర్వచనాన్ని పరిశీలించటం అవసరం.

"The term 'folk' can refer to any group of people what so ever, who share at least one common factor ... It does not really matter what that linking or isolating factor is, it could be a

3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

common occupation, a common language, a common religion - but what is important is, that a group formed for whatever reason, will have some traditions which it calls its own ..... A member of the group may not know all the other members of the group, but he probably will know the common cone of traditions, belonging to it, traditions which help the group to have a sense of identity .. The members of a country, a State or region, a city or village, a household or family are all members of groups, and thus there is national, regional, village and family folk love"

[The study of Folklove, 1965 : 2]

'జానపదం' అనే పరిభాష 'folk' కి అనువాదంగా వ్యాప్తిని పొందింది కాబట్టి వాడుకొంటున్నా ఈమాటలోని అవ్యాప్తి లక్షణాన్ని తొలుతగుర్తుంచుకోవాలి. అంచేతనే మనపండితుల దృష్టిలో ఇంకా పల్లెపట్టుల్ని అతిశయించిన దృష్టి 'folk' విషయంగా కలగడంలేదు. పాశ్చాత్య దేశాలలోకూడా జానపదమంటే ప్రాచీన సంస్కృతీ అవశేషాలని, వ్యవసాయిక సంస్కృతి అని, పల్లెల్లో నివసించటమని, అవిద్యావంతులని, నిరక్షరాస్యులని, వెనుకబడ్డవారని - క్రమంలో అలోచించడం మొదలుపెట్టారు. ఇవన్నీ పాతబడ్డ అభిప్రాయాలు డండస్ నిర్వచనాన్ని తెలుగులో వివరిస్తాను.

ఏవర్గం ప్రజలైనా కావచ్చు. వారికి సమానభాష, వృత్తి, మతం, తమదైన సంస్కృతి, ఆచారవ్యవహారాలు, సంప్రదాయం ఉంటే వారంతా ఒక 'folk' అవుతారు.* ఒకవ్యక్తి తనసమాజం లోని ప్రతి ఇతర వ్యక్తికి తెలియకపోవచ్చు గాక! కాని తరతరాలనుంచీ సాగుతూవచ్చిన ఒక తెగ తాలూకు ఆచారవ్యవహారాలు ఆతెగలోనివ్యక్తికి తెలిసివుంటాయి. ఈ ఆచార పరిజ్ఞానమే ఆజాతికి చెందిన మనుష్యుల గుర్తింపుకి ప్రమాణం. అంచేత ఒక దేశానికి ఒక ప్రాంతానికి, నగరానికి. పల్లెకు, వంశానికీ, సంసారానికీ చెందిన ఆయా 'folklove' ఉంటాయన్నమాట'

---

* లోక, జన శబ్దాలకు ఈ అర్థం అన్వయించుకోవాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ దృష్టితో చూసినప్పుడు ఇండియాలో ఆధునికత (modernism) ఉద్యమంగా వచ్చిందేతప్ప జీవన శైలిలో ఇంకా భాగం కాలేదనే అంగీకరించాలి. ఇప్పటికీ దేశం మొత్తంమీద నిరక్షరాస్యత (illiteracy) 70 శాతం పైచిలుకుగానే వుంది ఎంత ఇంగ్లీషు చదివినా గురజాడ అప్పారావు 'గంధాక్షతలు' మానలేదు. గిడుగు రామమూర్తి 'సంధ్య' వార్చటం వదలలేదు. వర్షంకోసం యజ్ఞాలు చేస్తూనే వున్నారు. పదవులకోసం జ్యోతిష్కులను సంప్రదించనిదే ఒక అడుగు కూడా ముందుకు వేయడంలేదు. ఏనాడో అంతరించిపోవాల్సిన కులాల తగాదాలు ఇంకా తీవ్రతరం అవుతూనే వున్నాయి. ఈ 'ఆచారకాండ' ఉన్నంతమేరకు జానపద సంస్కృతి ఊడలు దిగుతూనే వుంటుంది. విజ్ఞాన సదస్సుల్లో కూడా ప్రారంభోత్సవాలకు 'దీపాలు' వెలిగిస్తూనే ఉన్నారు ప్రార్థన లేని ప్రారంభం ఇంకా మేధావులకే పంటబట్టడంలేదు. పెద్ద పెద్ద భవనాలముందు దిష్టిబొమ్మలు ప్రత్యక్షమవుతూనే ఉన్నాయి. కొబ్బరికాయలు పగులుతూనే ఉన్నాయి. భూమిపూజచేయనిదే ఇళ్ళుకట్టడంలేదు. పెళ్ళిళ్ళలో తీసుకొంటున్న లాంఛనాల మొదలు ఉంచుకొంటున్న తాళిబొట్టులదాకా ప్రతి శిష్టుడిలోనూ తరతరాల వారసత్వం ఒకటి దోబూచూలాడుతూ కనిపిస్తూనే వుంది.

ఇలాగే ఒకో ప్రాంతానికి ఒకో 'folk love' వుంది. భారతదేశం మొత్తంమీద వ్యాపించిన ఒక తెగ నాధారంగా జాతీయమైన folk love' ఎలావుంటుందో ఒక ఉదాహరణం ద్వారా చర్చిస్తాను. బంజారాలు ఇండియాలో 17 రాష్ట్రాలలో వ్యాపించి ఉన్నారు. వీరి తెగనామం 'గోర్' అని. ఒకో ప్రాంతంలో ఒకో పేరుతో పిలుస్తారు. ముఖ్యంగా నాలుగు పేర్లు కనిపించాయి. (1) లబాంకీ- పంజాబ్ ఛండీగర్ ప్రాంతాలలో. (2) బంజారా-ఉత్తరదేశం అంతటా. దక్షిణంలో హైదరాబాదు - తెలంగాణా ప్రాంతాలలో (3) లంబాడీ - ఆంధ్రకోస్తా జిల్లాలలో- గుంటూరు, కృష్ణ, ఒంగోలు ప్రాంతాలలో (4) సుగాలీ - రాయలసీమ, తమిళనాడు కర్ణాటక, కేరళలలో.

వీరందరికీ సంబంధించిన సమానమైన ఐతిహ్యం రాజపుత్రులతో వారి బాంధవ్యంగురించి. కాని ఆయా ప్రాంతాలకు మాత్రమే పరిమితమయిన ఐతిహ్యాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని ఉన్నాయి. (1) సేవల్ భాయాకథ - ఇది మరాఠా ఆంధ్ర తమిళ కర్నాటక రాష్ట్రాల్లో మాత్రమే వినిపిస్తుంది. అలాగే పోహరాదేవి పూజకూడా. (2) లక్ షాహీ బంజారాకథ - పంజాబ్, ఢిల్లీ ప్రదేశ్‌లలో మాత్రమే కనిపిస్తుంది. (3) గణ్‌గోరీ - పూజకు సంబంధించినకథ గుజరాత్‌లోనే కనిపిస్తుంది. ఇవి ప్రాంతీయమైన ఐతిహ్యాలు. ఈ ఐతిహ్యాలకు సంబంధించిన నిరూపణలు వారి జీవిత విధానంలో ప్రతిఫలించి కనిపిస్తాయి

కాని బంజారాలు ఎక్కడఉన్నా వారి ఆచారకాండలో మిగిలిపోయిన అంశాలు కొన్నిఉన్నాయి ఒకటి గరుపూజ (గురుపూజ) మరొకటి వివాహమంత్రం. ఇవిరెండూ పంజాబీ భాషాసంస్కృతులతో వారికి ఉన్న గోత్రసంబంధాన్ని నిరూపిస్తుంది.* ఇటీవల రొమానీ జిప్సీల మీద వాణియా డిగిలా కొకనోవ్‌స్కీ మొదలైనవారు చేసిన పరిశోధనల్నిబట్టి రోమా-బంజారాలది ఒకే రక్తమని, ఒకే సాంస్కృతిక వ్యవస్థ అని తెలుస్తోంది. సింధూప్రాంతం (సింతి-అని రోమాబంజారాల్లో ఒకతెగ) వారి జన్మభూమి కావచ్చునని తెలుస్తోంది.

[See. Kochanovsky 'The History of Roma Banjara. 1980]

ఇలా ప్రాచీన దశలకి సాంస్కృతిక వ్యవస్థల్ని పునర్నిర్మాణం చేసినపుడే జాతీయమైన 'folk love' స్వరూప స్వభావాలు తెలుస్తాయి.

ఒకోనగరానికి, పల్లెకు కూడా విలక్షణమైన ఐతిహ్యాలుంటాయి. పారిస్ నగరానికి పేరు వచ్చింది 'ఇలియడ్'లోని ఒక పాత్రనాధారంగా. మానస సరోవరం ఒక పుణ్యప్రదేశం. తిరుపతి విష్ణువును సూచిస్తుంది. సింగనమల ఋష్యశృంగుని తపోభూమి. లంక రావణుని నివాసం అయోధ్య (సాకేతం) శ్రీరాముడి జన్మస్థలం ఇవన్నీ ఐతిహ్యాలే.

* "కోశీ ఆవ కోశీజావ - కోశీ మాయీజోగ్‌సమావ
ధోశోఘోదో హౌస్‌లో - పాతలియా అస్వార్
ముంగే ఆవడా మోగ్‌రా - తల్లీ ఆవడాబాణ్
గురూబాబా సదాజాణ్" - (చూ. శ్రీరామశర్మ 'బంజారాసమాజ్' పు. 320)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి సంసారానికీ ఒకో ఐతిహ్యం ఉంది అగ్రవర్ణాలతో ఉన్న గోత్ర సూత్రాలను వారి కులదేవత ప్రతీకలతో పోల్చిచూస్తే చాలా వింతలు తెలుస్తాయి.

ఒక కుటుంబంవారిది ఋక్‌శాఖ - అశ్వలాయన సూత్రం - కామకాయనస విశ్వామిత్రసగోత్రం ఇంటిపేరు హెబ్బణి. వంశం బూరవల్లి - ఇంటిచెట్టు జిల్లేడు. ఇక్కడ ఎన్నిరకాల 'folk love'లు కలిసి ఉన్నాయో చూడడానికి ఇతర సంబంధిగోత్రరూపాలతో పోల్చి పునర్నిర్మాణంచేస్తేనే ఈ గోత్రచరిత్ర తెలుస్తుంది. అపుడు 'జిల్లేడు'తో ఆయింటికి ఏదశలో సంబంధం ఏర్పడిందో గుర్తించగలుగుతాం.

అలాగే ప్రతి యింటికీ అనుచానంగా చెప్పుకొంటూ వచ్చే కథలు ఉంటాయి. పింగళివారి 'పేకి' కథలాగా. నేను సేకరించిన కథలు రెండు చెబుతాను. ఆ ఇంటివారు వీటిని 'చరిత్ర' అన్నా నాకు ఇతరకథలతో పోల్చిచూస్తే జానపదీయమైన 'motifs' తప్ప అందులో మరేమీ కనిపించలేదు.

1) హనుమంతుడి విగ్రహం కథ: పూజ దారుతత్వాల ముందు ఒక శాస్త్రిగారు హనుమంతుడి పూజలో నిమగ్నమై ఉన్నారు. ఆయనభార్య మడితో వండుతోంది. వారి అబ్బాయి ఈదులాడుతూ పాలేటిలో పడిపోయాడు. ఈవార్తను ఎవరో ఆమెకు వచ్చి చెప్పారు. ఆమె భర్తను కదిలించింది. ఎంతసేపటికీ కళ్ళు తెరవలేదు కడకి ఆమె ఏడుపు మొదలుపెట్టింది. 'మీపూజ పాడుగానూ! లేవండి' అని కూడా తిట్టింది. ఆయన అన్నాడు "స్వామి వెళ్ళాడు! తీసుకు వస్తాడు!" అని. నిజంగానూ ఎవరో బెస్తలు ఆ అబ్బాయిని రెండుమూడుమైళ్ళ దూరంలో రక్షించారు. బాబు ఇంటికి వచ్చాడు

ఈ కథలో 'దివ్యశక్తి' ప్రధానాంశం. అది చేయలేని పనిలేదు. మరణించిన వాడిని కూడా బ్రతికిస్తుంది.

2) మరోకథ - ఆ వంశం పూర్వీకులు ఒకరు వైదిక కర్మనిష్ఠుడు. ఒకరోజు చెరువుగట్టున గురుశంక తీర్చుకొంటున్నపుడు పుల్లతో నేలమీద గోకాడు ఒక విగ్రహంతల కనిపించింది తరువాత ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంచేయించారు. వెంకటరమణుడి విగ్రహం. ఇంటిలో స్మార్త సంప్రదాయంతో పూజించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వామి కలలో కనిపించి 'శాస్త్రిగారూ' నన్ను ఆ గుట్టమీదపెట్టి పూజించండి. రేపు ఉదయం ఒక వైష్ణవాచార్యులు మీ దగ్గరికి వస్తారు. వారికి అప్పగించండి.' అని చెప్పారట. అలాగే చేశారు.

ఈకథలో కూడా 'గురుశంక' సందర్భకల్పన కేవలం 'జనశృతి' స్వరూపాన్ని నిర్ధరిస్తుంది. అదేపల్లెలో మరోకథ వినిపించింది. ఒక గొల్లవాడికి ఈ విగ్రహం దొరికిందని. వీటిలో ఏది చరిత్ర! ఆ ప్రాంతంలో దాదాపు 23 చోట్ల ఇలా విగ్రహాలు బయటపడ్డాయి. ఆలయాలు నిర్మించారు. మహమ్మదీయుల తాకిడికి 16 18 శతాబ్దుల్లో భూమిపొరల్లో దాచిపెట్టబడ్డ విగ్రహాలివి ఇది చరిత్ర జనులు చెప్పుకొనేవి ఐతిహ్యాలు. తిరుపతి వేంకటేశ్వరుడు కలియుగాదిలో స్వయంభూవై వెలిశాడని ఐతిహ్యం. అని చెప్పే పురాణాలూ ఉన్నాయి. కాని చరిత్ర ఆధారాల్నిబట్టి 8వ శతాబ్దంలో తొలిసారిగా అక్కడ శాసనం దొరికింది. కాని శిష్టులు ఆ పురాణాలకు ఇచ్చే విలువను చరిత్రకు ఇవ్వరు.

ఈ నేపథ్యంతో పరిశీలించినపుడు పురాణాలలో అంతటా ఐతిహ్యాలే కనిపిస్తాయి. రాయవాచకంలో (15 0) రికార్డు చేయబడిన విద్యారణ్యుల కథ లు ఐతిహ్యాలు మాత్రమే. అలాగే అప్పకవి (1658) నన్నయగారి 'ఆంధ్రశబ్దచింతామణి' తనకు దొరికినందుకు చెప్పినకథ ఐతిహ్యమే.

అందుకే 'ఇతిహాస శబ్దం 'చరిత్ర'కు పర్యాయంగా మనదేశంలో ప్రసిద్ధి పొందింది. పాశ్చాత్యులు వచ్చి చరిత్ర పునర్నిర్మాణ పద్ధతుల్ని మనకు పరిచయం చేసేదాకా మనకి 'ఐతిహ్యాలే' ఉన్నాయి చరిత్రను ఇప్పుడిప్పుడే రాసుకొంటున్నాం. గురజాడ శ్రీరామమూర్తిగారి కవి జీవితములు (1876), కందుకూరి వీరేశలింగం (1 80) గారి కవిజీవితములు (ఆంధ్రకవుల చరిత్ర) చాగంటి శేషయ్యగారి 'ఆంధ్రకవితరంగిణి' (1933) మొదలు నిన్నమొన్నటి ఆరుద్ర 'సమగ్రాంధ్ర సాహిత్యం' దాకా మనకు సాహిత్య చరిత్ర కథలమయంగానే వచ్చింది. అందుకే వీటన్నిటి వెనుకా మనకు విశ్వజనీనమైన జానపదాంశాలు కొన్ని, జాతీయమైనవి కొన్ని, ప్రాంతీయమైనవి కొన్ని కనిపిస్తుంటాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమహాభారతంలో మూలంలోనే దేవరన్యాయ ప్రసక్తివుంది.* అంబిక అంబాలికలకు సంతానం కలుగకముందే భర్తలు పోయారు. సత్యవతి భీష్ముడినే వారికి భర్తగా కురువంశాన్ని నిలపమని కోరింది దాశరాజుకు ఆయన ఇచ్చిన మాట ప్రకారం ఆయన బ్రహ్మచారిగానే ఉండిపోయాడు. అపుడు వ్యాసుని పిలిపించి వారికి సంతానం కల్గించమని సత్యవతి ఆదేశించింది. ఆయనకూడా ఒకరకంగా పెద్దకొడుకేకాబట్టి. ఆయన దృగ్వీక్ష**తో వారికి సంతానమిచ్చాడు ఇదే దేవరన్యాయం.

"అని సత్యవతి కృష్ణద్వైపాయను నియోగించి ఋతుమతియు శుచిస్నాతయునై యున్న యంబిక కడసంజని క్షేత్రజుండైనవాడు సుపుత్రుండు కావున ధర్మ్యంబైన విధానంబున నీవు రాజ్యధురంధరుండయిన కొడుకుం బడసి భరతవంశంబు నిలుపుమెల్ల ధర్మంబుల కంటెం గులంబు నిలుపుటయ మిక్కిలి ధర్మంబు నేటిరాత్రి నీకడకు దేవరుండు వచ్చుం దదాగమనంబుఁ బ్రతీక్షించి యుండునది యని కోడలి నాడంబలిని యనేక సహస్రమహీసురులను దేవతలను ఋషులను నిష్టభోజనంబులం దనిపి యున్న నా రాత్రియందు

తివిరి సుతజన్మ మెట్టిం
దవునొకో దేవరుడు నాకుననుచును నవప
ల్లవ కోమలాంగి యంబిక
ధవళేక్షణ విమల శయన తలమున నున్నన్"

[1-4-25 2-53]

ఇక్కడ ఒక అతి ప్రాచీనమైన గిరిజన తెగల సంస్కృతీ అవశేషం చోటు చేసుకున్నది బంజారాలమీద పరిశోధించినవారు ఒకవిషయం గుర్తించారు. బంజారా భాషలో మరదిని 'దేవర్' అంటారు. ఇతర ఔత్తరాహ భాషల్లోనూ ఈపదంవుంది.

---

* తతఃసత్యవతీ కాలే వధూం స్నాతాంబుతేతదా
సంవేశయంతీ శయనే శనైర్వచన మబ్రవీత్ [ఆది 105-182]

** ఋషులు దృగ్వీక్షతో సంతతి ప్రసాదిస్తారని శిష్టులు అభిప్రాయం ఈ రోజున దూర్‌దర్శన్ 'భారతం'లో వ్యాసుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న చనిపోతే మరదివదినెను మనువాడుతాడు. 'దేవర్ భోజాయ్' సంప్ర దాయమని దీన్ని పిలుస్తారు, అలా పుట్టిన పిల్లలు 'జాంగద్' (సంకరజాతి) కారు వారికి ఆస్తిహక్కు వుంటుంది. కాని ఆస్త్రీ ఇతర సుమంగళులలాగా అలంకరించు కోదు. ముఖ్యంగా చెవికమ్మలు (ఛోటియా) తీసివేస్తుంది. సంతతికోసం, ఆస్త్రీ రక్షణకోసం, జాతి పవిత్రతను కాపాడటంకోసం ఈ 'న్యాయం' కులనీతిగాపుట్టింది. వెన్నెలకంటి రాఘవయ్యగారు 'Tribal Justice' (1977) అనే తమగ్రంథంలో ఈ ఆచారం ఆదిమతెగల్లో సర్వత్రాకనిపిస్తున్నట్టురాశారు. కాని గ్రామీణ సంస్కృ తిలో మాత్రం ఇది పోయింది వదినె తల్లితో సమానం అన్న తండ్రితో సమానం- ఇది గ్రామాల్లో ఈనాటి నీతి.

రామాయణంలోనే ఈ సంస్కృతులు రెండూ రికార్డు అయినాయి. సీత లక్షణునితో ఇలా అంటుంది.

త్వద్విధేషు నృశంశేషు నిత్యం ప్రచ్ఛన్న చారిషు
సుదుష్టస్త్వంవనే రామ మేక మేకోఽనుగచ్ఛసి
మమహేతోః ప్రతిచ్ఛన్నః ప్రయుక్తో భరతేన వా
తన్నసిధ్యతి సౌమిత్రే తవవా భరతస్యవా
కథ మందీవర శ్యామం పద్మపత్త్ర నిభేక్షణమ్
ఉపసంశ్రిత్య భర్తారమ్ కామమేయం పృథగ్జనమ్
సమక్షం తవ సౌమిత్రే ప్రాణాంస్త్యక్ష్యే నసంశయః

[అరణ్య 45-23-25]

ఇక్కడ 'ఉపసంశ్రిత్య' అనేమాట దేవర న్యాయాన్ని సూచించేదే. అందుకే తరు వాత రాముడితో లక్ష్మణుడు ఇంకా స్పష్టంగా చెబుతాడు. సీత తనతో ఈవిధంగా దుర్భాషలాడిందంటాడు.

భావోమయి తవాత్యర్థం పాపఏవ నివేశితః
వినష్టే భ్రాతరి ప్రాప్తుం నచత్వం మామవాప్స్యసి.

[అరణ్య 59-17]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'నువ్వుమాత్రం నన్ను పొందలేవు' అని స్పష్టంగా చెప్పింది సీత. దీన్ని బట్టి దేవరన్యాయం ఆనాటి సమాజంలో వున్నదే అని తెలుస్తోంది.

తరువాత కిష్కింధ ప్రవేశించారు. హనుమదాదులు సీత క్రిందికి విడిచిన నగలు చూపారు. ఒక్క కాలి నూపురాలు తప్ప మరేమీ సీతమ్మనగలు తనకు తెలియవంటాడు లక్ష్మణుడు. ఎందుకంటే రోజూ ఉదయాన్నే ఆతల్లికి నమస్కారం చేసేవాడట.

'నాహం జానామి కేయూరే నాహం జానామి కుండలే
నూపురే త్వభి జానామి నిత్యం పాదాభివందనాత్'
[కిష్కింధ - 7-22]

అందుకే లక్ష్మణస్వామి ప్రభుభక్తికి, అన్నవదినెలమీద ప్రేమాభిమానాలకు వాత్సల్యానికి ప్రతీకగా తెలుగువారి గుండెల్లో నిలిచిపోయాడు ఇలా నిలిచి పోవడాన్నే జాతీయ సాంస్కృతిక వాసన (Communal Sentiment) అని పిలువవచ్చు ఇది కూడా జానపదభావనే.

అసలు సుమిత్ర లక్ష్మణుని సాగనంపుతూ ఇలా ఆశీర్వదించింది.

రామం దశరథం విద్ధి మాంవిద్ధి జనకాత్మజామ్
అయోధ్యామటవీం విద్ధి గచ్ఛతాత యథాసుఖమ్
[అయోధ్య-40-9]

రాముణ్ని దశరథుడిగా, సీతను నన్నుగా అడవిని అయోధ్యగా గుర్తించి సేవించు - అన్న ఆతల్లిమాటల్లో 'సీత' - అంటే 'వదినె' ఎంత ఉన్నతపదవిని పొందిందో చూడండి ఇదే శిష్టసమూహం గుర్తించిన ఒక జీవన మౌల్యం (life value or morale). అంటే ఒక రామాయణంలోనే మూడు దశలలోని మానవీయ విలువలు రికార్డయి ఉన్నాయి. దేవరపద్ధతి - (గణన్యాయం); శుశ్రూష (దాసత్వం); మాతృభావన (జనపద న్యాయం).

అలాగే ముందుచర్చించిన భారతకథను కూడా ఒక జానపదాంశం (కథాంశం) శిష్టకథాంశంగా ఎన్ని అంతరువుల్లో మారుతుందో నిరూపించటం కోసం చూద్దాం.

4)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) సత్యవతి (చేపల కంపు) – దాశరాజు
(2) యోజన గంధి – పరాశరుడు – వ్యాసుడు
(3) సత్యవతి – వ్యాసుడు – భీష్ముడు

దశ I. యోజనగంధిగా మారకముందు సత్యవతి దాశరాజు కూతురు – కథ గిరిజన సంస్కృతికి చెందింది (దేవరన్యాయం)

దశ II. పరాశరుడు ఆమెను యోజనగంధిగా మార్చాడు – శంతనుని భార్య అయింది. భీష్ముడు దాశరాజుకు మాట ఇచ్చాడు

దశ III. వ్యాసుడు అంబికాదులకు సంతానం ప్రసాదించాడు. వ్యాసుడు మహర్షి. సంతానం మహారాజులు (చంద్రవంశీయులు)

ఇక్కడ వ్యాసునికీ అంబికాదులకూ జరిగింది శారీరకసంయోగమే–దాస్య నన్నయాదుల వర్ణనలు ఇలాగే వున్నాయి. మరి 'దృగ్దీక్ష' మాట ఏమిటి ?

జానపద పురాణకథల్ని సేకరించినవారు అనేక కథల్లో శారీరక సంయోగం లేకుండానే సంతానం కలగడాన్ని గుర్తించే వున్నారు. కృష్ణకుమారిగారు (1977–78) గుర్తించిన 'పాపినిరాల' కథను గురించి రాస్తూ ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారు ఇలా రాశారు.

"పాపినిరాల దృష్టిసంయోగం నుండి 'కాలికంకలి' (కంకాళికా) పుట్టిందన్న విషయం చాలా విచిత్రం. దృష్టినుండి జన్మించట మెలాగా ! [f. n. దృష్టి భావవ్యంజక సాధనాల్లో ప్రథమం.... అందుకే నాట్యశాస్త్రంలో దృష్టిభేదాలు రసానుగుణంగా అనంతంగా చర్చింపబడ్డాయి. ఇది నాట్య సౌందర్యం. అంటే పాశవిక కామంకానిది]. సృష్టి విద్యంలో వేదం రెండు రకాలను ప్రస్తావించింది. 1. మానస సృష్టి. 2. మైథునసృష్టి. మొదటిది సంకల్పసృష్టి. ఏకం అనేకం కావాలన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకల్పమే మానససృష్టి. "తదైక్షత బహుస్యాం; తత్తేజఐక్షతతా ఆప ఐక్షంత"– అన్న శృతి వాక్యాలు చూడాలి. ఈక్షణ కర్మ కర్మ సృష్టి హేతువుగా చెప్పటం ఆలోచనారమణీయం అది బ్రహ్మసూత్రాల్లో ఈక్షత్యధికరణంలో వుంది. ఈక్షణం అంటే సంకల్పమని భాష్యసారం. ఇది మానస సృష్టి తప్ప మైథునసృష్టి కాదు"

(జానపద కవిత : ప్రతీకాత్మకత – భాష – జానపదం – పు : 33)

మరి వ్యాసుడే భారతంలో వ్యాసునికి అంబికాదులకు 'శయన' కల్పన ఎందుకు చేయాలి? అంటే అది తప్పకుండా ఆనాటి శిష్టసంస్కృతిలోకి ఎక్కిన ప్రాచీన సంప్రదాయమైనా అయిఉండాలి. లేదా వ్యాసునికథకు సంబంధించిన 'ఐతిహ్యం' అప్పటికే ఒకటి జానపద కళారూపంగా ఉండిఉండాలి. దృగ్గీక్షకూడా జానపదులు నమ్మిన విషయమేకదా! అని ప్రశ్నించవచ్చు. స్త్రీపురుషుల కలయిక సృష్టికి అవసరమని గుర్తించటానికి కొన్నివేల సంవత్సరాలు పట్టింది*. అంతకు పూర్వ కాలంలో సృష్టి – ఆత్మ – జీవుడు – వీటినిగురించి ఉన్న అభిప్రాయాలు వేరు. అందుకే మనిషిలోని భిన్న అవయవాలనుంచీ, ప్రకృతిలోని అన్నివస్తువులలోంచి 'మహావ్యక్తులు' పుట్టిన కల్పనలు కన్పిస్తాయి.

ఏది ఏమయినా ఈనాడు దృగ్గీక్ష శిష్టవిషయమూ; శారీరక సంయోగం జానపద విషయమూ అయిపోయాయి. ఆదృష్టితోనే దివ్య–పాశవిక కామాలను వేరు చేస్తున్నాం. భారతాదికథలను దివ్యకథలుగా భావిస్తున్నాం. అర్చిస్తున్నాం. ఈ కథల లోని సహజత (naturality)ని గురించిన ప్రశ్నను వేసుకోవడానికి ఇష్టపడటం లేము ఆప్రశ్న వేసుకొని జానపద కథల్లో కనిపించే మౌలికాంశాలతో, కథానిర్మాణ రీతులతో, ఊహలతో పోల్చిచూస్తే రూపాంతరాలు, భావాంతరాలు పొంది శిష్టకథ లుగా పరిణమించాయని తెలుస్తుంది. ఈగ్రంథంలో నేను నిరూపించదలుచుకున్న విషయం ఇదే.

ఈశ్వరుడు ఆవ్యాసుణ్ని ఇలాతిట్టాడని శ్రీనాథుడు చెబుతున్నాడు :

* చూ. దేవీప్రసాద ఛటోపాధ్యాయ 'లోకాయత' గ్రంథం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'యోజనగంధి ప్రథమపుత్ర ! దేవరన్యాయ దుర్భావనా పరతంత్ర'
[భీమేశ్వరపురాణం : 2-153]

ఎందుకిలాచేశాడు ! అంటే శ్రీనాథుడి కాలానికి వదినె ఎలాంటి స్థానాన్ని పొందిందో చూడండి. అలాగే విధవ ఏ స్థితికిలోనయిందో కూడా గుర్తించండి.

ఓర్పుమై నుప్పుండి నుపవాసముండనీ
మగనాలి సరిఁ బోల్పఁ దగదు విధవ
తిరిగి నానా పుణ్యతీర్థంబులాడ నీ
మగనాలి సరిఁబోల్పఁ దగదు విధవ
సమధికంబగు నిష్ఠ జపములు సేసిన
మగనాలి సరిఁ బోల్పఁ దగదు విధవ
సద్భక్తి దేవతార్చనము సేయంగ నీ
మగనాలి సరిఁ బోల్పఁ దగదు విధవ

నిద్రమేల్కాంచి రేపాడి నియమపరత
సహిమ భానుని వీక్షింపని యటక మున్న
తగదు వీక్షింప సరునకుఁ దల్లివదినె
నత్తగారిని దప్పించియన్య విధవ [శ్రీకాశీఖండం 2-83]

భారతంలో సత్యవతి, అంబిక, అంబాలిక, కుంతి వీరందరూ విధవలే కాని వారి కెక్కడా ఈ దుస్థితి కనిపించదు. వారే మొత్తం కుటుంబాన్ని నడిపించుకొంటూ వచ్చారు. సత్యవతి రాహుల సాంకృత్యాయన్ కల్పనలోని మాతృస్వామ్యాన్ని తలపిస్తుంది. ఎప్పుడు సధవ-విధవలమధ్య ఈ అంతరం పెరిగిందో అప్పుడే పాతివ్రత్య విషయం కఠినాతికఠిన వ్రతదీక్ష అయిపోయింది. 'శృంగారి' అని పసం ముద్దుగా పిలుచుకునే శ్రీనాథుడు పతివ్రతాధర్మాల్ని బృహస్పతి-లోపాముద్రల సంభాషణ ద్వారా ఎంత విస్తారంగా చెప్పారో చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. పతి పిల్వఁబంచిన పని ఏమియని చెప్పిన యుడిగంబు
సేయవలయు.
2. భర్తయానతి లేక ప్రకృతి బంధునికైన నేపదార్థంబును
నీగి చెల్ల. (దానమివ్వటం తప్పు).
3. జీవితేశ్వరుడు డించిన యోగిరంబులు కుత్స
సేయక భుక్తిఁగొనఁగ దగవు (న్యాయం)
3. సుఖసుప్తుడగు నిజేశునిఁ ప్రబోధ మొనర్పఁ
గాదనుష్ఠాన భంగములఁ దప్పన్
4. ఒంటి నెచ్చోటి కరుగుట యుక్తి కాదు.
5. తడుపు గట్టక నీరాడఁ దగవు కాదు.
6. కడపమీదను మరి సన్నెకంటి మీద
చక్కి మీదను గూర్చుండఁ జూడఁగాదు

[కాశీ-2-75]

ఈ నియమాలు ఇప్పటికీ ఇలాగే గ్రామాలలో ఆదర్శగృహిణులు అనుసరిస్తూనే ఉన్నారు.

అంతేకాదు ఆడది 'నాగరికత్వం' చూపరాదట. 'వాచా ప్రాగల్భ్యం' కూడా చూపించరాదట (చూ. 2-76)- అందుకే ఈనాటికీ తెలుగు ఇళ్ళలో ఆడపిల్లల్ని 'కాస్త తగ్గు' అని గదమాయిస్తూనే ఉంటారు కాబోలు!

మరి 'చీకటి తప్పు' విషయం ఏమిటి?

7. చీకటి తప్పుచేసిన సరోరుహాక్షిత గూబయై
చరించు కోటరమున.
8. వింతవాని కటాక్ష వీక్షణంబునఁ జూచు
కిసలయోష్ఠి వహించు గిల్లకన్ను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. మగడు తన్మొత్తిన మార్మొత్తునం వేణి
వ్యాఘ్రియై చరియించు వనము లోన
10. చిఱుదిండి తనవారి మొఱఁగి యాహారించు
నతివ సూకర జాతియందుఁ బుట్టు
11. అధిపుఁ గోపించి హుంకార మాచరించు
పడతి మూఁగేసు
12 సవతి సౌభాగ్యలక్ష్మిఁ జూడఁజాలక మదిలో
నసూయసేయు భామ దుర్భగయగు నన్యభవమునందు

[కాశీ - 2-80]

అనంత పద్మనాభస్వామి వ్రతకథలో కూడా ఇలాగే చెప్పారు. షోడశ గౌరీ వ్రత కథలో, లక్ష్మీవ్రతకథలో - ఎక్కడ స్త్రీ పాతివ్రత్యం విషయం ప్రస్తావనకు వస్తుందో అక్కడ దాదాపు ఈరకమైన విధులు, నిషేధాలు చెప్పబడ్డాయి. దీన్ని మొత్తం శంకింద వర్గీకరించి పరిశీలించవచ్చు.

వైజ్ఞానికంగా ఆలోచిస్తే స్త్రీకి ఈ పాతివ్రత్య ధర్మాలు అక్కరలేదు. కాని సామాజిక పరిణామక్రమంలో 'స్త్రీ' ఆస్తిగా పరిగణింపబడిన సమాజంలో - పితృస్వామ్యం-ఏర్పడ్డాక స్త్రీ-లత-ఈరెండూ ఒకరి ఆశ్రయంలోనే ఉండాలన్న దృష్టి ఏర్పడింది. 'కవిత కూడా ఆశ్రయంలేనిదే బ్రతకదన్న దృష్టి ఏర్పడింది ఈసమాజం లోనే. అంచేతనే శిష్ట సాహిత్యంగా పరిగణింపబడే దానిలో 'స్త్రీ' పతివ్రతగానే చిత్రించ బడుతుంది. రామాయణం మొత్తం భారతీయ జీవితం మీద చూపిన సాంస్కృతిక ప్రభావం ఇది. దీనితో ప్రభావితమై జానపద రామాయణాలు ప్రతి భాషలోనూ పుట్టాయి. సీతసురట, ఊర్మిళనిద్ర, లంకాయాగం, లక్ష్మణదేవరనవ్వు ఇత్యాదులు కొన్ని జానపదీయ భావనలు, కల్పనలు కల్గినవే అయినా అవి శిష్ట సాహిత్యపునాదుల మీదే పుట్టాయి. అందులోనూ అగ్రవర్ణాలవారు - ముఖ్యంగా స్త్రీలు పాడుకోవటానికి రచింపబడ్డాయి. వాటిలోని జీవనమూల్యాలన్నీ ఇంతవరకు చర్చించిన 'పతివ్రతా' భావన చుట్టూ పరిభ్రమిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాతివ్రత్య భావనకూడా 'Chastity' ఒక జానపదీయాంశమే. ఆధునిక యుగంలో 'చలం' ప్రభవించిన తరువాత స్త్రీపురుషులు - వారి సెక్స్ సంబంధాలు- జీవితచక్రం - పిల్లలు- వీటిమీద వైజ్ఞానిక ఆలోచన మొదలయింది. ఇప్పుడిప్పుడే తనంతట తానుజీవించి, తాను కోరుకున్న మగాడితో బతక గలుగుతున్న మహిళలు కనిపిస్తున్నారు. స్త్రీస్వాతంత్ర్యవాదం (feminisum) ఒక జీవన శైలిగా రూపు దిద్దుకుంటోంది.

కాని ఈసమాజ పరిణామక్రమంలో ఇంకా మగవారుమాత్రం 'స్త్రీ' పరంగా ఎలాంటి దృక్పథాల్ని ప్రదర్శిస్తున్నారో ఇటీవల 'జయప్రభ' ఆంధ్రజ్యోతి (15-11-88) లోవ్యాసాన్ని ఆధారంగా చూద్దాం.

ఆడతనం, మగతనంపట్ల సమాజంలో వ్యాప్తిలో ఉన్న mythsలో ముఖ్యమైనది లైంగికచర్యలో మగవాడి 'వీర్యాన్ని' గురించి మగతనంతో ఆడదాన్ని 'సుఖపెట్ట'డాన్నిగురించి. ఉదాహరణకు శివారెడ్డిరాసిన ఈకవిత చూడండి (నేత్ర ధనుసు ; పు. 56).

"పూలచెట్టులా మేఘాన్ని కుదిపి
నాలుగు చినుకులు రాలాక
భూమిని సుఖించడం నావృత్తి
నేను పుడమికి మొగుణ్ణి
బీజానికి ఎవడి వీర్యంతో
ఈభూమి పునీతమవుతోందో
వాడిదే ఈభూమి"

దీనిపైన జయప్రభ కామెంట్ ఈనాటి ఆధునిక మేధావివర్గం ఒకసారి పునరాలోచించదగింది.

"ఆడదాన్ని ఎవడు లొంగదీసుకుంటే, ఆఆడది వాడిఆస్తిగా ప్రకటింపబడ్డ ఆదిమకాలంనాటి భావనకీ, ఈకవితలో, ఈకవి, ఇక్కడ రాసిన భావానికీ ఏమీతేడా లేదు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జయప్రభ 'మానభంగం', 'ఓటుపతివ్రత'; 'రేప్ చేస్తున్న పిచ్చివ్యవస్థ' మొదలైన అంశాల్ని గురించి రాసిన విషయాలన్నీ ఓసారి ఆలోచిస్తే ఆమెరాసిన ఈవిష యాన్ని ఒప్పుకోకతప్పదు.

"స్త్రీ పురుష లైంగిక సంబంధాలలో మగవాడి బలానికీ ఆధిక్యతకీ ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే విధంగా శతాబ్దాలక్రితమే రూపొందిన భాష, స్త్రీ పట్ల మాత్రం చాలా నీచప్రమాణాలని ఉద్దేశించింది."

[భాషలో అశ్లీలం - భావవిప్లవానికి గ్రహణం-పు. 6]

అసలు భాషలోనే తరతరాల సంస్కృతి జీర్ణించి వుంటుంది. 'నది' స్త్రీ లింగం' 'సముద్రం' పుంలింగం కావటంలో ఉన్నది జాతిసంస్కృతే. 'జీవుడు' పుంలింగమే అవుతోంది. 'ఆత్మ' నపుంసకమైనా 'పరమాత్మ' మాత్రం పుంలింగమే. ఈ కారణం గానే దిగంబరుల్లోనుంచి శ్వేతాంబరులు, హీనయానుల్లోంచి మహాయానులూ పుట్టారు. ఒకశాక్తం మాత్రమే స్త్రీ పుం సంయోగాన్ని యోగంగా దర్శించినా పురుష ప్రాధాన్య మున్న శాంకరాద్వైతమే దేశంలో శిష్టంగా నిలిచిపోయింది. స్త్రీ పట్ల శిష్టుడికి హేయ భావం-కామపిశాచి అని. కాని తెరమరుగున వాడిది పాశవిక కామం. ఈ దౌర్భాగ్య సంస్కృతిలోంచి వచ్చినవారే అభ్యుదయ, విప్లవ కవులంతా- ఏ చలంలాంటివాడో 'స్త్రీ'ని విడుదల చెయ్యాలని ప్రయత్నించినా సాధ్యపయింది కాదు జానకి 'విముక్తి' కోసం ఇంకా ఆక్రందిస్తూనే వుంది. 'స్వేచ్ఛ' కోసం అలమటిస్తూనే వుంది. మరి పురుషుడిలో మిగిలిపోయిందేమిటి ? – అదే జానపదీయత.

ఇండియాలోని ఈసంశ్లిష్ట సాంస్కృతిక వాతావరణం పాశ్చాత్యులకు చాలా 'వింత'గా కనిపిస్తుంది. అందుకే ఇండియన్ - పర్షియన్ జానపద విజ్ఞానాన్ని గురించి రాస్తూ Marian W. Smith రాసిన అంశాలు చాలా గాఢంగా ఆలోచించ దగినవి.

"India and Persia are distant lands. According to our nations, they are romantic lands, languorus and mysterious. Unfortunately, much of the mystery rests on lack of knowledge, for the modern folklove of these regions has yet to be collected.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Yet some information is available and when all is said and done India and Persia are still lands of wonder. The characters of their folklove inhabit a kind of border land of mirculous reality.

The difficulty in obtaining a true picture of Indian folk-love lies not in eradicating romance and mystery, but in expend-ing our concepts to include so much else beside. The really strange part is the combination of the familiar and the every day with the wondrous"

[Dictionary of Folklove : P. 516]

వాస్తవిక - అద్భుత భావాలురెండూ కలిసివున్న భారతీయ జానపదాంశాల్ని ఎలా గుర్తించాలన్న ప్రశ్నకు సమాధానాలు తరువాతి అధ్యాయంలో చర్చించబడుతాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం - 2

విశ్లేషణా పద్ధతి

'జానపద ధోరణులు' ఎన్ని విధాలుగా ఉంటాయో వివరించటానికి ముందు జానపద సాహిత్యం ఈనాడు ఏయే దృష్టులతో పరిశీలించ బడుతోందో; ఆదృష్టి శిష్టసాహిత్యానికి పట్టించడానికి వీలవుంతుదేమో చూడాలి.

జానపద విజ్ఞానంలో భాగంగా ఒక వాగభివ్యక్తి కళారూపంగా జానపద సాహిత్యాన్ని చూడటం ఆధునిక పద్ధతి. సాహిత్యాన్ని కేవలం స్వతంత్రంగా (Autonomous) చూడటం ఇతర సాహిత్యాలతో పోలికలు (Similarities) చూడటం పాతబడిన పద్ధతులు రిచర్డ్ ఎం డార్సన్ (Folk love and Folk life : P 5) చేసిన విభాగాన్ని ప్రమాణంగా గ్రహించి జానపద విజ్ఞాన రంగాల్ని అర్థం చేసుకోవచ్చు. దీని ప్రకారం 4 ప్రధాన రంగాలలో జానపద విజ్ఞానం వుంటుంది.

1. మౌఖిక జానపద విజ్ఞానం

   [జానపద కథనాలు, గేయకథనాలు, పురాణగాథలు సామెతలు, పొడుపుకథలు, జానపద భాష]

2. సాంఘిక ఆచారాలు

   [పండగలు, పబ్బాలు, ఉత్సవాలు, మేళాలు, వినోదాలు, ఆటలు, జానపద వైద్యం, మతం, నమ్మకాలు]

3. వస్తు సంస్కృతి

   [చేతిపనులు (కళలు), శిల్పం, వాస్తువు, వేషభాషలు, వంటలు-వార్పులూ]

4 జానపద కళలు

   [ప్రాయోగిక కళలు-వీధినాటకం; జానపద వాద్యనృత్యగీతాలు, సంగీతం]*

పై అంశాల్ని మరింత కుదించి వర్గీకరిస్తే మూడు వర్గాలు మిగులుతాయి :

---

* 'గేయం' సంగీతంలో భాగమే. వశీకరణ, భూతమంత్రం, సోదె, భవిష్యం చెప్పటం, పూనకం, కర్మకాండకిందికి వస్తాయి. (మా. T. V. Subba Rao; 1984 : 2).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. భాషాసాహిత్య వర్గం (Literary and Linguistic type)
   [భాష, సామెతలు, పొడుపుకథలు, పురాణగాథలు, ఐతిహ్యాలు, కథలు, కవిత]

2. ప్రయోగ వర్గం (Action type)
   [సంగీతం, నృత్యం, కళ(లు), ఆటలు, వ్యాయామాలు, ఆచారాలు, సంతలు, వినోదాలు, పండగలు, తిండి తీర్థాలు]

3. విజ్ఞాన వర్గం (Science type)
   నమ్మకాలు, మంత్రతంత్రాలు, వశీకరణ; పూనకం, భవిష్యం చెప్పటం, వైద్యం]

ఈ గ్రంథాన్ని రెండు రీతుల్లో నిర్మించవచ్చు. ఇంత వరకు ప్రదర్శించిన జానపదాంశాలకు శిష్టకావ్యాలలో ఎక్కడెక్కడ ఏవి కనిపిస్తాయో చూపటం ఒక పద్ధతి. 'అపుడు శీర్షిక 'శిష్టసాహిత్యంలో కనిపించే జానపదాంశాలు' అవుతుంది. అంచేత ఈ పద్ధతిలో కాకుండా విశ్లేషణపద్ధతిలో పై అంశాలనువివరిస్తూ ఈ గ్రంథాన్ని రాయడం జరిగింది అందుకే జానపదీయత గురించి అంతవిస్తారంగా చర్చించాల్సి రావటం.

ధోరణి (trend) ఒక వ్యవస్థకు ప్రత్యేకమైన పద్ధతి. శిష్టసాహిత్యం అని ఒకదాన్ని ఏ కారణంగా గుర్తించగలుగుతున్నాం? రచయితను, పోషకుణ్ణి ఆధారం గానా! లేదా అందులోవున్న వస్తురూప నిర్వహణలను ఆధారంగానా! నిస్సందేహంగా వస్తురూప నిర్వహణలే చెబుతాయన్నమాట ఇది శిష్టమని—శిష్టేతరమని.

అంచేత ముందుచూపిన వర్గాలను, ఆధారంగా గ్రహిస్తూ (ఇవి రూప సంబంధులు), వాటి వెనుక వున్న వస్తువుల్ని (వీటినే motifs అని అంటారు), ఈ రెంటినీ కలిపే నిర్వహణ (శిల్ప) స్థాయి సాధారంగా వివరించినపుడు ఒక సాహిత్య శాఖకు ప్రత్యేకంగా ఉన్నధోరణి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రత్యేకత శిష్టసాహిత్యానికీ ఉంటుంది. (A) జానపద సాహిత్యానికీ వుంటుంది. (B) ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథంలో Aలో కనిపించే Bకి చెందిన ప్రత్యేకతను గురించి మాత్రమే చర్చిస్తాను. ముందు వివరించినట్లు Bలో A లక్షణాలు కలిసి వుండవచ్చుకూడా.

జానపద సాహిత్యానికి సాధారణ లక్షణాలుగా క్రింది వాటిని పరిశోధకులు గుర్తించి ఉన్నారు

1) అజ్ఞాత కర్తృత్వం 2) మౌఖిక ప్రచారం 3) జనప్రియత్వం మొదటిది కర్తనుగురించి, రెండవది ప్రచారమాధ్యమిక్కాన్ని గురించి, మూడవది శ్రోతల్ని (పాఠకుల్ని) గురించి చెబుతుంది శిష్టసాహిత్యంలో తప్పకుండా 'కర్త' ప్రమేయం వుంది. వారు వస్తువునుకాకపోయిన రూపాన్ని, ఒకోచోట వస్తువునికూడా నియంత్రిస్తూ వుంటాడు. శిష్టసాహిత్యం కనీసం తాళపత్రాల రూపంలోనైనా కొన్ని శతాబ్దులు ప్రచారంపొందింది. కొంతమంది రాగిరేకులమీదా ఎక్కించారు. శిష్ట సాహిత్యానికి సత్యభాంతరసీమలు, సాధుజనులు - సహృదయ పాఠకులు. ఆరోజుల్లో చదివేవారు— పురాణంలా చెప్పేవారుకాబట్టి వారు 'శ్రోతలే' ప్రధానంగా. అంతేకాని పల్లెలోని జనమంతా - వర్గ వివక్ష లేకుండా శ్రోతలుకారు.* అదికూడా వారికి సాధారణ భాషలోనికి - మాండలికంలోకి - అభావాన్ని తర్జుమాచేసే చెప్పేవారు. దీన్ని 'జనప్రియత్వం' అనే అంశంకింద చెప్పకూడదు. జయంతి రామయ్య పంతులుగారు (Defuse of Literary Telugu : 1913) నన్నయభారతం దేవాలయాల్లో రచ్చబండలవద్దా చదవబడటంలేదా! అది జనప్రియం (Popular literature) కాదా అన్నప్రశ్నవేస్తే గిడుగు రామమూర్తి పంతులుగారు చెప్పిన సమాధానం ఏమిటంటే 'బొబ్బిలి కథ'ను నడివీధిలో పాడుతున్నపుడు చుట్టూజనులు చేరతారు. గొంతుకలుపుతారు. అక్కడే ఒక మూలలో ఒక పండితుడు కూడా నిలబడి తానూ ఆనందిస్తుంటాడు-అదీ జనప్రియత్వమంటే- అని అన్నారు.**

---

* రాయలసీమలో ఇప్పటికీ, ఆంధ్రమంతటా 30 సంవత్సరాల క్రితందాకాకూడా పౌరాణికులు రంగనాథ రామాయణాన్ని. పోతన భాగవతాన్ని, చక్రపురి నల చరిత్రను చదవటం అనుచానంగావుంది.

** See His articles 'Popular Literature' 1, 2 & 3 (1919)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంచేత ఈ లక్షణాలు శిష్టసాహిత్యంలో ఎంతవరకు జీర్ణించి ఉన్నాయో చూడటం కూడా చాలా అవసరం ఇక్కడ కొన్ని భ్రమలు పడకుండా జాగ్రత్త పడాలి. వేదాన్ని అపౌరుషేయం అన్నారు. అజ్ఞాత కర్తృకం అంటే ఇదే అని వ్యాఖ్యానించుకోకూడదు అలాగే నన్నయాదులు భారతాదుల్ని కల్పించలేదు. అవి యుగయుగాలనుంచి సంప్రదాయంగా ఇతిహాసాలుగా చెప్పబడుతూనే ఉన్నాయి అంచేత వీటి కర్తలువారు కారని అనటానికి వీలులేదు. లేదా సమకాలికమైన సమాజంతాలూకు అవ్యక్త చైతన్యం అంతా కవిరూపంలో బయటపడిందని చెప్పలేం. ప్రతియుగంలో ప్రతికవీ తన చుట్టూ ఉన్న కొంతమంది కోసమే రాశాడు ఆకొంత మంది వేలుకావచ్చు, లక్షలుకావచ్చు. అందరూమాత్రం కాదు. అందరూ ఎప్పుడూ ఒకే ఒకధ్యేయంతో బ్రదికినట్టుగా ఈవేల సంవత్సరాల మనిషి చరిత్ర చెప్పటంలేదు.

అందుకే ఆదిమగణ జీవిత లక్షణాలు వర్ణవ్యవస్థరూపంలో కరుడుగట్టాక కూడా జానపద జీవితం నగర జీవితంగా రంగులు పులుముకున్న తరువాత కూడా మనిషిలో మిగిలిపోయిన ఆదిమ స్పృహే.

ఇతి శుశ్రుమధీరాణాం
ఏనస్తద్ వ్యాచచిక్షరే

వృద్ధులు ఇలాచెప్పగా విన్నాం. దాన్నే వ్యాఖ్యానిస్తున్నాం- అని ఈదేశంలో శిష్టబృందాలు తరతరాలుగా చెబుతూవచ్చాయి. ఈ అర్థంలోనే వేదాలు అపౌరుషేయాలు. అంతేకాని ఒకరు రాయలేదనికాదు. ఇక్కడ రాయడమంటే 'కలం కాగితం' అనికాదు .. ప్రయత్నమని అర్థం ఆ ప్రయత్నం ఎక్కడ వ్యవస్థీకృతంగా వుంటుందో అదిశిష్టసాహిత్యం. వ్యాకరణ ఛందోఽలంకారాది శాస్త్రాలు; వాక్యపదీయాది గ్రంథాలు ఈ 'వ్యవస్థ'ను పటిష్ఠంచేశాయి అంచేత ఇది నేర్చుకోదగింది (మార్గ=మృగ్=వెదకటం) అయింది. ఈవ్యవస్థీకరణం ఎప్పుడూ సమకాలికంగా జరుగుతున్న ఇతర పరిణామాలతో ముడిపడింది కాబట్టి ఒక సిద్ధాంతంమీద ఖండన, దానిపై సమర్థన, మరోసిద్ధాంతం . ఇలా వుంటుంది శిష్టజగత్తులో.

అలాకాకుండా వేదం పుట్టడానికిముందు, సమకాలికంగా తరువాత కూడా 'లోకం' ఒకటి సాగిపోతూనేవుంది. ఆలోకంలో ఎక్కడికక్కడ భేదాలే వుంటాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తగాదాలే వుంటాయి. ఎక్కడికక్కడ బ్రతుకుతూవుంటారు. వారిది పండిత-పామర విభాగీకరణమున్న సమాజంకాదు. అక్కడ ఎవరేం మాట్లాడినా అందరిదీ. ఏంచేసినా అందరికోసమూ. అక్కడ సిద్ధాంత రాద్ధాంతాలుండవు. ఇలాంటి వారిని వైదిక ఋషులు గుర్తించారనటానికి ఈ అథర్వణమంత్రం నిదర్శనం.

జనన బిభర్తి బహుధా వివాచసమ్
నానాధర్మాణం పృథివీ యథౌకసమ్
సహస్రంధారా ద్రవిణస్యమే దుహామ్
ధ్రువేన ధేనురనపస్ఫురంతి (12-1-45)

నానాజనులు, నానాభాషలు, నానాధర్మాలు, సహస్ర క్షీరధారల్లాగా ఆమహా ధేనువును స్ఫురింప చేస్తోన్నాయని అర్థం.

ఈ రూపక (metaphor) కల్పనమే ఈ ఆలోచన వెనుక ఒక మహర్షి ప్రతిభఉందని తెలుపుతుంది. వీరే పథికృత్తులు. పూర్వజులు. వీరి నాధారంగా తరువాతి యుగాల్లో ఆయా మంత్రాలకు అర్థాలు చెప్పుకొన్నారు.

ఈ నానా జన్మ ధర్మ భాషలు ఏవి? అని వెదకడం ఈ గ్రంథం రెండవ భాగంపని... ఇదంతా పీఠికాప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం - 3

వేద ధేను భావ సంస్కృతి

ఆవు పల్లెజీవితంలో చాలా ముఖ్యమైన జంతువు. గుర్రం, ఎద్దు ఇండో యూరోపియనులకు చాలా ప్రధానమైనవని ఇలియడ్‌లోని వర్ణనల్ని బట్టి గుర్తించవచ్చు. కాని వేదం నిండా అతి విస్తారంగా కనిపించే వర్ణన గోవుకి సంబంధించింది పాలు-పెరుగు మజ్జిగ-వెన్న-నేయి-ఇలా అతిముఖ్యమైన ఖాద్యపదార్థాల్ని ఇవ్వటం వల్ల; గోసంతతివృద్ధి చేయటం ద్వారా లోకానికి 'మాత' కావటంవల్ల! గోవు ఇండియాలో అతిముఖ్యమైన ఆరాధనా జీవమయింది.

గోవు 'క్షీరదం' కావటమన్నే type ని ఆధారంగా మొత్తం సృష్టినంతా గోవిలసనంగా వారు దర్శించారు.

దేవీం వాచమజనయంత దేవాః
తాం విశ్వరూపాః పశవో వదంతి
సానోమంద్రేష మూర్జం దుహానా
ధేనుర్వాగ స్మానుప సుష్టుతైతు

[ఋక్కు 8-100 11]

దేవతలు (సుమనసులు) వాక్కును పుట్టించారు. అది త్రిస్థాయిలలో వర్తిస్తోంది. అదివాక్కు అనే ధేనువు. అది మానవుడిలో ఎలా ప్రవేశిస్తోందో 'ఎద్దు' ప్రతీక ద్వారా దర్శించారు.

చత్వారి శృంగో త్రయోరస్య పాదా
ద్వేశీర్షే సప్తహస్తా సో అస్య
త్రిథాబద్ధో వృషభోరోరవీతి
మహాదేవో మర్త్యామావివేశ

[ఋ. సం. 4.58.3]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాభాష్యకారుడి ప్రకారం నాలుగుకొమ్ములు - (నామ, ఆఖ్యాత, ఉపసర్గ, నిపాతాలు), త్రిపాదాలు (మూడుకాలాలు-భూతభవిష్యద్వర్తమానాలు), రెండుతలలు (నిత్యకార్యరూపాల్లోని శబ్దాత్మలు), ఏడుచేతులు (ఏడువిభక్తులు), మూడుబంధాలు (మూడుచోట్ల కట్టివేశారు-రొమ్ము, మెడ, తలలదగ్గర) రంకెవేయటం (శబ్దించటం)- అది వృషభం (మహాదేవుడు)

ఇలా మాట్లాడే భాషను 'సంధ్యాభాష' (twilight language) అని పిలుస్తారు. దీనిలో కొంత సంప్రదాయం (tradition) కొంత మార్మికత (enigmatic nature) వుంటాయి.

భూమి గోరూపంలో వుంటుంది. దాన్ని భూమాత అంటాం దానికున్న నాలుగుకాళ్ళే నాలుగు యుగధర్మాలు. అంచేత కలియుగంలో ఒకేపాదం మీద ఆ గోవు నిలుచుంది* - అన్న ఈ ప్రతీక అర్థమయినంత సులభంగా పై వృషభవర్ణన అర్థంకాదు. ఇక్కడే ఋషుల దర్శనంలో ఒక 'శిష్టత' ఏర్పడుతూవచ్చింది. కాని మూలద్రవ్యంమాత్రం లోకం ప్రసాదించిందే.

రెండు తలలన్న కల్పన ఊరికే వేసింది కాదు. ఆతలల్లో ఒకటి గుహలో వుంది. మరొకటి మాత్రమే కనిపిస్తోంది. గుహ (Cave) అన్నదికూడా అవిజ్ఞేయ మహత్త్వాన్ని సూచించే ప్రతీక.

చత్వారి వాక్ పరిమితాపదాని
తానివిదుర్బ్రాహ్మణా ఏమనీషిణః
త్రీణి గుహా నిహితా నేఙ్గయంతి
తురీయం వాచో మనుష్యావదంతి

[ఋ. సం 10-81-2]

---

* భాగవతం [ప్ర-1-395]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
"Forwarded in compliments of the Dept. of Edn. Govt. of India. New Delhi."

శబ్దంలో కొంత మనకు తెలుసు. కొంతతెలుసుకొంటాం. అలాగే ఈ ఎద్దుముఖంలో కొంత కనిపిస్తోంది. కొంత కనిపించటంలేదు. ఈ ఎద్దు ఆ ఆవుకి మరోరూపం ఆ అవు ఈ ఎద్దుగా పరిణమిస్తుంది*

ఆవుతో భారతీయ సంస్కృతి ఎంతముడిపడి వుందో మరి కొంత చర్చిస్తాను.

ఉపహ్వయే సుదుఘాం ధేనుమేతామ్
సుహస్తో గోధుమత దోహ దేనామ్

[ఋ. 1-22-164-26]

గోదోహనవేళ అయింది. (పాలుపిండే సమయం). ఆవును మళ్ళించుకుని రమ్మని గురువు శిష్యుడితో చెబుతున్నాడు. ఆ శిష్యుడు గోవుల్ని వెదకటం మొదలుపెట్టాడు**

దోహేన గాముపశిక్షా సఖాయమ్
ప్రబోధయ జరితర్జార మింద్రమ్ [ఋక్కు 10 42-2]

ఆ యింద్రుడిని నిద్రలేపు. పాలుపిండాలి. ఈ మంత్రం వృత్రాసుర సంహార సందర్భాన్ని సూచిస్తోందని విశ్వబంధు మహాశయుడు వివరించాడు.

భారతంలో ఇంద్రతనయుడైన అర్జునుడు గంధర్వుడపహరించిన గోవుల్ని మరలించుకొని వచ్చి బ్రాహ్మణుడికి ఇచ్చాడు. అలాగే ఉత్తర గోగ్రహణ విషయమూ— వీటన్నిటి వెనుక ప్రతిసాయంత్రమూ పల్లీయులు చేసే సాధారణమైన పని - ఆవుల్ని తోలుకురావటం.

---

* అందుకే 'mother hood'కి ప్రతీక ఆవు-అంటున్నారు V.S. Agrawala 'Vision in Long Darkness' అనే గ్రంథంలో (P IV & V)

** ఈయనితాధ్వమెల్ల నినదించెడి మువ్వల మోత దూరమై
పోయిన గోతతిం బిలుచు పోలికనేదొ వినిస్వనించెడున్

అన్న విశ్వనాథ (శృంగారవీధి) వారిదాకా ఈగోకథాచక్రం (Cow ballad Cycle) పరిభ్రమిస్తూనే వచ్చింది.

6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరి గో శబ్దానికి కిరణమని (వాక్కు అని) కూడా అర్థాలు యాస్కుడు చెప్పాడు. గోచరం కావటం (వాచామగోచరం - మాటలకు అందనిది - గోచరం మాటలకు అందేది).

ధేనుశబ్దానికి నుర్ధయతే- ఇతి (ధీ-Suckle) ధేనా-దంష్ట్రి, ఉపజిహ్వికా - ఇత్యాదులు సంబంధితార్థాలు. వైతరణీ నదిని దాటడానికి గోష'తోక' ఆధారపట· ఆనది చీకటిమయం. అందుకే గోవు (కిరణ) తరణసాధనం - దానితోక-ఉపజిహ్వ. అందుకే శబ్దాన్ని మృత్యువుతరించే వాహికగా - సాధనంగా ఋషులు దర్శించారని సంప్రదాయం.

మరి సంస్కృతంలో ధేనువుకీ ప్రాధాన్యం ఎంత వుందో సాహిత్యదర్శనం ఆధారంగాచూద్దాం కావ్యం కొత్త కొత్త అర్థాలను ప్రసవిస్తుంది ఎవరికోసం కవి బాలడికోసం. ఆకావ్యం - అంటే సరస్వతి 'గోవు'.

సరస్వతీ స్వాదు తదర్థవస్తు
నిష్యంద మానా మహతీం కపీనాం
అలోక సామాన్య మభివ్యనక్తి
పరిస్ఫురంతం ప్రతిభావిశేషమ్

[ధ్వన్యాలోకం 1-6]

అలాంటి రససమర్పక శక్తివున్న శబ్దాలనే శిష్టుడు ఏరుకోవాలని శాసనం చేయబడ్డది ఎందుకంటే స్వర్గంలో కామధుక్కు కావచ్చుకాబట్టి

ఏకః శబ్దః సుష్ఠుప్రయుక్తః శాస్త్రాన్వితః
స్వర్గేలోకే కామధుగ్ భవతి (మ. భా. 1-1-1)

ఎవరేది కోరితే ఇచ్చే ఆవు కాబట్టి దాన్ని కామధేనువు అన్నారు. వ్యాసుడు అంబిక దగ్గరికి వచ్చినప్పుడు

* Indo European *dheir, dhei 'Suck, Suckle). English 'Dairy', Avestan 'daenu' (female of the four footed chinals).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అత్రపసి కపింగడ్డంబును కపిలజడలును కపిలకన్నులును' [1-4-264] చూసి ఆమె కనులు మూసుకొన్నదట. అలా కనులు మూసుకొంది కాబట్టి (మాతృ దోషం) ఆ శిశువు అంధుడుగా పుట్టాడు. అలా పుడుతాడని వ్యాసుడే భవిష్యం చెప్పాడు కూడా. ఇలా కార్యకారణాలనడుమ హేతువుని వెతుక్కోవటం జానపదుల ఊహ నిర్మాణంలో ప్రధానమైన అంశం.

ఇలా వ్యాసుడు 'కపిల' ధర్మారోపణన్ని గావించుకున్నాడు. ఉపనిషత్య ముచ్చయాన్ని గోవుగా రూపించిన సందర్భం కూడా వుంది.

సర్వోపనిషదో గావః
దోగ్ధా గోపాలనందనః
పార్థోవత్సః సుధీర్భోక్తా
దుగ్ధం గీతామృతం మహత్ *

ఇక్కడ కూడా ఆవుదగ్గర పాలుపిండటం; దానికి అర్జునుడనే దూడను 'చేపు' రావటంకోసం నియోగించటం అనే 'metaphors' గ్రామీణజీవితంలోనుంచే పుట్టాయి.

కపిల మహర్షి 'సాంఖ్య' యోగప్రవక్త. గీతాచార్యుడు సిద్ధులలో 'కపిలుణ్ణి' నేనని విభూతియోగంలో ప్రకటించాడుకూడా. సాంఖ్యం అద్వైతంకన్నా ముందటి పదార్థజ్ఞాన సిద్ధాంతంగా (Proto materialistic theory) దేవీప్రసాద ఛటోపాధ్యాయ వివరించాడు**. ఈ సిద్ధమార్గాన్ని 'ఆసుర'మని భాగవతం పేర్కొన్నది.

---

* 'కామధేనువై వెలయగ సకలామ్నాయసారమే గోవత్సముగా
ప్రేమపాత్రుడే పార్థుని జేసియు పిండి సుధను గోపుడుంచె సుధిన్నై'
[శ్రీమద్భగవద్గీతా హరికథా మంజరి : పు. 2]

** "The primordial complex of an archaic world-view and a series of equally archaic ritual practices, which was what original Tantrisum meant, eventually dissolved into a collateral duality, out of which emerged the speculations of Sankya on the aire Land and the practical discispline of yoga. In course of time, both Sankya and Yoga were brought onto idealistic lines"

[Lokayala - P. 57]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చారిత్రకపరిశోధనలవల్ల మెసపొటేమియా సంస్కృతినే ఆర్యులు 'అసుర' శబ్దంతో వ్యవహరించినట్టు తెలుస్తోంది. ఇండస్ (సింధూ) నాగరికతకు మెసపొటేమియా సంస్కృతితో జన్యజనక సంబంధంవుంది దీన్నిబట్టి 'అవు'ను మాతృకగాకల్గిన కపిలమార్గం ద్రావిడ సంస్కృతికి మౌలికంగా చెందిందని ఊహించడానికి అవకాశం వుంది. ఈకారణంగానే ఆవు కాలక్రమంలో వైదిక సంస్కృతిలోకి ప్రవేశించి అన్ని దశల్లోనూ ప్రధాన సంకేతంగా మారిపోయి వుండవచ్చు. మాతృస్వామ్య వ్యవస్థ ద్రావిడనాగరికతకు మూలం అన్న అభిప్రాయంతో 'ధేను' సంస్కృతిని సంపాదించి చూడాల్సిన అంశమిది. సంస్కృతంలో 'గో' శబ్దానికి ఆవు, ఎద్దు అనే రెండు అర్థాలూ ఉండగా ద్రావిడభాషల్లో ఆవు/ఎద్దు అనే రెండురూపాలూ భిన్నంగా వున్నాయి.

ఆర్యసంస్కృతిలో 'గోబ్రాహ్మణులకు' రక్షణ కల్పించటం రాజుగారి ప్రధాన ధర్మంగా గుర్తించ బడింది.

స్వస్తిః ప్రజాభ్యాం పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్య
లోకాః సమస్తాః సుఖినో భవంతు.

పంచమహాపాతకాలలో గోబ్రాహ్మణవధలు చేరాయి. గోవుల్ని 'సొమ్ములు' అని ప్రజలు వ్యవహరించారు. ఋగ్వేదాన్ని బట్టి 'గోత్ర' శబ్దానికి గోవుల సమూహమని, గోశాల అని అర్థం వుండగా కాలక్రమంలో 'ఒకే రక్తసంబంధమున్న మనుషుల సమూహం' అనే అర్థం స్థిరపడింది. (పాలు = భాగం : దాయ)*

ఇలా అవిభక్తంగా ఔత్తరాహ దాక్షిణాత్య సంస్కృతులను కల్పిన 'ఆవు' ధర్మానికి ప్రతీకగా నిలిచిపోయినందువల్లనే ప్రాచీన కాలంలో వేసిన ధర్మశాసనా

* కన్యాదానం ఒక యింటిలోని అన్నదమ్ముల వరుసకల్గిన వారంతా పాలతో చేస్తారు. శవదహనం తరువాత మూడోరోజు వీరంతా ఆ స్థలంలో 'పాలు' చల్లుతారు. గోత్రసంబంధాన్ని నడిపించే ఆచార కాండలివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లన్నిటిలోనూ 'వారణాసి వేవురు బ్రాహ్మణులను చంపితే వచ్చేపాపం : వేగవిళలు (వెయ్యి ఆవుల్ని) చంపితే వచ్చేపాపం ఈ ధర్మానికి 'వక్రం'వస్తే వస్తుందని 'taboo' నిర్దేశించటం కనిపిస్తుంది.

కడపట మనం చర్చించాల్సిన అంశం 'ఆవు'ను ఆధారంగా మానవీయసంబంధాలను నిరూపించిన కామధేనువుకథ. దాక్షిణాత్య భాషలన్నిటిలోనూ జానపదగేయాలలో కనిపిస్తున్న ఈ'గోవుపాట'* పద్మపురాణంలో కనిపిస్తోంది. 'fable' (నీతి కథ) లక్షణాలున్నందువల్ల ఇది పండితుల మూలంగా కల్పించబడి జనులలో ప్రచారం పొందిన కథ అయివుండవచ్చు.

అనంతామాత్యుడు 'భోజరాజీయం'లో ఈగోవ్యాఘ్ర సంవాదాన్ని ఎంతో రమణీయంగా చిత్రించాడు.

> 'కన్నకడుపు గానఁ గడుఁ చిన్న గాన నే
> నతనిఁ బాసి దూరమరుగునట్టి
> వేళగాన వాని వీక్షించిరాకున్న
> వగపు మానదనిన వదలవైతి (వి) (6-10)

'నన్ను నా ఇంటికివెళ్ళి నాబాబునిచూసి వాడికి నాలుగు మంచిమాటలు చెప్పిరానివ్వు' అంటుందిగోవు. అవుతాను తప్పక తిరిగివస్తానని చెబుతూ 'తిరిగిరాకపోతే ఏపాపాలు పొందుతానో విను' అంటూ కొన్ని ప్రమాణాలు పఠిస్తుంది. భారతీయ ధేను సంస్కృతి ఎంతగొప్పదో ఇంతకన్నా చెప్పడం కుదరనిపని.

> ఇంటికినేఁగి నేనిచటికి రాకున్న
> వెలదుల సంసర్గ విడువలేని

---

* ధరణి మండల మధ్యదొళగె - మెరయుతిహ కర్ణాటదేశది
ఇరువ కాళిగ నెంబగొల్లను - పరియనానితు పేళ్వెను

ఇది నాచిన్నతనంలో నేను విన్న గోవు - పులి పాట ప్రారంభం. మొత్తంకథ తెలుగులోలాగే వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యతివోవుగతికి, సుధ్యస్థులమనికూడి
　　పాడి చెప్పెడి చోటఁ బక్షపాత
మతిఁబలుక్రనాతని గతికి, నిల్లడసొమ్ము
　　నడగోలుగొని త్రోచునతని గతికి
జట్టియుఁ బెండ్లియు సంఘటించిన చోట
　　విరియఁ దన్నిన దుష్టనరుని గతికి

మిత్రుడై పొత్తుగుడిచి యమిత్రభావ
మాచరించి వోనిచ్చిన యతని గతికి
గోవులుపవాస ముండంగఁ గుడిచినతని
గతికిఁ జనుదాన శార్దూల గణవరేణ్య (6-13)

అవే ఈమాట చెప్పటంలో వున్న మానవీకరణ ధర్మం 'Authropomorphisum' 'పంచతంత్రం' కథలనిండా ఈ లక్షణమే కనిపిస్తుంది. జానపదకథల్లో, పాటల్లో ప్రకృతిలోని స్థావర జంగమ పదార్థ సర్వమూ చైతన్యవంతమైనదే. అన్నిటిలోనూ 'ఆత్మ' ద్రవ్యం వుంటుందన్న ప్రాచీన మానవుడి భావనే దీనికి కారణం. మరి ఇలా కూడా అంటుంది ఆ గోవు.

'గోవులఁదప్పు లేకయును గొట్టిన తిట్టిన యాతఁడేగతిం
బోవున్ ...' (6-14)

గోపూజ (గోపద్మవ్రతం - ముగ్గులు పెట్టడం) సంసారులకు చాలా ప్రధానమని మార్కండేయ పురాణం కూడా పేర్కొన్నది.

"ఇట్టి గృహస్థునకుం జేయదగిన ధర్మంబు వినుము. సకల లోకాధార భూతయు, ఋగ్వేదాపద భాగయు, యజుర్మధ్యయు, సామవక్త్రియు, నిష్టాపూర్త విషాణయు... నైన త్రయీకామధేనువు నకుం జతుస్తనంబులు స్వాహాకార స్వధాకార వషట్కార హంత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కారంబులనంబరగు వానిచే దేవ పితృ ముని మనుజ వర్గంబులకు నాప్యాయనంబును దినంబును నాచరింపవలయు నట్లుసేయని పురుషుండు దామిస్ర నరకంబునంబడు(ను)" (3-153)

ఈ 'కామధేనువు' కథను కీ శే వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 1914లో వ్యావహారికభాషలో రచించి ఈకథలో వున్న జానపద నేపథ్యాన్ని అద్భుతంగా చిత్రించారు.

"గంగానదికి ఉత్తరభాగాన గోకర్ణం అనే పుణ్యక్షేత్రంకద్దు*, దానిచేరువను పూర్వం ఒక అగ్రహారం వుండేది. ఆ అగ్రహారంలో ఒక బ్రాహ్మణుడు చాలా ఆవులను ఆర్జించుకొని, వాటికి కామాక్షి, మీనాక్షి, విశాలాక్షి, అన్నపూర్ణ, కపిల, కామధేనువు మొదలైన పేర్లుపెట్టుకొని సాకుకుంటూ, తానూ తన సోమిదమ్మ నిత్యం ధూపదీపనైవేద్యాలిచ్చి పూజచేస్తూ సుఖాన ఉండేవారు. ఆ గోవులను సంరక్షణ చేసేటందుకు వారు గోపాలుడనే గొల్లవాణ్ణి ఏర్పరచినారు". (పు - 1)

ఇక్కడ రెండు అంశాలు జానపదసంస్కృతికి చెందినవి. ఆవులకు, ఎద్దులకు కుక్కలకు, పిల్లులకు పేర్లుపెట్టి పిలవటం - రెండవది ఒకకథలో పాత్రపేరు ఆ పాత్ర స్వభావానికి, లేదా పురాణాలలో ఆపాత్ర ప్రసిద్ధికి సంబంధించి వుండటం.** ఇలా కృష్ణుడు గోపాలుడుగా సుప్రసిద్ధుడు. అందుకే చాలా కథల్లో (వేంకటేశ్వరుడి కథా చక్రం) గోవుల్ని కాపాడేవాడి పేరు గోపాలుడుగానే కనిపిస్తోంది.

---

* భౌగోళికంగా ఇది సరికాదు గోవాసమీపంలో ఉన్నదిగోకర్ణం. 'గంగానది' ప్రసక్తి జానపదకథలో సాధారణంగావచ్చే అంశమే.

** గోవులాంటివాడు, ఆవునోటిది, అంబేద, పసరికలాంటివాడు - ఇలాంటివి జానపదీయమైన నానుడులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోరక్షనాధుడు నవనాథుల్లో చాలా ప్రసిద్ధి పొందినవాడు. పరస్త్రీ వశీకరణంలో నిష్ణాతుడు (చూ. గౌరన నవనాథ చరిత్ర) ఘోరమంటే చెమట, మలినం, మలం అనే అర్థాల్ని పరిశోధకులు ఊహించారు. (చూ. తుమ్మపూడి కోటీశ్వరరావు గారి పీఠిక. పు. XIV) సిద్ధులపేర్ల తరువాత వున్న పా (రక్షక) అనే అనుబంధాన్ని బట్టి గోరక్షుడు - గోపాలకుడేనేమో అని సంశయించడానికి అవకాశం వుంది. (చూ. అదే పీఠిక పు, XXI)

గోవుమీది ఈ ప్రత్యయం వేలకొలది సంవత్సరాలు భారతీయుల్ని వెన్నాడిం దనటానికి నిదర్శనం పాశ్చాత్యుల పరిపాలనలో మగ్గిపోతున్నపుడు చిలకమర్తివారికి

'భరతదేశంబు చక్కని పాడియావు'

అని స్మృతిలోకి రావటమే. అందుకే అన్ని దేశాల్లోనూ గోమాంసం రుచికర ఖాద్య వస్తువుకాగా ఇండియాలో మాత్రం నిషిద్ధ పదార్థమే అందుకే ఇది ధేను భావనా సంస్కృతి-అని గుర్తించటం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం - 4

పురాణ పురాగాథలు

"ఇదం వా అగ్రే నైవకించి దాసీత్ ఇత్యాదికం
జగతః ప్రాగవస్థా ముపక్రమ్య సర్గప్రతిపాదకం
వాక్యజాతం పురాణమ్"

[విద్యారణ్యుల ఐతరేయ బ్రాహ్మణభాష్యం]

జగత్తు యొక్క ప్రాగవస్థ - మొదలు ఏమిటి ? అనే చింతనతో పురాణాలు కల్పించబడ్డాయి. బ్రహ్మాండోత్పత్తి ఎలా జరిగింది ? అన్నదే తొలుత మహర్షులు వేసుకున్న ప్రశ్న. దీన్నే 'సర్గ' మని పిలుస్తారు. ఆయా దర్శనాల నేపథ్యంతో జగదుత్పత్తికి మూలాలు మహర్షులు ప్రతిపాదించారు.

సర్గశ్చ ప్రతి సర్గశ్చ వంశో మన్వంతరాణిచ
వంశానుచరితంచేతి లక్షణానాంతు పంచకమ్

అని అమరసింహుని పురాణ శబ్ద నిర్వచనం. సర్గం ఆదిసృష్టికాగా; ప్రతిసర్గం పునఃసృష్టి. ప్రతి కల్పాంతంలోనూ మరలా మరలా ఈ సృష్టి పునరావృతం ఎలా అవుతోందో చెప్పటం. దేవతల - ఋషుల గోత్రానుక్రమం వంశం. మనువుల ఉత్పత్తి మన్వంతరం. సూర్యచంద్రాది వంశపరిగణనం వంశానుచరిత్ర *

భారతదేశంలో ఉన్న పురాణాలకు కొన్ని విశిష్ట లక్షణాలున్నాయి. పాశ్చాత్య దేశాల్లోని పురాణాగాథలు (myths) తరువాత వచ్చిన సాహిత్యంపైన ప్రభావం

* అష్టాదశ పురాణాలు క్రీ.శ. 6వ శతాబ్దికిముందుటివే ఉపపురాణాలు 7-13 శతాబ్దుల్లో సృష్టించబడ్డాయి. వివరాలకు చూ. జి.వి. సుబ్రహ్మణ్యం 'మార్కండేయపురాణ' పీఠిక (1984)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూపిన మాటనిజమే అయినా, ఇండియాలో వాఙ్మయాన్ని కుదిపి వేసినంత పురాణాలు మరి ఇతర దేశాల్లో విజృంభించక పోవటం గమనార్హం.

పురాణ పురుషాజ్జాతం యథేదం జగదద్భుతమ్
తథేదం వాఙ్మయం జాతరో పురాణేభ్యో న శంసయః

[నారదీయ పు౨ ణం]

అన్ని సాహిత్య ప్రక్రియలకూ పురాణాలు మూలమని, అలాగే జగత్తులోని మానవులూ, చరాచర ప్రపంచం సర్వం పురాణ పురుష సంజాతమనిమరి ఏ ఇతర దేశంలోనూ విశ్వసించరు. బౌద్ధుల జాతక కథలు పురాణకధలకు ప్రతిరూపాలే. జైనుల తీర్థంకరుల చరిత్రలు కూడా 'పురాణ'లనే పిలవబడ్డాయి. ఆనాటినుంచి నిన్న మొన్నటి సూతపురాణం (త్రిపురనేని) ఈనాటి వృషభపురాణం (పేర్వారం జగన్నాథం) దాకా పురాణ రచన రూపాంతరాలలో కనిపిస్తూనే వుంది.

"They (Puranas) are very widely used among the common people both in original and in numerous vernacular versions and adaptations. Indeed the epics and Puranas are the real Bible of the common people whether literate or illiterate, and they are the source of half the vernacular literature"

అన్న Farquhar అభిప్రాయాన్ని* మనం జానపదాంశాల దృష్ట్యా పునర్విమర్శిస్తే పురాణాలు జానపద పురాగాధలనుంచే ప్రేరణ పొందాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జానపద విజ్ఞానులు చేసిన పరిశోధనల్ని బట్టి పురాగాధల్లో నాలుగు రకాలు కనిపిస్తున్నాయి.

1. సృష్టి పురాగాధలు (Origin myths) 2. ఆకాశ నక్షత్ర సంబంధి పురాగాధలు (myths of stars and the skyland 3. స్వర్గ, పితృలోకాలకు చెందిన

* Q. జి. వి. సుబ్రహ్మణ్యం (1984 : xii) పూర్వోదాహృత పీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురాగాధలు (myths of the heavens and of the dead) 4. వస్తువుల్ని వివరించే పురాగాధలు (myths describing Objects)

[The Encyclopaedia Americana Vol 19 : 673]

తెలుగు జానపద సాహిత్యంలో లభించిన పురాగాధలు మూడు విభాగాల కింద అమరుతున్నాయని డా. రావి ప్రేమలత తమ గ్రంథంలో అంటున్నారు :

1 సృష్టిగాథలు : వీటిలో రెండురకాలు ; ఆకాశానికి చెందినవి, భూమికి చెందినవి ప్రతిదానిలోనూ మరలా రెండురకాలు సృష్టికి సంబంధించినవి. సృష్టిలోని వివిధాంశాల స్వరూప స్వభావాల్ని వివరించేవి.

2. దేవతా సంబంధి గాధలు : వీటిలో 5 రకాలున్నాయి. 1. గ్రామ దేవతలు 2. కులదేవతలు 3. ప్రకృతిశక్తులు 4 పేరంటాండ్రు 5. పౌరాణిక దేవతల కథలు—

3. ఆచార సంబంధి గాధలు : వీటిలో మళ్ళీ మూడు ఉపవర్గాలు 1. పండుగలు 2. వ్రతాలు. 3. కుటుంబసంబంధి గాధలు.*

ముందు అధ్యాయాలలో ప్రస్తావించినట్టుగా పురాణగాధలు పుట్టడంలో ప్రధానలక్ష్యం ఆచార సంప్రదాయాలమీద కథాకల్పనద్వారా శ్రోతలలో భయభక్తులు కల్పించటమే. కాని పురాణగాధల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ 'ప్రయత్నం' (conscious effort) కనిపించదు. పురాగాధలనడుమ పురాణాలలో కనిపించే అంశాంగి సంవిధానం కనిపించదు. అవి ఎన్ని పొరలలో ఎన్నిసంస్కృతుల సమ్మేళనంతో పుడతాయో చెప్పటం కష్టం. సమాజంలోని వ్యక్తుల కార్యకలాపాల్ని క్రమబద్ధం చెయ్యటం; ఆచారకాండతో సమన్వయించటం మాత్రం అనివార్యంగా ప్రపంచంలో అన్నిచోట్లా కనిపిస్తున్న పురాగాధల లక్షణాలు.

అవ్యక్త స్థితినుంచీ సృష్టి మొదలయిందన్న ప్రాచీన మానవభావన ప్రపంచమంతటా పురాణగాధల్లో కనిపిస్తున్న ఏకైకలక్షణం. భారతీయ పురాణాలలో కూడా

* తెలుగు జానపద సాహిత్యము పురాగాధలు పు. 13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ దృక్పథం బ్రహ్మభావన / బ్రాహ్మీస్థితి / ఓంకారం / పరమాత్మ - ఇత్యాది రూపాంతరాల్లో కనిపిస్తూనే వుంది. ఇలాంటి విశ్వజనీన పౌరాణిక భావనాంశాలు కొన్ని చూద్దాం.

1. సృష్టికిపూర్వం జగత్తంతా జలమయం (బైగా, ఖయా, బిర్హోర్, బేరో గోండు, ముండా, సంతాది జాతులకథనాలు. చూ బృహదారణ్యకం; ఐతరేయం)

2. గుడ్డునుంచి ప్రాణివెలువడినట్టుగా సృష్టిఅంతా అండోద్భవమే (చైనా, ఫిన్లండ్, గ్రీకు, ఈజిప్టు, న్యూజిలాండు, ఒరియా, గోండు; రాజస్థాన్ చూ. బ్రహ్మండ పురాణం).

3. మట్టినుంచి మానవుడి సృష్టి జరిగింది. (నార్త్ అమెరికన్ ఇండియన్స్' సెనేకా ఇండియన్స్, బొలివియన్, మలేనేషియా; బాబిలోనియా; ఈజిప్టు; ముండాజాతి చూ. వినాయక జన్మం; స్కాందపురాణం)

4. యుగాంతంలో ప్రళయం వచ్చినా మహర్షులు నశించరు. (గ్రీకు, ఆలాంకియన్; ముండా; కోండు చూ. మత్స్యపురాణం : భారతం)

5. అనంతకాల యుగవిభజన : (ఓల్డ్ టెస్ట్‌మెంట్ (బైబిలు) : ప్రాచీన పర్షియాసాహిత్యం : గ్రీకు పురాగాధలు. చూ. చతుర్యుగాలు)

6. ఆత్మారాధన (anisuism): (సూర్య, చంద్ర, వాయు, వరుణ, పశుపక్ష్యాదులకు, తరులకు మానవధర్మారోపణ).

7. గణసంకేతారాధన (totenism) : (సింధూలోయ శిథిలాల్లోని జంతు' వృక్షముద్రలు; వేదాలలో జంతు వృక్షమూలాల ప్రసక్తి-శౌనక, బకదాల్భ్య' మాండూక్య, మొ. సవరల్లో, సంతాలుల్లో, శిష్టులలో కోమట్లలో కనిపించే జంతు' పక్షి, వృక్ష, శిలామూలాలు)

8. మాతృదేవతారాధన (mother godden worship) : (పౌరాణిక దేవతలకు, గ్రామదేవతలకు మధ్యగల స్పర్థ. చూ. మాతపురాణం ; బంజారాలలో 'మరియమ్మ' పూజ. ఉత్తరదేశంలో 'కోటాల్' (కోటలి=నగ్నిక)పూజ)*

---

* చూ. రావి ప్రేమలత (పూర్వోదాహృతగ్రంథం పు: 12-61) గారి వర్గీకరణను అనుసరించాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Myth is the counterpart of ritual" (Myth- Its meaning and functions; G. S. Kirk) అనే అభిప్రాయాన్ని భారతదేశంలో వచ్చిన వేద పురాణేతిహాసాలతో సమన్వయించి ఆ కథల వెనుక వున్న జానపదుల ఆచార కాండల స్వరూపస్వభావాలను గురించి విచారించిన పరిశోధకుడు ఆచార్య వాసుదేవ శరణ్ అగ్రవాలావారి 'Folk cults in Ancient India' (1970) అన్న గ్రంథంలో కొన్ని ఆసక్తికరమైన జానపదమూలాల్ని కనుగొన్నారు .

"Indian culture may well he compared to the heart of a plantain tree which is concealed with in a series of outer coverings Similarly in this culture a series of modes of religious worship have become super imposed one above another .. This culture is some-what mysterious. It is difficult to expose all its layers and decode their meanings. What has been assimilated and from where how much has been taken and how much has been given is a hard task to settle finally."

[Ch 15 Yaksha Moha : P. 165]

పురాణాల వెనుకఉన్న పురాగాథల్ని మనకు పట్టిచ్చే ప్రమాణం వాటిలో పేర్కొబడ్డ గ్రామదేవతల వివరాలు; సంబరాలు; వేడుకలు, జాతర్లు, యాగాలు, యజ్ఞాలు, ఇతర ఆరాధనా విధానాలు - అగ్రవాలాగారు వీటిని కనుక్కోవటానికే పై గ్రంథం రచించారు.

అధర్వంలోనే (11. 5-1-23) 'పాపమోచనసూక్తం'లో ఇంద్ర, అగ్ని, సూర్య, మిత్ర, వరుణ, భగ, అంశ, వివస్వాన్, సవితా, పూషా, త్వష్టా ఇత్యాదులతోపాటు వనస్పతి, ఓషధి, వీరుధ, పశుపతి, యక్ష, పర్వత, భూమి, నది, తటాక, సర్ప, దర్భ, భూతాదుల ప్రసక్తికూడా వుంది వీరిలో యక్ష రక్షోభూతాదుల ఆరాధన ముండా (ఆస్ట్రిక్) జాతులనుంచీ ఆర్యులు గ్రహించిందికావచ్చు. ఎంచేతనంటే 'రక్తబలి' ఇక్కడ ప్రధానం కాబట్టి (చూ. అగ్రవాలా : పు. 6) మాస (మాసిక), సంవత్సర (సాంవత్సరిక) వసంత (వసంతోత్సవ) ఇత్యాదిగా కాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవతాపూజ కూడా వైదికానంతర యుగాలలోనే ఆర్యులలో ప్రవేశించి వుండాలి (అదేష్టత) భూమి, పర్వత, నదీ, సముద్రాది పూజనం గ్రామీణుల ఆచారాలనుండి ఆర్యులు గ్రహించింది కావచ్చు. (పు. 7)

జానపదుల ఆరాధనా రీతులకు 'మఖ'మని పేరు. ఇంద్రుడు శతమఖుడు.* ఇంద్ర ప్రీత్యర్థమే అన్ని యాగాలూ చెప్పబడ్డాయి. దీని రూపాంతరమే 'మహ' పాణిని (అష్టాధ్యాయి : 5 1-109) 'గంగా - మహ' ప్రసక్తి తెచ్చాడు. శ్రీకృష్ణుడు చేసిన గోవర్ధనోద్ధరణం 'గిరియజ్ఞం'లో భాగం గోపాలులకు గిరియజ్ఞం ప్రధాన మని హరివంశం (2-16-9) ఇప్పటికీ దేవాలయాలకు 'గిరిప్రదక్షిణోత్సవం' ఒకటి ఆరాధనా విశేషంగా మిగిలిపోయింది.

జైన బౌద్ధ వాఙ్మయం జానపదుల పండుగలను కొన్నింటిని పేర్కొన్నవి : ఇంద్రమహ; స్కందమహ; రుద్రయాత్ర; శివయాత్ర; వైశ్రవణయాత్ర; నాగయాత్ర; యక్షయాత్ర; భూతయాత్ర; నదీయాత్ర; తటనయాత్ర; వృక్షయాత్ర; చైత్రయాత్ర; పర్వతయాత్ర; ఉద్యానయాత్ర; గిరియాత్ర (చూ. నాయాధమ్మకహ చూ. పై. పు. 9) - వీటితోపాటు ముకుంద; స్తూప; దరి; కూడ సరస్సాగర మహ లనుకూడా రాయపసేనీయసుత్త పేర్కొంటోంది

మిళిందపఞ్హ ప్రస్తావించిన గణదేవతలువీరు : పబ్బత (పర్వత); ధమ్మగిరియ (ధర్మగిరి); బ్రహ్మగిరి; పిశాచ; మణిభద్ర, పూర్ణభద్ర; చంద్రమా; సూర్యా; కాళీదేవతా; శివ; వాసుదేవ : మొ.

మానవ గృహ్యసూత్రాలు (2-15) యక్ష, జంభక; విరూపాక్ష; లోహితాక్ష; వైశ్రవణ; మహాసేన; మహాదేవ; మహారాజుల్ని పేర్కొంటున్నది. అజ్జామహ (ఆర్యామహ - స్కందమాత); కొట్టకిరియామహ / కొట్టక్రియా / కొట్టవై-దక్షిణ దేశ మాతృదేవత); ధనుర్మహ; కామమహ; బ్రహ్మమహ; (యక్షమహ.

* 'మఖ' శబ్దోత్పత్తి అస్పష్టం. మఖుడన్న రాక్షసుడు ప్రస్తావించబడ్డాడు; చూ. Vedic Index Vol 2 P. 116) పైగ్రంథం పు 8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూ. భారత - అరణ్య, విరాటపర్వాలు) రైవతకమహ (సౌరాష్ట్రంలోని పూజాది
చూ. భారతం, ఆదిపర్వం) లను కూడా పేర్కొనటం గమనిస్తే దేవతలలో కూడా శిష్ట-జానపద వర్గీకరణం క్రమంగా బలపడుతూ రావటం గుర్తించవచ్చు.

మజ్ఝిమనికాయంలో గోవ్రతికులు; కుక్కురవ్రతికులు ప్రస్తావించబడ్డారు. గోవ్రతకులు తమ శిఖల్లో ఎద్దు కొమ్ముల్ని చెక్కుకుని ఆవుల్ని మేపుతూ తిరుగుతారట; ఆవుల్లాగే గడ్డి మేయటాన్ని అనుకరిస్తారు. కుర్కురవ్రతులు కుక్కల అలవాట్లను అనుకరిస్తారు గోవ్రతం ప్రత్యేకంగా మిగలలేదుకాని 'మైలారుదేవ' సంప్రదాయంలో 'మల్లయ్య కుక్కలు ఇప్పటికీ కుర్కుర ప్రతిమలుగానే మిగిలారు

భాగవతం, భగవద్గీతలు సృష్టిలోని చరాచర పదార్థాలన్నిటిలోనూ విష్ణ్వంశను విభూతిగా నిరూపించాయి విష్ణుధర్మోత్తరాణంలో (3. 222. 28) రోచేశ (రోచ= కోరుకున్న; ఈశ=దేవుడు) దన్న గ్రామదేవతా విశేషం చెప్పబడింది. బ్రహ్మ; స్వర్గ; చక్ర; వానస్పత్తి అహరావసర (బ్రహ్మముహూర్త); కాల; ఆగ్నేయ; జల; సూర్య; గో; నియతి; విష్ణు; రుద్ర; కుమార; పిత్ర; వరుణ; అనంత; వాయు; యమ; సారస్వత; శ్రీ; వైశ్రవణ: శైల. భూ; వేద; పౌరుష-రోచనం చెప్పబడ్డాయి.

బౌద్ధులు పరమ పవిత్రంగా భావించి సారనాథస్తూపంలో చోటు కల్పించిన ఐరావత, ఉచ్చైశ్రవ, నంది, గరుడ ప్రతిమలు సింధూలోయ శిథిలాల్లో కన్పిస్తున్నాయి. ఇంకా నాగ, కుమార/స్కంద విశాఖ/గుహ, పాశ. జ్వర, మహాదేవ, వీరభద్ర, లకులీశ్వర, నందీశ్వర, నవగ్రహ కార్తికేయాది అష్టోత్తర శతదైవతమూర్తులు విష్ణుధర్మోత్తరంలో (3. 222. 1-107) ప్రస్తావించబడ్డాయి.

మత్స్యపురాణం (అ. 179 : 10-82)లో 200 మంది స్త్రీ దేవతల పేర్లు చెప్పబడ్డాయి. వాటిలో భలచ్ఛిఖి, భగానంద, శతానంద, పిప్పల, బల, అతిబల, సురభి, బిడాలి, శకుని, పిలపిచ్ఛికా, గ్రామ్య, ఉలూకీ, ఘటోదరీ, కపాలి, దుర్భగ, కరాలి, వజ్రహస్త, పిశాచి, భుశుండి, లాంగలి, ఖేటా, ధూమ్రా, త్రిజటి, కుక్కుటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైనాయకి, వైతాళి, ఉన్మత్తోదుంబరి, కేకరి, గర్దభి, విడంబిని, వినత, సురస, గోకర్ణిక, అజముఖి, రభసా, మాతంగి, కోణ, లంబస్తని, పిండజిహ్వ, జ్యేష్ఠ (అలక్ష్మి), [కాకి, హలిమ, బృహలి, పలాల. రుద్ర, ఆర్య, మిత్ర - ఈ ఏడుగురి కొడుకే లోహితాక్షుడని భారతం. అరణ్యపర్వం. 9-10 పు. 217].. ఈ పేర్లను పరిశీలిస్తే గ్రామదేవతల ఉనికి స్పష్టంగా కనిపిస్తుంది.*

అగ్రవాలాగారి పరిశోధన అత్యధికంగా ఉత్తర భారతదేశానికి చెందించే అయినా శిష్టసాహిత్యానికి సంబంధించినంతవరకు ఈ దేవతల ప్రస్తావనే అత్యధికంగా కనిపిస్తుంది పురాణ సాహిత్యం అత్యధికం అనువాద రూపంగా రావటమూ దీనికి కారణమే. శైవకవులు ప్రస్తావించిన శివశక్తి గాథలూ పురాణానుసారులుగానే వున్నాయి.

ఇక పురాణాలలో పేర్కొబడ్డ మరికొన్ని వినోదాలను జాతర్లను పరిశీలిస్తే మనకు ఆనాటి జనపదాల సంస్కృతి ఎంతో విస్తారంగా తెలుస్తుంది.

ధనుర్మఖం : విలువిద్యలో తమనైపుణ్యం ప్రదర్శించటం హరివంశాన్ని బట్టి కంసుడి ఆదేశంమేరకు అక్రూరుడు వచ్చి బలరామకృష్ణుల్ని 'ధనుర్మహం' కోసమే పిలుచుకుని వెళ్ళాడు.

ఎఱ్ఱన కూడా ఇలాగే చెప్పాడు : (కంసుడు)

"తన సంపూజ్య శరాసనంబునకు నుత్సాహంబుతో నుత్సవం
బొనరింపంగఁ గడంగె" (పూర్వభాగం పు. 182) నని.

కాని కృష్ణుడు ఈ ధనుర్మఖంలో నిజంగా విల్లును బయటవంచి తన పరాక్రమాన్ని ప్రదర్శించలేదు. రామాయణంలో శ్రీరాముడు 'శివుని' విల్లు విరిచి సీతను చేపట్టాడు. ఇలా కాకుండా కృష్ణుడు శస్త్రాగారంలోనే దాన్ని విరిచి బయటికివచ్చాడు.

* చూ. అగ్రవాలాగారి గ్రంథం : పు : 15-38.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఇట్లు ధూర్జటి ధనుర్దండదళనోద్దాముండైన రాముండునుంబోలె రామావర జుండు భోజశరాసనంబు శకలంబులుగావించి తాను గాని వాడునుంబోలె సండడిలోన సురిగియన్న మున్నుగా నల్లన సముల్లసిత గమనంబున శస్త్రాగారంబు వెలువడియె" [పు 200]*

దీన్నిబట్టి ఈ రెండు కథల్లోనూ సమానంగా ఉన్న ఈ 'ధనుర్మఖం' అత్యంత ప్రాచీనమైన వినోదంగా గుర్తించవచ్చు దక్షాధ్వర ధ్వంసంలో శివుడు వాడిన ధనువే శివధనువు. అది మిథిలేశులకు ప్రాప్తమయింది. ఈ కథాంశమే ద్రౌపదీ స్వయంవర విషయకంగా 'మత్స్యయంత్ర' భేదనంగా మనోరూపాన్ని పొంది కని పిస్తోంది. కంసవధలో ఇంకో రూపంలో వుంది.

'విలువిద్య' అసలు అరణ్యజీవితంలో మొదలైన కళారూపం. అందుకే అయ్యప్పస్వామి భక్తులు శబరిమల యాత్ర చేయడానికి ప్రారంభించినపుడు శబరి ఘట్టంలో బాణాలు విడిచే సంప్రదాయం ఆచారంగా ఇప్పటికీ మిగిలింది.

<u>గిరిమఖం</u> : హరివంశాన్ని బట్టి కర్షకులకు సీతాయజ్ఞం; గోపాలకులకు గిరియజ్ఞం సంప్రదాయమని తెలుస్తోంది. (2. 16. 9). <u>ఇంద్రమఖం</u> లేదా <u>శక్రమఖం</u> వ్యావసాయిక జీవితానికి చెందింది. అలాకాకుండా గోపాలకులు పర్వతసానువుల్లో తమ పాడిపశువుల్ని మేపుకోవటం మూలాన ఏర్పడింది గిరియజ్ఞం కావచ్చునని హరివంశంలోని గోవర్ధనగిరి సముద్ధరణ సందర్భాన్ని బట్టి తెలుస్తోంది. అంతకుముందు ఇంద్రోత్సవమే చేశేవారట. కృష్ణుడు ఈ ఉత్సవం ఏమిటని అడిగాడు.

'గోవులకు మేలుచేసిన
యీ వేలుపు గొల్లవారి యర్చనలకు నె
చ్చోవలయువాఁడు గావున
దేవేంద్రుని గొలుతుమేము దృఢతరభక్తిన్' (పు. 138)

---

* చూ. సంస్కృత మూలం. (హరి 2. 27. 61).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ఒక గోపవృద్ధుడు చెప్పాడట. అందులోనూ ఆయన అత్యంతవృద్ధుడు [తత్ర వృద్ధతమస్త్వేకో గోపవాక్య మువాచహ.. 2. 15. 4]– ఇంతమాత్రమే చాలు- ఇది జానపదుల ఆచారమనటానికి

అపుడు కృష్ణుడు వృత్తుల్నిబట్టి యజ్ఞాలుండాలి. మనం గోపాలకులం. ఇల వేల్పులను కొలవటం ఏ జాతివారికైనా ధర్మం – అంటూ ఇలా చెప్పాడు.

కర్షకులకు నెలవు గ్రామసీమావళి
యవులనడవు లిందు లాటవికుల
కడవులందుఁ గొండ దడియలు మనబోంట్ల
కింతవట్టు దెలియ నెఱుగవలయు

అదియునుంగాక పర్వతంబులు కామరూపంబులగు వేల్పులు గావున సింహశార్దూలాదుల యందావేశించి యాత్మీయంబులగు నరణ్యంబులకు బాధకులగు దుర్వినీతుల వధియించి నిజస్థానరక్షణం బొనర్చుచుఁ దమ్ముంగొనియాడు గహనోపజీవులకు ననుగ్రహంబుసేసి తదీయ ధనంబులకెల్ల దెసల సేమంబు గావించునని <u>విందుము</u> [పు 138 - 39]

ఇక్కడ <u>విందుము</u> అనేమాట 'Legend' అన్న స్పష్టమైన అర్థాన్ని చెబుతోంది. బంజారాలు ఇప్పటికీ గిరిసానువుల్లోనే నివసిస్తూ ఆవుజ గోత్ర సంస్కృతిని పరిరక్షించుకొంటూ వస్తున్నారు. మంచి గోపాలకులు కాబట్టే వారికి 'సుగాలీ'లనే పేప వచ్చిందని పరిశోధనల వల్ల తెలుస్తోంది. దీన్నిబట్టి గోపాలకులు 'గోత్రభిత్పూజ' చేయటమే సనాతన సంప్రదాయమని కృష్ణుడు వారిని తన మాటవైపు తిప్పుకొన్నాడు.

చేయునైరి తిరేనిఁ జేయింతు మిమునిది
బలిమినైన నన్ను వలతురేని
బ్రియముదప్పకుండఁ బెద్దతికంబుతో
గొండపండు నియ్యకొండుఁ సేయ (పు. 140)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిరియజ్ఞంలో ప్రధానం తిండి తీర్థాలు. పల్లెవారంతా ఒకచోట చేరి విందు భోజనాలారగించటం. ఆటపాటలతో దేవుడిని ఆరాధించటం.

కై సేసి గోపాల కాకునులొండొండ
యాబాలవృద్ధులై యరుగు దేర
దగ దళత్కుసుమావతంసులై గోపకు
మారు లంతటికిని దారకడఁగఁ
బాయసంబులు నపూపంబులు మోదకం
బులునులోనగు నన్నములును బెక్క
మాంసంబులును హృద్యమధువులు బహువిధ
వ్యంజనంబులును దధ్యాజ్యదుగ్ధ
ములును గావళ్ళ బండ్లను వలయుభంగి
గొని యథోచిత జనము లింపొనరనడువ
వివిధ వాదిత్రములు మ్రోయ వృద్ధగోపు
లోలిన భరింప జాతర యొప్పమిగిలె (పు. 141)

బంజారాలలో ఈ వ్రజ సంస్కృతి ఇప్పటికీ సళోయ్ (Saloi) అన్న విందు భోజన పద్ధతిలో మిగిలిపోయింది. తాండా మొత్తం భాగంపంచుకునే ఈ విందులో ప్రధానం రక్తంలో ఉడికించిన మాంసపదార్థాలు. హృద్యమధువులు సరేసరి.

మహాభారతంలో కూడా ఈ గిరిమఖ ప్రసక్తివుంది. అర్జునుడు తీర్థయాత్రలు చేస్తూ పశ్చిమంగా వచ్చి ద్వారకను చేరాడు. అపుడు యాదవులు రైవతకోత్సవం చేస్తున్నారు.

ఋషివంటి నన్నయ్యగారు కూడా ఈ ఉత్సవాన్ని జానపదుల ఉత్సవంలాగే రమణీయంగా చిత్రించారు.

పొలుపుగ పూసికట్టి తాడిభూరివిభూతి ప్రకాశితంబుగా
గలయఁగఁ దత్పురీ జనులు కాంస్యమృదంగ ముకుంద వేణుకా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాళపటహధ్వనుల్ సెలగ నాటలఁ బాటలు నొప్ప నెల్లవా
రలు జనిచేసి రర్చనలు రైవతకాద్రికి నుత్సవంబుతోన్

[1-8-174]

రేవతి బలరాముని భార్య. ఆకొండపేరు రైవతకాద్రి. ఈ పేరు మల్లయ్య, మల్లమ్మ లాంటిపేరే. మరి వారు యాదవులు కదా! వారి అలంకారాలు ఎలా 'మొరటు'గా ఉండాలో అలాగే నన్నయ వర్ణించాడు

గురుకుచ యుగ్మముల్ గదలఁ గ్రొమ్ముడులందుసఁ బుష్పముల్ పయిం
దొరగ నిదాఘ బిందు వితతుల్ బెదరన్ మదిరామదంబునం
బరవశలయ్యు నింపెసఁగఁ బాడుచుఁ దాళముఁగూడ మెట్టుచుం
దరుణియ లొప్పనాడిరి ముదంబునఁ దమ్మజనాళి మెచ్చగన్

[1-8-175]

కృష్ణుడు రుక్మిణీ సమేతంగా ఈ నృత్యం చేసినట్టు చెప్పకపోవటమే శిష్టసాహిత్యమంటే. అయినా సుభద్ర మాత్రం పాదచారిణిగా ఆ కొండచుట్టూ అర్జునుడు తన మగడు కావాలంటూ ప్రదక్షిణ చేసిందట [1-8-178]. ఆ కొండమీద భోజాంధక వృష్ణి నాయకులున్నారట. [అంధకులే ఆంధ్రులయ్యారని చరిత్ర పరిశోధనల నిరూపణం. తెలుగు దేశంలోని ఆలయాల్లో గిరిప్రదక్షిణోత్సవం ఇప్పటికీ మిగిలింది] ఆశ్వమేధిక పర్వంలో (59.4) మరలా ఈ రైవతకోత్సవ ప్రసక్తివుంది. తెలుగు దేశంలో గిరి-వనమహోత్సవాలు జానపదుల వేడుకల్లో చాలా ప్రాచీనకాలం నుంచీ ఉన్నాయని తెలిపేది పాల్కురికి సోమనాథుని 'పర్వత ప్రకరణం'.

సనుదెంచు పరుసలోఁ జనుదెంచు భక్త
జనములు సనుదెంచు చాళియెట్లనిన...

జంగమకోటు : బొడవగు సంబువుల్ బెడగగు పసిడి
గొడంగులు బావలుఁగూడ లోహంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పావలు, దంతంబు పావలు, రాగి
పావలు, వాగెల పాదరక్షలును... (పు. 307)

రాగికుండలములు, రాగి నందులును
రాగినూలులు, దొడ్డ రాగి కంకెలును
రాగియుంగరములు, రాగిదండములు... (పు. 312)

వృద్ధతపోధనులు: జనలేక శాల్మీద్వ సగమట్టలు విడి
సిన పాత్రలగు గూడ చెప్పట్టలును... (పు. 314)

మిండజంగాలు: మిక్కిలి కట్నము ల్ మేలిచందనము
చెక్కలు నెలివత్తి చిక్కణంబులును
గస్తూరి మొదలుగాఁ గలుగు సుగంధ
వస్తువులును గూడ వాసించినట్టి
కరమొప్ప బాగాల కైరగుళియల
కరటాలు సున్నంబు కరటాలు నిండిన
యడపతిత్తులు మూపులందు ధరించి (పు. 317)

రారోరి బగుత లేరా లంజకనుచు
నారంగ. ద్రవయమున కడిగి తెచ్చుటలు (పు. 318)

ఇట్లా ఆ పర్వతాన్ని అధిరోహిస్తూ మల్లన్నను ప్రార్థిస్తూ పోతున్నవారిలో పిచ్చుకుంటులు కూడా ఉన్నారు. చెంచులున్నారు. అందరూ ఆనాటినుంచీ ఈనాటి దాకా ఈ గిరియజ్ఞంలో ఇలాగే ప్రార్థిస్తారు.

'చేదుకోమల్లయ్య చేదుకోవయ్య' (పు. 370)

ఇటీవలి సంవత్సరాలలో చెలకుపల్లి జమదగ్ని శర్మగారు 'గిరిప్రదక్షిణ' కావ్యం వ్రాసి ఈ 'గిరిమఖ' సంప్రదాయం ఇంకా ఉందని నిరూపించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రమఖం : వర్షాధిదేవత ఇంద్రుడు కాబట్టి 'సీతా' యజ్ఞమనే పేరుతో ప్రసిద్ధమైనది ఇదే. జనక మహారాజుకు 'నాగేటి' చాలులో దొరికింది కాబట్టి 'సీత' అన్న పేరు పెట్టాడు అపుడు ఆయనకూడా యాగంచేయటానికే భూమిని దున్నుతున్నాడు. సీత కథ తొలిరూపం ఇదే.

మహాభారతంలో ఉపరిచరవసువు వృత్తాంతంలో ఇంద్రయజ్ఞ ప్రసక్తి వుంది చేదిభూపాలుడు ఉపరిచరవసువు శాస్త్రిలమేరకు ధర్మం తప్పక పాలించాడు. ఈ రాజు వర్ణధర్మపాలనానికి సంతసించి ఇంద్రుడు వరాలిచ్చాడు. విమానమిచ్చాడు. ఇంద్రమాల ఇచ్చాడు. దుష్టనిగ్రహ శిష్టపరిపాలన క్షమమైన వేణుయష్టి నిచ్చాడు. ఆ వసువు ఆ వేణుయష్టికి మహావైభవంగా ఇంద్రోత్సవం చేస్తూ వచ్చాడు.

[1-3-23, 24]

ఈ వేణుయష్టికే ఇంద్రధ్వజమని పేరు. అప్పటినుంచే రాజులంతా ఈ ఉత్సవాన్ని క్రమంతప్పక చేస్తూ వచ్చారు. ఇదే రూపాంతరాలుపొంది బలరాముడి 'హలంగా' మారింది. కాళిదాసు రఘువంశంలో కూడా ఈ 'ఇంద్రయష్టి' ప్రసక్తి తెచ్చాడు. (4. 3).*

దక్షిణదేశంలో కూడా ఈ ఉత్సవం ప్రచారంలోకి వచ్చిందని 'శిలప్పదికారం' సాక్ష్యమిస్తోంది. 'శక్ర' నవమనే పేరుతో ఈ వేడుక దక్షిణదేశంలో నిలిచింది దీనికి సమాంతరంగా యూరోప్‌లో ట్యూటానిక్ ప్రజలలో 'May pole' సంబరాలున్నాయనికూడా అగ్రవాలా తమ గ్రంథం (పు. 63)లో గుర్తించారు.

ఇతిహాసాలలో ప్రస్తావించబడ్డ ప్రతివేడుకా గ్రామీణ జీవితంలో ఎలా ముడిపడివుందో చెప్పటానికే ఈ రెండుమూడు ఉదాహరణలు చర్చించాను ఒక వేడుక జానపదాంశను ఎప్పుడు నిరూపిస్తుందంటే అది ఆనాటినుంచీ ఈనాటి దాకా ఏదో ఒక రూపంలో నిలిచివున్నప్పుడే.

---

* భాసుడు 'బాలచరితం'లోనూ: శూద్రకుడు 'మృచ్ఛకటికం'లోనూ ఇంద్రోత్సవాన్ని ప్రస్తావించారు. హేమచంద్రుడు 'దేశినామమాల'లో: భరతుడు 'నాట్యశాస్త్రం'లోనూ దీన్ని ప్రస్తావించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ అధ్యాయాన్ని ముగించే ముందు మహాభారతంలో అతి ప్రధాన తత్త్వంగా చెప్పబడిన యక్షతత్త్వం వెనుక దాగివున్న జానపద సంస్కృతిని ప్రస్తావించటం చాలా అవసరం. 'యక్షగాన'మనే పేరుతో ఇప్పటికీ కళారూపంగా మిగిలిపోయిన ఒక ప్రక్రియ ఎంత పురాతన సంస్కృతీ శిథిలాలపైన ఆధారపడి వుందో చూపడం కోసం ఈ చర్య అవసరమవుతోంది.

మనకు తెలియని మహాతత్త్వం ఒకటుంది. దానిపేరు యక్షతత్త్వం దానికి ఇదమిత్థమయిన రూపంలేదు. ఏరూపంలో పూజించినా దానికే చెందుతుంది. అన్న ఈ ఏకదైవీ భావన (monotheism)*ను భారతీయులు కొన్ని వేల సంవత్సరాల మీద సాధించారు. ఈ దైవీ భావనకు 'యక్ష' తత్త్వమని పేరు ఋగ్వేదం నుండీ గృహ్య సూత్ర, దీర్ఘనికాయ, జాతక, జైన ఆగమ, పురాణ, కావ్య, నాటకాలన్నింటిలోనూ భారతీయులు అర్చించింది ఈ యక్ష తత్త్వాన్నే. ఇండియా నలుమూలలా ప్రాకి వున్న జానపదీయమైన సాంస్కృతిక వారసత్వం ఈ భావన.

గారడీ బొమ్మల్లాగా 12 అడుగుల ఎత్తున ఉత్సవ విగ్రహాలు యక్ష-యక్షిణులనే పేర్లతో జైన మందిరాల్లో [ఉదాహరణకు 'ధర్మస్థలం - కర్ణాటక -అణ్ణప్ప ఆలయం] నూ, పాండవుల విగ్రహాలని తమిళనాడు - ఆంధ్ర సరిహద్దు (ధర్మపురి ప్రాంతం) ల్లోనూ కనిపించేటప్పుడు మనకెవరికీ ఇవి ఆర్య పూర్వ యుగంలో అత్యున్నత స్థానం పొందిన ఆరాధనకు చిహ్నాలని గుర్తుకు రాదు. కాని చరిత్రలో జరిగింది మాత్రం అదే.

రామాయణంలో ప్రజాపతి తొలుత నీటిని సృజించాడు, ఆ జల రక్షణకోసం సృజింపబడ్డవారు ఇరుతెగలయ్యారు రాక్షసులు, యక్షులు (ఉత్తరకాండ 6-4-13) మహాభారతంలో కూడా అరణ్య పర్వంలో పాండవులు నీరు త్రాగడానికి వెళ్ళిన కొలను సంరక్షకునిగానే యక్షుడు చెప్పబడ్డాడు వాడు 'మహా భూత' స్వరూపుడుగా భయంకర రూపంతో ధర్మజుడికి కనిపించాడు.

---

* అద్వైతం (non-duality) కన్నా భిన్నం ఈ భావన. అద్వైతం పదార్థ చైతన్య సంబంధి భావన అది శిష్యులకు సంబంధించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహద్ యక్షం భువనస్య మధ్యే
తపసి క్రాన్తం సలిలస్య పృష్టే.

అని బ్రహ్మ వచనం. ఈ మంత్రంలో మొదటి పాదం శిష్ట భావన. రెండో పాదం జానపదుల భావన. జానపదుల ఆచార కాండ అంతా యక్షుని జలాగ్ని రూపంగా భావించటంతో ముడిపడి వుంది.

ఆ యక్షుడు ఎలా వున్నాడో ఆంధ్ర మహా భారతం ఇలా వర్ణించింది. ఆ యక్షుడు అశరీర భూతమట. (3-7-390). తక్కినవారికి కనిపించలేదు. ధర్మజునికి తొలుత ఒక రూపంలో కనిపించాడు. ధర్మజుడు వేడగా.

నిలిచెం దాళ సముచ్ఛ్రితాంగుడు మహానిర్ఘోష సంతర్జితా
ఖిలభూత ప్రకరుండు దీర్ఘవిపుల గ్రీవుండు దంష్ట్రా సము
జ్జ్వల వక్త్రుండు విరూపలోచనుడు దీప్తస్ఫార తేజోఘనుం
డలఘుండా సరసీతటాగ్రమున నయ్యక్షుండు ఘోరాకృతిన్.
(3-7-419)

ఇలా కాకుండా మహద్బ్రహ్మంగా చెప్పబడిన 'యక్షుడు' కేనోపనిషత్తులో వర్ణింపబడ్డాడు. ఆ యక్షుడే ఇంద్రాదులకు విజయం సంపాదించిపెట్టాడు. ఆ యక్షుని స్థానంలోనే 'హైమవతి' ప్రత్యక్షమయింది ఇది శిష్ట భావన.

ఆ విధంగా ధర్మరాజుకు కనిపించిన 'ఘోరాకృతి' ఒక నియమం చెప్పింది.

'కావున మదీయంబులగు ప్రశ్నంబులకు త్తరంబు
సెప్పుము' [3-7-422]

తన అనుమతి లేకుండా నీరుతాగినవారు చస్తారు. తాను అనుమతి ఇవ్వాలంటే తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అవే 'యక్ష ప్రశ్నలు' గా సుప్రసిద్ధాలు. దీన్ని 'బ్రహ్మోద్య' మని సంప్రదాయం చెప్పింది. 'Riddles' (ప్రహేళికలు - సంప్రశ్నలు) వేదంలోనే సుప్రసిద్ధాలు. జానపదుల విద్య అంతా ఇలా ప్రహేళికల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపంలోనే వుంటుంది. ఈ ప్రశ్నోత్తర విధానం ఇప్పటికీ ఉత్తర దేశంలో 'ప్రశ్న వ్యాకరణ' మనే సంప్రదాయంగా యక్షపూజా విధానంలో మిగిలి వుంది. దీన్ని 'గాహావల్లాయ'. అనే పేరుతో పిలుస్తారు (చూ. అగ్రవాలా పు : 195).

ఈ ప్రశ్నలు చాలా సాధారణంగా కన్పించినా సమాధానం అతిగహనంగా వుంటుంది కురుమాండలికంలో ఈనాటికీ ఈ ప్రశ్న లడుగుతారు :

ఏజీ కౌన్ జగత్ మేఁ ఏక్ హై ?
ఏజీ కౌన్ జగత్ మేఁ జాగ్ తా ?

పూనకంవచ్చిన పూజారి (యక్షుడు) ఈ ప్రశ్నలు అడిగితే భక్తులు ఇలాచెబుతారట.

ఏజీరామ్ జగత్ మేఁ ఏక్ హై
ఏజీ ధరమ్ జగత్ మేఁ జాగ్ తా

భారతంలోకూడా యక్షుడిలాంటి ప్రశ్నలే అడిగాడు :

మొనసి నిద్రించియును గన్ను మూయదెద్ది
పుట్టియును జేతనత్వంబుఁ బొరయదెద్ది
యరయ రూపుగల్గియు హృదయంబు లేని
దెద్ది వేగంబు కతమున నెద్ది వొలుచు? [3-7-437]

దీనికి ధర్మరాజు సమాధానాలు చూడండి..

అనినఁ గన్నుమూయదు సుప్తమయ్యుమీను
పుట్టియును గ్రుడ్డు చేతనం బొరయకుండు
హృదయరహితంబురారూప మేఱు రయము
కతన వర్తించుననిచెప్పెఁ గౌరవుండు [3-7-438]

* పంజాబీ భాషలో నాదహల్లులు శ్వాసాలవుతాయి. ఘోడా→కోడా / భేన్→ఫేన్ ఇత్యాదులు చూడవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జైనంలో యక్షుడే మహా 'వీరు'డుగా చెప్పబడ్డాడు. ప్రతి జైనపురాణంలోనూ 'యక్ష' తత్త్వం కీలకమైన పాత్రనిర్వహిస్తుంది ఈ 'వీర' సంప్రదాయమే 'బీర్' (బ్రహ్మ) అనేపేరుతో దేశమంతటా నిండింది. వీరప్పగుళ్ళు, వీరభద్రస్వామికి సంబంధించినవి 'బీర్' శబ్దమే పంజాబీ భాషా ప్రభావంతో* మధ్యయుగాలలో 'పీర్'గా మారిందని అగ్రవాలాగారి ఊహ. పీర్లు హస్తరూపంలో పూజింపబడినా-వాటిఎత్తు 'యక్ష' రూపాల్ని పోలివుంటాయి. పల్నాటి చరిత్రకూడా 'వీరుల'కథే. 'కల్లుప్రతిష్ఠ' ఒకరకంగా రూపాంతరం పొందిన యక్ష ఆరాధనే.

యజ్ఞమొక్కటే ఆర్యుల ప్రధాన ఆరాధనా విధి కాగా, అనార్య జాతుల సమ్మేళనంలో రాను రాను ఒక హైందవ పూజా విధి రూపు దిద్దుకున్నది.

'పత్రం పుష్పం ఫలం తోయమ్' – ఈ రూపాలలో నన్ను ఎలాగైనా అర్చించవచ్చని భగవంతుని గీత. ఈ విధానం దాక్షిణాత్య నాగరికతనుంచి వ్యాపించి వుండవచ్చు. గీత వాద్య నృత్య రూపమైన యక్షగాన కళార్చన ఈ సంస్కృతిలో పుట్టిందే కావచ్చు. 'జక్కుల' వారినుంచో, 'కురవంజి' నుంచో యక్షగాన పద్ధతిని చూడాల్సిన అవసరం లేదు. యక్ష గానంలోనూ 'బహురూప' ధారణ చాలా ప్రధానమైన అంశం కావటంవల్ల 'తోలు బొమ్మలాట' లాగానే సంస్కృతీ పరమైన సంప్రదాయ నేపథ్యంలోనే యక్షగానమూ రూపుదిద్దుకొన్నదని భావించవచ్చు.

యక్ష గానాలకు 'వస్తు' నిర్దేశంలేదు ఉత్తర దేశంలో రామ సంస్కృతి ప్రభావంతో 'రామలీల' గా పరిణమించిన కళారూపమే అంతకు పూర్వయుగాలలోనే దక్షిణ దేశంలో 'యక్షగాన' మయింది. కేరళలో 'కథాకళి' కోసం ధరించే ముఖబింబాల్ని పరిశీలిస్తే కనిపించేవి ఘోర కృతులే తప్ప ప్రసన్న కృతులుకావు.

ఇలా భారతంలోని 'యక్ష' ప్రసక్తి వెనుక ఎంతో విస్తారమైన జానపదుల ఆరాధనా రీతులు దాగి వున్నాయి; ఇది పురుష తత్త్వం-తో ముడిపడిన భావన.

శక్తి తంత్రం:- ఇంతవరకు చర్చించినదాని కన్న ప్రాచీనమైన జానపద సంస్కృతి 'శక్తి' తంత్ర సంబంధి భావనలో వుంది. భారత దేశంలో దక్షిణదేశంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పల్లె పల్లెలకూ కనిపించే ఆరాధన గ్రామ దేవతల అరాధన మారెమ్మ, గంగమ్మ, సుంకులమ్మ, నూకాలమ్మ, అంకాళమ్మ, మైసమ్మ, మహూరమ్మ, మూలస్థానమ్మ, ఇవి స్థాన దేవతల పేర్లలో కొన్ని. దుర్గ, కాళి, భవాని, లలిత, శ్రీవిద్య ఇలా ఏర్పడ్డది శిష్ట శక్తి తంత్రారాధన. ఆటవిక దశనుంచీ మానవ సమాజాన్ని ఆశ్చర్యంలో ముంచిన విషయం ప్రత్యుత్పత్తి స్త్రీకి ఉత్పత్తిలో ఉన్న ప్రత్యేక భూమిక కారణంగా పూజలన్నీ స్త్రీ ప్రాధాన్యం కలిగి పెరిగాయి. దిగంబర పూజ, యోని (లతా) సాధన, శ్రీచక్రోపాసన ఇవి ఒకే శక్తి పూజయొక్క రూపాంతరాలే.* తంత్ర పద్ధతులు కాలక్రమంలో అవైదికాలని ముద్రపడి అక్కడక్కడా 'Culb' గా మిగిలి పోవటంవల్ల శిష్ట సాహిత్యంలో మనకు శక్తి తంత్రం ప్రతిబింబిస్తుంది కాని ఆ ప్రాచీన స్వరూపాలతో మాత్రం కాదు. బలుల రూపంలో. పూర్ణ కుంభ, సర్వతో భద్ర మండల, శ్రీ చక్ర, మాయా రూపాంతరాలతో శక్తి తంత్రం కనిపిస్తుంది.

ఆదిశంకరుల కాలానికే త్రిశక్తులుగా లక్ష్మి, సరస్వతీ, పార్వతులు స్థిరపడ్డారు. కాని ఏ క్రమంలో ఒకరు ఒకరితో కలిసిపోయారో తెలుసుకోవాలంటే వేదాలలోను, బౌద్ధ జాతక కథలలోనూ పేర్కొబడ్డ శ్రీ దేవతాసంప్రదాయం చూడాలి **

చిన్న చిన్న పురుష దేవతలంతా కాలక్రమంలో వాసుదేవ తత్త్వంలో కలిసిపోయారని సంప్రదాయాన్నిబట్టి తెలుసుకోవచ్చు. భారతంలో

'భగవాన్ వాసుదేవోఽపి కీర్త్యతేఽత్రి సనాతనః'

అనే మాటలో వాసుదేవ తత్త్వం శిఖరాయమాణమైందిగా భావించబడింది. అలాగే స్త్రీ దేవతా ఆరాధనలన్నీ క్రమంగా 'శ్రీ'లో కలిసిపోయాయి. అందుకే శ్రీకారంతో కార్యాలు మొదలు పెట్టడం; శుభ కార్యాలకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ కావటం బౌద్ధ పూర్వ యుగంలోనే జరిగివుండాలి.

మిళింద పఞ్హలో శ్రీ దేవత ప్రస్తావించటం దీనికి నిదర్శనం. ఆమె శ్రీ దేవి.

---

* వివరాలకు చూ. దేవీప్రసాద ఛటోపాధ్యాయ 'లోకాయత' పు. ౨౮౯ - ౬౫౮.

** చూ. అగ్రవాలాగారి పూర్వోదాహృత గ్రంథం : పు 148 - 149.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుష సూక్తంలో ఆ పురుషుడికి శ్రీ,లక్ష్మి అనే ఇద్దరు భార్యలున్నారని చెప్పడం గమనించాలి.

శ్రీ (హ్రీ)శ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ -

ఈ సపత్నీ స్థితిరాక పూర్వం ఈ యిద్దరూ వేరువేరుగా అర్చనలు పొందారు. శ్రీ - విష్ణుపత్ని. లక్ష్మి - దామోదరుని పత్ని.

భారతాన్ని ఆధారంగా వీరితోపాటు ఇంకా కొన్ని జంటల్ని గుర్తించవచ్చు. శచి - ఇంద్రులు; రుద్రాణి - శంకరులు, సావిత్రి - బ్రహ్మలు; షష్ఠి గ్రహములు (విరాటపర్వం = శ్లో, 347.)

ఇప్పుడు శ్రీ సూక్తంలో చెప్పబడ్డ రీతి చూడండి.

శుద్ధ లక్ష్మీ ర్మోక్ష లక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ
శ్రీర్లక్ష్మీ ర్వలక్ష్మీ శ్చ ప్రసన్నా మమ సర్వదా.

ఇలా శ్రీ - లక్ష్మి ముఖంగా వ్యాపించిన భావన 'ప్రవృత్తి' (Prosperity) కి సంబంధించింది కాగా; ఈ సంప్రదాయానికన్నా ప్రాచీనమైన భావన 'మాయ' అనే పేరుతో ఉపనిషత్తులు గుర్తించింది ఒకటి కనిపిస్తోంది. ప్రకృతినంతా మాయ అని పిలిచారు

మాయాంతు ప్రకృతిం విద్యాత్
మాయినంతు మహేశ్వరమ్.

- శ్వేతాశ్వతర ఉపనిషత్తు 4.10.

మాయోపాసన 'అసురీ విద్య' అని శతపథ బ్రాహ్మణం (11-4-3-11.)

శాంతి పర్వంలో (218-6) మాయను శ్రీతో పోల్చి చెప్పటంవల్ల 'అసురీ' 'దేవత' గా మాయ స్థిరపడిందని చెప్పవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుద్ధుని తల్లి 'మాయా'దేవి తండ్రి శుద్ధోధనుడు, ఈ పేర్లను గౌణార్థకాలుగా గ్రహిస్తే శంకరుని 'మాయ' నివాసం వెనుక ఉన్న వైదిక సంస్కృతి తెలుస్తుంది. శంకరుని తరువాత శిష్ట సాహిత్యంలో అంతటా పురుష ప్రధాన దైవభావనే కనిపిస్తుంది. —ఎవరో నాథకవులు, వైష్ణవ కవులు తప్పా అందరూ 'మాయ' వాదంలో పడవారే.*

మార్కండేయ పురాణంలో చెప్పబడ్డ 'మహామాయా' వర్ణన చూడండి.

ఏ మహామాయచే నీ చరాచర బహు
భూత జాలంబులు పుట్టుచుండు
నే మహామాయచే నెల్లలోకంబులు
మోహసాగరమున మునుగుచుండు
నే మహామాయచే నెట్టి విద్వాంసులు
బుద్ధు లెఱుంగమి భ్రుంగుచుండు
నే మహామాయచే నింతయు గ్రమ్మఱ
నవసానవేళ చల నణఁగుచుండు.

నా మహామాయ సుమ్ము మహానుభావుఁ
డన సమస్త జగత్కర్త యనఁగనాది
దేవుడన వెలింగెడు విష్ణుదేవు యోగ
నిద్రయైన మహామాయ భద్రమూర్తి. (6-32.)

'నివృత్తి' ముఖంగా 'ప్రకృతి' ని దర్శించే శిష్ట పద్ధతి ఇదే కాని దీని మూలం జానపదీయమైనదే అనటానికి ఈ 'మాయ' కేవలం నిద్రకాదు.

---

* ఉత్తరదేశంలో మట్టుకు మాతా→మాయా→మాయి (షిర్డీసాయి ఆరాపం 'ద్వారకా మాయి') పేరుతో శ్రీమాయి పూజ ఇంకా మిగిలేవుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోగనిద్ర:

నీవ సావిత్రివి నీవ సంధ్యవు దేవి
నీవె తల్లివి సుమ్ము నిఖిలమునకు
నీవ సర్వంబును నిర్మింతు సతతంబు
నీవ యీ విశ్వంబు నెమ్మి దాల్తు
లీల నీతయు నీవ పాలింతు కరుణచే
సకలంబు దుది నీవ సంహరింతు
సృష్టి రూపవును సుస్థితి రూపవును నీవ
సంహృతి రూపవు జనని నీవ.

శ్రీయు బుద్ధియు ధృతియును హ్రీయు నీవ
పుష్టియును శాంతియును నీవ తుష్టి నీవ
యీశ్వరియు నీవ జగములకెల్ల మోహ
రాత్రి కాలరాత్రివి మహారాత్రి నీవ (6-40.)

శిష్టులు విరుద్ధ భావాలను ఏకత్ర సంఘటితపరచి దానికి 'పేరు' పెట్టుకోగలరు. కాని జానపదుడిలో ఈ భావనా వైరుధ్య ముండవు. వాడికి తెలిసింది మంచి-చెడు; పుట్టుక - చావు; జయం - అపజయం. అందుకే లక్ష్మిని సంపదకు; సరస్వతిని చదువుకు; పార్వతిని శక్తికి సంకేతాలుగానే పూజిస్తాడు. ఈ శ్రీభావన శిష్టుల్లో మాత్రమే వుంది. యోగనిద్రను 'నగమణి' అని 'శాంకరి' అని రెండు విధాలుగానూ పిలిస్తే జానపదుడు అర్థంచేసుకోలేడు విష్ణువు చెల్లెలు పార్వతి - ఆమె వైష్ణవి, నారాయణి; అనాలి. అపుడు అమె శివుని భార్య కావాలి - విష్ణువుకి కాదు.

ఈ అధ్యాయాన్ని ముగించేముందు దక్షిణ దేశంలోంచి ఉత్తర దేశం వైపు వ్యాపించిన 'కొట్టవి' దేవతను గురించి కొంత చర్చించాలి. ఆర్య సంస్కృతి పెరగగా అంతకు ముందున్న గ్రామ దేవతలు ఏ రూపాంతరాలు పొందారో నిరూపించే చక్కనిసందర్భమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలుత 'కొట్టవి' ఒక 'రాక్షసి' గా భావించబడింది. తరువాత ఈమెకే దుర్గ, ఉమ అనే పేర్లు వచ్చాయి.* జైన సాహిత్యంలో కొట్టకిరియా మహ అన్న ఒక జాతర కూడా చెప్పబడింది నాయధమ్మ వ్యాఖ్యానాన్ని బట్టి మహిష వాహిని ఐన దుర్గకు కొట్టక్రియ అనే పేరు వచ్చింది. (మైసూరు చాముండికి మహిషాసుర మర్దిని అని పేరు ఆ గుడి ప్రాంతంలో మహిషాసురుని 12 అడుగుల విగ్రహం వుంది కూడా - తొలుత ఆటవిక దైవతంగా ఉండిన కొట్టవి తరువాత దుర్గగా అక్కడ స్థిరపడి వుండాలి,)

భాగవతాన్ని బట్టి బాణాసురుని తల్లి కోటరా అని తెలుస్తోంది.

తన్మాతా కోటరానామా
నగ్నాముక్త శిరోరుహా (10-63-20)

నగ్న కబంధ విగ్రహాలపూజ కోలారు, అలంపూరుల మొదలగు సుప్రసిద్ధ శైవ క్షేత్రాలన్నిటిలోనూ వుంది. కొట్టవి అశుభ దైవతమని బాణుడు హర్షచరిత్ర రాశాడు. కల్పద్రుదు కోశకర్త కేశవుడు; అంబికగా కొట్టవిని ప్రస్తుతించగా, హేమ చంద్రుడు నగ్నమూర్తిగా చెప్పాడు.

నగ్నాతుకోటవీ (అభిధాన చింతామణి 3-98)
నగ్నా వివస్త్రా యోషిత్ ముక్తకేశ్ త్యాగమా:
కోటనేలజ్జా వశాల్ యాతి కోటపీ —

ఆచార్య అగ్రవాలాగారు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆవరణలోనే కొట్టవి (కోటామాయ) గుడిని చూశారట (పు. 159) ఆల్మోరాజిల్లాలో కోట్‌లాఘర్‌ని కొట్టవి జన్మస్థాన మంటారట.

హింగుళా (గుజరాత్ ప్రాంతం పశ్చిమం) దేవిగా, చర్చికగా (వామనపురాణం) పిలువబడింది కూడా ఈ కోటవి అనే తెలుస్తోంది. చర్చిక కూడా నగ్న దేవతే.

* V. A. Agrawala 'Ahichchatra Terracottus', Ancient India. (No. 42 P. 15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇత్యేవ ముక్త్వావరదేన చర్చికా భూయోఽను యాతా
గిరి విన్ద్యావాసినీమ్
మాహీం సమంతాద్ విచ చార సుందరీ స్థానమ్ గతా
హింగులకాత్రి ముత్తమమ్.

[వామన పురాణం 70 45]

ఇంతకు ముందు చర్చించిన 'మహామాయ' కూడ దుర్గకు గుప్తుల కాలంలో ఏర్పడ్డ ఒక భాగవత రూపమే. హింగుళా గుజరాత్‌లోనూ; (బంజారులు ఈ దేవతనీ పూజిస్తారు) మేవార్ - గుజరాత్‌లలో 'గణగోర్' (రానుదేవి-అంటారు.)* కర్నాటక బీదర్ ప్రాంతంలో 'అమ్మ' వారి పూజ (నగ్నంగా): ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లోని నగ్న కబంధ పూజలు - ఇవన్నీ ఒక కాలంలో ఆటవికులు (స్త్రీలు) నగ్నంగా పొలంలో చేస్తూ వుండిన ప్రకృతి ఆరాధన రూపాంతరాలే. పశ్చిమ బెంగాల్‌లోని రాజాబంశీ → కోచ్ తెగలనుండి ఒక ఉదాహరణం చూడండి ;

"Whenever a drought occurs in North Bengal, the women folk of the Raj bamsis or kochs ...Strip themselves Stark naked and, in their state of nudity, dance before the image of their rain god"

[Devi Prasad Chattopadhyaya : Lokayata : P. 291]

స్త్రీ పురుష సమన్వయ తంత్రం :

ఈ అధ్యాయం ప్రారంభంలో వేసుకున్న ప్రశ్నకుసమాధానం ఇక్కడ చూద్దాం స్త్రీ పురుష శక్తులు రెండూ కలిసి ఈ సృష్టి ఏర్పడిందని జానపదుడు దర్శించిన దశలో పుట్టిన గాథలు ప్రపంచం మొత్తంమీద వ్యాపించి వున్నాయి. రెండు భిన్న శక్తులు అవసరమైన అవయవాలు. వీటితో ఏర్పడే అనయవి సృష్టి. కథల్లో మనకి కనిపించే అంశాలివి :

1. ఒక ఋషి తిని పారవేసిన ఆకో, పండో తినటం
వల్ల ఆడది గర్భం పొందటం (శాలికంకలికథ)

* రాన్‌దలాదేవి - అనికూడా పిలుస్తారు. ఈమె ఇరానియన్ దేవత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 పక్షి గుడ్డు పెడితే అది పగిలి మనుష్యుల సృష్టి

[మొహమి గరుడ పక్షి : దాని గుడ్డులోంచి కిహం దిలిలోల్ :
పాండురాజు పుట్టాడు]

3. కోడిగుడ్డు సొననుంచి భూమి ఏర్పడటం

[సవరలకథలో రమ్మ - భిమ్మల కోడిగుడ్డు సొన భూమిగా మారింది.]

4. ఒక కాయ రెండు చెక్కలై భూమిఆకాశాలు కావటం

[సొరకాయ నీటిలో తేలుతూవచ్చింది] ఆ బుర్రలోంచి స్త్రీ పురుషులువచ్చారు.

పై నాల్గు సందర్భాలలోనూ 'గర్భం', 'గుడ్డు', 'కాయ', సమానమైన భావనాంశం. అది నీటిలో తేలుతూ రావటం ఒక సమాన సందర్భం. భూమ్యాకాశాలు దంపతులు—మాతాపితలు—ఇదొక దృష్టి. ఈ దృష్టులన్నీ వేదంలో ప్రతిబింబిస్తున్నాయి.

7966

ద్యౌః మేపితా - జనితా నాభిరత్ర
బంధుర్మే మాతా పృథివీ మహీయం [ఋగ్వేదం]

ఇక్కడ ఆకాశం తండ్రిగా; భూమి తల్లిగా చెప్పబడ్డాయి.

శివుని వీర్యం గంగచే భరించబడి సప్తమాతృకలు పెంచగా షణ్ముఖుడు పుట్టాడని స్కాంద పురాణం.* ఇక్కడ కూడా రేతస్సు నీళ్ళలో తేలినట్టున్న కల్పన గమనించాలి. ఈ నీరే మూలప్రకృతి రూపమైన అపస్సు. ఇదే మాతృదేవత - మహాయోని.

ఈ సందర్భంలో జానపదకథల్లో ఉన్న మరొక అంశం కూడా గుర్తించాలి. గోండులకు చెందిన పాపినిరాల దృష్టి సంయోగం నుంచి కాలికంకలి పుట్టిందన్న కల్పన శిష్టవాఙ్మయంలో ఎలా కనిపిస్తోందో చూద్దాం.

* చూ. తుమ్మపూడి కోటేశ్వరరావుగారి 'కుమారభారతి' పీఠిక (1980)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకమనేకంకావాలన్న సంకల్పం మానక సృష్టి. 'తదైక్షత బహుస్యాం; తత్తేజ ఐక్షత; తా ఆపఐక్షంత' వంటి శ్రుతి వాక్యాలు ఈక్షణ కర్మను గురించి చెబుతున్నాయి. బ్రహ్మసూత్రాలలో ఈక్షత్యధికరణం - సంకల్పం సృష్టిగా ఎలా మారుతోందో చెబుతున్నాయి పంచభూతాలు - జీవులు ఏర్పడిన తరువాత మైథునసృష్టి. కాలికంకలి (కంకాళకాలి) స్వయంభువైన శక్తిరూపిణి. ఆమె సృష్టిని పాపి-నిదా (ఇదా)లు సంకల్పించారు. అలాగే శరద్వృషి ప్రాణశక్తి. కాలి ఆకు తినటం-ఆ ఆకు అశ్వత్థ బీజరూపం - సృష్టికి మూలం కాబట్టి.

మరో అంశం 'ఋతుస్నాన' విషయం. ప్రతి జానపద కథలోనూ ఆడది ఋతుస్నానం చెయ్యటానికి నదికి పోయినపుడు ఆవిడకు గర్భం రావటం.

మాతాపితు రమృత ఆబభాజ
ధీత్యగ్రే మనసాసంహి జగ్మే
సాబీభత్సుః గర్భరసానివిద్ధా
నమస్వంత ఇదుపవాకమీయుః [ఋగ్వేదం I. 164. 8]

[విశ్వఋతమూర్తులైన మాతపితలు మనోబుద్ధులలో సంయోగాన్ని పొందారు అప్పడామె గర్భరసంతో - ఋతుమతి (బీభత్సు)గా వుంది. అప్పడు ప్రపంచమంతా ఆమెను అర్చించింది,]

సా 'బీభత్సు' అనే మాటను అగ్రవాలా ఇలా వ్యాఖ్యానించారు.

"The abhossent waters are the mother principle in its turbid form, permeated by matter and unfit for production."

[Vision in Long Darkness P. 43]

దీన్ని కుమారస్వామి జన్మ వృత్తాంతంతో సమన్వయిస్తే; "కుమారస్వామి కథలో తెల్లుపనముంది. అది శరత్తులోనే వికసిస్తుంది. కాబట్టి శరత్తు గర్భ ధారణకు ప్రతీక"*

* చూ. తుమ్మపూడి కోటేశ్వరరావుగారి 'జానపద కవిత; ప్రతీకాత్మకత' భాష- జానపదం; పు. 35

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాభారతంలో నుంచి ఒక సందర్భాన్ని ఉదాహరిస్తాను.

"అద్దేవయానిం బరిగ్రహించినపుడ తెద్దనం బగుట నేనును భవత్పరిగ్రహంబ కావున నన్నుం గరుణించి నాకు ఋతుకాలోచితంబుఁ బ్రసాదింపవలయుననినన్" [1-3-175]

"అది యెట్లని యడిగిన శర్మిష్ఠ లజ్జావనత వదనయయి యిట్లను నెందేని నుండి యొక్క మహాముని నిఖిల వేద వేదాంగ పారగుండు వచ్చి ఋతుమతి నైయున్న నన్నుం జూచి నాకుఁ బుత్రోత్పత్తిఁ బ్రసాదించెననినన్" [1-3-181]

'ఋతు' విషయం సభాపర్వంలోనూ ప్రస్తావనకు వచ్చింది.

'అనుచుడాయ వచ్చిన నక్కోమలి రజస్వల నన్ను ముట్టకు మేక వస్త్రనయి యున్నదాన గురుజన బంధు జనాధిష్ఠితంబయిన సభకు నెట్లు రానేర్తును ? [2-2-215]

ఇప్పటికీ ఇండియా మొత్తంమీద శిష్టవనితలు ఋతుసమయంలో గుడిగోపురాలకు, యజ్ఞ పూజాదులకు దూరంగానే వుండటం గమనిస్తే ఒకనాటి జానపదాచారం ఎంత బలవత్తరమయిందో మనకు తెలుస్తుంది అందుకే సాహిత్యంలోకి ప్రవేశించింది. మానవ సృష్టికి సంబంధించిన కడపటి అంశం 'అయోనిజత్వం' ఇది కూడా జానపద శిష్ట సాహిత్యాలలో సమానంగా ఉన్న అంశం.

కమ్మవారి పణతి కథలో నాయకురాలు నాగమ్మ, వీరరుద్రకథలో రుద్రుడు ఎలా అయోనిజులో అలాగే పురాణాల్లో సీత, ద్రౌపదులు కూడా. ఈ అయోనిజత్వ భావన జానపదుల్లోని 'దివ్య' ఆచారకాండకు సంబంధించింది. ఆత్మ విశ్వవ్యాపి- అది ఏ రూపాన్నైనా పొందుతుందన్న భావనే ప్రాణం / ఆత్మ తుమ్మచెట్టులో; చిలకలో; పుట్టలో ఇలా నానారూపాలలో వుంటుందన్న కథాకల్పనల్లో కనిపిస్తుంది. అందుకే పేరంటాళ్ళు చనిపోయి (చూ. కృష్ణకుమారిగారి 'తెలగు జానపదగేయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాథలు పు. 81) పాముగా, ఎర్రకలువగా, పుట్టశిలగా, తులసిచెట్టుగా; రకరకాలుగా పునర్జన్మ పొందటం గమనించవచ్చు.

ఈ భావన విశ్వజనీనమనటానికి 'ఇలియడ్' కథను ప్రమాణంగా గ్రహించి పరిశీలించవచ్చు అక్కడకూడా ప్రొటిసిలస్ సమాధిమీద 'ఎల్మ్' చెట్టు మొలిచింది. అది ఎంతఎత్తు పెరిగిందంటే ట్రాయ్ తీరం కనిపించేంత—.

సృష్టికి సంబంధించిన సంఖ్యలలో కొన్ని విచిత్ర సంగతులున్నాయి. వాటిని కూడా మనం పరిశీలించాలి.

ఒకరాజుకు ఏడుగురు కొడుకులు.. వేటకువెళ్ళారు. ఏడు చేపలు తెచ్చారు. సముద్రాలు ఏడున్నాయి - మాతృకలు ఏడుగురు— అరుగురు కూతుర్ల తర్వాత ఏడవవాడు తమ్ముడు.... ఇలా సప్తసంఖ్య కొన్ని కథల్లో కనిపిస్తుంది. ఋషులు ఏడుగురే.

విశ్వతి - అగ్ని - సప్తపుత్రకుడట.
'అస్య అత్ర అపశ్యం అగ్నిం సప్తపుత్రమ్'
[ఋగ్వేదం 1-164-1]

సూర్యుడితోను సప్తసంఖ్య ముడిపడింది.

'సప్త సప్త మహాసప్త సప్త ద్వీపా వసుంధరా
సప్తార్క పర్ణమాదాయ సప్తమీ రథసప్తమీ'

రథసప్తమిరోజున ఏడు జిల్లేడు ఆకుల్ని దేహంమీద ధరించి సూర్యస్నానాలు చేస్తారు.

ఇలాగే 9 ఘడియలు; 33 మంది; 77 మంది దేవతలు- ఇలా కొన్నిసంఖ్యలు నియతంగా పునరుక్తం కావటం గమనించాలి. శతరుద్రీయంలో ఈ సంఖ్య ప్రతీకాత్మకతపుంది.

ఏకాచమే త్రిసశ్చమే పంచచమే సప్తచమే
నవమచమే ఏకాదశచమే త్రయోదశచమే... ఇత్యాది.

1-3-5 7-9-11-13 ఇలా 'Primes'తో కూడిన పరిగణన శిష్టడికి సంబంధించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరి గౌరికి సంబంధించినవి 2-4-8-; 1-9 కూడా ఆమెకు సంబంధించినవే.

గౌరీర్మిమాయ సలిలాని తక్షత్యేక పదీ ద్విపదీ సా చతుష్పదీ
అష్టాపదీ నవపదీ బభూవిషీ సహస్రాక్షరా పరమే వ్యోమన్

అని దేవీ సూక్తం.

వ్రతాలలో 'దోరబంధనం' చాలా ప్రధానమైన అంశం. వరలక్ష్మికి 9; షోడశ గౌరికి 16; అనంతపద్మనాభస్వామికి 14; ఇలా ముడులలో కూడా ప్రతీకాత్మకత కనిపిస్తుంది

కడపటి ఈ విశ్వాన్ని అంతా 'సువర్ణభాండం' (బంగారు గుడ్డు)గా భావించిన భారతీయుల దృష్టి. దీనికి మూలరూపం గుమ్మడిపండు. చాలాగాథల్లో (చూ. మాత పురాణం) అవతారపురుషుడు గుమ్మడిపండు లోంచి పుట్టినట్టు కల్పన కనిపిస్తుంది ఆకాశంలోంచి ఊడిపడటం లాంటిదే గుమ్మడిపండులోంచి రావటం. శిశువును గుమ్మడిపండుతో పోల్చటం గేయాలలో వుంది

ఈ విశ్వాన్ని 'అశ్వత్థ' వృక్షమని కూడా ఉపమించటం కనిపిస్తుంది. ఊర్ధ్వమూలమధశ్శాఖం.... ఇత్యాది గీతోక్తి ప్రసిద్ధం. భారతం ఈ ఉపమానం వాడుకొంది; మొత్తం కథానిర్మాణంలో లోకంలోని కథ దివ్యలోకాల్లో కల్పినట్టుగా నిర్మించాడు వ్యాసుడు. కౌరవపాండవులందరూ దివ్యలోకాలనుంచి అవతరించి మళ్ళీ ఆలోకాలకే మహాప్రస్థానం చేశారని కల్పించాడు. ప్రతి జానపదకథలోనూ ఈ 'అవ్యక్త' జనుస్థానం వుంటుంది. ఇదే భారతీయ పురాగాథల్లోని 'దివ్య' లక్షణం

నాగపూజ :

నాగుల్ల చవితికి నాగన్న నీకు
పొట్టనిండ పాలు పోసేము తండ్రీ !

అని బసవరాజు అప్పారావుగారు పాట పాడారు. అందరికీ పామంటే భయం. దేశమంతటా నాగపూజ వుంది. కర్ణాటక, ఆంధ్ర సరిహద్దులలో ఈ నాగపూజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అత్యధికం. ప్రతివూరి ముందటా నాగులరాళ్ళు - రాగిమాను - రచ్చబండ - వేపమాను తప్పకుండా కనిపిస్తాయి. గొడ్రాళ్ళు సంతానంకోసం నాగదేవతను పూజిస్తారు.

యక్ష పూజకన్నా ప్రాచీనమైంది నాగారాధన అని చరిత్ర పరిశోధనలు చెబుతున్నాయి. ఋగ్వేదంలో 'నాగ' ప్రసక్తిలేదు ద్రావిడనాగరికత నుండే 'నాగ' సంస్కృతి ఆర్యులలో ప్రవేశించి వుండవచ్చు. కాని బ్రాహ్మణులలో, బౌద్ధ, జైన ఆగమాల్లో నాగ ప్రసక్తివుంది. పృథివి సర్వరాజ్ఞిగా; విష్ణువును శేషశయనునిగా బ్రాహ్మణులు పేర్కొంటున్నాయి. పృథ్విని కద్రువన్నారు. సురసఅన్నారు. ఇవి సర్వనామాలు.

పురాణాలలో రెండు ప్రధాన సంఘటనలు నాగ-గరుడ సంబంధితాలున్నాయి. (1) నాగ గరుడవైరం (2) జనమేజయ సర్పయాగం ఈరెండూ మహాభారత కథతో ముడిపడివున్నాయి

అమృత సాధనకు సంబంధించిన అంతర్జాతీయ పురాగాధ 'holy grail' దీన్నిగురించి అగ్రవాలాగారు రాసిన ఒక అంశం చాలా ముఖ్యమయింది.

ఆ సమయంబున మున్నమరేంద్ర విజితులై
యహిలోకమున నున్న యసురవరులు
ధృతరాష్ట్రనందను తెగువ యెఱింగి యా
త్మీయపక్ష క్షయస్థితికి వగచి [3-6-41]

దుర్యోధనుడి పూర్వజన్మ వృత్తాంతాన్ని కూడా దైత్యులు ఎరుగుదురు. శివుడు దైత్యుల తపస్సుకి సంతోషించి వజ్రదేహంతో సుయోధనుడిని సృష్టించారట (42, 43, 44).

ఈ కథను మొత్తం భారతంమీద పరిచిచూస్తే కౌరవపాండవుల నడుమ తగాదా కేవలం ఆస్తికిమాత్రం సంబంధించిందికాదని - దానికి మూలమయిన తెగల తగాదా వుందని సంశయించే అవకాశం కలుగుతోంది.*

---

* There was some outstanding strife between the Family of Takshaka and that of the Kuru-Pandavas,

(Agrawala : opcit : p. 105)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బౌద్ధ జాతకకథలలోనూ, పంచతంత్రంలోనూ 'సర్ప' గాథలు లెక్కకు మిక్కుటంగా వున్నాయి. కద్రూ-వినతల సంతానం మధ్య స్పర్ధ శతపథంలోను; సామవేదంలోను; తాండ్య బ్రాహ్మణంలోను వున్నందువల్ల భారతంలోకి ఆ కథ ప్రతీకాత్మకంగా ప్రవేశించి వుండాలి. అప్పటినుంచి విశ్వనాథవారి 'వేయిపడగలు' దాకా 'పాము' లేనికథలేదు వేదాంత విద్యకు పామును ప్రతీకగా భారతీయులు గ్రహించారు *

కుమార విద్య : సృష్టికథనాన్ని గురించిన యోగమార్గం 'కుమార విద్య'గా చెప్పబడింది నన్నయ రాజరాజును గురించి 'కుమారవిద్యాధరుడు' [1-'-4]అని చెప్పాడు. ఈ కుమారవిద్య స్వరూపం ఏమిటో మనకు తెలియదు. కాళిదాసు 'కుమారసంభవం' నమూనాగా తెలుగులో నన్నిచోడుడు 'కుమారసంభవం' రాశాడు. అప్పటినుంచి ఇప్పటిదాకా భారత రామాయణాది అన్ని శిష్టగ్రంథాలలోనూ కుమార స్వామికథ కనిపిస్తూనేవుంది. ఆధునికయుగంలో తుమ్మపూడి కోటేశ్వరరావుగారు 'కుమార భారతి' అనే కావ్యాన్ని రచించి తామేకూర్చిన విపులమైన పీఠికలో ఈ విద్యాసంప్రదాయాన్ని గురించి విపులంగా చర్చించారు.

శతపథ బ్రాహ్మణంలో కుమారసర్గముంది దాన్ని అనుసరించి అగ్ని అష్ట మూర్తులు గలవాడు నవమమూర్తి కుమారస్వామి (6.1.3). ప్రజాపతి వాక్కు నుండి జలాన్ని సృష్టించాడు. అతడాజలాల్లో ప్రవేశించాడు. ఒక అండం ఉదయించింది దానినుండి వేదంపుట్టింది అండబీజం తొలుత అగ్నిగా ప్రభవించింది. దాని పెంకు భూమి (6.1.1).

ఇలా సూక్ష్మంగా చెప్పబడ్డ సృష్టి కథనాన్ని భారతంతో సమన్వయించిచూస్తే కుమారకథకు ఒక రూపంవస్తోంది. ఋషులు యజ్ఞం చేస్తున్నారు వారి పత్నులను అగ్ని కామించాడు. అగ్ని భార్య స్వాహాదేవి ఆ ఋషిపత్నులరూపంధరించి అగ్ని బీజ వంగ్రహణంచేసి శరవణంలో నిక్షేపించింది. రామాయణంలో స్కందోత్పత్తి

* సిథియన్లకు చెందిన ఆరాధనం 'పాము' పూజ అని పరిశోధనలంటున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథలో శివబీజం ధాత్రిపై ప్రవహిస్తే దానినుండి నిఖిలబీజాలు పుట్టాయి. ఇలా కుమారవిద్య సృష్టి విద్య

ఈ కథలోని యోగభూమిక ఏమిటంటే— కుమారుడంటే షణ్ముఖుడు షట్ కృత్తికలు షణ్ముఖాలు. ఇవే షట్చక్రాలు. మూలాధారం పృథివీతత్త్వం. స్వాధిష్ఠానం జలం. మణిపురం అగ్ని. అనాహతం వాయువు. విశుద్ధి ఆకాశం ఆజ్ఞ-మనోబుద్ధ్యహంకారాలు. అష్టమూర్తులివే. సహస్రారం నవమతత్త్వం. బీజం వ్యక్తం కావటం ఒక సృష్టి. దీనినుండి తత్త్వాన్వేషణ చెయ్యటం యోగం. ఇదీ సృష్టి. అష్టతత్త్వాల పైనున్న శివతత్త్వమే మేరుదండం. ఇదే కాశం. సృష్టిలో జలతత్త్వం. విశ్వం పద్మకాండం. ఈ కాండంలోని చైతన్యం కుమారుడు కాగా మేరుదండంలో ప్రాణాయామం చేత ఉత్థితకుండలినీ స్వరూపం, సుబ్రహ్మణ్యుడు.

ఇడా పింగళలు, యమునా గంగలు; సరస్వతి సుషుమ్న. సరస్వతీ సైకతంలో సోమతీర్థం సమీపాన కుమారుడు 'దేవసేనాపతిగా అభిషిక్తుడయ్యాడు. విశాఖుడంటే మేరుదండం. దాన్ని వంచటమే విశ్వవిజయం. యోగి షట్చక్రభేదనం ద్వారా చేస్తున్నదిదే.

కుమారుడు నెమలివాహనుడు. నెమలి, కోడి, - కాలప్రతీకలు.* హంస అవ్యక్తనాదం. కుక్కుటం వ్యక్తస్వరం. అంచేత కాలాతీత అర్ధస్వరూపం కుమారుడు. సరస్వతీ స్వరూపుడన్నమాట.

విశ్వం సర్పరాజ్ఞి అని వేదం ఇదే కుండలిని. నెమలి సర్పభుక్కు. అది విశ్వభంజక, నెరసి కుమారుడు చిత్రశిశువు.

భారతీయ జానపద విజ్ఞానం 'mysterious' అని పండితులు ఎందుకు భావించారో కుమార కథకన్నా ప్రబలమైన నిరూపణం దొరకదు- వివరించడానికి.

"పై చారిత్రక గతిపేరే తారకుడు. ఋతమే కుమారుడు. వ్యష్టి చైతన్యం లేదా జీవుడు మహచ్చైతన్యంతో విడిపోవటమే అసురభావం. అదే తారకుడు...

* హ్రస్వదీర్ఘప్లుత స్వరోచ్చారణకు కోడికూతను అష్టాధ్యాయాదులు ప్రమాణంగా చూపాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది సృష్టి విషయం తప్పా చారిత్రక కథకాదు (కాబట్టి ఆర్యద్రావిడ యుద్ధాలు కావు)."

దక్షిణదేశంలో 'కుమారస్వామి' ఆరాధన సుప్రసిద్ధం.* కుమారుడు పర్వత ప్రాంతదైవమని తోల్‌కాప్పియం వర్ణిస్తున్నది. కురువనాడు అనే పర్వత ప్రాంతముంది. మురుగన్ దాని అధిపతి.

కపిలర్ రాసిన కురుంజి పాట్టులో శ్రీవల్లీ పరిణయం వర్ణింపబడింది. నక్కీరుడు (క్రీ.పూ. 3- క్రీ.శ. 3) అరుమురుగప్పాదై అన్న మహాకావ్యం కుమారకథే.

శ్రీలంకకు ఈశాన్యంగా కథీల్‌గాం అనే స్కందక్షేత్రముంది. ఇది కార్తికేయ శబ్ద వికారమట (> కథీర్).

శ్రీవల్లికథ సంస్కృతంలోలేదు. అంటే ద్రావిడ సంస్కృతిలో పుట్టింది కావచ్చు. ఈ కథనిండా అద్భుతాలే. ఆమె తీగలపై పుట్టింది కాబట్టి వల్లి అయింది. ఆమెపంట చేలను కాస్తుండగా స్కందుడు (కందసామి) ఆమెనుచూచి మోహించి పెండ్లి చేసుకున్నాడు.

ఉత్తరదేశంలో క్రీ.పూ. 3, 4 శతాబ్దులలో 'సుబ్రహ్మణ్య' సంప్రదాయం ఉన్నట్లు తెలుస్తోంది. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో, పతంజలి భాష్యంలో స్కంద ప్రసక్తి వుంది. క్రీ. పూ. 2-4 శతాబ్దుల్లో పంజాబును పాలించిన యౌధేయుల నాణాలపై సుబ్రహ్మణ్య మూర్తులున్నాయి.**

పాశ్చాత్య దేశాలలోనూ ఈ కథతో పోలికలున్న గాథలున్నాయి. హెర్మెస్-దీర్ఘదారు స్తంభంనుంచి పుట్టాడట అది ఆర్కేడియన్ పర్వతం కిల్లెనీ - అన్న

* యోగసంప్రదాయంలో 'సుబ్రహ్మణ్య' ఆరాధన విధిగా కనిపిస్తోంది. షిర్డీ, సత్యసాయి భజనల్లో ఈ ప్రసక్తివుంది.

** నకుల దిగ్విజయ సందర్భంలో యౌధేయ రాజ్యం కార్తికేయున్ని కుల దైవతంగా కల్గిందిగా మహాభారతం చెప్తోంది. (సభాపర్వం 2-32-5-7)

11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చోట ఉందట దాని ప్రక్కనున్న గుహలో హెర్మెస్ పుట్టాడు. అతనికి మరో పేరు Eros. Dolphin అతని వాహనం [మన్మథుడు మీన కేతుడు].

ఈ విశ్వజననీ ఇతిహాసాన్ని సమీక్షించి ఆచార్య కోటీశ్వరరావుగారు అంటున్నారు.

"దీన్నిబట్టి ఈకథ మానవ సుషుప్త : లేదా విశ్వ సుషుప్త చేతనా సంబంధ మైనదే తప్ప భౌతిక కథకాదు" అని.

[చూ 'కుమార భారతి' పీఠిక పుటలు 1-55]

ఆచార్య అగ్రవాలాగారు 'ఖందమహ' (స్కంధమఖం) అన్న జానపదుల ఆరాధనా విధానాన్ని గురించి పూర్వోదాహృత గ్రంథం (పు. 69-96) లో చర్చించారు. పాళీసాహిత్యంలో 'ఖంద' ప్రసక్తిలేదు. ఋగ్వేదంలోనూ 'స్కంద' మూలాలు కనిపించటం లేదు. అధర్వవేద పరిశిష్టంలో 'ధూర్త' కల్పమని ఒకటుంది అక్కడ స్కందుని ప్రసక్తి వుంది.* స్కందపూజ 'ధూర్తయాగ'మని పిలువ బడింది. ఏనుగు, సింహం. పులి, నెమలి స్కందుని వాహనాలుగా చెప్పబడ్డాయి. (తమిళ సాహిత్యంలోనూ స్కంద > కంద శబ్దమే మిక్కిలి ప్రచురం అన్న విషయం ఇక్కడ అనుసంధించుకోవాలి) సద్యోజాతుడని. ఉగ్రకుమారుడని పిలువ బడ్డాడు. శాలకటంకట అని కూడా పిలువబడ్డాడు (ఇదొక రాక్షసునిపేరని రామా యణ భారతాలు సాక్ష్యమిస్తున్నాయి). యాజ్ఞవల్క్యస్మృతి (1 285)లో గణపతి కల్పంలో శాలకటంకటుడు దుస్స్వప్నాల్ని పోగొట్టే దైవతంగా చెప్పబడాడు. కుష్మాండు డని కూడా పిలువబడ్డాడు

* రాహుల్ సాంకృత్యాయన్ 'జయయౌధేయ' అన్న చారిత్రకనవలలో ఈ యౌధేయులు చంద్రగుప్తునిచేత తరుమబడి విదేశాల్లో తలదాచుకున్నా రని చెబుతున్నాడు. సప్తకుమారీ కథలప్రసక్తి, కుమారామాత్యుని ప్రసక్తి ఆనవల్లో ఉండటంవల్ల ఈకథ మౌలికంగా అనార్యసంస్కృతిలో పుట్టిందే అని సంశయించడానికి అవకాశం వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"The juxtaposition of these names in the list gives a hint that the origin of Skanda was from the lower stratum of a tutelary deity; The evidence from the Mahabharata throws welcome light on the origin and development of the celt of Skanda. Originally Skanda was reckoned as one of the Pisacha host. In the first stage of evolution Skanda was assimilated to the cult of Rudra; in the second stage to that of Agni; and in the third stage to that of Indra. As a result of the lost sublimation he was accepted as the husband of Devasena i e; the divine army of Indra"

[P : 70]

దక్షిణ దేశంలో 'బాలగ్రహ' దోషాలకు, పిల్లల అనారోగ్యాలకు కుమారుణ్ణి ప్రధానంగా పూజించే ఆచారం ఇప్పటికీ మిగిలివుండటాన్నిబట్టి కుమారునికథ దేశీయమైన ఒక 'వీరుని' గాథగా భావించడానికి అవకాశం వుంది.

పురాణగాథలు 'ఇతిహ్యక్రమ' అన్న పండిత న్యాయం మీదే ఆధారపడి వున్నాయి. అందుచేత పురాణగాథల్లో ఎన్ని కథాచక్రాలున్నాయో అన్నిటినీ పురాణ గాథలలో సమన్వయించడానికి అవకాశం వుందని సూచించుటమే ఈ అధ్యాయం చేసిన పని.

పురాణ వాఙ్మయం కావ్య వాఙ్మయానికి మూలమయిందన్న విషయం పండితులు గుర్తించే ఉన్నారు. తరువాతి అధ్యాయం ఈ అంశాన్ని వివరిస్తుంది.

ఆసుర మూలాలున్న కథలన్నింటినీ వైదిక సంస్కృతిలోనికి ఆకర్షించటమే భారతీయ పురాణాలు సాధించిన పని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం 5

కావ్య వీరగాథలు

కావ్యాలకు ప్రసిద్ధమైన ఇతివృత్తం కావాలని నాయకుడు ధీరోదాత్త, ధీరోద్ధత. ధీరలలిత, ధీరాశాంతులలో ఒకడు కావాలని శిష్టసంప్రదాయం భావిస్తోంది. ఇతివృత్తానికి ప్రసిద్ధి 'వీరు'ని చరిత్రవల్లే వస్తుంది. ఆదికావ్యంగా స్తుతించబడ్డ శ్రీరాముని కథ మహావీర చరిత్రమే. 'రామం సత్య పరాక్రమం'-'రామో విగ్రహవాన్, ధర్మః' - ఇత్యాది విశేషణలు రాముడిలోని ధర్మవీరాన్ని ప్రతిష్ఠిస్తాయి. భారతంలో కావ్యలక్షణాలను కవిత్రయం స్థాపించినా అది ప్రధానంగా ఇతిహాసమే. కొన్ని వీరుల కథల సమాహారమది. అలా కాకుండా రామకథ తొలికావ్యంగా పేరు తెచ్చుకోవటానికి వెనుక వీరగాథలు ఏర్పడే తీరువుంది.

"The popular ballad is a simple narrative poem relating opic events as seen through the medium of a lyrical temperament, popular in origin or by transmission, and fifted In oral cirulation" [A. H. Krappe 'Science of Folklove' 1930 173]

రామాయణంలో ప్రధానమైంది ఈ 'lyrical' స్వభావం. వీరగాధ (ballad) ఒక మహావీరునికథ సమాజంమీదచూపే తక్షణ ప్రభావం (immediate impact) లోంచి పుడుతుంది. అదొక ధార్మికావేశం. దాన్నే స్థూలంగా 'రసం' అని మనం గుర్తించేది. శ్రీరాముడు వనవాసం నుంచీ విజయలక్ష్మితో తిరిగి వచ్చాడు. లోకమంతా ఆయన్ని కీర్తిస్తుంది. ఆ సమయంలో వాల్మీకి మహర్షికి నారదుడు రామాయణం రచించమని ప్రబోధించాడు.

కోన్వస్మిన్ సాంప్రతంలోకే గుణవాన్ కశ్చవీర్యవాన్
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యోదృఢవ్రతః (1-1-2)

అని వాల్మీకి అడిగాడు ఎవరా వీరుడు ? అప్పుడు నారదుడు చెప్పాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక్ష్వాకు ప్రభవో రామో నామ జనైశ్శ్రుతః
నియతాత్మా మహావీర్యో ధృతిమాన్ ద్యుతిమాన్ వశీ (1-1-8)

ఆ మహావీరుడు రాముడని జనశ్రుతి అన్నాడు నారదుడు. వాల్మీకి సీతా చరిత్రను, రామాయణాన్ని అద్భుతంగా రచించాడు. దీన్ని ఎవరు ప్రయోగిస్తారు ? అని చింతిస్తూండగా ముని వేషధారులైన కుశీలవులు స్ఫురించారు.

'పాఠ్యే గేయేచ మధురం తంత్రీలయ సమన్వితమ్'

గా ఆ కృతిని గానం చేశారు.

ఆసీనానాం సమీపస్థా విదం కావ్యమగాయతామ్
తచ్ఛ్రుత్వా మునయస్సర్వే బాష్పపర్యాకులేక్షణాః
(1-4-15)

అపుడు ఆ మునుల కళ్ళలో నీళ్ళు తిరిగాయి. సరిగా వీరగాధలు ఇలాగే పుట్టాయి. శివకవులు రచించిన భక్తుల గాధలువిన్నా, పల్నాటి వీరచరిత్ర విన్నా, మనకు కలిగే అనుభవం రోమాంచకంగా వుండటానికి ఈ ధార్మికావేశమే కారణం. రామాయణ సంస్కృతి ఇండియాలోనూ, విదేశాలలోనూ భిన్న మతాలలోనూ, జనప్రియ కథల్లోనూ అల్లిబిల్లిగా అల్లుకుపోవడానికి వీరచరిత్ర కావటమే కారణం. 'ఇలియడ్' గ్రీకు మహావీరుల కావ్యమేకదా।

ఇటీవలి పరిశోధనల వల్ల తెలుస్తున్న విషయం ఏమిటంటే హోమర్ 'ఇలియడ్' కావ్యాన్ని రాయకముందే వీరగాధల రూపంలో గ్రీకువీరుల కథలు ప్రజల నాల్కలపైన ప్రచారంలో వున్నాయని. ముఖ్యంగా హెలెన్ - పారిస్‌లు 'లేచిపోవటం' అప్పటికే వారికందరికీ ప్రీతిపాత్రమైన కథ. అలాగే రామాయణానికి వాల్మీకి ఒక రూపం ఇవ్వకముందే దానికి ప్రజలలో నానారూపాలతో ప్రచారం వుంది. భారతకథ ప్రపంచంలో మరెక్కడాలేదు. కాని రామాయణం మాత్రం విశ్వకథ. ఇలియడ్‌లో 'elopment'గా ఉన్నది. రామాయణంలో 'అపహరణ' మయింది. అక్కడ 'హెలెన్' ప్రధానం కాగా ఇక్కడ 'రాముడు' ప్రధానమయ్యాడు. దీన్ని ఆధారంగా 'మాతృ' ప్రధానమైన కథ వాల్మీకికి ముందు 'పితృ' ప్రాధాన్యమున్నకథగా ఇండియాలో స్థిరపడి వుండవచ్చని తెలుస్తోంది. 'సీతాయాశ్చ'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రితం మహత్' అన్న వాల్మీకిమాట 'జనశ్రుతే' కావాలి కాని వాల్మీకి చేత ఈ కథకు పురుషప్రధానమైన వైదిక రూపం ఇవ్వబడింది.*

ఈదృష్టితో రామాయణ కథలు ఎన్నివిధాలుగా వ్యాపించి ఉన్నాయో పరిశీలించి అది వాల్మీకిచేత శిష్టకథగా ఎలా మారిందో చూద్దాం. తెలుగులో భాస్కర రామాయణం మొదలు విశ్వనాథవారి 'కల్పవృక్షం' దాకా వాల్మీకి నమూనాలోనే రామాయణ కావ్యాలు వచ్చాయి. అవాల్మీకాంశాలుగా ఏవి చెప్పబడుతున్నాయో అవన్నీ 'దేశియ' మూలాలనుంచి వచ్చిచేరినవే.

పద్మపురాణం ఇస్తున్న సాక్ష్యన్నిబట్టి వ్యాసులు అనేకులు. విష్ణుపురాణం 28 'మంది' అని చెబుతోంది. అలాంటి వ్యాసులలో ఒకడు వాల్మీకి.

ఇప్పుడు పురాణాలలో కనిపించే రామకథలోని రూపాంతరాలు (formal variations) చూద్దాం.

పద్మపురాణం : సీతా స్వయంవరానికి ఇంద్రుడు రావణుడు వస్తారు. చాకలి మాటలు విని రాముడు సీతను అడవికి పంపుతాడు.

స్కాందపురాణం ; హనుమంతుడు రుద్రాంశ. రామలింగ ప్రతిష్ఠను రాముడు చేశాడు

శివ పురాణం : శివుడు ఆజ్ఞాపిస్తే రాముడు అవతరించాడు.

అగ్ని పురాణం : మంథరమీదనున్న కోపం - పట్టాభిషేక వైఫల్యం - రామ వనవాసం.

దేవీ పురాణం : శూర్పణఖ ముక్కు చెవులు తరిగింది రాముడు.

బ్రహ్మ వైకర్త పురాణం : మాయసీతను అగ్ని సృష్టించింది. ఆ సీతనే రావణుడు అపహరించాడు.

కూర్మ పురాణం : మాయసీతనే రావణుడు హరించాడు

---

* వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసాదాసీత్ సాక్షాద్రామాయణాత్మనా-
అన్న శ్లోకమే దీనికి నిదర్శనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మాండ పురాణం	: రామాయణం అధ్యాత్మకథ - సాంకేతికం.*
బృహద్ధర్మ పురాణం	: సీతను రావణుడు తాకడు.
అధ్యాత్మ రామాయణం	: సీత మాయసీత - రావణుడు మోక్షంకోసం సీతను అపహరించాడు - లక్ష్మణుడు 12 సంవత్సరాలు ఉపదేశ వ్రతం చేశాడు - రావణుడి ఉదరంలో అమృత భాండాలున్నాయి - రామ హృదయం / రామశీత ఒకటి వుంది.
అద్భుత రామాయణం	: సీత మందోదరి కూతురు.
భారతం	: అరణ్య పర్వంలో రామకథ వుంది. వాల్మీకిలోలేని విషయాలు ఇక్కడ లేవు కాని - ఉన్నవికొన్ని లేవు. 1. పుత్రకామేష్టి ప్రసక్తిలేదు. 2, జనకుడి ఆత్మజ సీత 3. ఇంద్రజిత్తు ప్రయోగించిన 'శక్తి తో లక్ష్మణుడు పడడు 4. సీత అగ్నిని ప్రవేశించదు.**
బౌద్ధ రామాయణ జాతక కథలు	: దశరథ జాతకం : ఇది క్రీ. పూ 5. శకంలో వచ్చిందంటారు. దశరథుడు వారణాసి రాజు. రామ పండిత, లక్ష్మణ, సీతలు ఆయన సంతానం. వీరు ముగ్గురూ హిమాలయాలకు వెళ్ళి అక్కడ ఆశ్రమ జీవితం గడిపారు. 12 సం॥ తరువాత రాముడు కాశీకివచ్చి సీతను రాణిగా చేసుకున్నాడు. రావణుడి ప్రసక్తిలేదు. సీత రాముడి చెల్లెలు. [దశరథ కథనం - దీనిలో సీతప్రసక్తి లేదు]

---

* శ్రీ శంకర భగవత్పాదులూ ఈపని చేశాడు. ఆత్మారామః పరంబ్రహ్మ బుద్ధి స్సీతాపురం వపుః-జీవో రామానుజశ్చాన్యః సద్గుణాస్తు మహర్షయః-అవిద్యా రావణ ప్రోక్తః విద్యానత్ర విభీషణః - యుద్ధం యోగః తపః కీశాః —

** కాని తెలుగులో వాల్మీకి ప్రభావం ఎంతవుందో చూడండి. ఎర్రన భారతంలో (3-7-145,146) సీత అగ్నిలో ప్రవేశిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనామక జాతకం : ఒక సముద్ర సర్పం వుంది. అది ఒక ఋషి రూపంలో ఒక రాణిని అపహరించింది. బోధిసత్త్వుడు ఆ రాణిని వెతుక్కుంటూ వెళ్ళాడు. దారిలో ఒకకోతి (సుగ్రీవుడు) తటస్థ పడ్డాడు ఒక చిన్నకోతి (హనుమ) సర్పంతో యుద్ధంచేసి రాణిని మరలించుకు వచ్చింది ఈః కథలో పేర్లు లేవు.

జైన రామాయణాలు : విమలసూరి 'ప ఉ మ చ రి అ' (పద్మ చరిత్ర) ప్రకారం రాముడు, లక్ష్మణుడు, రావణుడు, జినమతానుయాయులు, ఇంద్ర. యమ, వరుణాదులు దేవతలు కారు. మనుషులే, హనుమ రావణుడి చెల్లెలు చంద్రనఖను వివాహ మాడాడు. దశరథుడికి నలుగురు భార్యలు. నాల్గవ భార్య సుప్రభ కొడుకు శత్రుఘ్నుడు. అరణ్యవాసంలో రాముడు ముగ్గురిని, లక్ష్మణుడు 11 మందిని పెళ్ళాడారు. లక్ష్మణుడు వెదురుపొదను ఖండించగా శంబూకుడు చనిపోయాడు రావణుడే సంహ గర్జనచేసి సీతను అపహరించుకు పోయాడు. హనుమ రావణుని మిత్రుడు. నారాయణుని అవతారం లక్ష్మణుడు - వాడే రావణుని చంపాడు. మొత్తంమీద రాముడికి 5000 మంది భార్యలు .లక్ష్మణుడికి 16,000 మంది రావణుడు జైనుడు. మరికొన్ని పుట్టుకలమీద 'అర్హత్' అయ్యాడు. జైనుడిని చంపిన పాపంవల్ల లక్ష్మణుడు నరకంలో పడ్డాడు. రాముడు తపస్సుచేసి స్వర్గం పొందాడు

ఉత్తర పురాణం : సీత రావణుడికి మందోదరికి కూతురు· పుట్టగానే తనకి మరణం కల్గిస్తుందని తెలిసి మారీచుడికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దూరంగా వదలి రమ్మని చెప్పాడు. అలా దొరికింది సీత జనకుడికి. రాముడు సీతనే కాకుండా మరి ఏడుగురిని పెండ్లి చేసుకున్నాడు. వాలి, రావణులను చంపింది లక్ష్మణుడే. రాముడికి 8,000 మంది భార్యలు. లక్ష్మణుడికి 10,000 మంది. సీతకు 8 మంది కొడుకులు. సీతను రాముడు వదలలేదు: రాముడు జైనమతావలంబియై మోక్షాన్ని పొందాడు.

ఈ కథల్ని పోల్చిచూస్తే మనకు కొన్ని విషయములు తెలుస్తాయి. శతకోటి ప్రవిస్తరంగావున్న రామకథ 24 వేల శ్లోకాలలోకి కుదిస్తే ఇప్పటి రామాయణం తయారయింది. ప్రక్షిప్తాల విషయం చెప్పాల్సినపని లేదు రచయిత మత ధార్మికదృష్టిని బట్టి కథను నడిపించుకున్నాడు. మొత్తంమీద వాల్మీకి చేతిలో కథకు ఒక 'form' వచ్చింది. దానికి ఒక 'function' వచ్చింది దాంపత్యం - సత్యపరాక్రమం. ఇవి రెండూ రాకపోయివుంటే మనకు తెలుగులోకూడా నానా రామాయణాలు పుట్టి 'సీతకు రాముడు ఏంకావాలి'? అని ప్రశ్నించుకునే వాళ్ళమే. కాని మనకీ ప్రశ్నలేదు. రాముడి 'దివ్యత్వం'లో మనకు సందేహంలేదు. కాకపోతే రాముడిని మానవ ధర్మాలలో మాత్రమే చిత్రించాం.

కాళిదాసు ; రఘువంశం [9-15] - సీత అవతారంగాలేదు.

ప్రవరసేనుడు : సేతుబంధం : వైష్ణవమయం. అపూర్వసృష్టి సేతునిర్మాణం సేతువుకు 'నలపథ' మని కవి పేరు పెట్టాడు. నీలుని సేతు నిర్మాణ ప్రతిభ ఇందులో ప్రధానం.

భట్టికావ్యం ; శిష్యుడే దశరథుడు, రాముడికి అవతారమూర్తి అన్నస్ఫురణ కల్గించాడు.

కుమారదాసు ; జానకీ హరణం: 1. విశ్వామిత్రుడు కోరగానే దశరధుడు రాముడిని పంపేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. కాళిదాసులాగే శ్రవణకుమారుని కథ బాల కాండలోనే చెప్పాడు.
3. రాముడు ఒకేసారి మారీచ సుబాహుల్ని చంపేశాడు.
4. శివధనుర్భంగానికి ముందే సీతారాములు ప్రణయంలో పడ్డారు. (చూ. కంబరామాయణం)
5. యుద్ధంముందు రాక్షస స్త్రీలు శృంగారంలో పడ్డారు. (చూ. సేతుబంధం, భట్టికావ్యం, రామచరిత. ఇలాంటిదే వేణీ సంహారం లోని శృంగారం)

ఇలాంటి కల్పన కంబ రామాయణంలోనూ వుంది.

క్షేమేంద్రుడు : దశావతార చరిత ; సీత లక్ష్మి అవతారం రావణుడు సీతను కూతురుగా పెంచుకున్నాడు. రావణుడు కేంద్రం.

రామలింగామృతం; (17వ శ.) జయ విజయులే రావణ కుంభ కర్ణులు. విభీషణుడు ప్రహ్లాదుడే, సీత స్వయం వరంలో రావణుడూ శివధనుర్భంగం చేయాలని వచ్చాడు. అహల్య రాయిగామారి పడి వుండగా రాముడు మరలా స్త్రీగా చేశాడు- సీతను వెదుకుతూ పోతున్నపుడు. గుహుడు రాముడి పాదాలు కడిగాడు. (చూ. గోస్వామి తులసీదాస్ (రామచరిత మానస్), మొల్ల రామాయణం; విశ్వనాథ కల్పవృక్షం)అహి - మహి రావణుడు రామ లక్ష్మణులను రసాంతరానికి తీసుకువెళ్ళాడు. సీత అగ్ని ప్రవేశం లేదు. ఇంద్రుడు ఆజ్ఞాపించటంవల్ల కైకేయి రాముడిని అడవికి పంపింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాసుడు	: అభిషేక నాటకం:	రాముడికి పంచవటిలోనే అభిషేకం జరిగింది. రాముడికి సముద్రం తానే దారి యిచ్చింది.
భవభూతి	; మహావీర చరిత ;	రామ లక్ష్మణులు సీతా ఊర్మిళలను విశ్వామిత్రుడి ఆశ్రమంలో చూశారు. శూర్పణఖే మంథర వేషంలో మిథిలకు వచ్చింది-
	ఉత్తరరామచరిత;	సీతా రాముల పునః సమాగమం.
దిజ్నాశుడు	; కుందమాల	: భూమాత సీతా రాముల్ని మరలా కలుపుతుంది సీత అదృశ్యరూపంలో రాముడిని కలుసుకుంటుంది. ఆమె నీడ నీటిలోచూసి మూర్ఛపోతాడు.
శక్తిభద్రుడు	; పహానాటకం	: రాముడు 7 గీతలు పర్ణశాలచుట్టూ గీచి లక్ష్మణుడితో బయటికి వెళ్తాడు. వాలితో ప్రత్యక్షంగా యుద్ధం చేశాడు. (చూ. భవభూతి).

సంస్కృత వాఙ్మయంలో 'వాల్మీకి' ముద్ర స్పష్టంగా కనిపిస్తున్నా 'దేశీయ కల్పనలు చేరటం మాత్రం గుర్తించదగిన అంశం.

ఔత్తరాహ భాషలో హిందీ, బీహారీ. కాశ్మీరీ, బెంగాలీ, ఒరియా, మరాఠీ, గుజరాతీ, అస్సామీ. మణిపురి, పంజాబీ రామాయణాలు ఉన్నాయి. వీటిలో కనిపించే రూపాంతరాలు ఇలా ఉన్నాయి

1. సీత ఇంట్లో పనిచేస్తున్నపుడు ఒకసారి బాల్యంలో శివుడి విల్లును అలా ఎత్తి పెట్టింది. (బీహారీ)
2. లక్ష్మణుడు 12 సంవత్సరాలు మట్టి మాత్రమే తిన్నాడు (బీహారీ)
3. ఆంజనేయుడు 'చిలుక' రూపంలో లంక జొచ్చాడు (బీహారీ)
4. లక్ష్మణుడు రావణుని చంపాడు (బీహారీ)
5. సీత మండోదరి కూతురు (కాశ్మీరీ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. రావణుడి చిత్రాన్ని గీచినందువల్ల రాముడామెను మరలా అడవికి పంపాడు (కాశ్మీరీ) (చూ. బెంగాలీ)

7. నాగపాశం బంధించినపుడు రాముడు విష్ణు (గరుడవాహన) రూపం చూపాడు (బెంగాలీ)

8. కాళీమాత సీతగా పుట్టింది. (అద్భుత రామాయణం. బెంగాలీ)

రాముడు రావణుడితో యుద్ధం చేయడానికిముందు 'కాళిని' అర్చించాడు* (బెంగాలీ)

9 సీతను అడవికి పంపడానికి కారణం 'కకుయ' (రాముడి సోదరి) చేసిన దుర్బోధ (చంద్రావతి: బెంగాలీ)

10. రావణుడికి 1,000 తలలు (సరళాదాస్ : నిశంకా రామాయణం : ఒరియా చూ. శతకంఠ రామాయణం, బెంగాలీ)

11. ఉడత సేతువు కట్టడంలో సాయంచేసింది (ఒరియా ; సరళాదాస్)

12. వేదవతి శవంనుంచీ సీత పుట్టింది (ఒరియా : విచిత్ర రామాయణం)

13. శక్తితో లక్ష్మణుడు మూర్ఛపొందాడు. మండోదరి మణిహరణం. సీత పాతాళ ప్రవేశం. (అస్సామీ)

విదేశాలలోనూ రామాయణాలున్నాయి. టిబెట్, ఇండోనేషియా, జావా, ఇండో చైనా, బర్మా థాయిలాండ్. మలేషియాలలోని రామాయణ రూపాంతరాల్లో ప్రధాన మైనవి క్రిందివి.

1. సీత రాముడికి చూడామణి ఉత్తరం పంపుతుంది (ఇండోనేషియా : చూ. అభినందుని రామచరిత. రాముడు సీతకు చీర, అంచె పంపుతాడు)

2. సీత రావణుడి కూతురు (టిబెట్) రావణుడు సీతను తాకడు. రావణుడి ప్రాణం బొటనవేలులో వుంటుంది. (టిబెట్)

---

* వాల్మీకి ప్రకారం అగస్త్యుడు 'ఆదిత్యహృదయం' రాముడికి ఇచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. మండోదరి దశరథుడి భార్య. రావణుడు మాయామండోదరిని లంకకు తెచ్చాడు. సీత పుట్టింది రాముడే కోరి అడవికి వెళ్ళాడు. గౌతమఅహల్యల పిల్లలే వాలి, సుగ్రీవ, అంజనీదేవులు. రాముడి కొడుకు హనుమ (అంజని తల్లి). రావణుడిబొమ్మ గీస్తుంటే చూసి రాముడు సీతను పంపేశాడు (జావా)

4 దశరథుని కొడుకు సహస్రబాహువు. వాడికొడుకులు రామ లక్ష్మణులు సీత రామలక్ష్మణుల కిద్దరికీ భార్య. రాముడు రావణుని ఓడించాడు చంపలేదు. సీతను వదలిపోతూ లక్ష్మణుడు 7 గీతలు గీశాడు (టర్కీ)

5. హనుమ కథే రామాయణం – మహావీరుడు (థాయ్‌లాండ్)

6. రాముడు కర్మవశంగా 3 సంవత్సరాలు కోతి అయ్యాడు. మానవరూపం పొంది హనుమాదుల సాయంతో రావణుని చంపాడు. (లావోస్)

7. అయోధ్యపేరు Vientiane (లావోస్); సీతపేరు Tuwran Portre Malano Tihaia (ఫిలిప్పైన్స్) రాముడిపేరు (Radia Mangandiri) లక్ష్మణుడు (Radia Mangawarna) అయోధ్య (Pulu Agama Niyog) లంక (Pulu Bandiar Masir) *

8. రావణ, మాంధాత యుద్ధం; రావణ-బలి సంవాదం; శతనామ మంత్రాన్ని బ్రహ్మ రావణుడి కివ్వడం (నేపాలీ)

ఈ రూపాంతరాల్ని మూడువర్గాలక్రింద విడగొట్టవచ్చు; (1) బౌద్ధ జైన వర్గం (2) వాల్మీకివర్గం (3) దేశివర్గం. పైరూపాంతరాలను తెలుగు జానపద గేయ రామాయణాలతో పోల్చి చూడటం అవసరం. 1,2 వర్గాలలో రచయితల ప్రయత్నం వుంది. దేశివర్గం (3 లో కూడా 1,2 ల ప్రభావం ఉంది. శుద్ధ దేశీయ రామాయణం ఎలా వుంటుందో మనం నిర్ధరించలేము. అలా చెప్పలేక పోవటమే (non-existance of a perfect literary text) రామాయణంలోని

---

* ఈ రూపాంతరాలమీద పరిశోధన జరగలేదు. ఫిలిప్పైన్స్ భాషను నేర్చుకుని చేయాల్సిన పనియిది. భావానువాద రూపాలు కావచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపద ధోరణి మనం చేయగలిగిందల్లా ఒక దానితో మరొకదాన్ని పోల్చి చూడటం.

శిష్ట జానపదగేయాల్లో క్రింది జానపదాంశాలున్నాయి. కృష్ణశ్రీ సంపాదకత్వంలో వచ్చిన స్త్రీల రామాయణ పాటల్ని ఆధారంగా ఈ విషయం గురించి డా. టి. గోపాలకృష్ణారావుగారు తమ (folk Ramayanas in Telugu and Kannada : 1984 : 174-175) లో గుర్తించిన అంశాలలో ఇవి కొన్ని :

1. రాతిని నాతిగామార్చటం (చూ. రామలింగామృతం : కంబరామాయణం; భాస్కర; రంగనాథ: మొల్ల; విశ్వనాథ)
2. సీత పద్మంలో పుట్టింది (చూ. కన్నడం. రావణుడు పద్మాన్ని వాసనచూస్తే సీత ముక్కులోకి ఎక్కింది. తుమ్మితే బయటపడింది)
3. సీతభూమిలో పుట్టింది (ఇది ప్రపంచంలో అంతటా ఏదో ఒక రూపంలో గుర్తించబడ్డ అంశం (చూ. సీతజోస్యం. సీత-నాగేటిచాలు)
4. ఊర్మిళ 14 సంవత్సరాలు నిదరపోయింది. అసలు లక్ష్మణుడిని గుర్తు కూడా పట్టలేక పోయింది. (చూ. లక్ష్మణవ్రతం-ఇతర భాషల్లో)
5. కైకేయి చిటికెనవేలుతో రథం ఎత్తింది (చూ. కృష్ణుడి గోవర్ధనోద్ధరణ)
6. మారీచుడు బంగారు లేడిగా మారాడు.
7. లక్ష్మణుడే ఏడుగీతలు గీచి వెళ్ళాడు
8. కాకిద్వారా సముద్రుడికి కబురంపటం
9. దుఃస్వప్నాలు, చెడ్డఫలాలు (త్రిజట)
10. హనుమ సంజీవని పర్వతం మోసుకురావటం.
11. సీతను చంపినందుకు గుర్తుగా రక్తంచిందిన కత్తిని చూపటం (చూ కన్నడం)
12. దర్భనుంచి శిశువును పుట్టించటం (కుశ-లవ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకా అనేక కల్పనలు కన్నడంలో తమిళంలో కనిపిస్తాయి. ఇప్పటికీ రామాయణ విషవృక్షాలూ; విషవృక్షఖండనలూ పుడుతూనే వున్నాయి. సీతకథ, మత్స్యాలమగ్గు, కలియుగ రావణాసురుడు-ఇవిచిత్రకథలు. వీటిలో మాననీయ ధర్మాలున్నాయి కథలు సాంఘికం. కల్పన వాస్తవికం. కాని స్ఫూర్తి పౌరాణికం.

అసలు ఇలా భిన్నరూపాలలో భిన్న శాస్త్రనేపథ్యాలలోకి ప్రవేశించగల కథే జానపద కథ. దీన్ని గురించి ఆచార్య తూమాటి దొణప్పగారు 'రంగనాథ రామాయణ వైశిష్ట్యం' అనే వ్యాసంలో చాలా ఆలోచనాత్మకంగా చర్చించారు..

"లోకంలో ఏదైనా ఒక సంఘటన జరుగుతుందనుకొండాం. దాన్ని ప్రత్యక్షంగా పరికించిన వారు తమ అభిరుచిని బట్టి, అధికారాన్ని బట్టి అన్వయిస్తారు. పరోక్షంగా భావించిన వారు తమ అంతస్తునుబట్టి, అభ్యాసాన్నిబట్టి అర్థం చేసుకుంటారు జరిగిన సంఘటనకి సొంతం కొంతచేర్చి, వున్నది కొంతమార్చి, సరికొత్తమూర్తిగా సంతరించటం మానవుల సహజలక్షణం"

[తెలుగులో కొత్తవెలుగులు : 1987 : 63]

దీన్ని ఆధారంగానే శిష్టసాహిత్యంలో కూడా రామకథాచక్రం (Rama ballad cycle) అనే అంశాన్ని గురించి పరిశోధించే అవకాశం వుందని నాకు అనిపిస్తోంది. వీరగాథలకే ఈ లక్షణం వుంటుంది కాబట్టి రెండు మూడు ఉదాహరణల ద్వారా ఈ పునఃసృష్టి (re-creation) ఎలా వుంటుందో-పునఃసృష్టి జరిగినా 'motif' ఎలా మారదో చర్చిస్తాను.

1. సీత - అహల్య - కథలు ; ఇద్దరికీ 'హలం'తో సంబంధం వుంది. ఇద్దరూ అయోనిజలే అక్షత పాతివ్రత్యమున్నవారే. ఇద్దరికీ వ్యావసాయ సంస్కృతి మూలాలున్నాయి. ఋగ్వేదం ప్రకారం, బృహద్దేవత (1-15-129) ననుసరించి 'పృథ్వి'కి సంబంధించిన తత్త్వం సీత. కాని ఇద్దరి కథల్లోనూ 'abduction' రూపాంతరాల్లో వుంది. కాని ఇద్దరూ పతివ్రతలుగా దేవతాస్తుతులందారు.

2. సీతారాముల కథ వసంతోత్సవాలతో, నవరాత్రులతో ముడిపడిఉంది. దక్షిణదేశంలో రామనవమి ఉత్సవాలు చైత్రంలో, ఉత్తరంలో రామలీల దసరాలో-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేస్తారు. దీన్నిబట్టి ఇవి పంటలకాలాలు. బ్రెజిల్‌లో కూడా 'రామ్-సీతాఓ' అనే పేరుతో ఒక harvest festival జరుగుతుందట. దీన్నిబట్టి; ఇంద్రుడికి వృత్రుడికి సంబంధించిన వర్షాగమన కథగా ఇది వేదం పేర్కొనటం బట్టి సేద్యపుకథ (farmers story)గా చెప్పవచ్చు*

3. సంస్కృతి విలువల్ని బట్టి కల్పనలు ; వాల్మీకి మహర్షి ప్రకారం గౌతముడు ఇలా శపించాడు :

'వాయుభక్షా నిరాహారాతప్యంతీ భస్మశాయినీ' అని.

తపస్తూ బూడిదలో పడివుండు-అని. ఇది ఋషికి తగినశాపం. దేశీయ రూపాంతరం.. రాయిగామారిపో అని. అన్ని శిష్టకావ్యాలూ ఇలాగే చెప్పాయి. ఇక్కడ ద్రావిడ సంస్కృతిలో ప్రధానమైన లింగార్చన వెనుకవున్న శిలాసంస్కృతి ఉందా అన్న సందేహం సమంజసమైంది. భస్మం-యజ్ఞసంబంధి-ఆర్య సంస్కృతికి సంబంధించింది. మరి క్షేమేంద్రుడి సమయంలో ఎలా ప్రవేశించిందో!

ఎలామారినా-రూపాంతరం పొందటం అన్న వ్యాపారం మాత్రం కనిపిస్తుంది - ఇందులో మార్పులేదు.

4. ఏకపత్నీవ్రతం : రాముడికి ఎంతమంది భార్యలు? దీంతో ముడిపడింది. సీత రాముడికి ఏం కావాలి ? చెల్లెలు-మరి పెళ్ళి ? సమాధానం రాముడికి బహుభార్యాత్వం. సమాజంలో ఏకపత్నీ ధర్మం కొన్నివేల సంవత్సరాల తరువాత రాజకీయ సంస్కృతిలో - ఆస్తి రక్షణ దృష్ట్యా పరిణమించింది దీనికి ప్రమాణంగా ఇండియాలో 'రామాయణం' నిలిచింది. భారతంలో కనిపించే సమాజంకన్నా

---

* ధర్మవరం తాలూకాలో చిగిచెర్ల కృష్ణారెడ్డి సేకరించిన పాటల్లో సీతమ్మ విత్తనాలు చల్లుతుంది, రామలక్షణులు వ్యవసాయం చేస్తారు. గుడిసెకట్టుకుంటారు. (చూ. ధర్మవరం తాలూకా జానపద గేయాలు). ఈ కల్పన ఈనాటిదే అనుకోవటం కన్నా అసలు తొలితటిరూపమే అనుస్యూతంగా జానపదుల్లో సాగిపోతూ వచ్చిందనుకోవటంలో తప్పులేదు. ఈ విషయం మీద ఇంకా చాలా 'data' కావాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందుకే రాముడిలాగే లక్ష్మణుడు-రావణుడు-కడకు కంబరామాయణంలో వానరులకు కూడా ఈ ధర్మంవ్యాపించింది. తారను లక్ష్మణుడు చూసిన సందర్భంలో తార ఇలా అందట;

"మీ రాకతో మా భవనం పునీతమయింది రాముడిని ఒంటరిగా వదలిపెట్టి మీరు ఇక్కడికి రావటం విడ్డూరంగా వుంది."

అంతవరకు లక్ష్మణుడు తలఎత్తిచూడలేదు. సరిగా తనతల్లి ఊర్మిళ మాట్లాడినట్లు ఉన్న ఆమెమాటలు విని తలపైకి ఎత్తి చూశాడు. మనసు కకావికలై పోయింది.

"ఎదుటనిలబడిన తార శ్వేత వస్త్రధారిణి. నుదుట కుంకుమ బొట్టులేదు. మెడలో మాంగల్యాది పవిత్ర భూషణాలులేవు. ఆమెను చూడగానే అదే అవస్థలో అదే ఆకృతిలో వున్న తన తల్లులు గుర్తుకువచ్చారు లక్ష్మణుడికి."* ఇది ఏకపత్నీ వ్రతంతోముడిన పాతివ్రత్యానికి నిరూపణం.

ఇలా కల్పనలు పెరగటంవల్లనే రామాయణం ఇండియా సంస్కృతికి ప్రతీకగా మిగిలింది. ఇప్పటికీ దాంపత్యధర్మం ఇండియాలో చావలేదని విశ్వనాథ సత్యనారాయణగారు 'వేయిపడగలు' నవలాంతంలో సిద్ధాంతం కూడా చేశారు ఈభావనే జానపదీయమైంది. అందుకే కొన్నికథల్లో రామలక్ష్మణులిరువురూ బహుభార్యాయుక్తులే. కృష్ణుడిసోదరులు -

(5) వీరుడెవడు? ఉద్యమంలోని ధార్మికావేశాన్నిబట్టి ఆయాకవులకు ఆయా వ్యక్తులు వీరులుగా కనిపిస్తారు. భాసుని 'బాలచరిత్రం'లో బాలకృష్ణుడు అరిష్టర్షభుడనే రాక్షసుణ్ణి ఓడించినపద్ధతి చాలా విచిత్రంగా వుంది; 'నా కాలుని కదిలించు' అన్నాడు 'దానికేమిటి?' అని ఆ రాక్షసుడు ఆబాలునికాలుని కదిలించలేక మూర్ఛపడి కిందబడ్డాడు. ఈకల్పనలో కృష్ణుడే మహావీరుడు (అంకం. 3)

కన్నడనేమినాథ పురాణంలో ఈ కల్పన తిరగబడింది. ఈపురాణ కర్త కర్ణ పార్యుడు (11వ శ.)

---

* 'తమిళంలో రామకథ', చల్లా రాధాకృష్ణశర్మ 'తమిళవిందు' (1983 : 94-95)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాలకృష్ణుడు ఇక్కడలేడు నేమినాథునిసభలో ఎవరు పరాక్రమవంతులన్న ప్రశ్నవచ్చింది. కృష్ణుడు మల్లయుద్ధంచేద్దామని నేమినాథుని ఆహ్వానిస్తాడు. నేమి 'నా చిటికెన వేలును వంచుచాలు!' అన్నాడు. కృష్ణుడు ప్రయత్నించాడు. కాలేదు. కడకు నేమినాథుడు ఆచిటికెనవేలుతోనే కృష్ణుడిని పైకెత్తినేలమీద పడేశాడు(13-9)*

దీని అర్థంఏమిటి? పాత్రలపేరులు మారినా చిటికెనవ్రేలు పంచటం అనే type మారలేదు. అది పరాక్రమసూచకం.

దీన్ని ఆధునిక సాహిత్యం మీద పరచిచూస్తే రామాయణ విషవృక్షంలోకూడా జానపద ధోరణులను శ్రీమతి రంగనాయకమ్మగారు అధిగమించలేక పోయారని గుర్తించాల్సివస్తుంది. జైనులు రావణుడికి జనధర్మాన్ని తగిలించారు రంగనాయకమ్మ 'trafic Hero'లో వుండే కొన్ని సద్గుణాల్ని రాముడిలో కల్పించారు. సీతా, లక్ష్మణులలోని 'అంతరంగం ఆమె హృదయ స్పందనలకు 'Ventriloquism', లేకపోతే రావణుడి తొడల్ని తాకిచూసి సీత అనుకొంది-రాముడి తొడలకన్న బాగు న్నాయే అని; ఇలా కల్పించటంలో కూడా 'జానపదత్వమే వుంది అసలు సీత పతివ్రత 'అనుకోవటం' వల్లకదా ఈకల్పన!

ఆచార్య సాళ్వకృష్ణమూర్తిగారు రామాయణకథ అంతా కుండలినీ యోగమే -అని పూర్వం ఉదాహరించిన డా. గోపాలకృష్ణగారి గ్రంథానికి పీఠికవ్రాస్తూ వాదం ప్రదర్శించారు. (P ; XVI). ఇంతవరకు జరిపిన చర్చనుబట్టి రామాయణానికి యోగులిచ్చిన వివరణం ఇలా వుంటుందని అంగీకరించవచ్చు. వేయిపడగలమీద సుప్రసన్నాచార్యగారూ ఇలాంటి అభిప్రాయమే వెలిబుచ్చారు. (చూ. 'సహృదయ చక్రము' 1984)

ఈ యోగదృక్పథాలు-ఇంతవరకు వివరించిన జీవితశైలీ నేపథ్యంలో పుట్టినవి కాబట్టి సమన్వయం కుదురుతున్నాయితప్ప-వాటినిరూపణకోసం వీటిని రాయలేదు. పిపలకథలే కావ్యాలకు వస్తువులయ్యాయి. లోకోత్తర కార్యాలను సాధించిన శివ భక్తులు (చూ. బసవపురాణం) ఆటవికులు (చూ. కాళహస్తీమహాత్మ్యం), హరిజనులు (చూ. ఆముక్తమాల్యద) మహావీరులు (చూ. పల్నాటి వీరచరిత్ర) కావ్యాలకు

* చూ. బ్రహ్మానంద హెచ్. ఎస్. 'తెలుగు కన్నడ భారతములు' (అముద్రిత వ్యాసం). (1986 : పు. 6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకులు కావటంలోని మానవీయ ప్రవృత్తి కారణంగానే ఆయా వీరుల జన్మలకు దివ్యత్వ ఆరోపణ; వారి కార్యాలలో అద్భుతత్వం; వారిలో మానవాతీత సౌజన్యం; పరాక్రమం ఇత్యాదులు 'కల్పించ' బడ్డాయి.

కావ్యాలనగానే మనకు అష్టాదశవర్ణనలు గుర్తుకు వస్తాయి. వీటి వెనుక జానపదమూలాలు ఎలావున్నాయో నిరూపించటం ప్రస్తుతానికి వీలుపడనిపని కాని తమిళంలో 'తొల్‌కాప్పియం'లో కనిపించే ప్రణయకవితా సామగ్రి క్రిందివిధాలుగా ఉన్నాయి.*

ప్రేమికులకలయిక (ఉరిప్పొరుళ్) వర్ణించడానికి పర్వతాన్ని (కురింజి); అర్థనిశాసమయాన్ని (ఐప్పసి, కార్తిగై); వేంగై, చందన, కాందల్ వృక్షపుష్పాదుల్ని గర్భవస్తువులుగా (కరుప్పొరుళ్) గ్రహించాలి.

ఇలాగే ప్రేయసిప్రియుని రాకకోసం ఎదురు చూస్తున్నపుడు, అరణ్యాని నేపథ్యంగా తీసుకోవాలి. సాయంసమయం. నెలల్లతీగ – వర్ణనీయం, ఇది ఒక పద్ధతి (ముల్లై)

నాయిక ప్రణయకోపానికి – వేకువజాము – మాగాణిప్రదేశం –(మరుదం) కాంజి, తామర, వ్యవసాయం– (ఎనుము, నీటికుక్క) – వర్ణ్యం.

నాయిక కృశించిపోవటాన్ని వర్ణించాలి– సముద్రతీరం (నెయదల్) తీసుకోవాలి – పొన్నచెట్టు చేపలుపట్టడం. ఉప్పుపండటం గ్రహించాలి.

ధనసంపాదనకోసం నాయకుడు వెళ్ళినపుడు నాయిక ఎదురు తెన్నులు చూస్తోంది–అపుడు ఎడారి (మరుభూమి : పాలై) నిగ్రహించాలి. ఇప్పచెట్టును గ్రహించాలి. మధ్యాహ్న సమయం.

దీన్నిగురించి తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు ఇలా రాశారు : "ఊరూరా ప్రజల మౌఖిక ప్రచారములోనే అలిఖితముగా పాడబడుచుండిన జానపదగీతముల

---

* చూ. తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారి 'తమిళవాఙ్మయ చరిత్రము' పు. 34-35

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యంటే యాసంప్రదాయము సాగివచ్చుచుండినందున కవీశ్వరులునుకాని నదేవిధమున స్వీకరించి కవిత్వము రచించిరి" [చూ. పు. 65]

వీర కావ్యాలకు సంబంధించి మరి మూడువిషయాలను ఇక్కడ వివరించాలి. ఒకటి గిరిజనుల్లో (తోడా-నీలగిరి) ఎలాగైతే మృతవీరుల్ని వారు సంపాదించిన జంతువుల్ని (మృగాలను), తీర్చిన తగాదాల్ని పేర్కొని పేరుపేరునా కీర్తిస్తారో* అలాగే జానపదగేయాల్లోకూడా వీరుల, దానుల, త్యాగుల గుణకీర్తన ఒకపద్ధతి. అదే వీరుల్నిగ్రహించి 'వీరరస' ప్రధానంగా శృంగారం (వీరంనుంచీ) దానినుంచి హాస్యం, ఇలా వీరాద్భుత కరుణరసాలకు రూపకల్పనం చెయ్యటమన్న శిష్టులపద్ధతికి కూడా మూలం జానపదుల పాటల్లోనే మూలాలను వెదకవచ్చు (చూ. కోదండ రామయ్య : పు. 37)

మరొకటి-తమిళంలో ప్రసిద్ధిపొంది, తెలుగులో ప్రాచీనకాలంలో అంతగా కనిపించని పరణి (భరణి - కాళికానక్షత్రం) కావ్యసంప్రదాయం. ఓడిపోయిన వీరుల్ని-వారిదేశాన్ని ఆధారంగా, జయించిన వీరుని కీర్తించటం (ఉదాహరణం, కళింగత్తుప్పరణి)- అష్టదిగ్గజాలు సాధారణంగా కృష్ణదేవరాయల విజయాలను వారి శత్రువుల సేనలు, భార్యలు, పడ్డకష్టాలలో వర్ణించేపద్ధతిఇది .. ఇదికూడా మరుగున పడిపోయిన ఒకదేశీయపద్ధతి. [చూ కోదండరామయ్య : పు. 162]

మూడవది 'ఉలా' ప్రబంధం దేవాలయంనుండీ దైవం ఉత్సవమూర్తులతో బయలుదేరికూడ వీధుల్లో ఊరేగింపుగారావటం (ఉలావచ్చుట) దాక్షిణత్య ఆచారం. 'ఉలా' ఇలా సాగుతున్నపుడు దేవదాసీలు భగవంతుని చూసి ప్రేమబూనినట్లు వర్ణించటం తమిళదేశంలో సంప్రదాయం. ఈ సంప్రదాయంలో చాలా జానపద గేయాలున్నాయి. ఆజానపదగేయాలన్నీ ఆయా గ్రామాల్లో రూపాంతరాలలో ఉండగా కవులు 'ఉలాప్రబంధాలు' రాశారు. కాలక్రమంలో 'రాజు' దేవుడిస్థానాన్ని ఆక్ర

---

* See. M. B. Emcrean 'Todas ; The oral poets of South India' in Dell Hymes Language in Culture and Society [164 319]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మించాడు. తంజావూరి యక్షగానాల్లో కనిపించే 'Pattern' ఈ 'ఉలా' సంప్రదాయానికి సంబంధించింది. (తిమ్మావజ్ఝల కోదండరామయ్య : పు. 163)*

చివర ప్రస్తావించదగింది రాయభారం (దూడు). ఒకరాజు మరోరాజుకి రాయబారం పంపడం ఇక్కడ వ్యాపారమూ రూపాంతరం పొందింది. కాళిదాసు (మేఘం), శ్రీహర్షుడు (హంస), సూరన (చిలుక)- ఇలా రాయబారాలు నిర్వహించినవి ధన, ధాన్య, వస్త్రాలు మాత్రమేకాకుండా 'పొగాకు' కూడా ఉన్నట్టు తమిళ సాహిత్యంవల్ల తెలుస్తోంది. జానపదులగేయాలలో భార్యభర్తల నడుమ 'తలుపు చెక్క/తడిక' రాయబారం సాగిస్తాయి. ఈ నేపథ్యంతో ఆలోచిస్తే కావ్య'సామగ్రి'గా మన ఆలంకారికులు మహాకవీశ్వరులు గుర్తించిన ప్రతి అంశం వెనుక జానపదజీవిత 'రంగవల్లి' దోబూచులాడుతూ కనిపిస్తుంది.

తరువాతి అధ్యాయంలో తెలుగు శిష్టసాహిత్యం సర్వమూ చిత్రించిన జానపద జీవితంలోని అంగోపాంగాలను సింహావలోకనం చెయ్యటం జరుగుతుంది.

---

* చూ. నేలటూరి వెంకటరమణయ్యగారి పీఠిక (పు. 3) 'రఘునాథనాయకాభ్యుదయం' (1951).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం 6

గ్రామీణ వస్తు సంస్కృతి

నాగరికత, సంస్కృతి అన్నమాటలు దాదాపు సమానార్థకాలే అయినా మొదటిది బాహ్యమైన జీవిత రూపురేఖల్లోవచ్చే మార్పును సూచిస్తే రెండోది ఆంతరికమైన ఆలోచనారీతుల్లో వచ్చే పరిణామాన్ని సూచిస్తుంది. ఇంతకు పూర్వం అధ్యాయాల్లో ప్రదర్శించింది శిష్టసాహిత్యాన్ని జానపద జీవిత మౌల్యాలు ఎలా ప్రభావితం చేస్తూ వచ్చాయన్నదిమాత్రమే. అందుకే విశ్వసాహిత్యాన్ని మొత్తం ప్రదర్శించాల్సి వచ్చింది. ఈ అధ్యాయంలో 'తెలుగు' దేశానికి మాత్రమే చెందిన కొన్ని సాంస్కృతికాంశాలను చర్చిస్తాను. కొన్నిచోట్ల వీటిని వేరుచెయ్యటం కష్టం.* ఇతర ప్రాంతాలలో ఈఅంశాలు ఉండవనికాదు. తెలుగు కవులు తరతరాలుగా చిత్రించిన సంస్కృతి ఇది అన్నంతవరకే అర్థాన్ని గ్రహించాలి.

ఈపరిధిలోకిరాని అంశాలు కొన్ని మొదటనేసూచిస్తాను. ఇండియాలో 'చతుష్షష్టి కళలు' (64) చెప్పబడ్డాయి. దీనిమీద గ్రంథాలూ వచ్చాయి. అలాగే ప్రాచీన భారతదేశంలోని గణిత, వాస్తు, వైద్య, ఖగోళ, జ్యోతిష, అణు శాస్త్రాది పాండిత్యం ఎలా ఉండేదో కొందరు చర్చించారు. వీటికి కూడా గ్రామీణ మూలాలు ఉండవచ్చు- ఉదాహరణకు 'నాటువైద్యం', 'గోసాయిచిటకాలు, చిలకప్రశ్న, ఇలా అంతేకాని ఆయాశాస్త్రకారుల్ని జానపదసంస్కృతిలో భాగస్వాములుగా చర్చించటం అసమంజసం. అలాగే సప్తాంగ విషయం; రాజనీతి; వ్యూహ నిర్మాణాలు-ఇలాంటివి ఇందులో భాగంకావు. కాని పుణ్యపాపాలు; శుభ-అశుభకార్యాలు; భిన్నవృత్తులు; మనోవృత్తులు; మానవీయసంబంధాలు; కలిమిలేములు; కష్టసుఖాలు; ఆహారవిహారాలు; భాగాలవుతాయి. వీటిని దిక్ ప్రదర్శన మాత్రంగా చూపడమే ఈ అధ్యాయ ప్రయోజనం. దీన్నే స్థూలంగా 'గ్రామీణజీవితం' అని పిలవవచ్చు.

---

* సక్తుమివతిత ఉనా పునంతోయత్రధీరాః - అనేఋగ్వేదమంత్రంలో 'పిండిని జల్లెడ పట్టడం' వుంది. ఇదిదేశం మొత్తం మీద ఉన్న అలవాటు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాథాసప్తశతి హాలుడు (క్రీ.శ 1-6శ.) తనకుపూర్వులైన ప్రజాకవులు పాడిన కొన్ని గాథలను, తాను రచించిన కొన్నిటినికలిపి సంకలనంచేసిన రచన 'గాథాసప్తశతి సాంస్కృతిక వారసత్వం ఎలా ఉంటుందో ఒక పద్యం చూడండి *

మలిన చిత్తుడైన మరదికి నిల్లాలు
చిన్ననవ్వు దోప చెప్పుచుండు
రాము వెంటదిరుగు సౌమిత్రి చరితంబు
గోడమీాద వ్రాసికొన్నదాని [హాలుడు 1-35]

వదినె మరదలు బాంధవ్యాలు ఎలామారాయో నిరూపిస్తూ ఇతిహాసాల ప్రభావం ఎంతగాఢంగాపడిందో నిరూపించేది ఈ సంఘటన 'గోడమీద' ఇప్పటికీ గ్రామీణస్త్రీలు తమబహిష్టురోజుల్నికూడా బొగ్గుముక్కతో రాసిగుర్తు పెట్టుకుంటారు. ఆకాలంలో ఇతిహాసాలుకూడారాసుకున్న వనితలుండేవారుకాబోలు !

తెలుగు దేశానికంతా సంబంధించిన వాతావరణమే అయినా గోదావరి నదీ తీరాల్లోని పంటభూములు సప్తశతిలో ప్రధానంగా వర్ణించబడ్డాయి.

పండి తెల్లబాఱు నరితోటలను జూచి
యేల మొగము వంచి యేడ్చెదమ్మ ?
చూడు జనుపచేను సాగసెక్కనరిదళం
బలదుకొన్న యాట వెలదివోలె

(మహేంద్రుడు 1-9)

ప్రియుడితో కలుసుకోవడానికి సంకేతస్థలంగా వున్న వరిచేలను కోసివేస్తారే అని దిలిబాధపడితే; మరేంపరవాలేదు జనుపచేను బాగా పెరిగివస్తోంది- హరిదళం పూసుకున్న నట్టువకత్తెలాగా! అని చెబుతోంది స్నేహితురాలు.

---

* ఈపద్యాలన్నీ కీ. శే రా. అనంతకృష్ణశర్మగారి అనువాదాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెలులు చెంతఁజేటి తోలుచూలి 'బైకల'
నేమి కోర్కి నీకు నెఱుఁగఁజెప్మ'
మనుచుఁ గుచ్చి యడుగ నందంద దయితుడే
మగనికడకె పాటె మగుదచూడ్కి

(గయసింగుడు 1-15)

తెలుగునాట భార్యాభర్తల 'అనుబంధం' అపూర్వంగా-చెబుతున్న ఈ పద్యం విశ్వనాథ-'వేయిపడగల్ని': తెన్నేటి విశ్వం 'పెన్నేటిపాట'ను స్ఫురింపచేస్తుంది.

పల్లెలో 'పరువు' నిలుపుకోవటం ఎంతకష్టమో చూడండి! అయినా ఆస్త్రీ ఘ్రాతం 'సీతమ్మ' లాగే వుంది

రమ్యమైన రూపు రమణుఁడు లేఁడూర
పేదఆికము, పెద్ద వీధినిల్లు
పరువమైన వయసు; పొరుగింట రంకెత
యైనఁ జెడదు చూడు చాన నడత

[మహిలుఁడు 1-36]

ఆరోజుల్లో (ఈరోజుల్లో లాగానే) యువతుల్ని అపహరించుకొని పోయేవారు కాబోలు ! మగడు వింటిని ఎక్కుపెట్టి జ్యానల్లి మోయిస్తూ వెంటపడ్డాడు. ఆమె ఆధ్వని విని తాను ధైర్యం పొందటమే కాకుండా ఆబందిపోట్ల కన్నీళ్ళకూడా తుడిచింది (కణ్ణుడు 1-54)

అపుడు వాడు, ఎంత గడుసువాడో చూడండి. ఇలా అన్నాడట :

మగని పెనువింటి సద్దని మదినినమ్మి
పులక లూరక మెయినిండఁబోసికానెదు
కాని యో బంది పిల్ల యకాలమందు
పిడుగురాల్చెడి మొగిలు చప్పుడిది పదవె

(మయరందుడు 1-55)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ యిద్దరు కవులు 'ఖవాలీ'లో ఎత్తుకు పైయెత్తు వేసినట్టు ఎంతఅందంగా మాట్లాడు తున్నారో చూడండి. తరువాతి కవులు ఈ మార్గంలోనే కదా ఉపమల్ని రూఢోక్తులుగా మార్చారు.

చూడలేక యేడ్చుచును గట్టకడపటి
యిప్పపువులఁ జెడిపె యేఱుచున్న
దదిగొ చూడు చచ్చినట్టి చుట్టమ్ముని
మ్ముకల వల్లకాటఁ బుడుకునట్లు (సిరివలుడు 2-4)

ఇప్పపూలసారా ఆనాడు ఎంతప్రియమో! (ఈనాడూ అంతే!) అది సంకేత స్థలం పాపం వారికి : ఆ పూవులకార్తె అయిపోయింది. అందుకే ఈ ఏడ్పు. శ్మశానంలో మృతుని ఎముకలు ఏరినట్టుందట :

అది రెడెడమకన్న ! యందుకు ఫలముగా
నిపుడు ప్రియుడు వచ్చునేని యిటకు
కోర్కి-దీఱునట్లు కుడికన్ను మూసి నీ
తోన చాలాసేపు వానిఁజూతు (సత్తిహార్తి పీ. 2-37)

ఎడమకన్నుతో ఆమె మాట్లాడుతోంది! ఎడమకన్ను అదరటం శుభసూచకమని ఇప్పటికీ ఇల్లాళ్ళు భావిస్తారు.

కొన్ని ఆచారాలు మరుగునపడ్డాయి. భర్త ఊరికి వెళ్ళిపోతాడని భార్య (వధువు) ఏడుస్తోంది. అత్తగడుసరి. ప్రయాణానికి ముందు ఇంటి ముంగిట పూర్ణ కుంభం ఉంచాలి.* అపుడు అరుణారుణమైన మొదటి మామిడి పూగుత్తి అందులో ముడిచింది. దాన్ని చూసి వసంతఋతువు వచ్చిందని తెలుసుకొంటే మరి ప్రయాణం ఏముంది! ఫరవాలేదు లెమ్మంటున్నది ఆ అత్త! (వర్ధరంకుడు 2-43).

* ఇలా వధువు ఏడవటం వేటూరి ప్రభాకరశాస్త్రిగారి 'చిలుక-కలికి' అనే కథానిక (1925)లో వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపల్లెలో ప్రియుడితో కలుసుకోవడం కుదరదు. అంతేకాదు చాలా పనులకు దట్టమైన చెట్లుకావాలి. పాడుమనుషులెలాంటి వారంటే కాకిరెట్టలు వేసిన ఆకులనైనా వదిలిపెట్టరు। వాటినీ కోస్తారు। అయినా ఎందుకైనామంచిదని ఆ ఆకులపై పిండి కలిపి పోశారట (అహరాయుడు 2..66)

పాపం! మొగుడు ఎన్నోదినం వస్తానని చెప్పాడో ఒక ఆవిడ గోడమీదరాసి పుంచుకొంది. పెద్దగాడ్పులు మొదలయ్యాయి. వానసోనలు దిగి ఆరాత చెదిరిపోతుం దేమోనని భయం అంచేత ఆరాతలపై తన చేతుల్ని అడ్డంగా వుంచులోందావిడ (జయసేణుడు 2-70)

కోతియడె చూడు గోదావరీతటమున
నల్లయావాల యాకులు నమలి యెగసి
యదరిపడియెడు కొక్కొ కొక్కనుచు డోకు
వెట్టెడును, కొట్టుకొనియెడుఁ బొట్టమీఁద
(ఐరవాహణుడు 2-71)

పంచతంత్రంలోని 'కోతి' అన్నలా వుంది ఈకోతి. నల్లఆవాల ఆకులు తింటే అలా అవుతుంది కాబోలు! ఇంకొక గడుసరి బ్రహ్మచారిని తన సంకేత స్థలానికి రాకుండా ఎలా వారిస్తోందో చూడండి!

ఇచ్చ కొలదిఁ దిరుగు మింక బైరాగి, గో
దావరీ తటమున దట్టమైన
పొదలఁజేరి యొక్కపొగరైన సింగమా
కుక్కపోతు నిపుడు కొఱికి చంపె
(హాలుడు 2-75)*

* ఇది 'భ్రమధార్మిక విస్రబ్ధ...' అనే సుప్రసిద్ధశ్లోకం. మూలంలోని 'ధార్మికు'డు బైరాగికాడు. అన్నెంపున్నెం తెలియని బ్రహ్మచారి. కుక్కకే భయపడేవాడు. మరి సింహం వుందనితెలిస్తే ఇకవస్తాడా! ఇక్కడ వస్తు-అలంకార-ధ్వనులు శృంగారోప పోషకాలుగా ఎలావున్నాయో అభినవులు విస్తారంగా చర్చించారు. ఆలంకారికుల ప్రథమోదాహరణం (చూ. ధ్వన్యాలోకం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొత్తంమీద హాలుని మిత్రులంతా గ్రామీణ శృంగారాన్ని ప్రధానీకరించి చెప్పిన వారే అయినా ఎన్నో చీకటి కోణాలనుకూడా ప్రదర్శించారు. గ్రామాల్లో ఒకరిద్దరికి మాత్రమే మట్టి మిద్దెలు-మిగిలినవన్నీ పూరి కొంపలే (1-38); వేసవిలో అగ్నిబాధ వర్షాకాలంలో వానబెడద (2-70) చలికాలంలో చలిమంటలు తప్పవు (1-77). అత్తగారి పెత్తనం కోడళ్ళ బాధలు ఇలాగే వుండేవి (5-52; వంటకట్టెలు కొనలేని వాళ్ళు గోమతాలు ఎండబెట్టుకొని అగ్గిరాజేసేవారు (4-27); గ్రామణి పిల్లలుకూడా అధికారం చెలాయించేవారు* (4-37 ?)

ఇంటి పెరళ్ళలో రకరకాల మొక్కలు పెంచి స్త్రీలు వాటికి దోహదక్రియలు చేసేవారు (1-78), పందిళ్ళువేసి వాటికి గుమ్మడితీగలు పాకించేవారు. పళ్ళతోము కోవడానికి గానుగ; అంగరాగానికి గోరింట పండించేవారు (1-7); ఏమయితేనేం; ఇంటిగుట్టును రట్టుకాకుండా కాపాడుకొనేవారు (1-35).

పంట పక్వానికి రాగానే స్త్రీలే కావలాకాచేవారు. పండుగరోజుల్లో పిండి దంచుకునేవారు. దుక్కి ఎద్లకు ముక్కులు పొడిచి కుట్టేవారు (9-32).

పులిసినమద్యం అందరికీ ప్రీతి (4-30); పండగల్లో స్త్రీపురుషులంతా వసంతాలు చల్లుకునేవారు (6-45); ఉత్సవ సమయాల్లో అందరూ నదీస్నానాలు చేసేవారు (చూ. అగ్రవాలా నదీమఖం) (1-58; నోములునోచిన స్త్రీలు ఇంటింటా వాయనాలు ఇచ్చివచ్చేవారు (4-28).

ఇలా వర్ణించిన సంస్కృత ఆంధ్రకావ్యాలు ఏవీలేవు. నన్నయాదులు 'లోకజ్ఞు'లయినా వారు తీసుకున్న వస్తువు కారణంగా వారికి గ్రామజీవితాన్ని వర్ణించే అవకాశం అంతంతగానే దొరికింది.

కవిత్రయం : దేశీయత :- నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు అనువాదం చేశారనటం పండిత పద్ధతి అయినా వారు తెలుగు భారతం రచించారు. ప్రతిమాట లోనూ తెలుగుదనం తీసుకురావటమే ముగ్గురు సాధించిందీ. నన్నయ పలుకుబడిలో

---

* కాకి తన్నీ పాయరన్నా-కాకిపిల్ల తన్నీ పాయరన్నా- అని జానపదగేయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11వ శతాబ్దంలోని గోదావరీ బ్రాహ్మణ మాండలికం వుంది. క్షేత్రపరిశోధనవల్ల అది ఈనాటికీ కోలారు మైసూరులలోని తెలుగు బ్రాహ్మణులలో మిగిలివుందని తెలుస్తోంది

వీ రెవరయ్య ద్రుపద మహారాజులె
యిట్లు కృపణులై పట్టువడన్ వీరికి కలిసెనెయిపుడు
మహారాజ్య మదాంధకార మది వాసెనొకో? [1-6-89]

అన్న ద్రోణుడిమాటలు ఆక్షేపరీతిని ఇతిహాసశైలిలో కప్పిపెడుతున్నాయి.*

వీని చేతఁ దలయింపంబడియెడు
వనిత వీనికంటె లెస్సది కాకున్నె ! (3-2-136)

ఈమాటలకు మూలంలో ఆకరంలేదు. ఆనాటికీ ఈ మాటలు ప్రజలనాల్కల మీద ఉన్నాయి

నన్నయ వైదికుడు. బ్రాహ్మణుల ఇండ్లలోని వాక్యవిన్యాసం ఆయనలో అసంకల్పితంగా వర్తిస్తుంది. భీముడు బకాసురుడికోసం తీసుకు వెళ్ళిన ఆహారాన్ని

'కడంగెనప్పుడు బ్రాహ్మణార్థము సేయగాన్' [1-6-291]

చేసి 'తృప్తుండయి' అన్నాడు నన్నయ. బ్రాహ్మణార్థభోజనం తర్వాత బ్రాహ్మలు 'తృప్తోస్మి' అంటే తప్ప శ్రాద్ధకర్మ పూర్తికాదు

వాడు, వీడు, అది, అనేమాటల్ని నన్నయ అగౌరవ ప్రతిపత్తి లేకుండా వాడుతాడు. ఇప్పటికీ మైసూరు తెలుగు బ్రాహ్మలు అలాగే వాడుతారు. రానురాను ప్రమాణ మాండలికంలో ఈఅలవాటు పోయింది. ఆదృష్టితో ఈ ప్రయోగం ఆనాటి బ్రాహ్మణ వ్యవహారమే.

వీఁడు భీముఁడు వాఁడు గవ్వడి (2-1-193)
అది (దమయంతి) సంతసించి (3-2-202)
సునందయనుదాని సమర్పించిన (3-2-121)

---

* చూ. దోణప్పగారి 'తెలుగుసాహిత్యంలో హాస్యం', తెలుగులో కొత్తవెలుగులు (1987 : 15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన కాలంనాటి 'నానుడి'ని నన్నయ్యగారూ అనుకరించారు.

అతని బాహువిక్రమమును దలచిననాడు కన్నుమూయదు నాకున్ [3-1-270]

కుంతి కడుపుచల్ల గాఁబుట్టిన ఘనభుజుండు [1-6-19]
నీకు నే నేనాటి తల్లిని నిజము సెప్పుమా! [3-1-362].
రొమ్మునఁ జేయిడి నిద్రవోయె [1-6-63]
లేడికడుపున బులిపుట్టునె ! [1-6-59]
వంటయిల్ కుందేలు సొచ్చె ! [1-6-18]
అదిగావున ! [అంచేత :] [1-8-114]
దుష్కార్య మెత్తు (పనిఎత్తుకోవటం) [1-3-12]
పెద్దయుం బ్రొద్దు చింతించి [1-4-179]
ఏమి యపూర్వము ? [3-1-389]*

నన్నయకన్నా తెలుగు జీవనాడిని ఎక్కువ పట్టుకున్నవాడు తిక్కన. తిక్కన** తెలుగుదనం తరువాతి కవులకందరికీ మార్గదర్శకమయింది.

'అలఁతి యలఁతి తునియల కాహళ సంధించినట్లు' రాస్తానని నిర్వచనోత్తర రామాయణంలో తిక్కన ప్రతిజ్ఞ. కాహళ 'బాకా' ఇది రెండు మూడు ముక్కలుగా వుంటుంది. సంధించి ఊదుతారు అంటే ఈనాటి క్లారినెట్ 'లాగా' అది ఆనాటి వాద్యవిశేషమన్న మాట.

---

* వివరాలకు చూ. హెచ్.ఎస్. బ్రహ్మనంద 'తెలుగు సాహితికి నన్నయ ఒరవడి' (1986 : 1-36).

** నన్నయ, తిక్కన, ఎర్రన, పోతన-ఈ పేర్లుకూడా జనజీవన స్రవంతి లోంచి పుట్టినవే. నంజుండ>నన్నయ; తిరుక్కాళ>తిక్కన-ఇలాంటి వ్యుత్పత్తులే. శ్రీనాథ శబ్దమే శిష్టమయింది. అది అసలుపేరు కాదేమో;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాటపర్వాదిలోని 'స్వప్న' వృత్తాంతంకూడా జానపదీయమైన అంశమే. కాకపోతే ఇది భగవంతుడితో మాటాడినకల.

తిక్కన సృష్టించిన ద్రౌపది అచ్చమైన నెల్లూరి యాడబడుచు.

'చనునె యిమ్మాటలాడ సజ్జనుల కాఁడుఁ
బుట్టువులతోడ నీవును బుట్టినాడ
వట్లుఁగాక యు హీనవంశాభిజాత
నై పతివ్రతనను నన్ను నడుగఁదగునె' (4-2-50)

నీకు తోబుట్టువులులేరా! నన్ను అడగవచ్చా! (మరుపూరి కోదండరామరెడ్డిగారు ఈ 'అడుగు' ధాతువు కేవలం కాముకార్థంలోనే నెల్లూరిలో వాడుతారని అంటున్నారు).

భీముడితో ద్రౌపది అంటుంది.

'అకట యాఁడుకూఁతు నాలకూఁతును లాంతి
వారికైన నరయవలయుఁననిన' [4-2-177]

ఆడవారు కష్టంలో వుంటే సాయంచేయని మగవాడు మగవాడేనా! అని జానపదు లిప్పటికీ భావిస్తారు.

ఉత్తరాభిమన్యులవివాహం ఆనాటి వివాహపద్ధతిని సాంగోపాంగంగా వర్ణిస్తోంది. రెండు వెరంగులచుట్టాలూ విడిది చేశారు.

కలువడములు మణితోరణ
ములుగట్టిరి క్రముక కాండ మోచా స్తంభం
బులు నాటిరి కుంకుమమునఁ
గలయనలికి ముగ్గులిడిరి కర్పూరమునన్ (4-5 382)

బ్రాహ్మణులు వచ్చారు. ముహూర్తమాసన్నమయింది. ధర్మజాదులు మండపంచేరారు

విహిత పరిపాటితో విప్రవృద్ధజనులు
పుణ్యకర్మ పరంపరఁ బూనినడప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ధిం గృష్ణయుధిష్ఠిర పార్థమత్స్య
వరులు దెరయొద్ద నవ్వధూవరుల నిలిపి [4-5-391]

తలంబ్రాలు పోసుకున్నారు, పాణిగ్రహణం చేశారు. ఏకాసనంలో కూర్చున్నారు. హోమాలు చేశారు. తాంబూలాలిచ్చారు. [404]

తిక్కన తెలుగువారి జీవితాన్ని అతిచిన్న విషయాలనుకూడా వదలకుండా చిత్రించాడు.

గ్రువ్వ గ్రద్ద దివ్వ్యారుపుం బ్రువ్వ గూబ
యిల్లు సొచ్చిన శాంతి సేయింపవలయు

[ఆనుశాకనిక- 4-119]

ద్రౌపది మానభంగం జరిగినపుడు ఆమె 'ఏకవస్త్ర' (ఋతుమతి). అదేగతి కురుకాంతలకు పట్టింది. వారు కూడా ఏకవస్త్రలుగానే రొమ్ములు బాదుకుంటూ తమ తమ భర్తల శవాలను వెదుక్కుంటూ యుద్ధభూమిలో విలపిస్తున్నారు. (స్త్రీ 1-99).

మృతులైన వీరుల కిరీటాలు నెత్తురుబురదగావున్న పొలికలనులో ఎలా మెరుస్తున్నాయో తిక్కన ఉపమానం 'వ్యవసాయ' రంగంనుంచి గ్రహించింది.

'వెదపదనికి దొంపికలంచి, వరజులు పదిలంబుగా నమర్చిన కేదారంబు తెలంగుతోచుటకు నీడై, చతుర హాలికుండు చల్లు పరువంపు మొలకల చెలువును, వెల్లుడుల్లుఫల్గునానుగ సంతాడన వికీర్త శృత శేఖర వజ్రవజ్రంబులవలన సంగ్రామం బభిరామంబయ్యె' (విరాట 5 : 60)

వెద (ఎద) చల్లడం అంటే చాళ్ళుగాకాకుండా ఎలపాన విత్తనాలు అక్కడ పెట్టడం-దొంపికలంచి-నీరుపెట్టి; వరజులు-గనిమలు; పరువంపుమొలకలు-వడ్లునాన పెట్టి ఘండెగట్టి మోసులెత్తించిన ధాన్యం ఆ కిరీటాల్లోంచి వజ్రాలురాలి చెల్లాచెదరుగాపడి ఎలా మెరుస్తున్నాయంటే వరిమొలకల్లాగా (మోసులు తెల్లగావుంటాయి) వున్నాయట

కర్ణుడువేసిన బాణాలను తప్పించుకుని బయటపడ్డ భీముడు చోఱ (సొరచేప) లాగా ఉన్నాడట (కర్ణ 3-158)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయ్యిరువురుం గొలని గొలనిందాకిన తెలుంగున తలపడి (ద్రోణ 4 44) 'అలలోని యాలోతును బోలెనొప్పు-గురుబలంబులో మన్మదద్విరదమూర్తి' (కర్ణ 1-18)- నేటికీ నెల్లూరుమండలంలో 'ఆపుల్లో ఆపపెద్దు పడ్డట్టు' అనిఅంటారు.

కార్ముకజ్యానిర్ముక్త శరంబు చందంబున (శాంతి 6-265) 'అమ్మేసినట్లు' అని నెల్లూరి ప్రజలు ఇప్పటికీ అంటారు.

తిక్కనగారి ప్రయోగాలు ఆనాటితెలుగును మనకు ప్రత్యక్షం చేస్తాయి. కన్నెకయ్యంబున (భీ. 1-110); నిద్ర చావు నట్టిదిగాదె (సౌ. 1-82) కయ్యమిచ్చు (శా - 2 : 80); మాటపుట్టదే ఈఁపువినన్ (ఉ. 1 : 79); నీవు పాండురాజునకు జనించితేని (ద్రో. 4 : 182); చేనెత్తుకగాకుండ (ద్రో : 5 : 10); మంత్రించ్చియట్టులగూలె (ద్రో. 4 : 182); గోవులందోలు కోల్పులికైవడి (క : 3 ; 173) చచ్చినచోట బూరియున్ మొలపదు (వి. 2-96); కొడుకుచావు కంటెకోడలి యడలున బెరిగి (స్త్రీ. 2 : 44); కొంగున నగ్నిదాచినట్టు స్త్రీ. 2 : 179 ; నిప్పుల పొరటినట్లయ్యె (శా. 1 : 8); రాజ్యామిషంబునకు కుక్కలభంగి తమలోన కాటులాడి (శా : 1 : 45); దరిద్రపుజనంబులాకట దినిరాల నరిగించు కొందురు, భోజన సంపన్నులు భోజనంబు బూర్ణంబుగజేయఁజాలరు (శా. 1 : 216); పరుసదనంబు మెయినర* గొనఁదగదది పొదుగుగోయుచొప్పు (శా. 2 : 299); నిడుద్రాట బోనమ్ము క్రమ్ముకపిలయనఁగ (ఆశ్రమ 1-72); సమసుఖదుఃఖుడై చెమరునెత్తురు గాగజూచుచు (శా. 2 : 369); చదలంబక్షులు నీళ్ళలోన మీనంబులు పోయెడు త్రోవలెరుగ బోలునే (శా. 4 : 78); పామెరుఁగుపాము కాళులు (శా. 4 : 152); తనియమేసి నీరుద్రావి మందకు వచ్చి (అను. 3 : 5); తేఁగకు జన్నిచ్చుచు (అను 3 : 85); కాలఁగేలఁగోలఁ గపిలఁ దండించరాదు (అను, 3 : 107); చెప్పిన వాక్యంబులెల్ల వరదఁగలసి పోయెన్ (అశ్వ, 1 : 12); ఏడు మ్రొక్కులా బృహస్పతికి మ్రొక్కెద (అశ్వ : 1 : 75).

ఈ ప్రయోగాలన్నిటిలోనూ జానపదాంశాలున్నాయి.

* అర=పన్ను (tax)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పనిమనిషి అనాటికీ ఈనాటికీ ఇలాగే మాట్లాడుతారనిపించే మాటలు సైరంధ్రి నోట వినండి (వి. 1: 298)

కడుపుకూడు వెట్టి కట్టఁజీర
యిచ్చి పాకతమున నేలుదు రట్టి
వారలకుఁ బనులు సేసి మెలఁగుబుద్ధి (4-1-298)

ఈనాడు కుడిపైట, కుడికొప్పు దొమ్మరకాపుల్లోనూ; కొన్ని కమ్మ, రెడ్డి కులాలలోనూ; నిమ్నవర్గాలలోనూ - అక్కడక్కడా మిగిలివున్నాయి. సైరంధ్రి అదే వేషంతో వెళ్ళింది.

వలపలి దిక్కున కించుక
మలగంగా దుఱుమిడి కుఱుమాపుడు బుట్టఁ
బలవడ గట్టి జరఠ వ
ల్కలమున సెవ్వేఁగుఁ జన్నుఁగవ గప్పితగన్
(4-1-291)

తిక్కనగారి కాలానికే కూలీలకు దినజీతాలు ఇచ్చేవారని కై జీతగాడు (మౌసల 1 : 73) అనే ప్రయోగం సూచిస్తున్నది.* తిక్కనగారి ప్రాంతీయాభిమానం; ఆచారవ్యవహార పరిశీలనం; తరువాతి శిష్టకవులకు మార్గదర్శకమయ్యాయి. 'ఆంధ్రావళి' కోసం రాస్తున్నానన్న తిక్కన పండితపామరుల్ని ఇద్దర్నీ గ్రహించినట్టు ఆయన ప్రయోగాల్ని బట్టి తెలుస్తోంది. కొంత శిక్షణతో విరాటపర్వాన్ని జానపదులు 'వర్షం' కోసం ఈనాటికీ రాయలసీమపల్లెల్లో చదువులోనే వున్నారు. రంగనాథ రామాయణం పోతన భాగవతం - ఈరెండే ఈ విషయంలో 'విరాటం'తో పోటీకి వస్తాయి.

ఎఱ్ఱనకు భారతానువాదంలో తెలుగు జీవితాన్ని చిత్రించటానికి దొరికిన అవకాశం తక్కువ. అంతా అడవిజీవితమాయె! ఒకటి రెండుచోట్లు చూద్దాము.

* వివరాలకు చూ. మరుపూరి కోదండరామిరెడ్డి 'తిక్కన' మీద ఉపన్యాసాలు.

15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనాడు (13వ శ.) గ్రామాలు రెండురకాలుగా వున్నాయి. ఒకటి సాధారణ గ్రామాలు - అన్నిజాతులు కలిసివున్నవి. కొన్ని విశిష్టగ్రామాలు-అగ్రహారాలు-కేవలం బ్రాహ్మలే ఉన్నవి. కౌశికుడు అలాంటి గ్రామంలో వుండేవాడు. ఆయన ఒకనాడు మరొక గ్రామసమీపంలో ఒకచెట్టుకింద వేదాలు గుణిస్తూ ఉన్నాడు. పైన కొక్కెర ఒకటి అతనిపై రెట్టవేసింది. కోపంతో దాన్నిచూశాడు. అదికాస్తా చచ్చింది. బాధపడ్డాడు. గ్రామంలోకి వెళ్ళాడు శుచులైన బ్రాహ్మల ఇళ్ళవాకిటనిలచి 'భిక్షాందేహి' అన్నాడు. ఒకావిడ భిక్షంతెస్తున్నది. అంతలో ఆకలితో భర్తవచ్చాడు. వార్ని సేవించి, భోజనంపెట్టి, నిదురపోయాక ఆమె భిక్షంతెచ్చింది. వీరుకోపగించు కున్నాడు. సరే ఆమె పాతివ్రత్యమహిమ చెప్పింది. కడుపు అన్నది; ఊరికే బ్రాహ్మణ్య గౌరవంరాదు. మిథిలకుపోయి ధర్మవ్యాధుడనే కిరాతుడి దగ్గర ధర్మ సూక్ష్మం తెలుసుకో' అని (3-5-7-26)

ఈ కథలో 'పతివ్రత' ధర్మాలున్నాయి. ఎర్రన 'పతివ్రత'ను గురించి సమకాలీన విలువలతో స్పందించాడని కనిపిస్తుంది. ద్రౌపదిని సత్యభామ (3-5-291) ఇలా అడుగుతుంది.

ఒక్కరొక్కనికంటె నువిద నీకేవురు
　　ననురక్తులగుట యత్యద్భుతంబు
నగుమొగంబుల కాని నలినాక్షి నీదెసఁ
　　బతులకుఁ గింకిరి పాటులేదు
వ్రతము పెంపొ మంత్రౌషధ వైభవంబొ
　　సరస నైపథ్యకర్మ కేశలముొ చతుర
విభ్రమోల్లాస రేఖయొ వెలది నీవి
　　శేష సౌభాగ్య హేతువు సెప్పుమనాకు...

అని అడిగింది. ద్రౌపదికి కాస్తకోపం వచ్చినా అణచుకొని నిర్వికారంగా ఇలా అనే సింది- మోహాన్నే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననునిట్లు దుష్టవనితా
జనమునటులుఁ గాఁ దలంపఁ జనునే నీకున్
మనసొప్పదు పురుషోత్తము
వనితవు గాఁదగవునీవు వనరుహనయనా ! (3-5-294)

వదినెమరదళ్ళ సరసంకాబట్టి సరిపోయింది. బాబోయ్! ఇలాంటి పనులు (మందు మాకులు) చేస్తే కొంపమునుగుతుంది; అంటూ

అలయక మంత్రతంత్ర వివిధౌషధ భంగులుఁజేసి యెంతయున్
వలతురు నాథులంట మగువా కడు జేలతినంబుదానమున్
గలిగిన ప్రేమయుం బొలియుఁగాని యొకండును సిద్ధిఁబొందద
ప్పొలతుక తోడి మన్కి యహిపొత్తుగఁజూచు విభుండెఱింగినన్
[296]

మగువ యొనర్చువశ్యవిధి మందులుమాకులు కొండచందమై
మగనికిఁదెచ్చు రోగములు మానకమూక జడాదిభావముల్
మొగి నొనరించు నద్దురితముల్ దనచేసిన చేతలై తుదిన్
జగమున కెక్కునిందయును సద్గతిహానియు వచ్చునింతికిన్ [297]

ఒకమహాకవి సమకాలీనంగాఉన్న ప్రజల అలవాట్లను గ్రహించడమేకాకుండా సదుపదేశం చేస్తాడనటానికి ఇది ఒకమంచి సందర్భం. తనఅత్త భూదేవిలాంటిదట [306] వారివారి మనసు లెరిగి, వారిదారికి అడ్డంరాకుండా గృహభారాన్నిమోస్తూ గుట్టు చప్పుడు కాకుండా సంసారం చెయ్యాలే వదినా! అంటూ

ఇట్టి వర్తనముల నెపుడుఁ బాండవులకుఁ
దగిలి ప్రియము సేయఁదగితిఁగాని
మగువ నీవు సెప్పుమందులు మ్రాఁకులు
నింద్రజాలములు నేనెఱుంగ (309)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని తెగవేసి చెప్పింది మంచి పుణ్యస్త్రీలతో స్నేహంచేయి, దుర్విలసిత వనితాభియుక్తి వదిలిపెట్టు (321) అని చీవాట్లుకూడా పెట్టింది.

ఎఱ్ఱన విశ్వరూపం ప్రదర్శించింది 'హరివంశం'లో. అంతా పల్లెజీవితమే అడుగడుగునా పల్లీయుల అనుభవాలే. వస్తువు దొరికింది కాబట్టి కవిబ్రహ్మను మించి పోయాడు ఎఱ్ఱన.

పూతనను చంపిన తరువాత బిడ్డకు ఎక్కడ దిష్టితగిలిందో అని నందుడు 'గోకరీష మిశ్రితంబగు భూరజంబు పరఁగం గావి రక్షాతిలకంబు బెట్టినాడు' (పు. 69). బాలరక్షణార్థంబు పూర్వము నికల్పితంబులగు మంత్రంబులు జపియించి నాడు (పు. 69).

నీబిడ్డ మనిషా ! రాక్షసుడా ! అని గోపవనితలు యశోదతో ఇలా అంటున్నారు :

'ఏబది బానలందుఁ బొల్పెసగెడు వెన్న యట్లపయి
నేఁబదిలంబుగడించియుండ వెక్కసముగ మ్రింగె' (పు 79)

ఎలా చెప్పిపోడుస్తున్నారో చూడండి :

ఎక్కడికేనియు బోయెద
మిక్కట్టపుఁ బాటుపడగ నేమోర్వము నీ
చొక్కపు గొడుకును నీవును
నొక్కతలై స్రుక్కుమాని యుండుడు నెమ్మిన్ (పు. 81)

ఆమె పెద్దింటి ఆవిడ ఇలా సర్దింది

మీా సేగులెల్ల నచ్చెద
వేసరకుడు మీారు లేక వేగునె మాకున్
జేసెంజేయుడు బాలకు
డాసురపుంబనులు నిజములనిరొు వరు బలే! (పు. 82)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ వారిని పంపించి 'కాస్సేపు పాలుతాగు' అంటూ:

'తల్లి చనుఁబాలు గ్రుక్కెఁడు తక్కినయవి
పుట్టెడును నోర్కఁ-రూపను భూమిఁబరగు
నోడువు బొంకయ్యె' అంటూ పాలిచ్చింది (పు. 82)

నీకుతగిన మందు ఇదే అంటూ 'కొడుకుంగేలుపట్టి యొయ్యన తివిచి కొనుచుంబోయి పెయ్యదామెన త్రాటం గొని శకటసమీపంబున బలితంబగు రోలనుదరంబు బంధించి నున్నని సెలగోలచేతం గొని

కదలిన మొత్తుదు సెక్కఁడ
గదలెద నటు గఱుకులాడగ దలుపు యేఁజూ
చెర' నంటూ ఇంటిపనల్లో మునిగిపోయింది (పు. 83)

ఇంకా [ద్రే]పల్లె వర్షాలవల్ల ఎలాతయారయిందో చెప్పేపద్యం (ఎరువుతిప్పలుగొని..) ఊరిలో జరుగుతున్న ఉత్పాతాలను తెలిపేపద్యం (నీళ్ళలకేటిలోనికి డిగ్గగా...) బృందావన ప్రయాణం (బండ్లమెట్టింపుపై బసవు లెక్కింపు) వివిధవ్యాధులు (నరిడిపుప్పు కప్పనావురు గడుపూఁద యదురు(దిక్కు)- ఇలా ఎన్ని విషయాలను వర్ణించాలో అన్నిటినీ ఎఱ్ఱన వదలక నందగోకులాన్ని కన్నులముందు పెట్టాడు. 12-14 శతాబ్దుల్లో తెలుగునాట పల్లెలు ఎలావున్నాయో చూపించే 'డాక్యుమెంటరీ' ఎఱ్ఱన హరివంశం.

శివకవులు : నన్నిచోడ, పాల్కురికి సోమనాథుల్ని ఇక్కడ చర్చిస్తాను. నన్నిచోడుడు (12వ శ) 'కుమారసంభవం'లో 'తేవారం' సంప్రదాయాన్ని అనుసరించి గజరూపంలో శివదంపతులు విహరించారని కల్పించటం; పార్వతి బాల్యక్రీడల్ని వర్ణించటం, మన్మథునిపుష్పరథాన్ని రైతులబండిలాగా వర్ణించటం గమనించదగిన అంశాలు. నన్నిచోడుడు తనకాలంలోని ఉయ్యాలపాటలను, ఆరతులు, రోకలి పాటలు, అంకమాలికలు, గౌదగీతాలను ప్రస్తావించాడు. పాల్కురికి సోమన (13వ శ.) అనాడు భక్తులనోళ్ళలో పాడుతున్న భక్తులకథలనే 'బసవపురాణానికి'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వస్తువుగా స్వీకరించాడు. కన్నడంలో 'జనపదబసవపురాణ' మన్న ఒక గ్రంథం పి. కె. రాజశేఖరగారి సంపాదకత్వంలో వచ్చింది (1981). ఈ గ్రంథంలోనూ బసవపురాణంలోనికథలు అదనంగా మరికొన్ని ఉన్నాయి. నాకు స్ఫురించిన ఒక అంశాన్ని గుర్తిస్తున్నాను

బసవపురాణాన్ని ద్విపదలో సోమనరాయడానికి ప్రేరణకూడా ఆనాటి పామర జనుల పాటలగతిలో ఉండిఉండాలనటానికి

తందన్న తానానా తందనానా తానానా ।...
నులుగె చెన్నయ్యానవరు దాసోగనడెసువరు
సత్యశరణరిగె దుడదింథ । [నులుగెచెన్నయ్య : పు. 124]
సువ్వా బా చన్నబసువయ్యా !
కల్యాణపట్నదలి కరుతు బసవణ్ణోరు
బీది సంచారకె బరులారె । [సత్యశరణె శివనాగమ్మ 129]

అన్న పాటల గతులు పరమప్రమాణంగావున్నాయి.

శివభక్తులందరూ ఆర్థికంగా వెనుకబడినవారుగానే భక్తుల కథల్నిబట్టి తెలుస్తుంది. 'కాయకనేకైలాస' అన్న న్యాయంవెనుక శివశరణుల శ్రామికజీవితం కనిపిస్తుంది. అందువల్ల 'ముగ్ధభక్తి', 'రసపారవశ్యం', 'దైన్యం' ఇవే ఈశరణుల కథల్లో మనకు కనిపిస్తాయి.

బెజ్జవ్వ శివదేవుడిని గురించి ఇలా ఆలోచిస్తుంది. శివుడు స్వయంభువన్నది శిష్టసిద్ధాంతం – దీనికి జానపదీకరణమిది : ఆయనకుపాపం తల్లిలేదు."

"తల్లివుంటే ఏలతపసిగానిచ్చు? ఏల తెల జడలుగట్టు?
విషం ఏల తాగిస్తుంది? తోళ్ళు ధరించడానికి ఒప్పుకుంటుందా !
పాముల్ని వేసుకోనిస్తుందా? బూడిదపూసుకోనిస్తుందా !
బిచ్చగాడిగా బదకనిస్తుందా? వల్లకాటిలో తిరగమంటుందా !"

[బసవ. 3. ఆ. పు-152]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పండితుడు చేస్తున్న ప్రతిజ్ఞ చూడండి.

"గౌరీశుడికన్నా దేవుడు లేడని తల గోసి పెట్టి ప్రమాణంచేస్తా మంటను చేతిలో పట్టుకుంటాను*. వాదాల్లోకి దిగిపోతా శివుడికన్నా గొప్పవాడున్నాడని ఎవడైనా అంటే నాలరకాలెత్తి వాడి తలపై మొత్తుతాను" [పండితారాధ్య. పు. 162]

కోడగూచి 'పాలు' తాగవేమిటని ఇలా అడుగుతుంది. "స్వామీ ! పాలు కాయటం చాలదూ ! కమ్మగాలేదా ! ప్రాంచిగావుందా! విరిగిందా ! నేను పిల్లదాన్ని అనా ! ..నీరుగలిసినవా ! ఆవులపాలుకావనా ! ఎందుకుతాగవు?" [బసవ.]

ఆనాటి గొల్లలవేషం ఎలా వుండేదో పాల్కురికి రికార్డుచేసి పెట్టాడు.

'బలుపు వ్రేళ్ళును మొద్దుపాదముల్ గుజ్జు
చిఱు తొడలును దొప్పచెవులును బరడు
ప్రక్కలు బీర నరములును జినక
ముక్కును ముడిచామల్ మొగిదోని కడుపు
బొక్కిళ్ళువోయిన చెక్కిళ్ళు వలుద
బొక్కఱొమ్మును బెద్దనిక్కిన మెడయు...
[బసవ. 2. ఆ. పు. 224]

శ్రామికులు ఈనాటికీ మన దేశంలో ఇలాగే వున్నారు. కాని భక్త్యుద్రేకానికి మాత్రం ఏం తక్కువలేదు. భక్తికూటాల్లో పాటలుపాడుతూ, నాటకాలు ప్రదర్శిస్తూ ఉండేవారు [బసవ. పు. 4-108]

ఆనాటి పల్లెలలో పాడుకుంటున్న పాటల్ని ఇంకాకొన్నిటిని ఆయన చూపాడు.

'తుమ్మెద పదముల్, ప్రభాతపదములు, ఆనందపదములు, శంకరపదములు, నివాళిపదములు, వాలేశపదములు, గొబ్బిపదములు, వెన్నెలపదములు, సంజవర్ణన పటి గణవర్ణనపదములు' [పండితా వాద. పు. 513]

---

* ఇంతపనీ చేశాడు- ఇదంతా 'folk cults' క్రింద వ్యాఖ్యానించవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన ఆనాటి దృశ్యకళారూపాల్ని కొన్నిటిని రికార్డు చేశాడు; కోలాటం; జాత్ర: గొండ్లి; పేరణి; కౌశిక, జోకలీల [బసవ. 1-19]

బాటసారులకు చలువపందిళ్ళు, సత్రాలున్నాయట [పండిత. 1-352], పరుసలింగార్చన చెయ్యటానికి ఏయే పత్రులను వాడేవారో చూడండి :

'అఖండ బిల్వపత్త్రిరి, ఆవురుంబత్త్రిరి, మాచిపత్త్రిరి, నేరేడుపత్త్రిరి జమ్మి-, కాంచన-, వచ్చ-, మారేడు-, వెలగ-, వావిలి , ఉమ్మెత్త-, గన్నేరు, వెల్లి-, సంపెంగ-, ముసిరి-, సోమించ-, [పండిత పర్వత. పు. 355] ఇంకా రకరకాల పూలు, పండ్లు, పూజారీతులు, తెలుగుదేశం, కన్నడదేశం, ఆరె (మరాఠీ)దేశం, అరువదేశం; వారివారి పరుసల్ని వారివారి భాషల్లోనే అద్భుతంగావర్ణిస్తాడు. శివకవు లది 'వస్తు' కవిత. అంచేత వీరసలు శిష్టకవులుగా పరిగణింపదగరు. శిష్ట జానపదులు వీరు.

కేతన (13వ శ.) : దశకుమార చరిత్రలో కేతన చేసిన కోడిపందాల వర్ణన (9-33) చాలా ప్రధానమైంది. (చూ. పాల్కురికి - పండిత పు. 63) (మరియు చూ. పల్నాటివీరచరిత్ర)

మంచన (14వశ.): 'కేయూర బాహుచరిత్ర'లో 'నూనెకుసరిగా బియ్యమిచ్చిన' (వస్తుమార్పిడి) వైశ్యబాలిక కథ ఒకటివుంది. (చూ. పు. 17) తక్కినవి పంచతంత్రంలో లాగా జంతువుల కథలు-నీతిగ్రంథం.

గోనబుద్ధారెడ్డి (14వ శ) : రంగనాథ రామాయణం. (చూ. రంగనాథుని ప్రసక్తి-కైకేయి కులదైవతం-విశ్వనాథ కల్పవృక్షం) – అవాల్మీకాంశాలు అధికం.

ఈయుగానికి బ్రాహ్మణుడుకూడా వ్యవసాయం మొదలు పెట్టినట్టింది-* తపవాతి కథను పోతనగారిద్వారా అనుసంధించుకోవచ్చు.

* ఆవేళ ద్విజాఖ్యుడను విప్రుండరి - జీవనస్థితికై చేనుదున్నుచును (అయోధ్య. పు. 15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగనాథ రామాయణం గ్రాంథికభాషలో వుందితప్పా అతిసులభమైన వాక్య విన్యాసం వున్నరచన అది. అందుకే పల్లీయులకు ప్రీతిపాత్రం.

శ్రీనాథుడు (15 వశ.) : కవిత్రయం తరువాత ఆ ఐతిహాసిక రచనా శిల్పం ఉన్నకవి. లోకపరిచయం మిక్కుటం. రసిక జీవితాన్నిబాగా సారం పుట్టజూచాడు. పాశుపత దీక్షిత శివభక్తుడు. 'హరవిలాసం'లో మింద జంగముడు పరీక్షింప వచ్చి చిఱుతొండనంబిలో ఇలా అన్నాడు

> కంచినగరి పాటి గట్టుతూముసఁ*దూమె
> డిత్తు రసము మాకునిపుడు తెమ్మ
> హారుని నేఁడు మాకుసభిషిక్తునొనరింప
> వలయు నిత్యమైనవ్రతముగాన (హర-1-17)

కుమారుని కోసిపెట్టమని అడిగాడు. అది తనకి వ్రతమట. అలాగే కోసిపెట్టారు. శిరసులోని మాంసంవడ్డించలేదేమని గొడవపెట్టాడు [హర 2-128] - వ్రతదీక్షలో తప్పకుండా శిరోమాంసంతినాలిట - పరీక్షకిది శిఖరం. ఈ ఆచారం ఇప్పటికీ గిరిజనుల్లో వుందని తెలుస్తోంది.

అమాంసం ఎలావండారో చూడండి.

> మిరియము నుల్లి యున్ బసుపు మెంతియు నింగువ జీరకంబు శె
> ర్కరయును జింతపండును కరాంబువుకమ్మని నేయితైలమున్
> బెరుఁగును మేళవించి కడుఁ బెక్కువిధంబులఁ బాకశుద్ధి వం
> డిరి సిరియాళు నింగటికి డెందమునన్ దరళాక్షులిద్దఱున్
>
> [హర 2-121]

ఈవంటకాల్ని అన్నపూర్ణ వ్యాసాదులకు ఇచ్చిన దివ్యమైన విందుతో పోల్చి చూడండి. ఇది ఆనాటి బ్రాహ్మణుల ఆహారపద్ధతి.

---

* అది చాలా పెద్దదన్నమాట. 'శిఖాకుంచం' లాంటిదని విశ్వనాథవ్యాఖ్య. (ఎమెస్కో ప్రతి. పు. XV)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పప్పును పిండివంటలును పాయసముల్ ఘృతముల్ గుడంబులున్
గుప్పలు గాగ జుట్టునను గూర్పఁగ గూడిన యేరు బ్రాల తెల్లప్పార
భోగివంటక' మది (భీ. 2-140)

ద్రాక్షాపానక ఖండశర్కరలతో రంభాఫల శ్రేణితో
గోక్షీరంబులతోడ మండెగలతోఁ గ్రొన్నేతితోఁ బప్పుతో
నక్షయ్యంబగు నేరుఁబ్రాల కలమాహారంబు నిశ్శంకతం
గుక్షుల్ నిండిన నారగించితిమి యక్షుద్రక్షుధా శాంతికిన్ (142)

ఆ భోజనమంతా ఆజ్యధారా ప్రవాహమే; శర్కరాక్షోదసి కతాంచితమే; (145)
వారు ప్రాతిని చేతులుకడుక్కొని ఆచమనక్రియ పూర్తిచేసి విశ్రమించారు (146).

బ్రాహ్మణులలో వచ్చిన ఈ మార్పునంతా సూచించేమాట కాశీఖండంలో అన్నాడాయన.

ధరియింపనేర్చిరి దర్భ వెట్టిన వ్రేళ్ళ
లీలమాణిక్యాంగుళీయకములు
కల్పింపనేర్చిరి గంగమట్టియమీఁద
గస్తూరికా పుండ్రకంబు నొసల (కాశీ. పీఠిక-37)

ఈ భోగాలు అనుభవించి తుదకు 'బాపనసేద్యం' చెయ్యబోయి నష్టాలపాలై ప్రాణం వదులుతూకూడా ఆ కవి తన వైభవాన్నే తలుచుకున్నాడు.

'కాశికావిశ్వేశుఁగలసె వీరారెడ్డి
రత్నాంబరంబులే రాయడిచ్చు?' — 15వ శతాబ్దిలో తరువాత పుట్టిన శిష్టకవులకు 'నమూనా' శ్రీనాథుడిలో వుంది,

శ్రీనాథుడు 'ఈశ్వరార్చనకళాశీలుడు' – శివకవులలోనూ, శ్రీనాథుడిలోనూ శివపరమైన తన్మయత్వమధికం అందుకే మహాకావ్య నిర్మాణం కాకుండా భక్తుల చరిత్రలనే, క్షేత్ర మహిమలనే శ్రీనాథుడు సంతరించాడు. లింగోద్భవ ప్రకరణం చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తపసులుతన్ను పట్టుకోవటానికి వచ్చారు "కట్టినకేపీనంబు దలంగపైచి ప్రాచీన బర్హికుంభి తుండా దండ సన్నిభంబయిన మదనధ్వజ దండంబు* నిగుడించి యమ్మహనీయ సాధనంబయిన నమ్మహీసురుల యుత్తమాంగంబులు మొత్తియ, మెడకడఁత లడంచియు,.. ... పేర్చి యమ్మహాలింగంబు నింగి దాఁకం బెరిగించి నక్షత్రమండలంబను ముత్యాలగొడుగు నకుంబసిండి కామభంగి నంగీకరింపజేసి.... (హర-5-59)

అపుడు బ్రహ్మలోకందాకానిగిడితే బ్రహ్మ కరకమండల తీర్థంతో, ఆమహా లింగానికి అభిషేకంచేసి పూజలుచేశాడు. సకలదేవతలు ప్రార్థిస్తే శివుడు తన మహా మేహనాన్ని స్తంభింపచేశాడు (68)

శ్రీనాథుడు చాలావిషయాల్లో అగ్రశిష్టుడుగానే కనిపిస్తాడు. క్షేత్రాలకు ఆయాపేర్లు ఎలా వచ్చాయో (Omomastics) కూడా ఆయా దేశాల్ని తిరిగినపుడు తెలుసు కున్నాడులా వుంది.

ఆనాటి ఓరుగల్లు ప్రాంతంలోని రసిక జీవనాన్ని 'ఎక్సరేఫోటోగ్రఫి' తీసిన వాడూ శ్రీనాథుడే. ప్రతాపరుద్రుడు II పాలిస్తుండగా ఓరుగంటి స్థితిగతులిలా ఉన్నాయట. ఆనాడు ఓరుగల్లు పల్లెకాదు-అలాగని మహానగరమూ కాదు-అలావుంది. అందుకే మంచనశర్మ, టిట్టిభశెట్టి ఉదయం నుంచి సాయంకాలంలోపల ఊరినంతా చుట్టబెట్టుకు వచ్చారు.

వేకువజాము పురమువెలుపలవున్న వెలిపాళెం-మేదరవాడల మీదుగా హట్ట మార్గం ప్రవేశించారు. ఆయావీధులలో ఆటలు, కోడిపందాలు, పొట్టేళ్ళపోట్లాటలు, గ్రామదేవతల గుళ్ళు; జాతర్లు; పంటపూటిళ్ళ ముచ్చటలు; వేశ్యవాటికలు—ఇలా సాగుతుంది వారిప్రయాణం ఒకతంబళ్ళ** సానిచే తనరాకను కామమంజరికి ఎరిగించి ఆ పూజారి సానింటికి దాన్నిరప్పించి దబ్బిచ్చి ఆ తమ్మడి సానికూతురుతో కోమటిమిత్రుడికి 'కూటం' ఏర్పరిచాడు శర్మ- చందురునికి, వలరాజుకు గొజ్జంగి

---

* మదన ధ్వజము - మీనం; దండము-లింగం - Phallysm - ప్రాచీన ఆచార శంత్రంలో ప్రధానం. యోనిలింగ పూజలు ప్రస్తావితం.

** శివభక్తులు-చూ, పల్నాటి వీరచరిత్ర (తంబళ్ళపెద్ద)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూలనీటితో అర్ఘ్యంఇచ్చి పండువెన్నెలలో ఆ అనుపుగత్తియతో సుఖించట
ఇందలి వస్తువు.

ఈ గ్రంథం మొత్తం ఒక జానపద విజ్ఞానకోశం.

శకునాలు :

చుక్కయొకింతనిక్కి బలసూదను దిక్కున రాయుచుండుటన్
జక్కగ వేగదిప్పుడు నిశాసమయంబిది ప్రస్ఫుటంబుగా
ఘుక్కని మాటిమాటికిని గోటడు వల్కెడు వారుదిక్కునం
జొక్కటమై ఫలించు మన శోభన కార్యములెల్ల డిట్టిభా
(పు. 50)

కోడి, ఏట్రింత, కొంకనక్క, నమిలి (52) కనిపించటం-వలతిరు బలకటం కొం
బంగారమట.

భాగ్యవంతునితిండి : క్రొత్త యోరెంబు నిగురావకూరతోడ పి
లంబైన నేతితో పెరుగుతోడ (56)

మేదరపిల్ల శృంగారం : ఎకసెక్కెముగనాడు నేర్పైన నొకమాట
పాడునొయ్యన పాట పాట పాట
యలతి యద్దపుబిళ్ళ యులవోక వీక్షించు
గొనగోరబదనిచ్చి కురులుతీర్చు...

కటకుటీద్వార వైణవశాఖపీఠ
మధ్యభాగ నిషణ్ణయై ముదముమిగిలి
వీటి పామరవిటుల తంగేటిజున్ను
కాముబరిగోల మేదరకరణ వేశ్య (68)

ఆ పడుచు ఆ గుడిసెలోనే 'మిండల సహస్రములన్' రమియిస్తుందట (70)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చండాలాంగన : ఋతుస్నానార్థం వస్తోంది. ఇక్షుకోదండుండేర్చిన
బాణమో యనంగ సౌందర్యంబు నిండారగన్ (73)

సుసరభేత్తు : ఇదొకమందు. ఆరోజుల్లో ఆడవారు వాడేవారుకాబోలు. ఇప్పటికీ రాయలసీమపల్లెల్లో క్రింది తరగతుల ఆడువారు పూసలవాళ్ళ దగ్గరకొంటారు (ఉపాసులపొడి + సున్నం) [hair remover]

'నిర్యాసమయము సంభేదక సమర్థంబును అగుడింజేసి సుసరభేత్తను నామంబు దీనికిగలిగె. కామనిలయాఘాట రోమాటనీ సముత్పాటన పరిపాటికై పాటలగంధులు దీనింబాటింతురు' (80-81) ఈమందును 'మైలసంత'లో స్త్రీలు అమ్మేవారట (77)

గొబ్బెమ్మలు : హాలికవాటిలో ఒకచక్కనిజవరాలు ఇంటిముంగిట కుక్కుటాసనమున కూర్చుండి గోమయపిండాలు పెడుతోంది (82)

కర్ణాటాంగన :

కుసుమంబెట్టిన చీరకొంగు వాలయం గ్రొవ్వారు పాలిండ్లపై
ద్రిసరంబుల్ పొలుపార వేణియనటుద్దేశ్యంబుతో రాయస
ప్పస మెవ్వాడో యొకండు రాత్రి సురత ప్రౌఢిందనుం దేల్చినన్
వసివాళ్వాడుచు వచ్చుచున్నయది... (86)

వాహకుండెక్కి విడిచిన వారువంపు
గొదమయును బోలిరతికేళిమదముడిగ్గి
యలసభావంబు తోడఁ గర్ణాటవేశ్య
వచ్చుచున్నది యదె విప్రవర్యకంటె (87)

పసుపునూాటటం : ఒకావిడ గొంతుకూర్చుని పసుపునూరుతోంది. అదికూడా శ్రీనాథుడికి 'పరిపాటీ ఖర్వ ఖర్జూసరతి సమయసంభ్రాంత సంభోగభంగి'గా పుందట (110).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓరుగంటినిండా 'పలనాటివీరచరిత్ర' చిహ్నలే* - ఒకవనిత పలనాటికథను గుమ్మెత వాయించుకుంటూ పాడుతోంది.

ద్రుతతాళంబున వీరగుంభితక ధుంధుంధుంకిటాత్కారసం
గతివాయింపుచు నాంతరాళిక యతిగ్రామాభిరామంబుగా
యతిగూఢం ద్విపద ప్రబంధముల వీరానీకముంబాడె నొ
క్కెత ప్రత్యక్షరము గుమారకులు ఢీట్కారంబునందూలఁగన్ (116)

ఆ కథలు పాడుతూ వారు ఏ ఉన్మత్తదశకు చేరుకుంటారో చూపించాడు (117)

అప్పటికీ రోజా ప్రజలు పలనాటికథకు కారణాల్ని చెప్పుకొంటూ వుండే వారుకాబోలు! అప్పటికే అవి 'legends' అయ్యాయి.

కులము దైవతంబు గురిజాలగంగాంబ
కలని పోతులయ్య చెలిమికాఁడు
పిఱికి కండలేని యలుపది యేఁగురు
పల్లెనాటి వీరబాంధవులకు (118)

ఆరువల్లి నాయురాలి దుర్మంత్రంబు
కోడిపోరు చాపకూటి కుడుపు
ప్రథమ కారణములు పల్నాటి యేకాంగ
వీర పురుష సంప్రహారమునకు (119)

ఇదుగో ఇక్కడే సామంతరాజులు చాపకూడు తిన్నారు; ఇక్కడే నాగమ్మ ఉపాయాలు పన్నింది; ఇక్కడే బీలసాని నిప్పులలో పడింది-అంటూ

'చెప్పదురైతిహ్యా మచటనచట
జనప పెద్దలు పల్లె దేశములయందు (122)

---

* పేరణి నృత్యశిల్పాలకు నమూనా పలనాటివీరుల యుద్ధరీతులని నటరాజ రామకృష్ణగారి అభిప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అసలుకథ జరిగింది పల్నాటిలో— కాని ఐతిహ్యాలు దేశమంతా వ్యాపించాయన్న మాట- శిల బ్రహ్మాది వీరనాసీర చరిత రాశారట (125) ఏకవీర పూజలు జరుగుతున్నాయి (126) జమిడికలు వాయిస్తూ బవనీలు (బైండ్లు) ఏకావీరాగానం చేస్తున్నారు.

అలాగే ఒకమాలెత ఏకవీరనుగూర్చి పాడుతోంది (133); జక్కులపురంధ్రి కైటభారి వలపు పాడుతూవస్తోంది (136) ఏడుగురక్కలు పూజలందుకొంటున్నారు - వారు సంతానప్రదులు - యక్షకన్యలు (138)

మైలారుభటులు ఢిండిమంవాయిస్తూ ఆర్భాటం చేస్తున్నారు (141) : వారిది గగుర్పాటుకల్గించే పూజావిధానం : అన్నీ జానపద ఆరాధనాతంత్రాలే - ఆత్మహింస (Self immulation) ఇక్కడ ముఖ్యం.

ఉవఉవ మండెడు నెఱ్ఱని చంద్రమల్లెల
చోద్యంపు గుండాలు చొచ్చువారు
. కరవాడి యలుఁగుల గనపపాతర్లలో
నుట్టి చేరులు గోసి యురుకువారు
గాలంపు గొంకి గంకాళ చర్మము గ్రుచ్చి
యురువీధి నుయ్యెల లూగువారు
కటికి హొన్నాళంబు గండకత్తెర వట్టి
మిసిమింతులును గాక మ్రింగువారు

సందులను నారసంబులు సలుపువారు
యెడమ కుడిచేత నారతులిచ్చువారు
సాహసము మూర్తిగైకొన్న సభణివారు
ధీర హృదయులు మైలారవీరభటులు (142)

ఆంకొకాంబ్లి (143); ఆసాదులు* (147) భైరవాలయం (151) గడియారం (155)

* జుకజుంజుం జుక జుంజు జుమ్మన్న జమిడిక ధ్వన్యనుకరణం (147) అద్భుతం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూటకూటిల్లు (157) ముండల సౌందర్యం (169) – ఇలా రాస్తే మొత్తం పుస్తకాన్ని తిరిగిరాయాల్సి వస్తుంది.

శ్రీనాథుడు రికార్డు చేసిన వినోదాలు కొన్ని ఇప్పటికీ మిగిలి ఉన్నాయి.

వెనుకకు మొగ్గవాలి కడువిన్నను వొప్పడ రొట్టె నీళ్ళలో
మునిగి తదంతరస్థమగు ముంగర ముక్కున గ్రుచ్చి కాంచుతే
చెను రసనా ప్రవాళమున శీఘ్రము గ్రుచ్చెను నల్లపూస పే
రనుసమ లీల నిప్పుడుచు పాయమ నిట్టివి ఎట్లునేర్చెనో (144)

మాచల్దేవి 'అయ్యగారికి జోహారు' అని మంచెన శర్మకు మొక్కింది– సరిగా మధురవాణి (కన్యాశుల్కం) గుర్తుకువస్తుంది.

కడపట ప్రస్తావించాల్సిన విషయం ఒకే పద్యంలో ఒక పాదంలో ప్రశ్న- మరోపాదంలో సమాధానం. సంభాషణ రూపం. ఇలాంటిగేయాలు విస్తారంగా ఉన్నాయి.* కవి దాన్ని నమూనాగా గ్రహించాడా అని అనుమానం.**

ఎందుండి వచ్చితిరిరు కాపల్నాట
నుండి వచ్చితిమి మేముత్పలాక్షి! (189)

మాఘమాసం చలి అదరగొడుతోంది. ఒక పామరుడు ఏం చేశాడో చూడండి.

మాఘమాసంబు పులివలె మలయుచుండ
బచ్చడంబమ్ము కొన్నాడు పసరమునకు
ముడిత చన్నులు పొగలేని ముర్మురములు
చలికి నొఅగోయకేలుండు పైరికుండు (262)

* జిత్యాగచ్ఛసి సంగరేకిమసురం? నోసంగరం దానవైః– వంటిశ్లోకాలూ దీనికి మూలం కావచ్చు. సంవాద గేయాలలో (చూ. గంగాగౌరీ సంవాదం) ఈ పద్ధతి కనిపిస్తుంది.

** రావిపాటి త్రిపురాంతకుడు వ్రాసిన 'ప్రేమాభిరామా'నికి ఇది అనువాదమని, వినుకొండ వల్లభరాయుడు దీనికర్త అని చరిత్ర పరిశోధనలు చెబుతున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీని మూలం శాలివాహనగాథ ఒకటి వుంది.*

తెలుగులో మొదటి వీరగాథాకావ్యం పలనాటి వీరచరిత్ర ఇందు 11 ప్రకరణాలున్నాయి. అనుగురాజు పలనాటి సంపాదనం - పలనాటి రాజ్యవిభాగం - కోళ్ళపోరు గోపన్నఎరుగు - అరణ్యవాసం - మందపోటు లంకన్న లిరుగు - గురజాలయుద్ధం- అలరాజు రాయబారం - కల్లుప్రతిష్ఠ - బాలచంద్రుని యుద్ధం - కొమ్మరాజుయుద్ధం - బ్రహ్మన్నలిరుగు శ్రీనాథుడు, మల్లయ్య, కొండయ్య - ఈ ముగ్గురి పేర్లు ఇందులో తెలుస్తున్నాయి.

ఆచార్య తంగిరాల సుబ్బారావు (బెంగుళూరు విశ్వవిద్యాలయం)గారు క్షేత్ర పరిశోధనచేసి శక్తి - పలనాటి వీరకథా చక్రాలను సేకరించారు. పలనాటి వీరచరిత్రతో సమన్వయం చేశారు. పలనాటి కథలకు దేశంలో ఎంత ప్రచారం వుండేదో క్రీడాభిరామం ద్వారా తెలుస్తూనేవుంది. ఇప్పటికీ పలనాటి ప్రాంతంలో వృత్తిగాయకులు ఈ పాటలు పాడుతూనే వున్నారు వీరుల జాతర్లు జరుగుతూనే ఉన్నాయి. ఆంధ్రుల 'భారత'మని ఈకథకు ప్రసిద్ధి. భారతంలో అంత 'సమానత' సిద్ధించేలా కథను అల్లారు.

ఒక ఉదాహరణం. భారతంలో రెండుమార్లు ద్యూతం జరిగింది. మొదటిసారి ధర్మజుడుగెలిచాడు. తరువాత మాయాద్యూతం. సరిగా అలాగే మొదటిసారి కోడి పందెంలో బ్రహ్మన్న గెలిచాడు. రెండోసారి నాగమ్మ కట్టుబోతుల్ని పిలిపించి కోడికి రెక్కల్లో కత్తులు కట్టించి మోసంచేసి పందెంగెలుస్తుంది. ఇలాగే బ్రహ్మన్న విశ్వరూపమూ చూపెట్టాడు. బాలచంద్రుని మృతి అభిమన్యుమరణాన్ని పోలింది. మాంచాల ఉత్తర. ఇలాంటి గ్రంథం తెలుగులో మరోటిలేదు. దీన్ని 'mythical parallel' గా ప్రత్యేకంగా పరిశోధించవచ్చు.**

---

* విప్రీణితే మాఘమాసే పామరః ప్రావరణం బలీవర్దేన
నిర్ధూమ ముర్మురనిభే శ్యామలాయాః స్తనే పశ్యన్ - (శాథా)

** 'Epic of Palanadu' అనేపేరిట జనశ్రుతుల్ని ఆధారంగా వెల్వేరు. నారాయణరావుగారు ఈగాథల్ని క్రోడీకరించారు. ఈగ్రంథం నాకులభ్యంకాలేదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాపకూడు : బ్రహ్మన్న వైష్ణవమతాన్ని ఆనాడువ్యాపింపచేశాడు అన్ని కులాలవారుకలిసి భోంచేసే పద్ధతిని 'చాపకూడు' అంటారు. బాలగోపన్న, కన్నమనీడు - నిమ్నకులాలవారు. అందరూ బ్రహ్మన్న చేతిప్రసాదానికి నోచుకున్నారు.

వినోదాలు : కోడిపందెం, పొట్టేండ్లపోరితనం, పికిలిపిట్టలకలహం, దున్నలయుద్ధం, గంగిరెద్దులాట ప్రసక్తికూడా వుంది (67-98)

ఆటలు : గుమ్మడికాయలాట, చెరకుపందెముల ఆట, పోకలాట, బంతిఆట' గుంత మాపలనము, దూకకుప్పలాట, గచ్చకాయలాట (358-68 పుట)

అలంకారాలు : రాగి తరుగుడుపూవు. కెంపుల చంద్రవంక, సూసకం, పల్లేరు పువ్వు, నెరితమ్మిరేకు, రావిరేకు, అపరంజకమ్మలు, బావిలీలు, కుంపెట్లు, బవిరెలు, కుప్పె, కుతిగంట్లు, మెడనూలు, గుండ్లపేరులు, నానుపట్టెడ, దండ, సరిగెలు, కడియాలు, వింతదండలు, గంటల మొలనూలు, గజ్జెలందెలు, మట్టియలు, ముక్కర, నత్తులు (పు. 66)

యోధుని అలంకారాలు : కన్నమనీడు పక్షమున 'పసమాల'ను, చేతులకు 'గుజ్జరికడియములు'ను, పిడిగంట, 'నెమలిసోగలు'ను, 'నల్లనిదట్టి'ని మొలలోకట్టుకొని, వీపున 'అర్ధనారీజల్లు'ను, 'భైరవకత్తి'ని బూని కోరమీసము మెలిపెట్టి, జీర కండ్లతో, కాలికి పెండెరము ధరించి ఘనమైన కాయముతో కదనభూమికి కదలినాడు (పు. 335-44)

వాద్యాలు : మద్దెలలు, తాళములు, తమ్మటములు, రుంజలు, కైమురళి, రుద్రవీణ' నఫిరీలు, తప్పెటలు, నాగస్వరములు, బూరలు, భేరీలు, పోటుఢారలు, కాహళములు, గాలికమ్మలు, శంఖము, సన్నాయి, జోడు, మురళి, డోలు, నగారాలు వాయించేవారు.

జాతులు : బోయలు, రుంజులు, పిచ్చుకగుంట్లు, ఇనుపకోలలవారు, ఈటెలవారు, అరిగెలవారు, ఆడిదాలవారు, సురియలవారు, శూలాలవారు, చెంచులు (కొన్ని వృత్తులూ కలసి వున్నాయి)

కాపులయిండ్లు : నడుమపందిరి (చవికె) ఉండెడిది నలుదిక్కులకు పచ్చనియాకులుదళ్ళుగా కప్పబడి ఉండెడివి. ఆగ్నేయమున పడియిల్లు, పశ్చిమముగా మజ్జనశాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తరమున భండారశాల, తూర్పుగా వీధిసావడి పదిమంది కూర్చోవడానికి వీలుగా; ఇండ్లముందు నాగబంధముతోడి ముగ్గులు; గడపలకు పసుపురాసి కుంకుమబొట్లు పెట్టెడివారు;

మంత్రతంత్రాలు : ఆహారంలో విషప్రయోగం చేసేవారు. మంత్రాలతో శత్రువులను నిశ్చేష్టితులను చేసేవారు. వాకట్టు, మరకట్టు, వనాకుడుకట్టు, పొంగుకట్టు, కూతపెట్టుకట్టు, కోపించుకట్టు, ఎండెడికట్టు, ఎగిరెడికట్టు, చావుకట్టు - ఇవి కట్టుబోతుల విద్యలు.

స్వప్నఫలాలు :- కోడిపోరుకు పోకముసుపే బ్రహ్మన్నకుకలవచ్చినది ఆలయంలోపూజ జరుగుతుండగా దేవునితోమాల చయ్యనతునుకలై పడిపోయింది. ఆలయం వెలుపల రాగా నిండుకుండతో ఒక ముత్తయిదువ కనిపించినది. మంచి శకునమని ముందును సాగగా ఆకుండ రెండుగా విచ్చిపోయినది. తోటలోనికిపోగా చెన్నయ్య..తోటమాలి-ఒక పెద్ద అనుగంపు (సొర) కాయను తునుకలుగాచేసి పట్టుకు వస్తున్నాడు. పకపకనవ్వుతున్నాడు. మరికొంతముందుకు సాగగా ఒక శవముచుట్టు బంధువులు 'హాహాకారములు' చేస్తున్నారు. ఒకచాకలి మైలబట్టలతో ఎదురైనాడు. రావిచెట్టుపైనుండి ఒక పులుగుపిట్ట' పైకెగసిపోయింది. చంద్రవంకవైపు ఒక 'కట్టెలబండి' ఎదురైంది. బండిలోనుంచి కట్టెలు దొరలిపోతున్నాయి. ఒకేతల్లిదగ్గర పాలుత్రాగే లేగలఃదూడలు కోరాడుతున్నాయి. కొమ్ములు విరుగుతున్నాయి. గిట్టలు పగులుతున్నాయి. గుడ్లగూబలు గద్దలు తలపైనే తిరుగుతున్నాయి. ఒక చెట్టునీడకు చేరగా ఆకులన్నియు మలమలమాడి నేలరాలినవి. ఒకపులుగు రక్తంగక్కుతూ నేలకూలింది. వేలకొద్దియువకులు కత్తులు కటార్లతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు. అంతా ఒకటేపొగ. చంద్రభాగ ఒడ్డున ఆడపడుచుల తలలపై ఎవరో కుండలతో నీరు దిమ్మరిస్తున్నారు. గాజులు చిట్లుతున్నాయి. — తరువాత జరిగిన యుద్ధాన్ని 'కల' రూపంలో చెబుతోంది ఇది*.

* భవిష్యత్తు కలలద్వారా స్ఫురించటం-ఒక అనుభవం : కపులలో ఒక శిల్పం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్లుపూజ : వీరగల్లులో నాటి తమతమ తండ్రులపేర వీరులుపూజలుచేసి చనిపోయినవారితో మాట్లాడటం ఒక ఆచారంగా కల్పించబడింది. వీరగల్లులు స్మృతి శకలాలు దాక్షిణాత్య సంస్కృతిలో చాలా ప్రధానం.

ఇంతవరకు చర్చించిన జానపదసంస్కృతిని నాల్గు కథాచక్రాల కింద విభజించవచ్చు (1) భారతకథాచక్రం (2) శివకథాచక్రం (3) కృష్ణ/రామకథా చక్రం (4) శక్తికథాచక్రం ప్రబంధ యుగంలోకూడా భారతకథాచక్రం సాగుతూ వచ్చింది. (పిల్లలమర్రి-జైమినీభారతం; మనువు మొదలు విజయవిలాసందాకా); శివకథాచక్రం నన్నెచోడ, పాల్కురికి, శ్రీనాథులతో దాదాపు అంతమయింది. కృష్ణరామకథాచక్రం కూడా దాక్షిణత్యయుగం దాకా సాగుతూవచ్చింది (వైష్ణవ ప్రభావంతో). శక్తికథాచక్రాలు - పలనాటి వీరచరిత్ర క్రీడాభిరామాలతో పూర్తి అయినట్టే ఎర్రనతోపాటు నాచనసోమన (ఉత్తరహరివంశం)పోతన (భాగవతం)లు కూడా కృష్ణ కథాచక్రంలో పరిభ్రమించారు. అందువల్ల ఆయాకవుల వైయక్తిక ప్రతిభ, కవితాశక్తి ప్రధానంగా కనిపిస్తాయి. సంస్కృతిలో తేడా అట్టే కనిపించదు. సోమన, పోతనల నుండి రెండు ఉదాహరణలు చర్చిస్తాను.

ఒక బ్రాహ్మడికి మగపిల్లలు పుట్టగానే చనిపోతున్నారు. ఈసారి కానుపైనా కాపాడాలని కృష్ణుడితో మొరపెడుతూ ఇలా అన్నాడు :

'లేబరమగాదె బిడ్డలులేని బ్రతుకు' (ఉ. హ. 2-16)

పోతనగారు కూడా పూతన వధ తరువాత కృష్ణుడికి దిష్టితీయించారు.

'గోలాంగూలము ద్రిప్పి గోవురజమున్ గోమూత్రమున్
జల్లి తద్బాలాంగంబుల గోమయంబులఁ దీనారు (ద. పూ. 234)

ఆవుతోకతో దిగదుడవటం ప్రాంతీయమైన అలవాటు. పోతనలోకన్నా నాచన సోముడిలో 'urbanity' ఎక్కువ. ప్రబంధ కవులందరూ అంతే.

ప్రబంధ పూర్వయుగం ఇలా ఉండగా ప్రబంధయుగంలో జంతుకథాచక్రం ఒకటివీటితో కలిసింది. కథాకావ్యాలలోనే ప్రారంభమయిన జంతువులకథలు ప్రత్యే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంగా విస్తరించినదశ పంచవింశతి, సింహాసన ద్వాత్రింశిక హంసవింశతి, శుక సప్తతి —వీటిలో కనిపిస్తుంది. దీనిలో మరొక ఉపవర్గంగా విక్రమార్కకథాచక్రాన్ని చెప్పాలి. కథాసరిత్సాగరం, బృహత్కథ, పంచతంత్రి - ఈకథలు అన్నిటిల్లోనూ ప్రాకిపోయాయి. పంచవింశతి, భోజరాజు, విక్రమార్క కథలు ఒకేవర్గానికి చెందినవి. ఔత్తరాహ సంస్కృతికి చెందినవి. కాగా పంచతంత్రిలో రెండు సంప్రదాయాలున్నాయి ఒకటి వసుగుప్తుని జైనసంప్రదాయం. మరొకటి విష్ణుశర్మ హైందవ సంప్రదాయం. పంచతంత్రం తెలుగులో విష్ణుశర్మ మార్గంలోనేవచ్చినా వసుగుప్తుని సంప్రదాయం ఏదో ఒకదశలో కలిసిపోయింది* పంచతంత్రకథలుకూడా జాతీయ సంస్కృతిని తెలుపుతాయి కాబట్టి ఈ అధ్యాయవిషయం దృష్ట్యా అనవసరం.

ఇకపోగా శుకసప్తతి, హంసవింశతుల్ని మాత్రం ప్రత్యేకంగా చర్చించాల్సి వుంది. ఈరెండు గ్రంథాలూ తెలుగునాట గ్రామీణజీవితాన్ని చాలా విస్తారంగా చర్చించాయి.

శుకసప్తతి : పాలవేకరి కదిరీపతి (17శ) రచించిన ఈ గ్రంథంలోని కథలు 10వ శతాబ్దికి ముందే సంస్కృతంలో ప్రసిద్ధిపొందినవి. ఈకథల్లో 'రాజులు' కాకుండా బ్రాహ్మడు-వర్తకుడు (శెట్టి) పాత్రలుకావటం గుర్తించదగిన అంశం—ఇది మృచ్ఛకటికసంస్కృతి - క్రీడాభిరామంలోనూ ఇంతే ఈ 70 కథలను ఒక చిలుక (దానిపత్నిగోరువంక) చెబుతుంది - శెట్టికుమారుడికి ఒక అమ్మాయి పరపురుష సంగమం చేయబోతుంటే ఆ అమ్మాయికీ కథలు చెబుతుంది చెప్పి ఆ అమ్మాయి రాత్రంతా కథలు వినేలాచేసి కాలుజారకుండా కాపాడుతుంది.**

ఈ కథల్ని ప్రత్యేకంగా శిష్టసాహిత్య ప్రమాణాలతో చూడాల్సిన అవసరం కూడా లేదు. ఒక్క కావ్యభాషతప్ప - ఇవన్నీ ఐతిహ్యాలు, కల్పితకథలు. జాన

* చూ. ఎస్. సుబ్బారెడ్డి 'దూబగుంట నారాయణకవి పంచతంత్ర పరిశీలన' అము. సిద్ధాంతవ్యాసం. శ్రీకృ. వి. వి (1986).

** జైన 'పంచతంత్రి' (ఇది మంత్రికుమార్తె పేరు) కూడా ఇలాగే రాజుకు కథలుచెప్పి తన శీలాన్ని కాపాడుకొంటుంది. ఇదొక 'type'గా వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద కథల లక్షణాలన్నీ వీటికి పడతాయి. కులాలు, వృత్తులు, ఆచారవ్యవహారాలు వేషభాషలు, కట్టుబొట్టు, విశ్వాసాలు, వినోదాలు, వ్రతాలు, తిరునాళ్లు, పండుగలు వచ్చాయి. రంకు, బొంకు, మోసం, నీతి అవినీతి, దానధర్మాలు - మనోవృత్తులు - ఇవే ఈ గ్రంథంలో ముఖ్యమయినవి.

14-17 శతాబ్దులనడుమ 'ధూర్త' బ్రాహ్మణయువకులు తయారయ్యారు. గుణనిధి (కాశీఖండం) నిగమశర్మ (పాండురంగమహాత్మ్యం) సుకుమారుడు (శివరాత్రీమహత్యం వీరందరూ గురజాడ చేతిలో 'గిరీశం'గా రూపుదిద్దుకున్నారు. ఈ భ్రష్ట బ్రాహ్మణులకోవకు చెందిన 'సుశర్మ' ఒకడు ఈ గ్రంథంలో కనిపిస్తాడు. వాడూ పురోహితుడే

అక్కట పొట్టచించిన నొకక్షరమైనసురాదు పెక్కులుం
డక్కలుగాని యమ్మనిన శమ్మననేరఁడు వేదమందు సాం
పెక్కినయన్ని విద్యలనహీనుఁడ నేనని కాఁపువారిచే
మ్రొక్కులు గొంచునాతఁడు సముస్నతగర్వము హత్తివర్తిలున్
(శుక. 2-438)

తన వృత్తికితగిన ఉపమానాలే వస్తున్నాయి. ఇంకా ఇలా అంటాడు.

అవునవే. నన్ను వివాహము నమ్మ విద్వాంసు
రాలవయ్యెదవు శీతాంశువదన (శుక. 1-502)

మందుమాకుల మీద జానపదుల నమ్మకం మాత్రం యథాపూర్వంగానే సాగిపోతోందని ఈ గ్రంథమూ సాక్ష్యమిస్తోంది. అంతేకాదు. మనువులోని 'పాదరసం' లాంటి 'మూలిక' ఇక్కడ ప్రస్తావితం. దాని త్రొక్కితే* అభ్రమార్గంలో కోరిన చోటికి ఎగిరిపోవచ్చు-నట (శుక 3-559) అక్కడ ప్రవరుడు హిమాలయంచూడబోయాడు. ఇక్కడ ఒక వనిత తనకు కావాల్సిన ప్రియుడిదగ్గరికి వెళ్ళిరావటానికి వాడుకుంది.

* మరులుతీగ తొక్కడం-అన్నది నాచనసోమన, రాయలు, మొదలైన కవులందరు దాదాపు వాడారు- దారితప్పిపోతుందట దాన్ని తొక్కితే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇండ్ల అలంకారం ఎలావుందో చూడండి.

అలికి ముగ్గులు పెట్టినట్టి తిన్నెలు, కంచు
బోరుతిల్పులు, పాలుపోసి శాల
యూర్చవచ్చు సనంగ నొసరుచావడి, తాళు
వారంబు, చిన్ని గవాక్షములును
వంటకొట్టము, చిలువాస మించిన మిద్దె
పట్టుమంచము తోడి పడుకయిల్లు
పడవాలముంగిలి పందిరి పసిగాడి
కాయధాన్యములున్న కవాజములును
పెరటిలో నారికేళ జంబీర ముఖ్య
నిఖిల ఫలవృక్షములు, మంచినీళ్ళ బావి [శుక. 3-477]
ఉన్నాయట

అత్తగారింటిలో కోడల్ని అందరూ భయపెట్టేవారే. కడసభర్త వేరేపడక వేసుకుని భయపెడతాడు [శుక. 3-291] కవి చెప్పలేదు కాని- ఈ కఠిన శిక్షలు కూడా స్త్రీ స్వేచ్ఛకావాలని పరిగెత్తిపోవటానికి హేతువులు అయ్యాయనిపిస్తుంది. దారిద్ర్యాన్ని మాత్రం వీరు వర్ణించరు.

చివర్న ఒకవిషయం సూచిస్తున్నాను చీరలకు 'లేతగంజి' పెట్టి కట్టుకోవటం ఈ యుగంలో మొదలయింది.* తిరుపతికి ఏటేటా యాత్రలు చేయటం (కొన్ని కులాల్లో-గొల్లవారికి) ఆచారమైనట్టుంది (శుక. 2-545)

అన్ని కాలాల్లోనూ వర్తించేకొన్ని దాంపత్య మనోవృత్తులు కూడా ఈ గ్రంథంలో వున్నాయి.

పతి ప్రక్కఁబండినప్పుడు
"రతికొంగక నిదుర వోదు రాయమ్మోయ్ నా

* అలాగే 'పచ్చబొట్టు' ముఖంమీద, ముంజేతులమీద వేసుకోవటంకూడా రివాజయింది (1-99)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతురుడ గుజుకలు చాలున్

గతి చెప్వ" మటంచు వానిఁడు బాధించున్ (2-107)

మొత్తంమీద ఈనాడుమనపల్లెలు ఇలా ఎందుకున్నాయో అనాటి వాతావరణంచూస్తే తెలుస్తుంది; వదినెల్ని తిట్టుకొంటున్నారు. వేరుకాపురం పోదమంటే వినని పత్నుల్ని తిడుతున్నారు. మగడిని కనుగప్పి లేచిపోవడానికి సిద్ధపడుతున్నారు. 'అత్త' వాకట్టు మంత్రాల్ని ఒకతె అడుగుతోంది. విభుని నిద్రపుచ్చేమందులు మరొకావిడ అడుగుతోంది (3-121-122)

మొత్తంమీద సమాజం 'శృంగారం'లో జోగొతున్నట్టు చిత్రణ కనిపిస్తుంది. కాని సమకాలీన సమాజం ఈ కావ్యంలో ఎంతమాత్రం ఉందో చెప్పలేము.

హంసవింశతి : అయ్యలరాజు నారాయణామాత్యుడు (18 శ॰) శుక సప్తతికన్నా మిన్నగా 'ఉండాలి' అనిఅనిరాసినదిది. కావ్యాంతంలో 'పరపురుష సంగమం బిహపరసుఖంబు' అని ఆకథలువిన్న స్త్రీ అంగీకరించింది. భాషలో వ్యావహారికానికి సన్నిహితంగా ఉండటమేకాకుండా 'దేశీయత'లో అన్నివిధాలా శుకసప్తతికిమిన్న ఈగ్రంథం. ఈగ్రంథంలో భిన్నవర్ణాలకు చెందినజంటలున్నాయి. సాతాని అమ్మాయి×రాజు; హేమరేఖ×వైద్యుడు; తొగటమగువ×పారుగత్తెగాడు; గొల్లది×బాపనవాడు; బ్రాహ్మణసుందరి × తెరువరి; కంసాలికోమలి × శిష్యుడు; కోమటి దంపతులు; ముచ్చికానిభార్య × తిరునాళ్ళగోవాళ్ళు; ఘాతవైద్యుని ఇల్లాలు × నలుగురు (ఒకేరేయి) బకబ × తిరిపేగాడు; శివదత్తయోగి సతి × కోడి పందెగాడు; నియోగిభార్య × జోస్యుడు; కోమటిబోటి సుంకరి × కొల్వుకాడు; రెడ్డిసాని × ఇద్దరు (పగలుకూడుట); జాలరి×బిత్తరి తైర్థికుడు; కుమ్మరిగుమ్మ× సాలెవాడు; అత్తకోడండ్రు × ఉపపతులు; గాండ్లచేడె × ద్విజవటువు; మంత్రి కుమారుని భార్యలిద్దరు×మరిద్దరు – ఈ జంటల్ని పరిశీలిస్తే మనకు తెలిసేవిషయం నన్నయాదులు ఆశించిన 'వైదికధర్మం' 'ధర్మాద్వైతం' ఇవన్నీ సమాజంలో మరపునబడ్డాయని – సమాజానికి ఒక దారితెన్ను లేకుండా పోయిందని–సాహిత్యం కేవలం 'భోగం'గా చూడబడిందని. నారాయణామాత్యుడు ఆయావృత్తుల ప్రసక్తి వచ్చినపుడు ఆయావృత్తి సంస్కృతిని విస్తారంగా వర్ణించాడు, అది ఒక్కటే ఈ గ్రంథంలో మనకు కావాల్సింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'స్త్రీ వశీకరణౌషధాలు' బాగా ప్రచారంలో ఉన్నట్లు తెలుసుకుంది. ఇవన్నీ ఆనాటి గోసాయీ చిట్కాల్లాగా వున్నాయి :

ఇంద్రగోపంబు రోచన మెట్టలు వెలి
గారము జలభ్రమణములు నీరుగొబ్బి
విత్తనాల్ పుట్టపండు రసోత్తరముగ
నూరిమడుపునఁ బెట్టిన నారి వలచు (5-129)

<u>మర్లుమందు</u> : భర్తకు మరో స్త్రీమీద మనసు పోకుండా కొంగున ముడివేసుకొనే మందులు - ఇలా వున్నాయి:

గంబూరమును జాజికాయ లుమ్మెత్త వి
త్తులు మర్లుమాతంగి కలువగడ్డ
పచ్చయెన్నులు కోష్ఠు పచ్చిక మంచేనుఁ
గుమదము గుళ్ళ సున్నమును రుద్ర
జడవేరు రస ఖురాసాని వామము పుడు
కలపోలుగాఁడు మైఁగాడు చెమట
నీరావుగజ్జల చేరిన మష్టును
గాల్మడి బూతంటుగాను నూరి

కలయ గురుగింజలం తేసి గుళికలమరఁ
జేసి నీడనె యారించి తీసి దాచి
యున్న మందింత మడుపుతో నొసఁగె నతని
కధికతర మోహమున నాహంసయాన (5-152)

<u>పిల్లల ఆటలు</u> : బొమ్మల పెండ్లిండ్లు; బువ్వపుబంతులు; పుణికిళ్ళు; నిట్టుక్కా బొమ్మరిండ్లు; గుజగుజరేకులు, గొబ్బిళ్ళు; ఈచలు బుడిగించు జాబిల్లి ప్రక్కటిల్లు;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుజ్జెనగూడులు, కోటకోలన్నలు; గీరనగింజలు; పొరుపట్లు; పిప్పిళ్ళు; త్రొక్కుళ్ళు; బేడిసె తిరుగుళ్ళు; అచ్చనగండ్లు; దాయాలు; పొళ్ళు వామనగుంటలు; (5-155)

ఈకాలానికి విదేశీవ్యాపారం బాగా పెరిగింది- ఏయే వస్తువులు విదేశాల నుంచీ వస్తున్నాయో చెబుతున్నాడు:

తళుక్కుటద్దంపు నిద్దపు నిలువుటద్దముల్
        దంతపుదువ్వెనల్ తావులోలుక్కు
న త్తరు పునుగును సంబరు గాళిక
        చ్చూర్చరముల్ నఖముగంబూర చోప
జల్లి సవరములు జల్లరసము కదం
        బము గోవజవ్వాజి పచ్చిపునుఁగు
కురువేరుపచ్చ కప్పురము పన్నీరు బే
        డెము మలాకెలు కుంకుమము ను మంచి
బుక్కా కస్తూరి వీణెలు బొక్కుటంపు
టగరు సంపెగనూనెలు... [5-352]

భారతదేశ పురగ్రామాలు : ఆరోజుల్లో కవులకు దేశంలోని 'topography' ఎంతమాత్రం తెలుసో నిరూపించే సీసమాలిక చూడండి.

రాయదుర్గము గుత్తి రాయవేలూరానె
        గొంది మాహూరి కాశి గోలకొండ...

ఒకవరుసలేదు. ఛప్పన్నారు దేశాలలిస్టులాగానూలేదు. నాచిన్నతనంలో వంటవాళ్ళు ఇలానానాదేశాల ఊర్ల పేర్లు చెప్పటంవిన్నాను. అలావుందిది.

కదిరి కుటాగుళ్ళ గంగేరు శృంగేరు

ధాన్యాల్లో రకాలు :

ఒక వడ్లలో ఎన్నిరకాలున్నాయో చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంగారుతీగలు గంగాజలమ్ములు - కస్తూరినిగరాలు కటకసరులు
నిప్పపూ రాజనాలు ఏనుంగుకొమ్ములు-మల్లె శ్రీగంధులు మదనగంధులు
[4-128]

ఇలాంటివికొన్ని వందలరకాలు చెప్పాడు, కాయలు చూడండి.

దొండకాయ ములకకాయ తొల్లకాయ
జంబికాయయు నెజ్జులసందకాయ
వెలయు నుస్తెకాయయు కామములుకకాయ
మేడికాయ కాకరకాయ గూడనింక [129]

కూరాకులు ఏవేవి వాడుతున్నారో చూడండి.

పాలవాయింట తక్కలి బచ్చలి కోయు
గూర చక్రవర్తము చిల్కకూర గోళి
కూర దుంపబచ్చలి తోటకూర కొతిమ
రాకు సోపు మెంతాకు చుక్కాకుగలదు [133]

పండ్లు - పనస సీతాఫలాల్ చిన నిమ్మ గజనిమ్మ
దూదినిమ్మయు నారమాదిఫలము [134]

తమలపాకుల్లో - కలుజోడ్లు (తెల్లాకులు)*, సీర్పిదినుసు, కారపాకు, (నల్లాకు) - లున్నాయట [134]

కావులు : పంట, మోటాటి, పెదకంటి, పాకనాటి, అరవెలమ, కొండారె, మొరుసు, గోన, కొణిదె కావులున్నారు [136]

వంటలు - పిండివంటలు

నారాయణామాత్యుడు కవిమాత్రుడు కాదు - ఆయన ఒక వస్తుకోశం. ఏది అడిగినా పట్టికలుగా చెప్పగలడు. విష్ణువాసుడు విదేశయానానికి బయలుదేరినపుడు ఆయనకోసం వండినవంటలు :

* వీటిని 'కడపాకులు' అని అంటారుకూడా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పొంగలి, పులియోగిరంబు, దధ్యోదనంబు
నానవాలు, జున్నులు, వీరాఁగడపెరుగులు, నవనీతంపు
ఘుటికలు, నొలుపుంబప్పు, నప్పడంబులు... బొరి
విళంగాయలు, గారెలు, బూరెలు, మణుఁగుఁబువ్వలు,
వడ, లామవడ, బొబ్బట్లు, సారసత్తులు, నిద్దెసలు,
దెలుపరిగెలుఁ, బూరీలు, గూళ్ళపిడలు..." [1-105]

వైద్యునిపరిశ్రమ

'అశ్వగంధాదిఘృతం మొదలు కషాయంబులు మూలికలు
కైకర్ణికలు సేయు నౌచిత్యంబును సూత్రస్థాన శారీరనిదాన
శాస్త్రంబుల పరిచితియును డెబ్బదిరెండు నాడీభేదంబులును
వాతపైత్య శ్లేష్మంబుల నుల్బణంబులయిన త్రిశతషష్టి రో
గంబులకుఁదత్తచ్చికిత్సలుసేయు చాతుర్యంబుగలిగి'
[1-234]

గొల్లవాడి మంద

లో మేకలకు పేర్లున్నాయి (రకాలు కావచ్చు)

మట్టె చేమట్టె కఱెపస్నెమైలబట్ట
కోరతలపూజ వెఱ్ఱనిచాఱబోడ
పాడ కపిలకన్నె బొలిచుక్క పుల్లవియను
పేళ్ళ నొప్పారి మందలోఁ బెక్కుగలవు [2-78]

ప్రబంధాలు : తెలుగులో ఒక విశిష్ట సాహిత్యప్రక్రియగా రూపు దిద్దుకున్న ప్రబంధాలలో కూడా జానపదాంశాలు అధికంగానే ఉన్నాయి. ప్రత్యేకించి ఇతివృత్తాలలో కల్పిత, ఐతిహాసిక వృత్తాలు ప్రవేశించాయి. ఉదాహరణం పింగళి సూరన 'కళాపూర్ణోదయం'. ఈ కథను జానపదాంశాల దృష్ట్యా ఇంకా ఎవరూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విమర్శించడం జరగలేదు * అలాగే దక్షిణదేశంలో ప్రచారంలోకి వచ్చిన ప్రమీల, చంద్రహాస, బభ్రువాహన, తామ్రధ్వజకథలు ప్రబంధాలలోకి ప్రవేశించాయి. వీటి కన్నిటికి కన్నడంలో - తమిళ-మలయాళాల్లో జానపద రూపాలున్నాయి. ఈ దృష్టితో క్షేత్రపరిశీలన చేసి ఆయా ప్రబంధాలకు ఒరవడి ఎలా పుట్టిందో నిర్ణయించాలి ఈ పనిని భవిష్యత్తులో చేయడానికి ఇది నేపథ్యంమాత్రమే. ఉదాహరణకు నేను ఆముక్తమాల్యదను గ్రహిస్తాను.

ఆముక్తంలోని కథలు మొత్తం వైష్ణవమత గ్రంథాలనుంచి గ్రహించబడ్డాయి. గురుపరంపర, దివ్యసూరి చరిత, తిరుప్పావై, లనేపథ్యం ఉన్నాయి. ఆండాళ్ ఒక అర్చకుని కూతురు. ఆమెను మన్నారుస్వామి కోరి వివాహం చేసుకున్నాడని ఐతిహ్యం (legend). ఇదే ఆముక్తానికి మూలకథ. ఖాండిక్యకేశిధ్వజ సంవాదం, వరాహపురాణం (కైశికీగాన మహత్మ్యం) చేర్చటంవల్ల కథలో పౌరాణిక వాతావరణంవచ్చి 'శిష్ట' కావ్యమయిపోయింది. ఉత్తరదక్షిణ భారతీయ సంస్కృతులు సంగమించాయి.

వర్ణనల విషయంలో రాయలు సంపూర్ణ 'శిష్టు'డే అయినా లోకపరిశీలన అతి గాఢంగా ఉన్నవాడని నిరూపించే సందర్భాలు కోకొల్లలు. విలుబుత్తూరును ఆధారంగా వరిచేలు, చెఱకు, పనసతోటలు, పంటకాలువలు, అందులో నిద్రించే బాతులు, అక్కడ సమీపంలో పిట్టల్ని పారదోలే కాపుకన్నెలు ఒక్కటేమి- అందరూ 'ఈస్ట్‌మన్ కలర్ ఫిల్మ్'లా కనిపిస్తారు.

దిగుడుబావులలో ద్రావిడాంగనలు పసుపురాసుకుని స్నానాలు చేస్తున్నారు' ఇళ్ళముందు వడ్లారబోసి పిల్లల్ని కాపలాపెట్టారు. పక్కపల్లెలనుండి పూలుఅమ్మ దానికివస్తే ఇల్లాండ్లు బేరాలాడుతున్నారు.

---

* మణికంధర - అన్నపేరు ఈకథతో మలయాళదేశానికి సంబంధం ఉందని తెలుపుతోంది (శబరిమలై స్వామికి మణికంధరుడని పేరు) సింహేంద్రవాహన, సిద్ధుడు - మంత్రతంత్రాలు - మొత్తం దీన్నంతా 'శక్తికథా చక్రం'గా నిరూపించడానికి అవకాశం ఏరడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ఊరు ఒక వైష్ణవగ్రామం. ఎప్పుడూ ద్రావిడ దివ్యప్రబంధాల మధుర గానం వినిపిస్తూ వుంటుంది

ఆ వూరిలోకి ఏ అతిథి ఏ సమయంలో వెళ్ళినా అప్పటికప్పుడు విష్ణుచిత్తుని ఇంటిలో వంటవండి పెడతారు. అతిథిమర్యాద అంటే వారికే చెల్లింది.

'నాస్తిశాకబహుతా, నాస్త్యుష్ణతా, నాస్త్యపూపోదన
సౌష్ఠవంచ బహుధా భోక్తవ్య*'మనే మాటలు

వినిపిస్తుంటాయి.

అలా తోటల్లోకి వెళితే కాపుకుర్రాళ్ళు ఏతంతొక్కుతూ ఏలలు పాడుతున్నారు. ఏతపుబానలు మునిగినపుడు వచ్చే శబ్దం మృదంగనాదంలా ఆపాటలో కలిసిపోతుంది.

ఎండకాలం వచ్చింది. బావులు, చెరువులు ఎండిపోయాయి. బాటసారులు ఇబ్బంది పడుతున్నారు. చలివందిరులు ఏర్పాటుచేసి ప్రపాలికలచేత నీళ్ళుపోయిస్తున్నారు నోరారిపోయి బ్రతుకుజీవుడా అనివచ్చి నీళ్ళుపోయించుకుంటూ ఆ వనితల వైపు కొంటెగా చూస్తున్నారట వారు.

చిక్కని గేదెపెరుగు మీగడ, నారింజ, అల్లం ముక్కలు కలిపిన వరిఅన్నం చద్ది, పోకపట్టల్లో తింటుంటే దాసరుల గుంపువచ్చి సందెకబళం అడుక్కుంటున్నారు.

గురుగుంబెంచలి తుమ్మిలేః దగిరిసాకుం డింత్రిశీ పల్లవో
తర్కముంగూడి పొరంటిమానియులలో కట్టాని కుట్టారుకో
గిరముల్మెక్కి తమింబసుల్పొలముఃవోః గ్రేపుల్మెయిల్నా*మే
కేరువుంగుంపటి మంచమెక్కిరి ప్రభుత్వైవశాస్త్రి రెడ్లజ్జడిన్
(4-134)

---

* కూరలు చాలాలేవు. వేడితగ్గిపోయింది. పప్పు అయిపోయింది. అన్నమూ తక్కువగా ఉండేమో-దయతో బోంచేయండి - లేదా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక్కడ 'రెడ్డి' నిందార్థకంకాదు- 'కావు'ను సూచించేది.* గ్రామాధికారిగా ఉద్దేశింపబడిందికాదు. ఆ 'దర్జా' ఆనాటికీ ఈనాటికీ ఇలాగే వుంది.

'రంగనాథుడేవచ్చి పిల్లను అడగాలి తప్పా మేము పిల్లనుతెచ్చి ఇస్తే ఏం బాగుంటుంది ? అంటున్న విష్ణుచిత్తుడు ఒక జానపదన్యాయాన్ని చెబుతున్నాడు. అది కొన్ని వేల సంవత్సరాల ప్రాచీనత కల్గిందిగా కుమార సంభవాన్నిబట్టి తెలుస్తుంది. ఆనాటి హిమవంతుడిలాగే, మొన్నటి విష్ణుచిత్తుడిలాగే, ఈనాడూ ప్రతీ తండ్రీ భావిస్తున్నాడు

కన్నొకటి నిద్రవోఁ బెఱకంట జాగ
రంబుగావించు భూరుహాగ్రంబు మీఁది
యచ్ఛభల్లంబుగతి భోగమనుభవించు
నెడను బహిరంతరులపై దృష్టివలయు (4-241)

యామున రాజనీతిలో భాగమిది. అందుకే రాయలను ఆదర్శప్రభువుగా ఆముష్మిక చింతన ఉన్న రాజర్షిగా శాసనాలు, కావ్యాలు పేర్కొన్నాయి.

మంత్రులు, సామంతులు, కోశాధికారులు, ధర్మకర్తలు ఎలా ఉంటారో ఎలా వుండాలో కూడా చెప్పాడు ఇంతేకాదు 'లంచ' మివ్వటం ఈ యుగంలో బాగా వ్యాపించిందని తెలిపేపద్యం ఉంది. (2-52)**

వెలివాడ, పేరుకొనగానికులం, వడగళ్ళు, పులిజూదం- కోళ్ళబుట్ట-సాలెగూడు ఆముక్తంలో పేర్కొనని జీవితాంశం కనిపించదన్నంత సమగ్రంగా వుంది గ్రామీణ జీవితమిక్కడ.

మాలదాసరులు ఎలా వుండేరో చిత్రిస్తున్నాడు :

---

* విడువ ముడువ నేసరకి వీసంబుగల రెడ్డియుంబోలె
అని కూడా రాయలప్రయోగం.

** తనకు సముద్రుడితో సంగమం ఏర్పరచుకుని నదీకన్య తన హస్తాన్ని పైకెత్తి (తామరతూరు) వేళ్ళువిప్పార్చి (తామర వాడిపోయింది) బంగారు టంకాలను (పుప్పొడి) సూర్యుడికి లంచ మిస్తోందట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చమురైన తోలుక్కుబుసంబు బెంకియును ని
త్తళిశంఖ చక్రకుండలములు మర [6-6]

దాసరికి గుడిలో ప్రవేశంలేదు. గుడికి దూరంగా 'చాండాలిక' మీటుతూ నిలబడు తాడు (6-7); గర్భమంటపి కడగిన కలుకజలములోని రాతొట్టి నిండికాలువగ జాగి గుడివెడలివచ్చు దానిని శూద్రుడు ఇస్తే తాగుతాడు (6-8) ఆతడు ముఖ్యజాతి (బ్రాహ్మణాదులను) వారిని చూచినంతనే పక్కకి తొలుగుతాడు. ప్రసాదం కూడా త్రివర్ణేతర (శూద్రులు) జాతి ఇస్తే తీసుకొంటాడు. (6-9).

రాయలు ఆర్ద్రంగా రాసినకథ 'ఇదే'. పరమభాగవతుడైనా మాలదాసరికి 'పరమార్తి నైచ్యం' (inferiority Comflex) తప్పలేదు. లాపరాతూపరాణి (చదరుపలకరాళ్ళపరచిన జలదారి) దగ్గరే ప్రదక్షిణం చేస్తారు. సరిగా జాషువా కవి గబ్బిలం'గా చిత్రించింది ఈ దీనావస్థనే. (6-10)

ఒకనాడు అర్ధరాత్రే మేల్కొన్నాడు. కోళ్ళబుట్టలోకి పిల్లి దూరింది. కోళ్ళు కూశాయి. ఇంట్లోదీపంలేదు. ప్రొద్దయిపోయిందని పీడుబయలు దేరాడు. (6-111) జాత్యుచిత' చరిత్రం, ప్రవర్తనం, ఆరోజుల్లో అందరూ కోరుకున్నది

కడపట ప్రస్తావించాల్సింది ఆటవికులమన స్తత్వాన్ని రాయలు ఎంతసూక్ష్మంగా పరిశీలించాడన్నవిషయం. రాజుకాబట్టి ఎవరెవర్ని ఎలా ఆకట్టుకోవాలో; ఎంత దూరంలో వుంచాలో; ఎవరెవరిభావాలు ఎంతగాఢంగా వుంటాయో; రాయలు బాగా ఎరిగినవాడు. ఆటవికులు విద్యాహీనులు.

రాయలమాటల్లో వినండి :

'విశేషించియు నప్పార్వతీయబలంబు (ఆటవికులు-గిరిజనులు)
లోనంగూడు కొన్న రాజునకుం బ్రజాబాధ తలుగం దెట్లని బెదరు
వాపి వారలం జేకూర్చు కొనవలయు నవిశ్వాసంబును, విశ్వాసంబును
నలుకయు నెలమియు, నతివైరంబును నత్యానుకూల్యంబును నల్ప
లగుట నల్పంబు ననయుగు" [4-222]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటీవల బంజారాలమీద ఈరచయిత చేసిన క్షేత్రపరిశోధనవల్ల వారికి ఇప్పటికీ నాగరిక ప్రపంచంమీద నమ్మకం ఏర్పడలేదని తెలిసింది. వారు అందరినీ అనుమాన దృష్టి (look of suspicion) తోనే చూస్తారు. అడవి మృగాల్లా బెదిరిపోతారు రాయల్లాగా వాళ్ళను 'అల్పు'లని మనం అనలేం. 'tiny creatures' అనీ అనలేం. కాని వారి కోపంకాని ప్రేమకాని 'తీవ్ర' (intense) స్థాయిలో వుంటుందని మాత్రం చెప్పవచ్చు.

రాయలు ఒక చిత్రమైన ఉదాహరణం ఇచ్చాడు.

విల్లుందానును భిల్లుఁడన్యుఁడరుగన్ విందింట దుగ్ధాన్నమున్
భిల్లుండన్యుడు వెట్ట నారయుడుకన్ వీక్షించి దొబ్బంచు వా
డెల్లన్వమ్ముగఁజేసి తన్నుపరాన్ ఎందే తెగంజూడగా
నుల్లంబై చననంపు నారచెడునా నూహించి షోనంపడే (4-223)

'నార' అనివాడు చెప్పకపోతేవీడు తలతీసేవాడే. అంతతొందరగా మారే 'moods' కలవారట గిరిజనులు. రాయలకు ఇది ఎక్కడి అనుభవమో !

చెంచుభక్తుని కథ :

రాయల కాలం వైష్ణవానికి స్వర్ణయుగమయినా 'ధూర్జటి' వంటి శివభక్తులు కూడా విజృంభించారు. కాళహస్తి శైవ కేంద్రమయింది. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యంలో 'కన్నప్ప' కథవుంది. దీని మూలరూపం పాల్కురికి సోమన (బసవపురాణం-3) సృష్టించిన 'తిన్నని'కథ. కన్నప్పకథ తమిళంలో పెరియపురాణంలో వుంది. అంచేత ఇదికూడా దేశీయ ఇతివృత్తమే.

కన్నప్ప చెంచువాడు. పొత్తపినాడులోని ఉడుమూరు అతని గ్రామం. సంపద ఉన్నవారైనా ఆ వూరివారు 'తమ కులాగత ధర్మకర్మములు' విడువరు (3-6). ఆహారవిహారాల్లోనూ అంతే. కన్నప్ప జీవితం 'గూడెం' జీవితమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేటగాండ్లకు కాటమరాజు అధిదైవతం. (కాటేనిపూజ, కాటేని చీరలు పలనాటి వీరచరిత్రలో కూడా ప్రస్తావించబడ్డాయి). వేట వారికిష్టమైన పని, 'మునుపువడిన మృగముగొనివచ్చి, మిడ్రిగుడ్లుపొడిచి, నీటశరము దడిపి, తోకగోసి, ధూపమిచ్చి, మీసంబుపెకలించి, కానుకిచ్చి కాటరీని గొలిచే వారు

అలాంటి తిన్నడికి కలలో శివుడు కనిపించాడు. ఉరుమూరికివచ్చి సేవించ మన్నాడు. తిన్నడు వెళ్ళి సేవించాడు. తలిదండ్రులు ఇదేమిటన్నారు. తిరిగిరమ్మ న్నారు. తిన్నడు రానన్నాడు వాళ్ళు వెళ్ళిపోయారు.

ఇక శివుడిని తిన్నడు ఆరాధించటం మొదలుపెట్టాడు. యువకుడైనా తిన్నడి మనసు 'బాల్యం'లోనే వుంది. నిష్కల్మచిత్తుడు. పుక్కిట నీరుపట్టుకునివచ్చిస్నానం చేయించాడు (ఏనుగులాగా); కరుకుట్లు తినమన్నాడు. శివుడు ఉలకడు, పలకడు, తిన్నడు ఏడుపు లంగించుకొన్నాడు. శిశువు పోయమాన్పడానికి శివుడు తిన్నాడు తుదకు 'కన్నప్ప'గించి కన్నప్ప అయ్యాడు

ఈకావ్యంలో ధూర్జటి నాగరిక జానపద (ఆటవిక) భక్తిమార్గాలనడుమ తేడాను ప్రదర్శించాడు. హరద్విజుడు ఒక బ్రాహ్మడు. శ్రుతివేత్త. పూజారి. జ్ఞానమార్గి తిన్నడి భక్తిముందు వెలవెలపోయాడు.

ఈకావ్యం శిష్టసమాజం ఒకటి సాగిపోతూ తన సంప్రదాయంలోని ఆటవిక గిరిజనులను కూడా లాక్కుపోతున్న ఒక సందర్భాన్ని సూచిస్తోంది. 'యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరోజనః' – అన్నమాటకు అర్థంఇదే కాని ఈ 'assimilation' పూర్తికాలేదు*. గిరిజనులు గిరిజనులుగానే ఎదగాలని కోరుతున్నారు.

నిగమశర్మ అక్క : తెనాలిరామలింగడి సృష్టి ఈపాత్ర. ఈమహాతల్లికి పేరు లేదు తెలుగులింటి ఆడపడుచుకథ – ('పాండురంగ మాహాత్మ్యం'లో)

చెడిపోయిన తమ్ముడిని సంస్కారవంతుడిని చేయాలని తపించిన ఈఅక్కను గురించి రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు (సారస్వతాలోకం) ఎప్పుడోరాశారు.

* రామాయణంలో 'శబరి' 'గుహుడు' కథలను ఇక్కడ అన్వయించుకోవచ్చు. ఆధునిక యుగంలో వారుకొంత 'assimilate' అవుతున్న లక్షణాలు కన్పిస్తున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈమెకు పెళ్ళయింది. వారిది వ్యవసాయకుటుంబం. పక్క ఊరు. గంపెడు పిల్లలు. తమ్ముడికి నీతిమాటలు చెబుతుంది. జుట్టుముడివిప్పి పేలను దిగిచింది. (ప. 30)... వాడికి ఎన్నోతీపిమాటలుచెప్పింది. వాడు అన్నీవిన్నాడు. అందరినీ నమ్మించాడు. రాత్రికిరాత్రే అక్కగారి 'ముక్కర'తోసహా ఊచముట్టుగా అంతా దోచుకుని పారిపోయాడు ఆరోజుల్లో 'ముక్కర' ఐదవతనానికి సంకేతం (వేమన కథలోకూడా 'ముక్కర' ప్రసక్తివుంది).

దారిలో నిగమశర్మను దొంగలు దోచుకున్నారు. ఒక కాపు దాపు ఇచ్చాడు. కడకు శర్మ కాపుకోడలితో లేచిపోయాడు. ఈసందర్భాన్ని మనం శుకసప్తతి, హంస వింశతి కథలతో సమన్వయించి చూసుకోవాలి.
'జందెం' మీద చూసేవాడికి గౌరవంమిగిలింది. వేసుకున్నవాడికి పోయింది.

అవూళ్ళో పశువులకు 'గాలికుంటు' వ్యాధివచ్చింది. 'గాలిగంగమ్మ' జాతర చేశారు. ఈ సందర్భంలో ఎన్నో మొక్కుబడులు తీర్చుకుంటారు 'సిడిమాను ప్రేలటం,* నిప్పులతేట నడవడం, పందిరిగుండం తొక్కటం, మూపునగండ లివ్వటం, నోరితాళములు' మొదలైనవి. ఇలా అందరూ సంబరాల్లో వుంటే వారిద్దరూ లేచిపోయారు.

బోయవారితో కలిసిపోయి ఆటవిక జీవనం గడిపారు ఆమె వెదురు బియ్యం దంచి వండి మూకుడులోవడ్డించి, మాంసపుముక్కలు నంజుడుంచి, చమరీమృగం నేతిని చేతినిండా గుమ్మరించింది. మజ్జిగను సొరకాయచిప్పలో వుంచింది. ఆ కాపు పడుచు చనిపోయింది-కొంతకాలానికి.

అప్పుడూ శర్మ ఆగలేదు - ఒక 'మాలెత'ను తగులుకొన్నాడు. ఆమె ఒక కొడుకును కన్నది. వీడు వేటకువెళ్ళి ఒకరోజు తిరిగివచ్చేటప్పటికి తల్లీకొడుకులు చనిపోయారు.

వీడు విరాగి అయ్యాడు; 'రూపాజీవన' అయిన ఆమాలెత ద్వారా ఈపాత్రను ఒకగమ్యం చేర్చాడు రామలింగడు. ఇక్కడ మూడు సంస్కృతులను రామలింగడు

* రాయలసీమలో 50 సంవత్సరాల క్రితం వరకు ఈ ఆచారం వుండేది. (చూ. జానపదగేయాలు - సాంఘికచరిత్ర, బి. రామరాజు, కృష్ణకుమారిగార్ల పీఠిక)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రదర్శించాడు. శిష్ట – జనపద – గిరిజన వైష్ణవంలో అందరూ గుర్తించినట్టే నిమ్నజాతుల్లో సంస్కారాన్ని దర్శించటం ఇక్కడ ప్రధానం. ఈకథలో అంతా గ్రామీణ జీవితమే.

సుగాత్రి-శాలీనుడు : పింగళి సూరన (16 శ.) కళాపూర్ణోదయంలో ఒక చిత్రమైన జంటను 'సృష్టించాడు'. అలా అనుకోవటం కన్నా అలాంటి వ్యక్తులు ఆ కాలంలో సహజంగా వుండి వుంటారని అనుకొంటేనే బాగుంటుంది. ఆ అమ్మాయి నగలు దిగవేసుకొని బుట్టబొమ్మలాగా పడకింట్లోకివస్తే ఆఅబ్బాయికి పడదు. మరి పొలం పనులు చేస్తున్నపుడు కాపుపడుచులా నిరాడంబరంగావస్తే బలేఇష్టం. ఇదివారి దాంపత్యం. నిన్న మొన్నటిదాకా సినిమాల్లో ఇలాంటి 'నాయకులు' కనిపించేవారు నాయికలుకూడా.

నిరంకుశోపాఖ్యానం : కందుకూరి రుద్రకవి (17వశ.) రచించిన ఈగ్రంథంలో ఒక విధమైన నాయకుడు (type) వున్నాడు. మల్హణుడు (పండితారాధ్య చరిత్ర), సుకుమారుడు (శివరాత్రీ మహాత్మ్యం), గుణనిధి (కాశీఖండం), అజామీళుడు (భాగవతం), మదాలసుడు (ఉద్భటారాధ్య చరిత్ర), హరిశర్మ (ఘటికాచల మాహాత్మ్యం), మందేహుడు (నారసింహపురాణం)- వీరంతా ఒకేకుదురు. భార్యల్ని వదలి సానికొంపల్లో పడతారు. చెడిపోతారు. కడకి దేవుడితోనే జూదానికి దిగుతారు కడపటముక్తి చెందుతారు.

అన్నమయ్య : (15వ శ.) తాళ్ళపాక అన్నమయ్య 32000 కీర్తనలు రాశాడు. శృంగారసంకీర్తనలకు 'గ్రామ్య' భాష పనికివస్తుందని సిద్ధాంతం చేశాడు కూడా. అంచేతే అన్నమయ్య పదాలలో మొత్తం గ్రామ జీవితమే కనిపిస్తుంది. అయినా ఆయన శిష్టజానపదుడే. అధ్యాత్మకీర్తనల్ని ఆస్థాన పదాలను గ్రాంథికంలో రాశాడు. అన్నమయ్య గ్రహించిన నేపథ్యం అన్నివర్గాలను ప్రతిబింబిస్తుంది. ఆయనకల్పనలో జానపదత్వముంది. భావనలో గ్రామీణతవుంది. ఆయన తాళనిర్దేశం చెయ్యలేదు. కాని పాటలగతినిబట్టి అన్నీ ఖండగతి ప్రధానంగా తెలుస్తాయి. అంటే జానపదబాణీ అన్నమాట. ఆహిరి, కన్నడగౌళ, కాంబోది, కేదారగౌళ, కొండమలహరి, తెలుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంబోది, దేవగాంధారి, దేశాక్షి, దేశి, దేసాళం, ధన్యాసి,నాట, నాదరామక్రియ, నారణి, మళహంజరం, పాడి, బేళి, ముఖారి, హిజ్జిజి- మొదలైన రాగాల్ని వాడటంబట్టి; ఈరాగాలకు సమకాలికంగా జానపద ప్రయోగకళల్లో బాగాప్రసిద్ధి ఉన్నట్టుతెలుస్తుంది. యక్షగానాల్లోనూ ఈ రాగాలు ఎక్కువ. తందాన, ఏల, జాజర*, జోల, సువ్వి, గొబ్బిళ్ళు, అల్లోనేరేళ్ళు మొదలైన జానపద మెట్లను బాణీలను పేర్కొన్నాడు.

ఉట్లతేరు అన్నమయ్య పేర్కొన్న జాతర. రాయలసీమలో 'జ్యేష్ఠ' మాసంలో ఉట్లతేరు జరుపుతారు. ఇంద్రోత్సవానికి ఈనాటిరూపం. గొల్లలే ఉట్లు కొడతారు. వేణుగోపాలస్వామి ఆలయం ఉన్నచోట్ల ఈఉత్సవం జరుగుతుంది.

ఊళ్ళ వీథుల వుట్లు కృష్ణుడు
తాళ్ళు తెగిపడఁ దన్నుచును
పెళ్ళు కరిల్లు పెరిల్లు చిరుల్లని
పెళ్ళుగ్రమోసె పెనురవము (శృంగారసంకీర్తనలు 57)

కలలో ఎవరినో చూసి మోహించి వెంటబడ్డ నాయకులున్నారు. అలాంటి కల్పన కింది గేయంలో వుంది

కలగన్నచోటికి గంపఎత్తిన యట్లు
అలవుమీఁటిన దెట్లనమ్మా (శృం. సం. 64)

ఇంకా మరిరెండు మూడు సందర్భాలు చూపించి ఆపేస్తాను.

రావేకోడల రట్టడి కోడల
పోవేపోవే అత్తయ్యా, పొందునీతో జాలును (313)
ఏలేపడుసా యేదేనిగుడుసా
చాలు నేపకువే జవ్వనంపు గడుసా (321)

* పాటల్ని నాచన సోమన, శ్రీనాథుడు పేర్కొన్నారు. మరాఠీబంజారాల్లో 'జాజర్' (మొలకలపున్నమి) పాటలున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలు చాలు నీ జాజర నన్ను
జాలిఁబరచె నీ జాజర (332)

త్యాగరాజు (18 వ శ.) ఈయనతో కర్ణాటకసంగీతం ఒకసంప్రదాయమయింది. నారాయణతీర్థ, పురందర, అన్నమయ్య, రామదాసుల సంప్రదాయాలన్నీ త్యాగరాజులో 'ధనుష్కోటి'లో కలిసినట్టు కలిసిపోయాయి. నారాయణతీర్థులు 'శ్రీకృష్ణలీలాతరంగిణి*'తో వాగ్గేయకారుల సంప్రదాయానికి శ్రీకారం చుట్టగా అందులో పరాంకోటిని అందుకున్నవాడు త్యాగయ్య. కాని త్యాగయ్య శబ్దం సు'సంస్కృతం'. అంతా రామమయ మతని జగత్తు. 'తులసి' జానపదులకు పరమపవిత్రవృక్షం.

తులసీదళములచే సంతోషముగా పూజింతు॥ (173)
తులసీ జగజ్జననీ దురితాపహారిణీ ॥ (174)

అనే రెండు కృతులూ తులసి ప్రాధాన్యాన్ని చెబుతాయి.

'చరణయుగంబులు నదులకుఁ బరమ వైకుంఠమట
సరసీరుహాక్షి నీ మధ్యము సకల సురారీసమట
శిరమున నైగమకోటులు బెలగుచునున్నారట
సరసత్యాగరాజాది వరభక్తులు పాడేరట "తులసీ" (174)**

తులసి ఓషధి పుణ్య శుభకార్యాలకు అతిముఖ్యం. తులసీజలంధరోపాఖ్యానం పురాణసిద్ధం- 'మథనద్వాదశి' వ్రతం శిష్టులకు పవిత్రం.

శతక కర్తలు : ఎలాంటి ఊరిలో వుండాలో బద్దెన (14వ శ,) సుమతి శతకంలో చెప్పాడు అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగకపారే ఏరు, బ్రాహ్మడు,-

* కలయ యశోదేతవబాలమ్... వ్రజబాలక ఖేలనలోలం కృష్ణ॥... అన్నపాటలో దారిలోపోతున్న పెరుగుకుండల్ని విరగ్గొట్టిన వర్ణనవుంది

** ఇలా వృక్షాలకు రూపకల్పన చెయ్యటం వుంది. మూలతో బ్రహ్మరూపాయ- మధ్యతో విష్ణురూపిణీ- అగ్రతశ్శివరూపాయ-వృక్షరాజాయతే నమః' అని రావి చెట్టుకి స్తుతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్న గ్రామంలోనే వుండాలిట; పల్లెలో బ్రతకడానికి ఇవి (వీసు) అవసరం. రెడ్డి కరణాలతో 'పగ' ఊరికిమంచిది కాదు. అలాగే రెడ్డి కొండాలుచెబితే కరణానికి ముప్పు. కరణంతో వైరం కాపుకి మరణాంతకం ఇది విరసమైన తిండిలాంటిది. అన్యోన్యంగా వుండాలి అంటాడు సుమతి శతకకర్త.

శతక కర్తలుగానే కాకుండా ప్రవక్తలుగా మనం చూడదగినవారు వేమన, వీరబ్రహ్మంగారలు. సాధారణంగా శతక కర్తలందరూ సంఘ విమర్శ చేశారు గోగులపాటి కూర్మకవి (18వశ.) రాసిన 'సింహాద్రి' శతకం; భల్లాపేరకవి (18వశ) 'భద్రగిరి' శతకం—ఉదాహరణలుగా చూడవచ్చు.

<u>సిద్ధయోగుల సాహిత్యం :</u> దక్షిణోత్తర భారతాల్లో 10-12 శతాబ్దులమధ్య 'సిద్ధులు' భిన్న శైవతంత్ర సంప్రదాయాలను ప్రచారంచేశారు. గౌరన రాసిన 'నవనాథచరిత్ర' (15శ.)లో కూడా సిద్ధులకథలే. ఇవన్నీ జానపద ఐతిహ్యాలే 'చర్య' అన్నబద్దవి చరిఅ (<చరిత) ఇక్కడ మనంతులనాత్మకంగా పోల్చిచూస్తే 'సారంగధరుని' కథ ఎక్కడో మహారాష్ట్రమూలాలు కల్గిన ఐతిహ్యంగా కనిపిస్తుంది 'కుమారరాముని' కథసరిగా ఇలాంటిదే.* నన్నయకాలానికే ఇది రాజమహేంద్రి వరకు వ్యాపించినట్టుంది. అందుకే అప్పకవి (16 శ.) ఈకథనంతా రాజరాజుతో ముడిపెట్టుకొన్నాడు. 'చేరంగి' పేరిట ఒకనాథుడున్నాడు-వాడి కథే నవనాథచరిత్రలో ప్రధానం.

సరిగా ఈసిద్ధ సంప్రదాయానికి చెందిన ఒకనాథుడే 'శ్రీనాథు'డని ఊహించవచ్చు - కాని 'పాశుపత' సంప్రదాయ అనుయాయిగా కనిపిస్తాడు. (ఈ ఊహ చేసింది ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారు : నవనాథచరిత్రపీఠిక) 'వేమన' శబ్దంలోని వేము (<'నీమ్' (నీమ్‌నాథుడన్న నాథయోగి రికార్డయినాడుకాబట్టి) - దీక్షనుసూచించేదిగా తెలుస్తోంది. దీన్నిగురించి కొంత వివరణ అవసరం.

అసలు వేమనలు ఎంతమంది ? ఏవేమన 'శతకకర్త'? అన్నప్రశ్నలకు సమాధానాలు దొరకలేదు. త్రిపురనేని వేంకటేశ్వరరావుగారు, గోపాల్ గార్ల పరి

---

* తారాశశాంకం' type కథలుకొన్ని ఉన్నాయి - గురుపత్ని స్థానాన్ని ఇక్కడ పిన్ని ఆక్రమించింది -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శీలనను జానపద విజ్ఞాన నేపథ్యంతో పునఃపరిశీలిస్తే 'వేమన' ఒక సంప్రదాయ నామంగా గుర్తించక తప్పదని తేలుతోంది.

కాన్‌ఫట్ యోగ సంప్రదాయం ఒకటుండేది. ఇప్పటికీ ఉత్తరంలో అక్కడక్కడా ఈ 'Cult' మిగిలింది. వారు చెవిలోని ఒక నాడిని - యోగసిద్ధికోసం ఖండించి - అక్కడ చేసిన రంధ్రానికి వేప పుల్లను కర్ణాభరణంగా పెట్టుకునేవారు.*

అంచేత 'వేము' అలా ఒక సంప్రదాయానికి 'totem' అందుకే అన్నిజాతులలోనూ వేమనలున్నారు. కొంతకొంతకాలం వేమన కొందరి ఆదరాన్ని పొందాడు. వేమనలో భిన్నసంప్రదాయాల భావాలున్నాయి. ఖండనలున్నాయి. ఈ అసమన్వయాలు ఒక వ్యక్తిలోనివికావు. ఒకనాడు వేమనశతకానికి ఈరూపం రాలేదు.

అంచేత వేమన శతకాన్ని - శతకాలను - పద్యాలను 'వస్తు' (content) దృష్ట్యా కొన్ని వర్గాలుగా విడగొట్టి అఖిలభారతీయ స్థాయిలో పునర్నిర్మాణం చేస్తేగాని ఆ సంప్రదాయం మనకి అర్థంకాదు. వేమనకూడా గ్రామ జీవితాన్నే చిత్రించాడు

వేమనలోని జానపదాంశ రెండు విరుద్ధాంశాలకు సంబంధించింది.

'ఇహము సాధింపంగ హేమతారక విద్య
పరము సాధింపంగ బ్రహ్మవిద్య'

ఈహేమతారకవిద్య (alchemy) మొత్తం దేశమంతటాఉన్న ఒక భావన కొందరు శాస్త్రజ్ఞులూ ప్రయత్నంచేసారని త్రిపురనేని వేంకటేశ్వరరావుగారి వ్యాసాల్నిబట్టి తెలుస్తోంది. కాని ఈ'బంగారు' సువర్ణ'భాండం'లోని 'నేతి' వంటిదే. బ్రహ్మవిద్యను సాంకేతికంగా హేమతారక మన్నాడు - అని పండితులు భావిస్తే భావించవచ్చు కాని

* General Briggs (1982) ప్రకారం నేమి–నీమ్ శబ్దాలకు ఈ సంప్రదాయానికి చాలా ప్రాధాన్యంవుంది. 'కర్ణపా' (కణ్ణప) – అన్నది కూడా దీనికి సంబంధించిన మరోపేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'బంగారు తయారుచేయటం వుండేదనే ఇప్పటికీ కమసాలులు నమ్ముతారు. అలాంటి వేమనపద్యాలను చూపుతారుకూడా*

బుద్ధుడిలాగే వేమనకూడా వర్ణవ్యవస్థలోని లోపాలను ఖండించినా వర్ణరహిత వ్యవస్థను ప్రతిపాదించలేదు. అంచేత వేమన 'యోగం' అన్నికులాల్లోనూ ప్రాకింది ఈరోజుల్లో మాత్రం నిమ్న వర్గాలలోనే ప్రచారంలో ఉండటాన్ని బట్టి అసలు 'వేమన' అతిప్రాచీనుడని గుర్తించాల్సి వస్తోంది. శిష్ట వర్గాలకు వేమన విప్లవకారుడు. శ్రీశ్రీ గారికి తిక్కన తరువాత అంత మహాకవి.

<u>యక్షగానాలు</u> : తంజాపురాంధ్రకవులు అధికంగా యక్షగానాలు రాశారు. జక్కులపురంధ్రి (క్రీడాభిరామం) పాడిన ఒకగానశైలి, కన్నడంలోని 'ఎక్కల గాణ' కాలక్రమంలో ఒక గానసంప్రదాయమయిందని పండితుల అభిప్రాయం. కన్నడదేశంలో కనిపించే బయలాట యక్షగానం ఒకటివుంది. శివరామ కారంత్ దీన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేశారు కూడా. మలయాళదేశంలోని 'కథకళి' తమిళనాడులోని మేలట్టూరు, కూచిపూడివారి 'యక్షగానం' ఈ బయలాట నృత్య గేయరూపాలకు సంస్కృతీకరణం. తంజాపురాంధ్ర యక్షగానాల్లో ఒకదాన్ని ఇక్కడ చర్చిస్తాను. సాధారణంగా విప్రులు పతనావస్థను పొందిన రీతి ఇక్కడ ప్రధానం. 'ఉలా' ప్రబంధరీతి. భిన్ననిమ్నవర్గ పాత్రలు. చమత్కారం. వస్తు విస్తరణ. గ్రామ్య ప్రయోగాలు, పీలయినంత బూతు..ఇక్కడ ప్రధానాంశాలు.

గిరిరాజకవి (18 శ.) రచించిన 'రాజమోహన కొరవంజి' నుంచి కొన్ని సందర్భాలు చర్చిస్తాను.

ఎరుకలసాని కొన్ని మందులు తన దగ్గర ఉన్నాయని చెబుతుందని :

అన్ని మందులు గలవేయమ్మ

---

*1) ఇంగిలీక మహిమ షేమింపనేరక
చిత్రపటము వ్రాసి చెరచినారు
బొంతజెముడుపాలు పొంగించనేరరా
విశ్వదాభిరామ వినురవేమ!

2) బింబఫలము లుండ బిగువైన రసముండ
బసిడి కొరకు తిరిగి పాటుపడిరి
సత్తువెచ్చ చేసి సాధింపతీరాకో
విశ్వదాభిరామ వినురవేమ!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృశ్యాంజనమును-నుంచి అదృశ్యాంజనమును మేటి
వశ్యాంజనము భూతాంజనము వలసినట్లా గలవమ్మా...
సంజీవ కరణియు సౌవర్ణ కరణియు
సంజాత విశల్యకరణి-సంధానకరణి కలదమ్మా.. (పు. 38)

సంజీవి కరణ్యాదులు రామాయణంలో (భాస్కర, రంగనాథ<వాల్మీకి)నే పేర్కొబడ్డాయి. ఇవి మూలికలు (herbs).

ఎరుక చెప్పేపద్ధతికూడా జానపదమూలాల్ని కల్గిందే ... ఎరుక తన జాతిని గురించి కొన్ని వివరాలు చెబుతుంది :

దరువు॥ మగువరో మాజాతి-వగలు వినవమ్మ
తగవుగానిదిమాకు-దగవౌనెయమ్మ॥
జగడమె కూడు మా-జాతికోయమ్మ
మగడుపోయిన మఱది-మగడేనెయమ్మ* [పు. 41]

ఎరుకల్లో దేశ - అడవి - కొండ - జేజే - అన్నతెగలున్నాయట [పు. 42]

ఎరుక ప్రారంభం...

"సిద్ధగణేశ, శ్రీ వెంకటేశ, కాశీవిశ్వేశ, కంచివరదప్ప,
ఘనకానులప్ప, ఓబళనారసింహ, ఓనారసింహ, సోనార
భైరవ, మధురచొక్కయ్య, మన్నారయ్య, ఖండెరాయ,
ఖంబమురాయ, వల్మీకేశ, వసంతత్యాగేశ, ఉజ్జీనిహోంకాళి,
ఓమహంకాళి, కంకళమ్మ, కామాక్షమ్మ, ఓసూరమ్మ, ఓఅక్కాలమ్మ
...మీరందరూ నాముందరవచ్చి నిలువరేయమ్మ" [పు. 44]

శిష్ట - జానపద దేవతలు ఎలా కలిసిపోయారో చూడండి.

'మామంటేకన్ను, తోబుట్టంటేభుజము, పురుకడంటేకడుపు,
మొగడంటే కంఠము' (పు 45)

---

* దీన్నే ముందు 'దేవరన్యాయంగా' ఇతిహాసపరంగా చర్చించాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ సంకేతభాష గిరిజనుల్లోనే కనిపిస్తుంది. జానపదుల్లోనూ మిగిలింది.

సింగి-సింగడు యక్షగానాల్లో కనిపించే విదూషకుల జంట. బంగారక్క-కేతిగాడు (జుట్టుపోలిగాడు) - బయలాటల్లో కనిపించే విదూషకులు. ఈ పాత్రలు సంస్కృత నాటకాల్లోకే ప్రవేశించాయి. వీరి సంభాషణల్లో తిండి-శృంగారం తప్ప మరోటి కనిపించదు. ఈ పాత్రల కల్పనలో కూడా గ్రామీణ వాతావరణముంది.

హరికథలు : హరికథ యక్షగానంతో సంబంధమున్న ప్రక్రియఅయినా రెండు సంప్రదాయాల నుంచీ తెలుగుదేశంలో 19వ శతాబ్ది ఉత్తరభాగంలో రూపుదిద్దుకుంది. (1) మరాఠీ అభంగులు - సాకీ - దిండి - ఓవి - తాహరా - లమూలంగా ఏర్పడ్డ రీతి (2) పౌరాణికులు కథలకు - కర్ణాటసంగీతాన్ని కావ్యాలను జోడించి ఏర్పరచిన రీతి. ఆచార్య ద్రోణప్పగారి 'హరికథా సర్వస్వం' ఈ కళలోని శిష్టజానపదాంశాలను రెంటినీ నిరూపించింది (1978)

హరికథల్లోని ఇతివృత్తాలు పొందేమార్పులు అనంతం. అంచేతే మూడన్నర వజ్రం, రాణీ ప్రమీల, మైరావణ, భూకైలాస్, మాయబజారు, మొదలైన కథలన్నీ జానపద మూలాంశాల్ని ఆధారంగా కల్గినవే అసలు ప్రతి కథనూ జానపదీకరించకుండా హరికథకుడు చెప్పడు *

చలనచిత్రరంగం :

తెలుగు సినిమారంగంమీద జానపద విజ్ఞానం ఎంత ప్రభావం చూపిందో చెప్పాలంటే డా. రాజారామదాస్‌గారి కావ్యాలను స్మరించటం అవసరం**

* 'జానపద స్వభావులయిన జనులలో శిశుమనస్తత్వం ప్రసిద్ధగుణమే కాక ప్రకృతి సిద్ధంకూడా.. ఆకస్మిక పరిణామాలు, హఠాత్సంభవాలు, వారి కమితప్రీతి .. అది కల్పితమో జల్పితమో వారికి పట్టదు.... అందుకే ఈ విశ్వామిత్ర సృష్టి' [చూ. హరికథా సర్వస్వం పుట 249]

** 'Film and Folklove in Telugu' అన్న వారివ్యాసం నుండి [PP. 33-37] ఉదాహరిస్తున్నాను. (1983).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"However the film industry did not neglect the folk art form. In its early phase, the film matters found that folklove was immensely popular, went into it with all the resources they could command and came out succesful, popular and immensely rich"

లక్ష్మణరావు (1979) గారుచేసిన పరిశోధననుబట్టి దాదాపు 150 చిత్రాలలో జానపదాంశాల ప్రాధాన్యంవుందని తెలుస్తోంది.

1931లో వచ్చిన H. M. రెడ్డిగారి భక్తప్రహ్లాదమొదలు 1936 దాకా భక్తి ప్రధాన చిత్రాలువచ్చాయి కృత్తివెంటి నాగేశ్వరరావుగారు 1936లో 'ప్రేమవిజయం' (సాంఘికం) తీశారు కాని ఫెయిలయింది. 1937లో 'కనకతార గోల్డెన్ జూబిలీ చేసుకుంది. ఇది ముందు నాటకంగా ఆడేవారు. చెందాలకేశవదాస్ 1926లో రాశారు. ఇది జానపదకథే - రాజుని తమ్ముడు చంపటం - తల్లి పిల్లలు నిరాశ్రయులవటం - రాజ్యాన్ని పొందటం - ఇదికథ.

1938 'గులేబకావళి' వచ్చింది - పార్శీ థియేటర్లో ఇది బాలా ప్రధానం. తండ్రి గ్రుడ్డితనం పోగొట్టడానికి పుష్పంకోసం బయలుదేరిన సాహసయువకుని కథ ఇది.

మరోకథ బాలనాగమ్మ. ఇది దక్షిణదేశంలో బాలా ప్రధానమైన జనపద కథ. బాలరాజు (1948) కీలుగుర్రం (1949) లతో తెలుగుసినిమా=జానపద ఇతివృత్తం అయిపోయింది.

పాతాళభైరవి (1951), అదృష్టదీపాలు (1950), గుణసుందరికథ (1948), రక్షరేఖ 1949), శ్రీలక్ష్మమ్మ (1950), లక్ష్మమ్మకథ (1950), చండీరాణి (1953), జయసింహ (1955), సువర్ణసుందరి (1957), రత్నగిరిరహస్యం (1957), రాజమకుటం (1960) - ఇవన్నీ జానపదాంశాలున్న చిత్రాలు. మంత్రశక్తి-దివ్యాంశాల ప్రభావం; దుర్మార్గులు స్త్రీ బాలవృద్ధుల్ని పెట్టే హింసలు కరుణ (pity) పుట్టించి శోకస్థాయికల్పన - నాయకానాయకులమధ్య 'విలన్' వియోగాన్ని కల్పించటం - తొలుత నాయకునికి ధర్మంగారావాల్సినది రాకపోవటం - బాధలుపడటం - చివరికి సాధించటం - ఘోరపోరాటం - అద్భుతత్వం - వీరపూజ; ప్రతి నాయకుడి చేతిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంత్ర తంత్రాలు - చిత్రాయుధాలు- ఇవి పల్లె ప్రజల్ని విపరీతంగా ఆకర్షించాయి - జానపదగేయాల బాణీలు - నృత్యరీతులు ఇవన్నీ సినిమాల్లో ప్రవేశించాయి.

1960ల తరువాత 1970ల దాకా జానపద చిత్రాలు పాతబడినా జానపద ధోరణులుమాత్రం పోలేదు. విలన్ 'magic' వదలివేసినా ఎక్కడో పాడుబడిన కోటలో ఉండే అనుచరులు గుండాలు. క్యాబరేడ్యాన్సర్లు, మొత్తం రాజకీయ యంత్రాంగం, విదేశీరహస్యాలు వాడి అధీనంలో ఉంటాయి విమానాలు ఉంటాయి అపుడొక 'ఉదాత్త' నాయకుడు, సూపర్ మ్యాన్, వందమందితో. పోరాడి 'చీకూ నలగనివాడు అడ్డుపడతాడు వాడికి ఒకతల్లి - చెల్లి - పగ - ప్రేమకోసం ఒక 'అమ్మాయి' -ఆ 'అమ్మాయి' విలన్ కూతురు కావటం - ఇవన్నీ Set motifs- దీన్ని రాజారాందాసుగారు 'modern folk love' అంటున్నారు (P 36)

అలాంటి కొన్ని సందర్భాలు సూచిస్తాను :

1. హీరో మట్టిలోపుట్టి - టకటకా - పెరిగి - మాణిక్యమవుతాడు
2. కారు వెంటపడటానికి 'మోటర్‌సైకిల్' రడీగా వుంటుంది
3. నాయకుడి తోడుగా ఒక ఉపనాయకుడు (కొంతకాలం వీడు హాస్యనటుడుకూడా) ఉంటాడు - అలాగే విలన్‌కి కూడా (క్రమంగా హాస్యనటుడు - విలన్ ఒకటయ్యారు.)
4. యుద్ధం (climax) లాంటి ఆత్మహత్యో/పోరాటమో/ ఏదో ఒక ఎత్తయిన చోట కొండశిఖరం - బెలూన్-విమానం-రైలుమీద-జరుగుతుంది ఎప్పుడూ 'హీరో' చావడు.

'ధర్మోరక్షతిరక్షితః' అంటే ఇదే.

కోలాటం, బుర్రకథ, కూచిపూడి, హరికథ, పాములోళ్ళఆట, గంగిరెద్దులాట, దొమ్మరాట, ఇవన్నీ చలనచిత్రాలలో రూపాంతరాల్తో ప్రవేశించాయి.

'జానపద సంస్కృతి'ని సినిమా తనవ్యాపార రంగాన్ని వృద్ధిచేసుకోవటానికి 'exploit' చేసింది తప్పా జానపదుల్లో విద్యను వ్యాపింప చెయ్యటంకోసం కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలిదశల్లోనే H M. రెడ్డి, B. N. రెడ్డి, తాపీ ధర్మారావు, గూడవల్లి రామబ్రహ్మం పుల్లయ్య ప్రభృతులు జానపదుల విలువలను ప్రజల్లోమార్పు తీసుకురావడానికి ఉపయోగించారు. రైతుబిడ్డ, షావుకారు, పరమానందయ్య శిష్యులకథ, గుండమ్మకథ, కన్యాశుల్కం, మొదలైన సినిమాలుచూస్తే మనకి ఏదో ఒక 'message' ఇవ్వాలన్న తపన కనిపిస్తుంది. అధిక్రమంగా వశించి కేవలం 'కళ'కోసం జానపదాంశాల్ని వాడుకోవటమే కనిపిస్తుంది.

ఈ పరిస్థితిని పూర్వకావ్యాలమీద పరచిచూస్తే పాత్రస్వభావచిత్రణలో సహజత రావటంకోసమే జనపద జీవితరంగాల్ని కవులు పరిశీలించి రాశారు. కవిత్వం. 'civilizing medium' కావాలని 18వ శతాబ్ది చివర్లో గురజాడ (కందుకూరి) తరంవారు భావించారు తప్పా - అంతకుముందు ఈ దృష్టిలేదు.

అందుకే జానపద జీవితంలో 'శృంగారం' (బూతు) తప్పా వర్గస్వభావాలు, పేదరికం, పామరత్వం, పీడనకుగురి అవుతున్న వైనం, వారిని ఉద్ధరించాలన్న ప్రయత్నం 1950 దాకా కూడా జరగలేదు. కట్టమంచి (ముసలమ్మ మరణం),లో జానపద ఐతిహ్యంనుంచి ఇదివృత్తం తీసుకోవాలన్న దృష్టివుంది. కాని వారి సమస్యలకు పరిష్కారం వెతకాలని మాత్రంకాదు. అది కొన్ని అంచెల మీద ఏర్పడ్డ దృక్పథం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాయం 7

పునర్జానపదీకరణం*

"…. One concern the relation of primitive genres (those of folk or oral literature) to those of developed literature. Shklovshy, one of the Russian formalists, holds that new art forms are simply the canonisation of inferior (sub-literary) gerves .. Berthold Brecht in German and Auden in English both show the deliberate attempt at this transformation of popular poetry into serious literature This might be called the view that literature needs constantly to renew itself by rebarbarisation"

[Rene Wellek & Austin Warren 1956 : 235-36]

ఏసమాజంలో కవి - శ్రోత అన్న భేదపరిగణనం వుంటుందో అక్కడ 'కవిత్వం' కవివ్యాపారమే తప్పా 'శ్రోత'కు అందులో స్వామ్యం (కనీసంభాగం) వుండదు. తమిళ కన్నడభాషల్లో శతాబ్దులతరబడి శైవవైష్ణవోద్యమాల కారణంగా 'గేయం' ప్రధాన సాహిత్యరీతి (genve) అయింది. తెలుగులోమాత్రం 'పద్య' రచనకు, సంస్కృత భూయిష్ఠ శైలికి, ఆర్యసాహిత్యపునః సృష్టికి వచ్చినగౌరవం 'గేయా'నికి, గ్రామ్యశైలికి, దేశీయ ఇతివృత్తాలకురాలేదు గిడుగు, గురజాడలు ఎంతగా విన్నవించినా 1950లదాకావచ్చిన శిష్టసాహిత్యం - కావ్యశైలిలోనేవుంది**.

---

* వివరాలకు చూ. హెచ్. ఎస్. బ్రహ్మనంద 'తెలుగు విప్లవకవిత్వంలో జానపదీకరణం' (అము. 1987) అన్న పరిశోధనవ్యాసం.

** కృషీవలుడు, కాపుబిడ్డ, జాముకోడి, గ్రామసీమ, వంద్రిప్రబోధకావ్యాలు' పుసలమ్మ మరణం, లచ్చి, విశ్వాసం, బలి - పోలి, రైతుకల్యాణం, గంగిరెద్దు, పెన్నేటిపాట, రామిరెడ్డి, నారాయణమ్మ, మేఘదూతము, జన్మభూమి, రైతురామాయణం వంటి కథాకావ్యాలు; ఋతుచక్రంలాంటి ఋతుకావ్యాలు, ఎంకి, బంగారుమామ, కిన్నెరసాని పాటల్లాంటి ప్రణయ కావ్యాలు, తొలకరి, గోధూళివంటి ఖండకావ్యాలు, ఉన్నాయి- వివరాలకు చూ. రాయచూరురాముడు (1985) ఆధునికాంధ్రకవిత్వం - గ్రామీణ జీవిత చిత్రణం (అము).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కిన్నెరసాని పాటలున్నాయి. విశ్వనాథ 'ఐతిహ్యం' నుంచే ప్రేరణపొందారు నదిని మానవీకరించి కావ్యం అల్లారు. కాని వారి నిర్వహణ- శైలి - ప్రాబంధికం. నండూరి సుబ్బారావుగారి 'ఎంకిపాటలు'లో పాట - మాట-జానపదం సరిహద్దులకి వచ్చినా భావన మాత్రం శిష్టసాహిత్య ముద్రనువీడి బయటికి వచ్చిందికాదు.

శ్రీశ్రీ గారితోనే ప్రబోధముద్ర ఉన్న ప్రచార సాహిత్యం పుట్టింది. జానపద పౌరాణిక, శిష్టసాహిత్యాన్ని చూసేదృక్పథం మూలముట్టగా మారిపోయింది. కాని 'శ్రోత' మాత్రం ఇంకా మధ్యతరగతి విద్యావంతుడే. వాడికి ఆధునిక శాస్త్ర నేపధ్యంవున్న ఆలోచన రావాలి. పుక్కిటిపురాణాల వలలోంచి బయటపడాలి చారిత్రకమైన సాహిత్యదృక్పథంరావాలి. అంచేత పురాణప్రతీకలను, సంకేతాలను 'demystify' చేయటం శ్రీశ్రీ మొదలుపెట్టాడు.* 'మహాప్రస్థానం' అనే భారతం లోని మాటకు 'మహాకదలిక' అని శ్రీశ్రీ అర్థం చెప్పాడు. 'అవతారం' అనే గేయంలో పురాణప్రతీకలకు-విప్లవార్థాలు వస్తున్నాయి. విప్లవదశల్ని సూచిస్తాయి. (చూ. ప్రభాకరరెడ్డి 'తెలుగు విప్లవకవిత్వంలో ప్రతీక' 1987 : 78-88) - శ్రీశ్రీ సమకాలికంగా కవుల్ని-ఒక్కసారి తమ బాధ్యతను గురించి ఆలోచించేలా చేశాడు మహాకవి-యుగం-శిల్పం- అనే దృక్పథాల్ని ఖండించి సాహిత్యం ప్రజలదే అనే దృష్టిని కల్గించాడు (వివరాలకు చూ బ్రహ్మానంద (1985); తెలుగు సాహిత్య విమర్శ పాశ్చాత్య ప్రభావం)

ఫలితంగా సంప్రదాయాన్ని-జానపద సంస్కృతి ఆ తరువాతి కవులు మూడు రకాలుగా చూశారు.

1. సంస్కృతి అంతా జానపదీయమే అని వ్యాఖ్యానించటం విశ్వనాథ దీనికి కేంద్రంగా నిలబడ్డారు. వారినవలలు రామాయణకల్పవృక్షం, ఆత్మకథ - అన్నీ ఈపని చేశాయి. పరిశోధకుల్లో కొందరు ఈ పద్ధతిలో పనిచేశారు. ఉదాహరణకు బిరుదురాజు రామరాజుగారు.

---

* త్రిపురనేని రామస్వామి చౌదరిగారితరం నుండి ముప్పాళ రంగనాయకమ్మగారి దాకా పురాణాలకు ఇచ్చిన కొత్తరూపాలు ఈప్రక్రియలో భాగమే: See A.P: Folklore Literature and Propaganda (1988 : 55-60)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 జానపదీయం ప్రజలసంస్కృతి దాన్ని అలాగే చూడాలి- కాని దానికి శాస్త్రీయ (Scientific) పునాదులున్నాయి- ఇది ఇటీవలి ధోరణి - మార్కెట్ కూడా బాగావుంది- యండమూరి వీరేంద్రనాధ్ నవలల్లో మంత్రతంత్రాలు దీనికి నిదర్శనం.

3 జానపద సంస్కృతి పీడితుల సంస్కృతి. పల్లెలు మూఢనమ్మకాల ముల్లెలు. అక్కడి బ్రదుకు 'బెస్టుగేదెపెరుగు*' కాదు. జానపదుల రక్తమాంసాలను పీల్చిపిప్పిచేసి నిర్మించుకున్నది శిష్టుల సంస్కృతి. అంచేత జానపదుల్ని పరిశీలించి.. వారిలోని అలసతను పోగొట్టి వారిని చైతన్యవంతులుగా చెయ్యడానికి కవి తన 'కలాన్ని' ముడుపుకట్టాలి. ఇది వామపక్షవాదులు తీసుకున్న 'stand'.

కమ్యూనిస్టుపార్టీ ఉద్యమ కార్యకలాపాల్లో క్రమంగా వచ్చిన మార్పులే అభ్యుదయ విప్లవసాహిత్యాలు పరిణమించటానికి కారణాలయ్యాయి. తొలిదశలో విప్లవభావాలున్న అనాటియువకులు కావ్యభాషలోనే రాశారు. ఉదాహరణకు చూడండి:

అమిత సుఖప్రదాయివి
పాలికయిదె వందనము ॥అమి॥

దుండగీంద్రుడు దోచినార
నిరతంబును నీ పంటలు ॥దుం॥

నీవు పస్తువుండి యితుల
నేలపాలొదువా ॥నీ॥

కూలీ నీవు కూడియుండి-యీ నీచుల నెదిరించిన
నిలు వలేరు నిమిషమైన- సాగి ముందుకేగుము ॥కూ॥

(కష్టజీవి - సుంకర - ప్రార్థన)

* 'కంట్రీలైఫ్' మీద గురజాడ చేసిన చమత్కారం. పు. 57-కన్యాశుల్కంలో 'అసిరిగాడి' పాత్రలోని 'గడుసుదనం' గ్రామీణుడిలోవచ్చిన మార్పునుసూచిస్తోంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈపాటనుచూస్తే శిష్టసాహిత్యంలో జానపద ఛాణీ ప్రవేశించటమే కాకుండా ఇతివృత్తంలోకూడా జానపదజీవితంలో 'సమేకం' పొందటం గమనించవచ్చు. దీన్నే పాక్షికత (గ్రామికపక్షపాతం) అంటాం. శిష్టకావ్యం కలికిఅలవాటయిపోయిన శైలికాబట్టి రాయటమే - అలాంటి రచన 'పెన్నేటి పాట', విద్వాన్ 'విశ్వం' రచయిత ఈకావ్యంలో 'రంగడు ప్రధానపాత్ర. వాడున్నవాడికొడుకు కానిలేనివాడు కూలిచేస్తూ బ్రతుకుతున్నాడు. వాడిజీవితమే కథ. రాయలసీమ పల్లెల్ని కన్నులకు కట్టినట్టువర్ణిస్తుంది ఈకావ్యం*.

ఇది కటుజీవితయథార్థగాధ. అంచేత పూర్వం కవులకు ఏవి ఊహలకు నిల యాలో అవి వాస్తవిక చిత్రాలయ్యాయి.

నాగకన్యకలిచట కన్పడరుగాని
నాగుబాములు చకచక సాగునిచట
గరుడ గంధర్వ కామినుల్ కానబడరుగాని
బొంతగద్దలు గుంపుకట్టునిచట

అల్లసానిపెద్దనగారు 'అచటపుట్టిన చిగురుకొమ్మైన చేవ' అని ఆనాడు మురిసి పోయాడు (మనుచరిత్ర) - విశ్వం అంటున్నాడు.

ఈచింతచెట్టు కొమ్మే చిన్నిగాని యూం
పిరితీసివేసిన యురికి ప్రాపు
ఈ యీతచెట్టు పట్టే రొంకి కడియాల
నూడ్చిన తీర్పులో నొక్క-సాక్షి ...

ఒకడొంక కనిపిస్తోంది...ఆడొంక కథలు ఎన్నో?*

---

* వివరాలకు చూ. పి.యల్. శ్రీనివాసరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వంలో గ్రామీణ జీవితచిత్రణ పద్ధతులు' (1957) అము.

** ఆముక్తమాల్యదలో 'నల్లప్రజ' చేసిన దోఃడీని మాత్రం 'డొంక వర్ణిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈడొంక పెండ్లిండ్లకేగువారల నెన్ని
తూరులు దొంగలు దోచుకొనిరో ?
ఈడొంక నిండు బండ్లెన్ని మారులు బరు
వెక్కుట యిరుసు పుటుక్కుమనెనో ?
ఈడొంక నెన్ని సార్లెందరు మొనగాండ్ల
కాలుసేతుల యెముకలు విరిగెనో ?
ఈడొంక నుంచి నీళ్ళెత్తుకవచ్చు కొం
గ్రొత్త కోడండ్రెంత కుళ్ళుకొనిరా ?

ఇన్నివందల సంవత్సరాలు శిష్టులకీ కడగండ్లు కనిపించాయి కావు. అసలు కూలివాడి బ్రతుకు ఎంత దుర్భరమో చూడండి.

ఒకరింట నట్టింట నున్న కొఱ్ఱలనెల్ల
దంచుటకెంత కంపించినాడో
ఒకరింట గంపలకున్న రాగులనెల్ల
విసురుటకెంతగా విసివినాడో...

వాడితిండి తిప్పలు చూడండి.

కటిక కారము సంగటి గుటకపడక
ఎన్నిబిందెల నీళ్ళు త్రాగించినదియొ
ఎండు రొట్టెముక్కలు అఱగింపుగాక
ఎన్ని మిరపగింజల నమిలించినదియొ...

విశ్వంగారి వర్గదృష్టివల్లనే ఇది ఆధునిక ఇతిహాసం అవుతోంది. అవునో, ఒకచే పెద్దయిల్లు. 'ఊరెల్ల మ్రింగి యుబ్బినట్టుగ' వుందట. తక్కినఇండ్లన్నీ పూరి గుడిసెలు.

ఆయింటి యేమూలనైన చేయిపెట్టిన వరాల్ రాలు
ఆయిల్లు దాటితేనేమొ వేయంచులన్ తెగువరాలు...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్క-కోమటిసుంకన్న ఒక బట్టలచ్చుమయ్య
పంచాంగము రామశాస్త్రి ఒకపరాబు వీరాచారి
ఒక్క-భజనగురువు - వీరిండ్లలోనే ఉరువు దివ్వె

తక్కిన ఊరుమొత్తం 'అంధకారం'లో 'ఆవులిస్తూ' వుంది. వీరికథలే శిష్ట కావ్యాలకూ వస్తువులు కాలేదు.

ఊరుపండిపోవుచున్న సరే రెడ్డిమేడగారిమీద
భారతమ్ము రాగశయ్యలో పురాణమ్ము సెప్పను
రామశాస్త్రిగారు రాత్రిరాత్రి

అలాంటి పల్లెలో 'రంగడి' కడగండ్లు విశ్వం చూసినా - సమాధిలోని 'యోగిలా' అటు 'విశ్వం'-ఇటు 'రంగడు' కింకర్తవ్యం! అని ఆలోచిస్తూనే వుండిపోయారు.

ఈ స్తబ్దత 1960లదాకా కొనసాగింది. దిగంబరకవులిచ్చిన 'షాకు'తో కవులు ఒకసారి తమ వీపులు చూసుకున్నారు. పార్లమెంటరీ రాజకీయాలస్థానంలో విప్లవ సాయుధమార్గం ఒకటే పీడితప్రజలకు విముక్తిని ప్రసాదిస్తుందని గుర్తించిన విప్లవ కవులు 'జన' సాహిత్యం సృష్టించారు.

తొలుత విప్లవ సాహిత్యం గిరిజనుల్ని చైతన్యవంతుల్నిచేసి వారిలో చైతన్యం పెంచటానికి సృష్టించబడింది ;

కొండజాతి పేదరైతా
కొండమీది నీది బ్రతుకు
కండలన్ని పిండిజేసుకొని
ఓ గిరిజనరైతా-పంటలన్నీ పండించెదవెంతో!

[పాణిగ్రాహి సుబ్బారావు]

క్రమంగా సుబ్బారావు జముకుల బాణీలో గుమ్మెతవాయిస్తూ పాటలు పాడాడు. హరికథలు చెప్పాడు. క్రమంగా ప్రజలనాడి, భాష పాణిగ్రాహికి పట్టుబడ్డాయి.

తొలిదెరటంగా శివసాగర్ (ఝుంఝు)లో జానపదీకరణంవైపు ఒక దృక్పథం కనిపిస్తుంది. ఎలా గేయాలను జానపదాంశాలకు దగ్గరగా తీసుకుపోవాలని తాము ప్రయత్నించామో విప్లవ వీరుడుగా శివసాగర్ ఇలా రాశాడు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"....ఎలా రాయాలి! ఎలా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి : అంటే మరోమాటలో దాని రూపం ఎలా వుండాలి అనేది ఏ రచయితకయినా ఏ కవికయినా ఎప్పుడూ ఓ సమస్యగానే వుంటుంది. ఇలా వుండగా నేను కరీంనగర్ జిల్లాలో రహస్యంగా వుంటున్నపుడు ఒక హరిజనుడి ఇంట్లో ఉండటం తటస్థించింది.. ఆమె జానపద గీతాలు పాడుతోంది. ఆ అమ్మాయి పాడిన పాటలు వింటున్నపుడు నాకు ఈపాటని ఏబాణీలో రాయాలో ఒక నిర్దిష్టమైన అభిప్రాయానికి రావడానికి అవకాశం దొరికింది"

కొండాకు ఈవల ఏరొకటున్నాది
కొండాకు ఆవల ఊరొకటున్నాది

(చెల్లీ చంద్రమ్మ)

అన్న పల్లవి అలాస్ఫురించిందే (చూ. నీలమ్మ నీ మొగుడు నిన్నేలడమ్మ) గురజాడ 'పూర్ణమ్మ' ప్రారంభం కూడా ఇలాగే వుంటుంది.

శివసాగర్ తాను 'పరధాన్ల' తెలుగుభాషలిని, వారి పలుకుబడిలోని గడుసుదనాన్ని గ్రహించి కొత్త 'expressions' తయారు చేశాడు. ఒకసారి ఓ అమ్మాయి తన భర్తతో ఏదో అంటే ఆమగడు అన్నాడట.

'నాకు తెల్సలేవే అబద్ధాలాడకు
నా కన్నులు మన్నులో పాసేసుకోలేదు' అని

మరోపరధాను ప్రియురాలితో అన్నాట్ట; 'చిలక చీటీ తెచ్చిందే నువ్వొవస్తావని' అని వెంటనే శివసాగర్ ఆలోచించాడు.

మైనా ముతలబు చేస్తది గదా !
కంజు కన్నీరు పెడలెదికదా !

ఇది కూడా 'anthropomorphism' - అవుతుంది కాని ఒకతేడావుంది :

'ఎందుకంటె మన కవితకు ప్రబంధాల్లోంచి వెతుక్కోవటం కంటె జనంలోంచి, అడవిలోంచి వెతుక్కోవటం మంచిదిగదా' అని - ఆలోచించారు శివసాగర్ 'తోటరాముడు*' పాత్ర అలా పుట్టిందే. ఆ పాత్రకు హీరో ట్రెడిషనల్‌గా

* రిక్షారాముడు, డ్రైవర్ రాముడు, - అక్కడినుంచి ఏర్పడ్డవే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా కాలం నుంచి ప్రజల్లో ప్రచారంవుంది అందుకే తన కవితలో నాయకుడికి అదే పేరుపెట్టాడు ఇది from the people to the people' అన్నగతిసూత్రం ఆధారంగా చేసినపని ... ప్రజలనుంచి తీసుకుంటాం – ప్రజలకే దాన్ని ఇస్తాం. ప్రజలనుంచి నేర్చుకోవటం ద్వారామాత్రమే మనం ప్రజలకు అధ్యాపకులం కాగల్గుతాం' (శివసాగర్ 'నోట్సు' నుంచి)

గద్దర్ ఈమాటల్ని సంపూర్ణంగా ఆచరణలో పెట్టిన ఆదర్శరచయిత. చెర బండరాజులోనే జానపదీకరణం సమగ్రతను అందుకొన్నది.

కొలిమంటుకున్నాది - తిత్తినిండాగాలి
పొత్తంగఉన్నాది - నిప్పారిపోసీకు రామన్నా
పొద్దెక్కిపోసీకు లేవన్నా ॥కొ॥ అని చెర పాట.

పాటనుగురించి గద్దర్ భావాలివి : "తొలినాటిమానవుడు తన శ్రమకు పనివిధానానికి అనువైన బాణీలుకట్టుకుని పాడాడు . మరింత ఉత్సాహంగా పనిచేసి ఉత్పత్తిని పెంచడానికి శ్రామికులు పాటలు పాడుకుంటారు......వారు చదువు సంధ్యలేకపోయినా గొప్పకళాకారులు... ఎప్పుడైతే ఉత్పత్తి సాధనాల్ని ఆప్రజలనుండి లాగేసుకున్నారో అప్పుడే ఆకళలూ వారికి దూరమయ్యాయి వారికళలు వారికి లేకుండాపోయాయి".

అంచేత ప్రజలబాణీలలో కొత్త భావాల్ని పలికిస్తున్నారు ప్రజాకవులు. దుష్టమైన శిష్టసంస్కృతి నుంచీ మరల జానపదీయతవైపు-స్వచ్ఛతవైపు - నిష్కల్మషతవైపు - మానవీయతవైపు మనిషిప్రయాణిస్తున్నాడు - ఇదీ పునర్జానపదీకరణం.

అలాగద్దర్ రాసిన జనంపాటలు కొన్ని :
పెద్దిశంకరన్న పోరెల్లిపోంగా... (<శ్రీరాముడు సీత సాగివెళ్ళంగ)
రావనా ఉయ్యాలో...
పాలిశాపు కండలమ్మవోలీ శెమ్మకేతలవోలీ (<వోలీ వోలీల రంగవోలీ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొర్రెపిల్ల కోద్దాం బావో బావయ్యా
ఎర్ర బోనం తిందాం బావో బావయ్యా!

ఈ పాటల్ని పాడుతున్నపుడు ప్రజల ప్రతిక్రియచూస్తే ఈ పాటల అసలువస్తువు 'శ్రమ' మాత్రమే అని తెలుస్తుంది. శిష్టులు తమ 'వస్తువుని' అందులోకి చొప్పించారు. మళ్ళీ ప్రజా రచయితలు ఆబాణీలను స్వతంత్రం చేస్తున్నారు. ఇదే ఈనాటి జన సాహితి.

రే లా రే లా రే లా...
ఝుంబకు ఝుంబకు ఝుంబకు బాల!! అంటూ

గోండీలతోనూ; 'ఆయోబాహూ'.... అంటూ ఒంజారాలతోనూ ఈనాటి ప్రజారచయిత కలిసిపోయినాడు. ఇలా మనిషి 'శిష్టుడి' వేషాన్ని చిలక్కొయ్యకి తగిలించి మనుషుల్తో కలిసి పోతున్నాడు.

'Folklove is an acho of the past, but at the same time it is also a vigorous voice of the present'అన్న డార్సన్ మాటల్లో ఇంత అర్థమూవుంది *

---

* చూ. దేవరాజు మహారాజు 'ఆధునిక యుగంలో జానపద సాహిత్యం' (1987)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథ సూచిక

తెలుగు/కన్నడ/హిందీ :

కృష్ణకుమారి, నాయని — 'తెలుగు జానపదగేయగాథలు' స్వీయ ప్రచురణ, హైదరాబాదు (1977)

కృష్ణారెడ్డి, చిగిచెర్ల — 'ధర్మవరం తాలూకా జానపదగేయాలు' జానపద కళాభారతి, అనంతపురం (1985)

— 'జానపద నృత్యకళారూపాలు' జానపదకళాభారతి, అనంతపురం (ముద్రణలో)

కోటీశ్వరరావు, తుమ్మపూడి — 'ఆముక్తమాల్యదాసౌందర్యము' పలయకూటప్రచురణ, తిరుపతి (1971)

— 'కుమారభారతి' (పీఠికతో) పలయకూట ప్రచురణ, అనంతపురం (1980)

— 'జానపద కవిత-ప్రతీకాత్మకత' సుందరం(సం) (1980) పు. 25–37

— (సం) 'నవనాథచరిత్ర (పీఠిక), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ (1984)

— 'నాథయోగి వేమన', కొర్లపాటి శ్రీరామమూర్తి గారి విమర్శగ్రంథానికి పీఠిక (1987)

— 'కొత్త పాతలమేలుకలయిక' గురజాడ సంచిక (విజయనగరం) (ముద్రణలో)

కోదండరామయ్య, తిమ్మావజ్ఝల, — 'తమిళవాఙ్మయచరిత్ర' (అను) తమిళమూలం. వరదరాజన్, సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ (1982)

— 'ఇరుగుపొరుగు సాహిత్యప్రక్రియలు' SVUOJ, Tirupati (1970)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోదండ రామిరెడ్డి, మరుపూరు — 'తల్లం పల్లన్నగుప్త ధర్మనిధి ఉపన్యాసాలు' శ్రీ. వేం వి. ('985)

గద్దర్ — 'ప్రజలపాటలు'- గద్దర్ మాటలు (ఇంటర్వ్యూ) జననాట్యమండలి (1978)

చెన్న కేశవరెడ్డి, జి. — 'ఆధునికాంధ్ర గేయకవిత్వం', జయమిత్ర పబ్లికేషన్స్, హైదరాబాదు (1988)

జమ్మప్రభ — 'భాషలో అశ్లీలం - భావవిప్లవానికి గ్రహణం' (ఆంధ్రజ్యోతి 15-11-88)

దేవరాజు మహారాజు — 'ఆధునికయుగం - జానపదసాహిత్యం' మాధురీ పబ్లికేషన్స్, హైదరాబాదు (1987)

దొణప్ప, తూమాటి — 'తెలుగుహరికథా సర్వస్వం', స్వీయప్రచురణ గుంటూరు (1978)

— 'జానపద కళాసంపద' ఆంధ్రవిశ్వకళాపరిషత్తు (1972), అభినందనసంపుట పునర్ముద్రణ (1987)

— 'తెలుగులో కొత్తవెలుగులు' ఆంధ్రవిశ్వకళాపరిషత్తు (1972), అభినందన సంపుటం (1987)

దొణప్ప, టి. — 'శిష్టసాహిత్యంలో జానపదముద్ర', ఆకాశభారతి, [వ్యాససంకలనం], సుధాశ్రీ పబ్లికేషన్స్, హైదరాబాదు [1988 : 1-13]

నాగయ్య, జి. — 'తెలుగు సాహిత్య సమీక్ష' (1& 2 భాగాలు) నవ్య పరిశోధకప్రచురణలు, తిరుపతి (1983 & 1985)

— 'దాక్షిణాత్య సాహిత్యసమీక్ష', నవ్యపరిశోధక ప్రచురణలు, తిరుపతి (1976)

పెద్దిరెడ్డి, సి. — 'అనంతపురంజిల్లా జానపదకథలు', మైసూరు విశ్వవిద్యాలయం, (అము) (1987)

22)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభాకరరెడ్డి, టి. — 'తెలుగు విప్లవకవిత్వంలో ప్రతీక', ప్రభాకర్ ప్రచురణ, అనంతపురం (1987)

ప్రేమలత, రావి — 'తెలుగు జానపద సాహిత్యము - పురాణగాథలు' స్వీయప్రచురణ, హైదరాబాదు (1983)

బ్రహ్మానంద హెచ్. ఎస్. — 'వ్యంజనసూత్రం', అక్షరప్రసారప్రచురణ అనంతపురం (1981)

— 'వ్యంజనసూత్ర ఖండన', భారతి, జనవరి (1983)

— 'తెలుగు సాహిత్యవిమర్శ : పాశ్చాత్యప్రభావం' అక్షర ప్రసార ప్రచురణ, అనంతపురం (1984)

— 'తెలుగుసాహితికి నన్నయ ఒరవడి' అక్షరప్రసార ప్రచురణ, అనంతపురం (1986)

బ్రహ్మానంద, హెచ్. ఎస్. — 'వీరభారతి' (చారిత్రకనవల) అము (1986)

— 'చిరంజీవి గిరీశం', అక్షరప్రసార ప్రచురణ అనంతపురం (1987)

— 'బహుదూరపు బాటసారి', (ఘంటసాల గానామృతం), స్వీయప్రచురణ (1987)

— 'అన్నమాలంకారసేవ' (రచనలో)

— 'ధర్మనందనుని యక్షతత్త్వం', టి.జె.సి.యస్. కాలేజి, యు.జి.సి. సెమినార్ వ్యాససంకలనం, గుంటూరు (1987 : 30-49)

— 'తెలుగు కన్నడ భారతాలు', ఆంధ్రవిశ్వవిద్యాలయం, యు.జి.సి. సెమినార్, వ్యాససంకలనం (ప్రచురణలో : 1987)

— 'తెలుగు విప్లవ కవిత్వంలో జానపదీకరణం', శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం యు. జి. సి. సెమినార్ వ్యాససంకలనం (ముద్రణలో 1986)

— 'శిష్టసాహిత్యంలో కనిపించే జానపద మూలాంశాలు' (folk motifs) (ప్రచురణలో : 1988)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోహన్, జి. యస్. 'జానపదుల తిట్లు', జానపద విజ్ఞాన భారతి, మైసూరు (1985)

రంగనాథాచార్య, కె. కె. (సం) 'తెలుగు సాహిత్యం మరోచూపు', ఆంధ్రసారస్వతపరిషత్ ప్రచురణ (1981)

— (సం) 'తెలుగులో తొలిసహజకవులు', ఆంధ్రసారస్వత పరిషత్ ప్రచురణ (1983)

రాధాకృష్ణశర్మ, చల్లా 'తమిళవిందు', స్వీయప్రచురణ, మదురై (1986)

రామకృష్ణ, నటరాజ 'పేరిణి శివతాండవం', నాట్యకళా పరిషత్ ప్రచురణ (1984)

రామయ్య, బాడాల 'బసవేశ్వరవచనములు: సమగ్రసమీక్ష' తరళబాలు విద్యాసంస్థ ప్రచురణ, సిరిగెరె (1977)

రామరాజు, బిరుదురాజు 'తెలుగు జానపదగేయ సాహిత్యము', స్వీయ ప్రచురణ, హైదరాబాదు (1958) పునర్ముద్రణ (1978)

— & నాయని కృష్ణకుమారి (సం) } (సం) 'జానపదగేయాలు-సాంఘిక చరిత్ర', (పీఠిక), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ, హైదరాబాదు (1974)

రామరాజు, బిరుదురాజు 'శ్రీతల్లం పుల్లన్నగుప్త ధర్మనిధి ఉపన్యాసాలు' (జానపద రామాయణాలు) శ్రీ. వేం. వి. వి. (1987)

రాముడు, రాయచూరు 'ఆధునికాంధ్ర కవిత్వము, గ్రామీణ జీవిత చిత్రణము', శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (అము) (1985)

రాహుల్ సాంకృత్యాయన్ 'ఓల్గాసే గంగా' (అను). వాగంటితులసి (అను) విశాలాంధ్ర ప్రచురణ (1986)

— 'జయయౌధేయ' (అను) ఆలూరి భుజంగరావు, విశాలాంధ్రప్రచురణ (1987)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజశేఖర, పి. కె. 'జనపద బసవపురాణం'(కన్నడసాహిత్యపరిషత్) (19)

వెంకటరమణయ్య, నేలటూరి 'రఘునాథనాయకాభ్యుదయము' (పీఠిక) Govt. Oriental Series మదరాసు (1951)

శివరామకారంత్ 'యక్షగాన బయలాట', స్వీయ ప్రచురణ పుత్తూరు (కర్నాటక) (1957)

శివసాగర్ 'ఉద్యమం నెలబాలుడు', సృజన ప్రచురణలు, హనుమకొండ (1983)

శ్రీనివాసరావు, చిల్లరిగె. 'ఆంధ్రదేశపు చరిత్రము' ఉపమళ్ళ రాజగోపాల రావుగారిపీఠికతో (1935)

శ్రీనివాసరెడ్డి, పి. యల్. ఆధునిక కవిత్వం గ్రామీణజీవిత చిత్రణపద్ధతులు', యు. జి. సి. సెమినార్, వ్యాససంకలనం' శ్రీ. వేం వి. (ముద్రణలో 1987)

— 'ఎర్రన రచనల్లో సమాజ చిత్రణ', స్వీయ ప్రచురణ (ముద్రణములో 1988)

శ్రీరామమూర్తి కొర్లపాటి 'ఈశ్వరార్చన కళాశీలుడు', రమణశ్రీ ప్రచురణ, గుంటూరు (1974)

— 'నాథయోగివేమన , స్వీయప్రచురణ వాల్తేరు [1987]

శ్రీరామశర్మ 'బంజారాసమాజ్' (హిందీ), దక్షిణ్ ప్రకాశన్, హైదరాబాదు [1983]

సంధ్యారెడ్డి, కె. ఆర్. 'కన్నడ జనపదకథెగళు', కన్నడ సాహిత్య పరిషత్తు [1982]

సత్యనారాయణ, కంభంపాటి 'ఆంధ్రుల సంస్కృతి చరిత్ర' [భాగాలు 1&2] హైదరాబాదు బుక్‌ట్రస్ట్ [1981, 82]

సుందరం, ఆర్.వి యస్. 'ఆంధ్రుల జానపద విజ్ఞానం', ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ [1983]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుందరం, ఆర్. వి యస్.	'భాష : జానపదం', తెలుగు సాంస్కృతిక సమితి వ్యాససంకలనం, మైసూరు [1981]
సీతాపతి, గిడుగు వెంకట	'ద్రావిడ-ద్రావిడ పూర్వసంస్కృతులు' [అంగ్ల వ్యాసం], సైన్స్‌కాంగ్రెస్-నాగపూర్ [1945]
—	'సవరలు', రాళ్ళబండి సుబ్బారావు [సం] కళింగ దేశచరిత్రము [1930]
—	'తెలుగు ఛందోరీతులు', విశాలాంధ్ర ప్రచురణ [1954]
సుప్రసన్నాచార్య, కోవెల	'సహృదయ చక్రము', వ్యాససంకలనం, స్వీయ ప్రచురణ, వరంగల్లు [1986]
సుబ్రహ్మణ్యం, జి. వి [సం]	'మార్కండేయపురాణం' [పీఠిక] ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ [1984]
సుబ్బారావు, తంగిరాల, వేంకట	'శక్తికథాచక్రము', పలనాటివీర కథాచక్రము' స్వీయప్రచురణ, బెంగుళూరు [1982]
సుబ్బారెడ్డి, ఎస్.	'దూబగుంట నారాయణకవి పంచతంత్రపరిశీలన', శ్రీకృ. వి. వి. అము [1986]
హూయిలగోళ, వరదరాజు	'దుర్గసింహన పంచతంత్రసమీక్షె' సాహిత్య భండార, హుబ్బళ్ళి [1976]

ఆధారనిఘంటువులు :

Burrow & Emenean [Ed]	'The Dravidian Etymological Dictionary', Oxford [1961] [R. 1975]
Encyclopaedia Britannica	
Encyclopaedia Americana	
Maria Leach [ed]	'Standard Dictionary of Folklove Mythology & Legend', Funk & Wagnolls, Newyork [1972]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగ్లం

Agrawala, V. S. — 'Ancient Indian FolkCults', Prithvi Prakasam, Varanasi [1970]

— 'Vision in Long Darkness' [The thousond syllabled Speech] Banaras (1963)

— 'Matya Purana : A study'

— 'Ahicchatra Terracottas', Ancient India [No-4]

Ananda Coomara Swamy — 'Christian and Oriental Philosophy of Art', Munshi Ram Manoharlal [1974]

— 'Yakshas' [pats 1&2] Smith Inistitute [1928 & 1931]

— 'The Trensformation of Nature in Art' Munshi Ram Manoharlal [1974]

Anil Baran Ganguly — 'Sixty four Arts in Ancient India', The English Book Centre. New Delhi [1962]

Brahmananda, H S. — 'The Source of nasal in Telugu' ISDL working papers, Pondicherry [1987]

Brahmananda, H S. — 'Gor Boli in India', UGC Project Report [unpub : 1988]

— 'The place value of Tanda; A Banjara settlement', place names Society Journal [forth coming]

Briggs General — 'Gorakuath and the kanfatayogis' Motilal and Banarsidas [Repr. 1982]

Burrow, T. — 'Sanskrit Language' Oxford [1955]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Caldwell, Robert, Bishop 'A comparative Grammar of the Dravidian or the South Indian Family of Languages', Madras [1857 Repr. 1961]

Debi Prasad Chattopadhyaya 'Lokayata' [A study in Ancient Indian Materealism', Peoples Publishing House [1959] [1978ed]

Emenean M B. 'collected papers', Annamalai Univ. publication, Annamalai Nagar [1967]

Foulkes A.P. 'Literature and propaganda', Methuen pub. New York [198]

Gopalakrishna Rao, T 'Folk Ramayanes in Telugu and Kannada', Saroja pub. Nelluru [1984]

Jaggi, O. P. 'Scientists of Ancient India' and their Achievements Atma Ram & Sons Delhi [1966]

Tha D. N. 'Ancient India : An Introductory Out line, P P H Pub. [1977]

Kochanovsky, Vania-De-Gila, 'The History and Orijien of Roma Banjaras', in Rome [1980]

— 'Black Gypsies and White Gypsies Diogenes [1963]

Raghavriah, V. 'Tribal Justice', Andhra Rastra Adima Jati sevek Sangh, Vellore [1977]

Raja Ram Das 'Film and Folklove in Telugu', in Souvenir, All India Folklove Congress Hyderabad [1983]

Rama Raju, B. 'Folk ballads in Telugu', in the Souvenir All India Folklove Congress Hyderabad [19]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

— 'Folk Medicive', in G. N. Reddy Shasti purti Volumi Tirupati [1988]

Rene Wellek & Austion Warren 'Theory of Literature', London [1956]

Rahul Sankrtyayam 'Nomadisum : A character of Vedic people', in Roma Banzara [1977]

Subrahmanyam, S. 'The Commouness in the Metre of the Dravidian Languages' DLA pub. Trivandrum [1977]

Viswabandhu 'Vedic Textuo Linguistic Analysis Vedic Research Institute, Hoshiarpur [1975]

Folklove Studies

Bronislaw Malinorsky 'Myth in primitive psychology New York' [1926]

Dubois, J. A. 'Hindu Manners, Customs and Ceremonies', H. K. Beanchamp (Tr) [Oxford] [1936] Asian pub.Co [1986]

Dundes, Alan (ed) 'The study of Folklove' Englewood cliffs prentice Hall Inc [1965]

Frazer, James, George 'The Golden Bough', New York [1951]

Propp Vladimir 'Morphology of Folktale', Tr. by Lawrence Sutt, London [1968]

Richard M. Dorson (ed) 'Folklove and Folklife' an Introduction, Chicago [1972]

Thompson Stith 'Motif Index of Folk literature [6 vols], Bloomington [1955-58]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అముద్రిత వ్యాసాలు*

Petor J. Clans	'The structure of Folk tales'
—	'Form and Context'
—	'Tale Types and motifs'
—	'What a Folklovist needs?'
Edmund Leach (Intro)	'Myth' by M. I Steblin Kamenskij, Tr. by Karoma (1982)
Subba Rao, T. V.	'Limitations of Folklove Study'
Dutta, B.	'Approaches towards Folklove'

* ఉస్మానియా విశ్వవిద్యాలయం, (1984) తెలుగు విశ్వవిద్యాలయం (1987)లో జరిపిన జానపద విజ్ఞాన శిక్షణశిబిరాలనుంచి నేను ఏరుకొన్న వ్యాసాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధం

కీలక జానపదాంశాల పట్టిక

[ఈ పట్టిక కేవలం దిక్ ప్రదర్శకం మాత్రమే. స్థలసమయాభావం వల్ల చాలా ముఖ్యమైన కొన్ని అంశాలనుమాత్రం చూపెడుతున్నాను. దాదాపు 12000 పురాణజానపదాంశాలను వేరే నిఘంటువుగా తయారు చేస్తున్నాను.]

అదృశ్యమైపోవటం	తంత్రమంత్రాలవల్ల – దివ్యశక్తులవల్ల (నలుడు - భారతం; సీత – కుందమాల D. 1861)
అధోలోక ప్రయాణం	ఏడు అధోలోకాలకు – నరకం – వైతరణి–అవలోక.
అన్నాచెల్లెళ్ళ సంగమం	ఇండియాకథల్లో కనిపించదు–కాని మేనరికం వివాహాల వెనుక (Cross Cousin) వున్న మౌలికసంబంధం ఇదే.
అపాయకరమైన మర్మస్థానం	రావణుడి ఉదరం, దుర్యోధనుడి తొడ (చూ Achilles' foot)
అవతారాలు	10, 21, 22 అని భిన్నపురాణాలలో కనిపించే వరుసలోని వైవిధ్యం.
అశ్వమేధం	ఆర్యుల యజ్ఞప్రక్రియ – యాగాశ్వం లింగాన్ని యజమానిభార్య యోనిలో ఉంచుకోవటం (చూ. విశ్వనాథ–కల్పవృక్ష. బాల) ప్రత్యుత్పత్తి ఆచారకాండ
అసంభవాలు	రోకలి చిగిర్చటం – తెల్లకాకి – ఇసుకలో తైలం–మృగతృష్ణలోనీరు – సద్యోగర్భం– మరణించినవారు బ్రతకటం – దీర్ఘకాల సంభోగం – అమృతత్వం (చావులేకుండా బొందెతో స్వర్గానికి పోవటం)
అక్షరాల మాహాత్మ్యం	ఒకో వర్ణానికి అధిదైవతం – రంగు – శుభాశుభాలు–తంత్రగ్రంథాలు, ఛందోగ్రంథాలు (చూ. అప్పకవీయం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆడదాని పవిత్రత	పతివ్రతాధర్మం (Chastity) - దాక్షాయణీ (సతి) సీతల అగ్నిప్రవేశం - కన్యకాపరమేశ్వరి సబాంధవంగా అగ్నిలో దూకటం - శకుంతల పవిత్రతను అశరీరవాణి ఘోషించటం.
ఆడమగల మార్పు	భర్త భార్యగా, భార్యభర్తగా పునర్జన్మ పొందటం చూ. సుగాత్రీ శాలీనులు (చూ. కళాపూర్ణోదయం D10) చూ. నారదుడు స్త్రీరూపం పొందటం. శిఖండి కథ - అర్జునుడు→బృహన్నల
ఆడవారి దుస్తుల్లో వుండటం	బృహన్నల (cf Achilles in Iliad)
ఆశీశ్శాపాలు	పెద్దల ఆశీస్సులు. శాపాలు ఫలించటం - రావణుడికి నలకూబరుడి శాపం; హనుమంతుడికి సీత ఆశీస్సు వల్ల అగ్నివల్ల తాపం లేకపోవటం.
ఊర్ధ్వలోక ప్రయాణం	ఏడు ఊర్ధ్వలోకాలు - రెక్కలమీద గరుడిపాముల్ని సూర్యలోకంవైపు తీసుకువెళ్ళటం (F. 61-2) సూర్యుడినిపట్టుకోవటానికి బాలహనుమ ప్రయత్నం (F. 10-17), ధూమమార్గంలో మహాప్రస్థానం (భారతం F. 50-68)
ఎముకలు	ఎముకలలో ఆయుధాలు - దధీచివెన్నెముక - వజ్రాయుధం; సుబలుడి ఎముకలు-పాచికలు శకుని మాయాద్యూతం (భారతం)
ఏకవ్యక్తి - కుటుంబభావన	చతుర్వర్ణాల ప్రజలు విరాట్పురుషుని భిన్న అవయవాలు (చూ. పురుషసూక్తం); సమాజంలోని భిన్న కులాల ప్రజలనడుమ బాంధవ్యభావన (తిక్కన - మనుమసిద్ధిని మామ అని పిలవటం : చూ నిర్వచనోత్తర రామాయణం)
కథకులు	కొన్నిరకాల కథల్ని చెప్పటానికి కొందరుండటం శ్రోతలూ నిర్దిష్టంగావుంటారు. సూతుడు-శౌనకాదులు; వైశంపాయనుడు-జనమేజయుడు : వాల్మీకి-నారదుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథానిర్మాణం	కథలో కథలు (embedding) చూ. (పంచతంత్రం) కథఆరంభం (అనగనగా - తొల్లి) కథాంతం (పుత్రోత్పత్తి - అభ్యుదయం) సుఖంగా ముగియటం - ట్రాజెడీ లేకపోవటం
కథనశైలి	ప్రధానలక్షణం పునరుక్తి - పురాణాలలో చాలాచోట కథలు ఇలా పునరుక్తమవుతాయి- జానపదగాథల్లోనూ అంతే - పునరుక్తి పాద దశలోనూ వుండవచ్చు. పాదాది పాదాంత పునరుక్తులుకూడా కనిపిస్తాయి చేదుకో మల్లయ్య చేదుకోవయ్య (పండితారాధ్య చరిత్ర పీడటే రక్కసి విగతజీవిగ ... (పోతన భాగవతం)*
కన్యామాతరులు	వివాహంకాకుండానే తల్లులైనవారు - కుంతి (కర్ణుడు) మేరీ (జీసస్)
కలలు-శకునాలు-శుభాశుభాలు	చూ. క్రీడాభిరామం; పల్నాటివీరచరిత్ర
కులగోత్రాలలో ద్వైధీరూపాలు	- శిష్ట సంస్కృతితో కలిసిపోవటం (acculturation) వల్ల ప్రతిగోత్ర చరిత్రలోను వస్తుపురాణ సంస్కృతులు కనిపించటం.
కృత్రిమవ్యుత్పత్తులు	సంప్రదాయంలో చెప్పుకొంటూవస్తున్న అర్థాల్ని అలాగే రికార్డుచేయటం - చూ పాములనాలుకలు రెండుగా చీలి వుండటానికి దర్భలను నాకటంకారణం (అమృతాపహరణం - గరుడికథ) చూ భీమేశ్వర పురాణం (ఆరామాలపేర్లు)
గణాలు	దేవరాక్షస యోనులుగా విభాగం - ప్రతిప్రధాన దైవతం చుట్టూ ఆయాగణాలు (శివుడు - ప్రమథ

* ఈ అంశాన్ని తొలుత గుర్తించినవారు ఆచార్య తూమాటి దోణప్పగారు 'శిష్ట సాహిత్యంపై జానపదముద్ర' (ఆకాశ భారతి - వ్యాససంపుటి : 1988,1-13)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గణాలు	గణం) - గణపతి-అన్నభావన; ఆదిత్యాది వైదిక గణాలు (వసురుద్ర ఆదిత్య ....) -మనుషుల్లో కూడా దేవ-రక్షో యోనిపరిగణనం-వివాహ సంబంధాలు-దేవతలలో చతుర్వర్ణాలు (చూ. కన్యకాపురాణం)
గ్రహణం	సూర్యచంద్రగ్రహణాలు - రాహుకేతువుల సర్ప రూపాలు - గర్భిణీస్త్రీలు దర్శించరాదన్న భావన - మంత్రసిద్ధులకు అతిపవిత్ర సందర్భం.
గుడ్డు	అండం - బ్రహ్మాండభావన (భూగోళం) చూ. సువర్ణాండ భావన.
చందమామ	చంద్రుడిమీద భిన్నకల్పనలు - శశాంకుడు-కుందేలు, నూలువడికే అవ్వ: లక్ష్మీనారాయణులు లోకానికి తలిదండ్రులు కాబట్టి లక్ష్మీ సోదరుడు చంద్రుడు మామ (చూ. సంస్కృతం చంద్రమస్ శబ్దం)
చనిపోయి బ్రదకటం	శుక్రుడి మృతసంజీవనీ విద్యతో శిష్యుడైన కచుడు బ్రదకటం - కడుపుచీల్చుకుని బయటపడటం-మరలా గురువుని బ్రదికించటం; పరీక్షిత్తు (భారతం) సిరియాళుడు (హరివిలాసం); ఇంద్రజిత్తు - లక్ష్మణుడు (రామాయణం)
చనిపోయినవారితో సంభాషణ	శివభక్తులు (హరవిలాసం); యుద్ధవీరులు (రామాయణంలో ఇంద్రజిత్తు సులోచన సంభాషణం : చూ. పల్నాటి వీరచరిత్ర (nacromancy)
జంతుశృంగారం	శివపార్వతులు ఏనుగులరూపాల్లో సంగమం పొందారు. (చూ. నన్నిచోడ కుమార సంభవం) (B : 610-614) .. ఋషులు పశువుల సంభోగంచూసి వారికి రేతఃపతనం కావటం (చూ. ఋశ్యశృంగుని కథ animal Paramour)
జపతప నియమనిష్ఠలు	ప్రతివర్ణంవారికీ వారి వారికి తగిన నియమాలు (austerities) వుండటం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవశిలలు	నవరత్నాలు - (birth stones) ఉంగరంలో పొదిగి ధరించటం- నవగ్రహాల ప్రతీకలు - 'మణి' చుట్టూ వున్న తంత్రభావన (చూ చింతామణి)
తంత్రాలతో గర్భం	తినటం, తాగటం, వీక్షణం (T 510-539) పండు, పాయసం, తీర్థం, తినిపారవేసిన ఆకు, ఒంటిమీది మురికి; చెమట కేవలం చూడటంవల్ల గర్భాలురావటం
తరగిపోనిశక్తులు	ఆకలి దప్పులురాని బలాతిబలమంత్రాలు (రామాయణం) : అక్షయతూణీరం, అక్షయపాత్ర, కామధేనువు, కల్పవృక్షం, కమండలువు, ఇత్యాదులు.
దృష్టిదోషం	ఇతరులు చూడటంవల్ల కలిగే చెరుపు (evil sight) (చూ. హరివంశంలో బాలకృష్ణుడికి యశోద చేసిన దిష్టి దిగదుడుపులు)
దేనికదే తగింది	గంతకుతగినబొంత-చూ. పంచతంత్రంలోని కథ - ఋషి ఎలుకపిల్లను కన్యగామార్చటం - వరుడుగా సూర్యుడిని, మేఘాన్ని, వాయువును, కొండను - వరులుగా వెదికి - కడకు కొండలో బొరియలు చేయగలిగిన ఎలుకకే-ఇచ్చి (కన్య→ఎలుక) కట్టబెట్టడం*
దేహభాగాన్నితినటం వల్లదివ్యదృష్టి	పాండురాజు కుడికాలిబొటనవ్రేలుతిన్న నకులునికి భవిష్యత్ జ్ఞానం కలగటం.
నాడి	ఆయుర్వేదంలో రోగనిదాన ప్రమాణం. నాడి (Pulse) మనోదేహస్థితి నిరూపకమని (J. 1192,2)
పదునాల్గులోకాలు	సప్తఊర్ధ్వ, సప్తఅధోలోకాలు (ఈరేడులోకాలు)- 7 + 7 (14 : అనంతవ్రత కథ) (mythological cosmogeny)

* ఈవిధమైన పరిప్రశ్నలమీద M B Emeneau చాలావిస్తారంగా 'Studies in the Folk tales of India' (J 458)లో చర్చించాడు. వివరాలకు చూ. Collected Papers (1967 : 413-464)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరుసవేది — పారస్‌పత్థర్ (Philosophers' stone) అనే పేరిట ఇండియా అంతటా ప్రసిద్ధం-ఇదిసోకిన లోహం బంగారమవుతుంది - కవులు మిక్కుటంగా వాడిన కవిసమయం

పశుశిశువు — పశుధర్మాలున్న మానవమూర్తులు (beast child) (వినాయకుడు, హనుమంతుడు, ఋశ్యశృంగుడు - ఏనుగు, కోతి, జింకలతో సంబంధం B. 635-1)
పశుదైవతాలు (beast gods) పాము (సుబ్రహ్మణ్యుడు) ఎనుపోతు (పోతురాజు యముడు); మేక (దక్షప్రజాపతి)

పశు-క్రిమి-కీటకభాషలు — పశుక్రిమికీటకాదులు మాట్లాడటం-మానవులు అర్థం చేసుకోగలగటం (Animal Language) బ్రహ్మ, దశరథుడు, (B. 215-217-8), దీనిమీద విధి-నిషేధాలు : ఇతరులకు చెప్పరాదు చెబితే చెడు ఫలితాలు (C - 125)

పక్షిభాష — దౌత్యాలు నిర్వహించిన పక్షులు-వాటిభాషలు (bird Language) చిలుక, హంస B. 215,1)

ప్రహేళిక — ప్రశ్నోత్తరవిధి: వేదమంత్రాలలో ప్రశ్నలు జవాబులు: యక్షప్రశ్నలు (భారతం)! ఘోటార్ గీత్ (బంజారా), పొడుపుకథలు (గాహాపల్లాయా)

పాము — సర్పభీతి - నాగుపాముదివ్యాంశ- వేయిసంవత్సరాలు బ్రతుకుతుంది (పడియుండదె పేర్మిపాము పదినూరేండ్లున్) సంతానదేవత -నిధిసంరక్షకుడు ధర్మరక్షకుడు (చూ. వేయిపడగలు-విశ్వనాథవారి నవల) -పడగల సంఖ్యల్లో 1-2-4-1000 వాటి ప్రాధాన్యం - పాము పడగ మీదమణి-సాధించటం చాలా కష్టమన్నకల్పన యోగతంత్ర ప్రాధాన్యం చూ. చింతామణి - మణి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంత్రౌషధ చికిత్సామార్గాలు. (చూ. విజయవిలాసం; B 1౮౮ -2)

పుట్టుమచ్చలు — ఆడవారికి ఎడమవైపు, మగవారికి కుడివైపుమచ్చలు (moles) ఉండటం - శుభాశుభఫలాలు - (చూ. శ్రీవత్స చిహ్నాంకితుడు మహావిష్ణువు) - శంఖాలు, చక్రాలు-ఫలాలు

పూనకం — మరొక ఆత్మశక్తి ఆవహించటం (Possession)వల్ల దివ్యజ్ఞానం-భవిష్యద్దర్శనం-కథనం (చూ, పల్నాటి వీరచరిత్ర, పేయిపడగలు)

పేర్లలో సంస్కృతి — స్వభావ వ్యంజక నామకరణం-ఆకార,వస్తు, వ్యాపారాలతో అవినాభావ సంబంధం - అగ్ని (<అగ్ని అగ్రంలో ఉన్నవాడు) పుత్రుడు (పున్నామనరకం నుంచి కాపాడేవాడు) భార్య(భరింపబడేది కాబట్టి); సరిగ్గా విరుద్ధతాత్పర్యం : గిరీశం (ఈశ్వరుడు); (చూ. కన్యాశుల్కం) కాని సౌజన్యరావు నామంలో అన్వితార్థమేవుంది, సంబోధనల్లో కూడా సంస్కృతీ చిహ్నాలున్నాయి (ప్రభోకృష్ణా ! స్వామీ ! దేవరా ! అయ్యా! ఏమి! (భర్తను), ఆర్యాపుత్రా (సంస్కృత నాటకాలలో); మొగుడిపేరు చెప్పకపోవటం (C-435); తనపేరు చెప్పకపోవటం (C-436)

బ్రహ్మ-సృష్టికర్త — (A-1-4)- దర్శనవాఙ్మయంలో పుట్టినవాడు - జానపద సంస్కృతిలో సృష్టింపబడ్డవాడుకాడు- బ్రహ్మకల్పం 2,160,000000 సంవత్సరాలు. బ్రహ్మకు పూజ లేదన్నది సంప్రదాయభావన-త్రిమూర్తులలో ఒకడు-పాశ్చాత్యసమాంతర రూపంలేని కల్పిత దైవతం (చూ. బ్రహ్మం-బ్రహ్మపదార్థం - బ్రహ్మానందం-వేద, ఉపనిషత్, పౌరాణిక రూపాంతరాలు) -మధ్యయుగాలతరువాత జానపదగాథల్లోనూ బ్రహ్మ ప్రవేశించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాణాసేతువు	వీరుడు బాణాలతో ఒకశ్రేణిని కట్టడం (చూ. నజ గౌరీకవి–స్కాందపురణం : స్వర్గానికి బాణాలమెట్లు) (F. 53) (of arrow chain)
బూతు	(Phallysun) – లైంగిక స్పృహవున్నమాటలు-లంజియ (చూ. నాచనసోమన హరివంశం): లింగ, యోనిపూజాతంత్రాలు (చూ. లింగోద్భవ పిండం – హరవిలాసం) : శ్రీచక్రపూజ – సంభోగంచుట్టూ కల్పనలు (చూ. హంసవింశతి; క్రీడాభిరామం) – సుదీర్ఘ కాల సంభోగ భావన (కుమారసంభవం)
భూతాలు	తేజోరూపాలు – శాకినీఢాకినీ–క్షుద్రదైవతాలు – శివ సంబంధం-దాక్షిణాత్యదైవతాలు (tutelary gods); యక్ష, స్కంద-కుమార-ఆర్యకరణం.
మంత్రం	జానపద వైద్య విధానంలో ముడిపడింది- మందు కన్నా ముందు మంత్ర-యంత్ర -తంత్రాల్ని జాన పదులు ఆశ్రయించటం-మంత్రోపదేశం. తాయెత్తులు కట్టడం; మందుమాకుల్ని కూడా సమంత్రకంగా ఇవ్వటం-(వైద్యోనారాయణోహరిః) దీనితో సంబంధ మున్నదే-వశీకరణ, అనుభూతి వైద్యాలు.
మలభక్షణం	వృషభగోమయభక్షణం (భారతం-ఆదిపర్వం) చూ. బౌద్ధజాతక కథలు.
మానవీకరణం	చరాచర సర్వజగత్తునీ ఆత్మ-శరీర సంయుతంగా భావన చెయ్యటం (authropo morphidm)- నదులపై స్త్రీత్వ ఆరోపణ; సముద్రుడు-పురుషుడు; గోవు/భూమి (మాత). ఉమాసామగ్రి మూలసూత్రం
ముడులు	గ్రంథులు – చూ. చిక్కుముడి, కొంగుముడి, బ్రహ్మ ముడి-ముట్టుకోకుండా ఆముదపుగింజలు కొంగునముడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	వేసుకోవటం-జంధ్యాలముడులు-కొసలు - దోరాలతో ముడులు-లక్ష్మి (9), గౌరి (16), అనంతుడు (14) -వ్యంజక సంఖ్యలు.
మృతసూచకాలు	గద్ద, గూబ, గువ్వ, దీపాన్ని ఆర్పేపురుగు, పైడికంటి (భారతం) మృత్యువు ముందుగానే సూచింపబడటం – కంసుడి మృత్యువు (చూ. శ్రీకృష్ణజన్మ). పరీక్షిత్తుమరణం (M. 341)- ముందుగానే తగుజాగ్రత్తలు తీసుకోవటం.
మోసం	భూమినికొలవటం (వామనుడు→త్రివిక్రమావతారం బలికథ); భార్య పాతివ్రత్యాన్ని భర్తరూపాన్ని ధరించి హరించటం (అహల్య, తులసి కథలు) (K. 185)
యౌవనం-ముసలితనం	తండ్రి ముసలితనాన్ని కొడుకు తీసుకోవటం (యయాతి కథ-భారతం) (D. 1852 2. T. 211 1)
రంగులు-భావనలు	దిక్కుకు ఒకోరంగు-ఋతువునుబట్టిరంగు - వస్త్రాల రంగులు-దీక్షలో ఎరుపురంగు (బతాంబ క్రొతేని చీరలుగట్టి నోములునోచి బాలచంద్రుని కన్నదట); గోరింటాకు పండేరంగులను బట్టి ఫలితాలు: తెలుపు-నలుపు (బలరామకృష్ణులు); గర్భిణి (ఆకుపచ్చ), పుష్పవతి/వధువు (తెలుపు రజస్వల); విధవరాలు (ఎరుపు / తెలుపు) దీక్ష నలుపు – కాషాయం); యంత్రాలలో మూడురంగుదారాలు, కమ్యూనిష్టులు-ఎరుపురంగు (బంజారాలలో ఎరుపురంగు ప్రాధాన్యం చూ. శ్వేతాంబర, దిగంబర జైనభేదాలు)
రక్తం	రక్త సంబంధం – బహిష్ఠ నియమాలు - ఏకపత్నీవ్రత (భారతం సభాపర్వం) – వశీకరణలో ఋతురక్త ప్రాధాన్యం-బలిలోరక్త ప్రాధాన్యం-శక్తితంత్రాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాగిలోహం	బంగారంకన్నా ఆచారపరమైన ప్రాధాన్యం రాగి (copper)కి ఉండటం - యంత్రతంత్రాలకు (రాగి తాయెత్తులు : చూ. పల్నాటి వీరకథ) పూజాదికాలకు రాగిచెంబు (<కెంపు : తామ్రవర్ణం) (చూ. యక్షగానాలు) ఇనుము - అనిష్టలోహం- అరిష్టసూచకం- షోడసదానాల్లో ఇనుముదానం చెయ్యటం - బంగారు తయారుచేయటం - హేమతారకవిద్య - సువర్ణభస్మాదులు - ఔషధాలు -
రోగాలు-మందులు-మాకులు	ఓషధులు (చూ. హంసవింశతి, క్రీడాభిరామం మందుల ప్రసక్తి - మైలసంత)
లేపుకు పోవటం	ఎత్తుకుపోవటం (abduction and elopment) - సీతాపహరణం, ద్రౌపదిని సైంధవుడు అపహరించే ప్రయత్నం - Cf. Hellen, Parisల కథ (Iliad)
వదిలివేయబడ్డవారు	ఏవో కారణాలవల్ల అతిసన్నిహితులను వదిలివేయటం (abondonment) : భార్య (సీత / దమయంతి, S. 143); పిల్లలు - శునశ్శేఫుడు (ఐతరేయం S. 300-399)
వర్ణాలు తిరగేసినపదాలు	సోఽహం అనేపదం తిరగబడి హంస కావటం (backward speech)
వారాలపేర్లు - ప్రాధాన్యం	ఆదిత్యాదిగ్రహాలతో సప్తవారాలు ముడిపడివుండటం- వారాలకు తంత్రాలకు సంబంధం .. కొన్నివారాలలో కొన్నిపనులు చెయ్యకపోవటం.
విధినిషేధాలు	కొన్ని చేయవచ్చు; కొన్నిచేయరాదు - వ్యాకరణ - అలంకార - ఛందో గ్రంథాలలోని ఈనియమాలకు ఆచారకాండలోని కార్యాకార్యదృష్టేమూలం (taboo)
సంఖ్యలు - సంకేతాలు	1 నుంచి 1000 దాకా సంఖ్యలకున్న సాంకేతికార్థం- తంత్రంతో సంబంధం- చూ. సాంఖ్యం. ఏక-అనేక;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	(చూ. ఉత్తర అనుత్తర), ద్వితీయ (అద్వితీయ - అద్వైత); దంపతి; త్రికోణ; చతుర్వర్గ; పంచపాత్ర; ఆర్ముగం; ఏడుదినాలు; అష్టదిక్కులు; నవరత్నాలు; పదిమంది (బంతి<సం. పంక్తి-చూ. పంక్తి కంధర, పంక్తిరథ); వంద (< సం. బృంద); అనేక - (<సహస్ర) (చూ. పురుషసూక్తం - సహస్రాక్షః)
సంస్కృతి తెచ్చిననాయకులు	ఐతిహాస కావ్యాలకు వస్తుప్రసాదించిన మూల పురుషులు - మనువు, రాముడు- కృష్ణుడు-శంకరుడు- బుద్ధుడు (చూ లోకంలోకి రాగులను అనుములను, తొలిసారి తెచ్చి పంటపండించిన అనుముల బ్రహ్మ రెడ్డికథ)
సమానుల్లోకోరిన వారిని గుర్తించటం	నలునికని-దమయంతీ స్వయంవరం (H. 161) చూ. జగదేకవీరునికథ.
సర్వంబంగారం	దేహంనుంచి విసర్జింపబడే ప్రతిపదార్థమూ బంగారం కావటం-కడపట ఆ జంతువునో / మనిషినో చంపి వేయటం. చూ, సువర్ణష్ఠీవి (భారతం - శాంతి); బంగారు బాతుగుడ్డు - కథ (D. 1454-3)
సీసాల్లోదెయ్యాలు	దెయ్యాలనుపట్టి సీసాలలో బంధించటం (bottle imps)- లుబ్ధావధాన్లు-మీనాక్షి ఇలాచేయిస్తారు. (చూ. కన్యాశుల్కం)
స్వర్గమర్త్యాలనడుమ	చూ. త్రిశంకునికథ - విశ్వామిత్రసృష్టి (H. 1036)

మరికొన్ని విశిష్టాంశాలు

abracadabra	జర్మనీదేశంలో కట్టే ఒక తాయెత్తులో అక్షరాలు ఇలా వుంటాయట-రెండువైపులా ఒకో అక్షరం తగ్గుతూ- కడపట 'a' మిగులుతుంది. అలాగే రోగంకూడా తగ్గుముఖం పడుతుందట- (చూ. యండమూరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

abracadabra	వీరేంద్రనాధ్ తులసీదళంలో ఒకపాత్ర. జాలకటకా యైనమఃఓం అని ఒక ఇటీవలి సినిమాలోని మంత్రంలో ఇలాగే తొలిఅక్షరం జారిపోతుంది).
Adam's apple	హాలాహలం శివుడి కంఠంలో నేరేడుకాయలాగా ఆగిపోయింది. (నీలకంఠుడు–శ్రీకంఠుడు) -Cf. బైబిలులోని కథ (A. 1319-1)
Atlas motif	భూమిని ఆదిశేషుడన్న మహాసర్పం మోస్తున్నది. (cf. Hercules) (A. 842) దీనికి సంబంధించిందే అష్టదిగ్గజభావన.
Manners	ప్రాక్ పశ్చిమ సంస్కృతుల్ని స్పష్టంగాగుర్తించే పర్యాదలు కొన్ని వున్నాయి. భారతీయ భాషలలో Sorry, thanks, Congratulations, Condolence వంటి పదాలకు దేశీయమైన నానుడులు లేకపోవటం గమనించాలి.

ఇండియాలో కనిపించనిది

Who will bell the cat? పిల్లిమెడలో గంట ఎవరుకడతారు ?* ఇలాంటికథ ఇండియాలో లేదు. (J. 671.1)

మరొక అద్భుత జానపదాంశం

(గ్రంథం ముద్రణ పూర్తి అవుతున్న సందర్భంలో గనునించిన మరో అంశాన్నికూడా ప్రదర్శించి చూపటం దర్మంగా భావిస్తున్నాను. ఇది సుప్రసిద్ధ అమెరికన్ పరిశోధకుడు M.B. Emenean గుర్తించిన అంశం. భవిష్యత్ పరిశోధకుల కోసం.-)

* స్టిత్ థాంప్సన్ తయారుచేసిన Motif Index ఇచ్చిన నంబర్లను బ్రాకెట్లలో చూపించాను. ఈమార్గంలో చేయదగింది ఉందని సూచించటమే ఈప్రదర్శన ఉద్దేశ్యం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎమెనో నీలగిరికొండల్లోని కోట, తోడ ప్రజల జానపద సంస్కృతి, కథ గేయవాఙ్మయం, భాషలమీద విస్తారంగా పరిశోధనలు చేశారు. కోటకథల్లో కనిపించే ఒక మూలాంశానికి జైన సాహిత్యం మూలం కావచ్చునని వారు అభిప్రాయ పడుతున్నారు.

ఆ అంశం : ఒంటిలోని వేడిమితో ఆహారాన్ని ఉడికించడం (cooking food by the heat of the body)

కోటలోని సారాంశం (చూ, ఎమెనో Kata Tevts 10-3 and 21-76) ఇది మనుషులు నిప్పును కనుక్కోకముందటి కథ ఇది. ఒక గుంపులోని ప్రతి మనిషికీ సంపాయించిన మాంసంలో ఒకో వాటావచ్చేది. ఆ మాంసాన్ని పలచగా సాగగొట్టి చెట్టునుంచి తీసిన బెరడుతో దాన్ని దేహంచుట్టూ చుట్టుకునేవారు. చాలా పొద్దుపోయాక ఆకట్లు విప్పి ఆ మాంసాన్ని పళ్ళతో చీకుస్తూ కడుపునిండా తినేవారు.

జైనకథలోని సారాంశం (చూ. త్రిషష్టి శలాక పురుష చరిత్రం 1-2-924-984) ఇది : మొదటి జీవసిద్ధుడైన ఋషభునికి సంబంధించిన ఒక ఐతిహ్యముంది. తొలుత కల్పవృక్షాలు అన్నిటితోపాటు ఆహారాన్ని కూడా ఇచ్చేవి. ఆ చెట్లుకాల క్రమంలో నశించాయి. అన్ని చెట్ల మీద జనులు ఆహారంకోసం ఆధారపడసాగారు. మొదట ఆహారాన్ని వండకుండానే తిన్నారు అరగలేదు. అపుడు ఋషభుడు ఆ శాకాలను బాగానలిపి చూర్ణంచేసి తినమన్నాడు. కాని అప్పటికీ జీర్ణంకాలేదు. నీటితో ఆ పదార్థాన్ని తడపమన్నాడు. అప్పటికీ ఫలితం శూన్యం. కడకి ఆహారాన్ని అర చేతిలో వుంచుకొని చంకలలో (armpits) వేడి చేసుకొమ్మన్నాడు. అప్పటికీ అది అంతంతమాత్రంగానే జీర్ణమయింది. ఆ సమయంలో చెట్టుకొమ్మలు ఒకదానికొకటి రాసుకుని నిప్పురవ్వలు పట్టాయి. అ నిప్పుల్లో కాల్చుకు తినమన్నాడు ఋషభుడు. వారికి ఎలా కాల్చుకోవాలో తెలీక కొంతకాలం ఆహారాన్ని మాడ్చేశారుకూడా. క్రమంగా ఏనుగు కుంభస్థలం ఆకారంలో మట్టినిమెత్తి కుండల్లా చేసుకుని వండు కొమ్మన్నాడు. (అందుకే కుంభమయింది కాబోలు) – ఇలా వండటం ఒక సంప్రదాయంగా స్థిరపడ్డది..

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎమెనో ఈ రెండుంటల్లోని శాకాహార: మాంసాహార విషయప్రసక్తిని ఆధారంగా జైనులు (దిగంబరులు) కర్ణాటక గిరిసానువులగుండా నీలగిరుల్లో తిరిగినపుడు కోటప్రజలకి ఈ కథ వినుకలిద్వారా వ్యాపించిందని భావించారు, జైనులు శాకాహారులు. కోటప్రజలు మాంసాహారులు–అందుచేత కోటకథలో వారికనుగుణంగా మాంసాహారంగా ఈ మూలాంశం మారివుంటుందన్నారు. కోటకథలోని మూలాంశమే జైన కథలోకి ఎందుకు వెళ్ళి వుండకూడదన్న ప్రశ్న కూడవేసుకొని - ఈచర్చ నిష్ఫలమన్నారు. (చూ. పు. 448) (See studies in the Folk tales of India III Jain Literature and Kota Folk tales (1967-445-464) in collected papers of M B. Emencan).

ఈ చర్చను మరింత కొనసాగించటానికి అవకాశంవుంది. ఋగ్వేదంలో చెప్పబడ్డ పాణిహోమం; అపరకర్మలలోని ఆమశ్రాద్ధం-నిప్పుతోనూ; పచనంతోనూ సంబంధంలేనివి. ఇప్పటికీ ఇవి తంత్రంలో మిగిలాయి. బ్రాహ్మణుడి కుడిఅరచేతిలోని నిప్పుంటుందన్న భావనకువెనుక cooking food by the heat of the body అనే మూలాంశం దాగివుందని నా అభిప్రాయం ఇలాగే వండిన అన్నంతో కాకుండా నీటితోతడిపిన అన్నం, పెసర పప్పులతో ఆమశ్రార్ధ విధిలోకూడా అపక్వ భోజన దశ దాగివుంది. ఈదృష్టితో ఆలోచించినపుడు ఈ మూలాంశం అతిప్రాచీనమైనదికావాలి - ఎమెనో మరొకచోట చర్చించినట్టుగా సమాన మూలాంశం భిన్న కాలాలలో స్వతంత్రంగానూ వేరువేరుచోట్ల అభివ్యక్తి పొందవచ్చు. లేదా కోట ప్రజలనుంచే దిగంబరజైనుల్లో కొందరు ప్రభవించి కోట జానపద గాధలోని మూలాంశాన్ని 'శాకం'గామార్చి ప్రచారంలోకితెచ్చి ఉన్నా ఆశ్చర్యపడనక్కరలేదు. కోట ప్రజలు గిరిజనులేకాని అనాగరికులుకారు - ఆచార్య వియస్. అగ్రవాలా చర్చించిన క్రొటపై - కొట్టలీ - మూల దేవత పేరు కోటలో సాక్షాత్తు మిగిలివుంది. అంచేత ఈజాతి ప్రజల చరిత్ర ప్రాచీనమైనదే. శిష్ట జానపదసాహిత్యాల సహజీవనం ఇంత అద్భుతంగాసాగింది. ఒక్క ఇండియాలోనే. ఇలా చరిత్రనుగుర్తించటంలో ఏఇతర ఆధారాలూ చూపించని రహస్యాల్ని జానపద పురాగాధలు విప్పిచెబుతాయి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సవరణలు - వివరణలు

[గ్రంథముద్రణ ఏలూరులో, రచయిత అనంతపురంలో-అంచేత ఈ పట్టిక అనివార్యమయింది. పాఠకులు క్షమించగలరు].

7966

పుట	పంక్తి	
1	[illegible]	ఒకేవ్యాసంవచ్చింది. ఆచార్య తూమాటి దొణప్పగారి 'శిష్టసాహిత్యంలో జానపద ముద్ర'. ఈ గ్రంథాన్ని ఇటీవలే చూడటం జరిగింది.
1	8	భిన్నభాషారూపాలలో
6	11	folklore (v బదులు r ని గ్రంథ ముద్రణలో చదువుకోవాలి)
13	[illegible]	పెరుంతిలింగాల్
31	[illegible]	feminism
34	7	డార్సన్
—	f.n.	ఛూమంత్రం
36	15	Defense
[illegible]	f.n.	Lokayata
62	16	animism
[illegible]	18	totemism
74	18	abhorent
98	10	tragic hero
[illegible]	fn	Emeneau
14[illegible]	9	Complex
166	8	తొహరా
162	14	చిగురుకొమ్మైన చేవ

गुरुकुल कांगड़ी विश्वविद्यालय पुस्तकालय

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు విశ్వవిద్యాలయ బహుమతి పొందిన రచన

శిష్ట సాహిత్యంలో జానపద ధోరణులు

రచయిత : డా॥ హెచ్. ఎస్. బ్రహ్మానంద

అధ్యక్షుడు

ఆంధ్రభారతి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం

అనంతపురం - 515 003. ఆం. ప్ర.

ఇతర రచనలు :

1. వ్యంజన సూత్రం (1981)
2. తెలుగు సాహిత్య విమర్శ; పాశ్చాత్య ప్రభావం (1985)
3. తెలుగు సాహితికి నన్నయ ఒరవడి (1986)
4. చిరంజీవి గిరీశం (1987)
5. బహుదూరపు బాటసారి (1988)

ముద్రణ : వెరైటీ ప్రింటర్స్; ఏలూరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar